
'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 8.00 | సంపుటి: 15 సంచిక: 190

SUNDAY Special

ఆదివారం 26-3-2023

SIMULTANEOUSLY PRINTED AT BANGALORE | CHENNAI | DELHI | VIJAYAWADA | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



ప్రపంచ చాంపియన్లుగా నీతూ, స్వీటీ

మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇద్దరు భారత బాక్సర్లు నీతూ ఘంఘాస్, స్వీటీ బూరా స్వర్ణ పతకాలతో మెరిశారు. 48 కేజీల కేటగిరీలో నీతూ, 81 కేజీల విభాగంలో స్వీటీ విజేతలుగా నిలిచారు. తాజా విజయాలతో భారత్ తరఫున ప్రపంచ చాంపియన్లుగా నిలిచిన బాక్సర్ల సంఖ్య ఏడుకు చేరింది. నేడు జరిగే మరో రెండు ఫైనల్‌లలో నిఖత్ జరీన్, లవ్లీనా తలపడతారు. - 12లో






కాంగ్రెస్ పనైపోయింది..

కర్ణాటకలో సుస్థిర ప్రభుత్వం కోసం బీజేపీకే ఓటేయాలని.. కుట్రపూరిత రాజకీయాలను పారదోలాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

వివరాలు 6లో ▸



మావోలపై పోరాటం తుది దశకు

వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతోన్న పోరాటం తుది దశకు చేరుకుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు.

వివరాలు 6లో ▸



మిసా, తేజస్వీ యాదవ్ విచారణ

ల్యాండ్ ఫర్ జాబ్స్ కేసులో ఆర్‌జేడీ చీఫ్ లాలూ కుమార్తె మిసా భారతిని ఈడీ, కుమారుడు తేజస్వీ యాదవ్‌ను సీబీఐ ప్రశ్నించాయి.

వివరాలు 6లో ▸



నేడు 'జీఎస్ఎల్‌వీ' ప్రయోగం

షార్ నుంచి ఆదివారం ఉదయం 9 గంటలకు జీఎస్ఎల్‌వీ మార్క్3-ఎం3 రాకెట్ 36 ఉపగ్రహాలతో నింగిలోకి దూసుకెళ్లనుంది.

వివరాలు 14లో ▸



ఏలూరు జిల్లా దెందులూరులో జరిగిన సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం

ఇది మహిళా పక్షపాత ప్రభుత్వం

వైఎస్సార్ ఆసరా మూడో విడత సొమ్ము జమ చేస్తూ సీఎం జగన్



- ప్రతి ఇంటి నుంచి 21వ శతాబ్దపు ఆధునిక మహిళ రావాలి
- వివిధ పథకాల ద్వారా ఏకంగా రూ.2.25 లక్షల కోట్లు ఇచ్చాం
- ప్రఖ్యాత కంపెనీల ద్వారా అండగా నిలుస్తున్నాం
- దేశంలోనే ఏపీ పొదుపు సంఘాలు రోల్ మోడల్
- బ్యాంకర్లపై ఒత్తిడి తెచ్చి రుణాలపై వడ్డీ ఇంకా తగ్గిస్తాం
- ఇప్పటికే రూ.3 లక్షల రుణానికి 13% నుంచి 7 శాతానికి తగ్గింపు
- రూ.5 లక్షల రుణానికి 13 శాతం నుంచి రూ.9.5 శాతం
- చంద్రబాబు ప్రభుత్వ నిర్వాకంతో ఎన్‌పీఏలుగా 18% సంఘాలు
- మన ప్రభుత్వం చర్యలతో ఇప్పుడు అది కేవలం 0.45 శాతమే
- విప్లవాత్మక పథకాలు, కార్యక్రమాలతో ఏ, బీ గ్రేడ్‌లలో 91 శాతం సంఘాలు
- నాడు సున్నా వడ్డీని అటకెక్కిస్తే.. మనం పునరుద్ధరించాం
- రాష్ట్ర వ్యాప్తంగా పది రోజుల పాటు ఆసరా ఉత్సవాలు
- 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు రూ.6,419 కోట్ల లబ్ధి

2లో

జీవితకాల వేటు వేసినా.. జైల్లో పెట్టినా..

పోరాడుతూనే ఉంటా..



బీజేపీకి వణుకు, మోదీకి భయం

నాపై వేటు విపక్షాలకు బ్రహ్మాస్త్రమే

నాక్కూడా అత్యుత్తమ కానుక: రాహుల్

- అదానీ నుంచి దృష్టి మళ్లించేందుకే వేటు
- ప్రధాని కళ్లలో భయం స్పష్టంగా చూశాను
- సభలో ఏం మాట్లాడతానోనని వణికిపోయారు
- అదానీ–మోదీ బంధం బయటపడటం ఖాయం
- అప్పటిదాకా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా

అదానీ–మోదీ బంధం ఎక్కడ బయట పడుతుందోనని బీజేపీ సర్కారు నిలువెల్లా వణికిపోతోందని రాహుల్‌గాంధీ ఎద్దేవా చేశారు. దాన్నుంచి దేశం దృష్టి మళ్లించేందుకే తనపై వేటు వేసిందని దుయ్యబట్టారు. అయితే అదే విపక్షాలకు బ్రహ్మాస్త్రంగా మారనుందని జోస్యం చెప్పారు. అన్ని పక్షాలూ ఏకమై బీజేపీపై సమైక్యంగా పోరాడదామంటూ పిలుపునిచ్చారు. అనర్హతలు, ఆరోపణలు, జైలు శిక్షలతో తనను బెదిరించలేరన్నారు. అదానీ అవకతవకలపై పార్లమెంటులో తానేం మాట్లాడతానోనన్న భయాన్ని మోదీ కళ్లలో చూశానన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి బీజేపీ పాతర వేసిందంటూ నిప్పులు చెరిగారు. వాళ్లు చెప్పమన్నట్టల్లా క్షమాపణలు చెప్పేందుకు తాను సావర్కర్‌ను కాదన్నారు. మోదీ–అదానీ బంధాన్ని బయట పెట్టి తీరతామని శపథం చేశారు.

- వివరాలు 6లో

న్యూస్‌రీల్

రోళ్లపాడులో తోడేళ్లు



నంద్యాల జిల్లా రోళ్లపాడు అభయారణ్యంలో ఒకప్పుడు తోడేళ్లు గణనీయంగానే ఉండేవి. కొన్నేళ్ల క్రితం కనుమరుగయ్యాయి. అనూహ్యంగా ఈ ఏడాది జనవరిలో ఒక అధికారికి తోడేలు కనిపించింది. దీంతో వాటి ఉనికిపై దృష్టి పెట్టగా.. రెండు తోడేళ్ల కుటుంబాలు ఇక్కడ సంచరిస్తున్నట్లు తేలింది.

వివరాలు 14లో ▸

విద్యుత్ భారం లేనట్లే



రాష్ట్రంలో గృహ విద్యుత్ వినియోగదారులపై ఈసారి ఎలాంటి భారం పడలేదు. ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ చార్జీలు మినహా ఎలాంటి చార్జీలు పెంచలేదని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి తెలిపారు.

వివరాలు 3లో ▸

బలహీనపడిన ఆవర్తనం



రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం శనివారం బలహీనపడింది. శనివారం రాయలసీమలోని నంద్యాలలో 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత.

వివరాలు 14లో ▸

మిషన్ 6జీ



5జీ సేవలొచ్చిన ఆరు నెలల్లోనే 6జీపై అధ్యయనం కోసం కేంద్ర ప్రభుత్వం విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. 2030 నాటికి దేశంలో 6జీ సేవలు అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. దక్షిణ కొరియా, చైనా, జపాన్ తదితర దేశాల సాంకేతికతతో పోటీపడతామని ప్రకటించింది.

వివరాలు 6లో ▸

పనులు ప్రారంభిస్తే అదనపు రాయితీలు

- జీఐఎస్ ఎంఓయూలు వాస్తవ రూపంలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు
- వీటి పర్యవేక్షణకు సీఎస్ అధ్యక్షతన ఇప్పటికే మానిటరింగ్ కమిటీ ఏర్పాటు
- తాజాగా.. కొత్త పారిశ్రామిక విధానంలో ఎర్లీ బర్డ్ పేరిట ప్రత్యేక ప్రోత్సాహకాలు
- సదస్సు జరిగిన నాటి నుంచి ఆరు నెలల్లో పనులు ప్రారంభించే యూనిట్లకు ఇవి వర్తింపు
- 10 శాతం స్టాంప్‌డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ చార్జీలు తిరిగి చెల్లింపు
- ఇన్‌ఫ్రా వ్యయంలో 50% గరిష్టంగా రూ.కోటి వరకు చెల్లింపు



సాక్షి, అమరావతి: కేవలం పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకోవడమే కాకుండా వాటిని సాధ్యమైనంత తొందరగా వాస్తవ రూపంలోకి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ప్రకటించింది. విశాఖ వేదికగా మార్చి 3–4 తేదీల్లో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ (జీఐఎస్) ఒప్పందాలను త్వరగా వాస్తవరూపంలోకి తీసుకురావడం ద్వారా స్థానిక యువతకు పెద్దఎత్తున్న ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కుదుర్చుకున్న

మిగతా 2వ పేజీలో ▶

కోవిడ్‌పై తాజా మార్గదర్శకాలు

రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం



దేశంలో కరోనా కేసులు పెరిగిపోతుండటంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలన్నింటినీ అప్రమత్తం చేస్తోంది. కరోనాను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్గదర్శకాలు జారీ చేసింది. కరోనా నిబంధనల అమలుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఏ మాత్రం అలసత్వం వద్దని.. వైరస్ నిర్ధారణ పరీక్షలను పెద్ద ఎత్తున పెంచాలని సూచించింది. ఇన్‌ఫ్లూయెంజా కేసులపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని.. ఆస్పత్రులను సన్నద్ధం చేయాలని ఆదేశించింది.

- వివరాలు 14లో

ఏపీ, పశ్చిమ ఆస్ట్రేలియా పరస్పర సహకారం



- వైద్య రంగంలో నూతన సాంకేతికత, ఆవిష్కరణలు ఇచ్చి పుచ్చుకుంటాం
- ఇప్పటికే 8 ఎంవోయూలు చేసుకున్నాం
- రోబోటిక్, స్పేస్ తదితర రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నాం
- వీటి సాంకేతికతను భారత్‌కూ అందిస్తాం
- వైద్య ఆవిష్కరణల్లో మెడ్‌టెక్ జోన్‌ది విశిష్ట స్థానం
- పశ్చిమ ఆస్ట్రేలియా మంత్రి స్టీఫెన్ డాసన్
- మెడ్‌టెక్ జోన్‌లోని పలు సంస్థల ప్రతినిధులతో సమావేశం

3లో

నీట్ కనీస వయో పరిమితిపై


జోక్యం చేసుకోలేం

- తేల్చి చెప్పిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు
- ఓ విద్యార్థిని తండ్రి పిటిషన్ కొట్టివేత



- వివరాలు 3లో

ఇదం జగత్



మనం నమ్మే సంస్థలంటే సీబీఐ, ఈడీనే కదా సార్!!

ఇది మహిళా పక్షపాత ప్రభుత్వం

వైఎస్సార్ ఆసరా మూడో విడత సొమ్ము జమ చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని.. అక్క చెల్లెమ్మలకు విద్య, ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత కల్పించాలని తపిస్తున్న ప్రభుత్వమని, ఇక్కడికి విచ్చేసిన తన అక్కచెల్లెమ్మలే ఇందుకు నిదర్శనమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మహిళలు అన్ని విధాలుగా ఎదగాలని, బాగు పడాలని.. 21వ శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళ రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి, ప్రతి ఇంటి నుంచి రావాలన్న తపన, తాపత్రయంతో గత 45 నెలల పాలన సాగిందని చెప్పారు. ఇప్పటిదాకా వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు రూ.2.25 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఏలూరు జిల్లా దెందులూరులో శనివారం ఆయన వైఎస్సార్ ఆసరా పథకం కింద మూడో విడత నగదు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పది రోజుల పాటు ప్రతి మండలంలో జరగబోయే ఆసరా సంబరాల్లో రాష్ట్రంలో 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో నేరుగా రూ.6,419 కోట్లు జమ చేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కేవలం 45 నెలల్లోనే మహిళా సాధికారత విషయంలో మనందరి ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు, ఫలితాలు ఎంత గొప్పగా ఉన్నాయన్నది స్పష్టంగా కనిపిస్తోందన్నారు. 'నా పాదయాత్ర సందర్భంగా ప్రతి అక్కకూ, చెల్లెమ్మకూ మీ తమ్ముడిగా, అన్నగా మాటిచ్చాను. ఆ రోజు నేను విన్నాను, నేను మీ బాధలు చూశాను, నేను ఉన్నాను అని చెప్పిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తోడుగా ఉంటూ వచ్చాను. అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు 2019 మార్చి 31 వరకు ఉన్న రూ.25,500 కోట్లకు పైగా రుణాల విషయంలో తోడుగా ఉంటామని చెప్పాం. తద్వారా 78,94,169 మంది అక్కచెల్లెమ్మలకు ఇప్పటికే రెండు వాయిదాల్లో రూ.12,758 కోట్లు ఇచ్చాం. ఈ రోజు నుంచి ప్రారంభమై.. పది రోజుల పాటు జరిగే ఆసరా పండగ కార్యక్రమంలో మరో రూ.6,419 కోట్లు నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా జమ అవుతాయి. మొత్తంగా రూ.19,178 కోట్లు లబ్ధి చేకూర్చాం' అని చెప్పారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

వ్యాపార పరంగా అండగా నిలిచాం

- పొదుపు సంఘాలకు ఇస్తున్న ఆసరా డబ్బు ఎలా ఖర్చు చేసుకోవాలన్నది అక్కచెల్లెమ్మల అభిమతానికి వదిలి పెట్టాం. వీటిని పెట్టుబడిగా పెట్టి వ్యాపారం లేదా స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ప్రభుత్వం అన్ని రకాలుగా తోడుగా ఉంది.
- తోడ్పాటు అందించడానికి వ్యాపార దిగ్గజ సంస్థలైన ఎల్ అండ్ టీ, పీ అండ్ జీ, రిలయన్స్, ఐటీసీ, అమూల్, అల్లానా, మహేంద్రా గ్రూప్, తానాగేర్, కాల్ గుడి, హిందూస్తాన్ యూనీలీవర్ వంటి కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుని బ్యాంకులకు కూడా అనుసంధానం చేసి ప్రతి అక్కచెల్లెమ్మలకు వ్యాపార మార్గాలు చూపించేలా అడుగులు వేస్తోంది.
- ఈ 45 నెలల కాలంలోనే మనందరి ప్రభుత్వం చూపిన శ్రద్ధ వల్ల అక్కచెల్లెమ్మలకు ఈరోజు నిత్యావసర సరుకుల షాపులు, వస్త్ర వ్యాపారం, ఆవులు, గేదెల ద్వారా పాడి, గొర్రెలు, మేకల పెంపకం, పౌల్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చేపల పెంపకం, కూరగాయలు, పండ్ల తోటలు, హస్తకళలతో పాటు తమకు నైపుణ్యం ఉన్న ఇతర మార్గాల్లో పెద్ద ఎత్తున వీరందరికీ స్వయం ఉపాధి మార్గాలు చూపించింది.
- ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి అనేక కార్యక్రమాలను క్రోడీకరించాం. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 9,86,616 మంది అక్కచెల్లెమ్మలకు బ్యాంకుల ద్వారా రూ.4,355 కోట్లను అనుసంధానం చేశాం. వారంతా ఇవాళ వివిధ రకాల వ్యాపారాలలో నిమగ్నమై వాళ్ల కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో 2014–2019 మధ్య పొదుపు సంఘాలకు సంబంధించి రూ.14 వేల కోట్ల బ్యాంకు రుణాలు ఇస్తే, ఇవాళ అక్కచెల్లెమ్మలకు సగటున రూ.30 వేల కోట్ల రుణాలు మన ప్రభుత్వం ద్వారా అందుతున్నాయి.

మన పొదుపు సంఘాల వైపు ఇతర రాష్ట్రాల చూపు

- వివిధ బ్యాంకుల ద్వారా ఈ సంఘాలకు ఏటా రూ.30 వేల కోట్లకు పైగా రుణాలు అందుతుండగా.. వాటిని చెల్లించే విషయంలో 99.55 శాతం రికవరీ ఉంది. అంటే ప్రతి అక్కచెల్లెమ్మ తీసుకున్న రుణాల్లో 99.55 శాతం తిరిగి చెల్లిస్తూ.. దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచారు. తద్వారా మన రాష్ట్రంలో ఏం జరుగుతోందని మిగిలిన రాష్ట్రాల వారు వచ్చి పొదుపు సంఘాల విప్లవాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నారు.
- ప్రభుత్వం బ్యాంకర్లతో మాట్లాడి పొదుపు సంఘాలకిచ్చే రుణాల వడ్డీ శాతాన్ని తగ్గించింది. ఇంతకు ముందు రూ.3 లక్షల రుణానికి 13 శాతం ఉండే వడ్డీని 7 శాతానికే తగ్గించాం. రూ.5 లక్షల రుణంపై వడ్డీ 13 శాతం ఉంటే 9.5 శాతానికి తగ్గించాం. ఈ వడ్డీ శాతం ఇంకా తగ్గించేలా బ్యాంకర్లపై ఒత్తిడి తీసుకువస్తాం.
- అక్కచెల్లెమ్మలకు మంచి జరగాలని ఇంత బాధ్యతగా చేస్తున్నాం. వారు ఏం వ్యాపారం చేస్తున్నారు? ఆదాయం ఎంత వస్తుంది? ఏ మేరకు వడ్డీ రీజనబుల్? ఎంత శాతం కన్నా వడ్డీ ఎక్కువ ఉండకూడదు.. తదితర విషయాలు చెప్పి, మీ తరఫున బ్యాంకులతో మాట్లాడుతూ బాధ్యతగా అడుగులు వేస్తున్న ప్రభుత్వమిది.

నాడు రుణ మాఫీ కాదు.. పథకాలే రద్దు

- చంద్రబాబు హయాంలో అక్కచెల్లెమ్మలందరికీ రుణాలు మాఫీ చేస్తాం.. ఎన్నికల వేళ ఎవరూ వాటిని కట్టొద్దని చెప్పారు. ఎన్నికలయ్యాక అక్కచెల్లెమ్మలతో పని అయిపోవడంతో ఆ హామీని గాలికి వదిలేశారు. వారి రుణాల మాఫీ కథ దేవుడెరుగు.. 2016 అక్టోబర్ నుంచి వారి తరఫున కట్టాల్సిన సున్నా వడ్డీ పథకాన్ని సైతం రద్దు చేసిన దుస్థితి చూశాం.
- అలాంటి దారుణమైన పరిస్థితుల్లో అక్కచెల్లెమ్మలకు తోడుగా, అండగా ఉంటూ బ్యాంకులకు వాళ్లు కట్టాల్సిన వడ్డీని చెల్లిస్తున్నాం. 2016 అక్టోబర్‌లో నిలిచిపోయిన సున్నా వడ్డీ పథకాన్ని తిరిగి తీసుకువచ్చి రూ.3,615 కోట్లు సున్నా వడ్డీ కింద కింద చెల్లించాం. తద్వారా మహిళా పక్షపాత ప్రభుత్వం అని చెప్పడానికి గర్వ పడుతున్నాం.

మన ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహంతో పొదుపు సంఘాల పని తీరు ఎలా మారిందో అందరికీ కనిపిస్తోంది. గత ప్రభుత్వ పాలనలో దెబ్బతిన్న పొదుపు సంఘాల ఉద్యమం మళ్లీ ఊపిరి పోసుకుంది. తద్వారా ఈ రోజు 91 శాతానికి పైగా సంఘాలు ఏ, బీ గ్రేడ్‌లలో కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో 18 శాతం సంఘాలు ఎన్‌పీఏలు.. ఓవర్ డ్యూస్‌గా ఉంటే, ఈ రోజు అది కేవలం 0.45 శాతం మాత్రమే. అక్కచెల్లెమ్మల పట్ల మన ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం.
- సీఎం వైఎస్ జగన్



ప్రసంగిస్తున్న సీఎం వైఎస్ జగన్



సభకు హాజరైన మహిళా జనసందోహంలో ఒక భాగం

నామినేటెడ్ పదవులు, పనుల్లోనూ 50%

- నామినేటెడ్ పదవుల్లో 50 శాతం పోస్టులు అక్కచెల్లెమ్మలకే రావాలని ఏకంగా అసెంబ్లీలోనే చట్టం చేశాం. నామినేషన్ ద్వారా ఇచ్చే కాంట్రాక్టు పనుల్లో కూడా 50 శాతం ఇవ్వాలని చట్టం చేశాం. ఏ రాజకీయ పదవి చూసినా.. ఎంపీపీ నుంచి జెడ్పీ చైర్‌పర్సన్ వరకు, మున్సిపల్ చైర్మన్ నుంచి కార్పొరేషన్ మేయర్ వరకు గుడి చైర్మన్ నుంచి ఏఎంసీ చైర్మన్ పదవుల వరకు ఏ పదవిలో చూసినా 50 శాతం అక్కచెల్లెమ్మలు కనిపిస్తున్నారు.
- అక్కచెల్లెమ్మలు ఎక్కడకు వెళ్లినా ధైర్యంగా వెళ్లాలని, వారి రక్షణ కోసం దేశంలో ఎక్కడా కనీవినీ ఎరుగని విధంగా దిశ యాప్‌ను తీసుకొచ్చాం. దీని ద్వారా 1.17 కోట్ల మంది ఈ యాప్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఎవరికి ఆపద వచ్చినా ఎక్కడికి వెళ్లినా యాప్‌లోని ఎస్‌ఓఎస్ బటన్ నొక్కినా, లేక సెల్‌ఫోను ఐదు సార్లు ఊపినా వెంటనే పోలీసు సోదరుడు పది నిమిషాల్లో అక్కడికి చేరుకుని అండగా నిలిచే గొప్ప వ్యవస్థను తీసుకొచ్చాం. ఈ రోజు దిశ యాప్ ద్వారా 26 వేల మంది అక్కచెల్లెమ్మలకు మంచి జరిగింది.

ఈ ప్రభుత్వం.. మీ ప్రభుత్వం..

ఈ ప్రభుత్వం మీ ప్రభుత్వం.. వివక్ష మీద పోరాటం చేస్తున్న ప్రభుత్వం. కోట్ల మంది అక్క చెల్లెమ్మలు తమ అన్నకు రక్షా బంధనం కట్టిన ప్రభుత్వం. ప్రతి రూపాయి కూడా మన అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతుంది. వారికి ఇస్తే కుటుంబాలు బాగు పడతాయని నమ్మిన ప్రభుత్వం ఇది. దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా మహిళా సంక్షేమం మీద ఇన్ని రంగాలలో వారిని అభివృద్ధి పథం మీద నడిపించాలని తపన పడుతోంది. వారి రక్షణ మీద కూడా మనలా దృష్టి పెట్టిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదు.

30 లక్షల మందికి ఇళ్ల పట్టాలు

- జగనన్న అమ్మఒడి ద్వారా 44.48 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు, 82 లక్షల మంది పిల్లలకు మంచి చేస్తూ.. రూ.19,674 కోట్లు సాయం చేశాం. వైఎస్సార్ చేయూత ద్వారా 26.39 లక్షల మందికి రూ.14,219 కోట్లు లబ్ధి చేకూర్చాం. వైఎస్సార్ కాపునేస్తం ద్వారా 3.56 లక్షల మందికి రూ.1,518కోట్లు, ఈబీసీనేస్తం ద్వారా మరో 3.94 లక్షల మందికి రూ.596 కోట్లు అందించాం.
- వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ ద్వారా ఇంకో రూ.22,793 కోట్లు అక్కచెల్లెమ్మల చేతిలో పెట్టాం. విద్యా దీవెన ద్వారా 26.99 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు వారి పిల్లల చదువుల కోసం రూ.9,947 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన ద్వారా మరో 22.58 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు వారి పిల్లల వసతి, భోజన సౌకర్యం కోసం రూ.3,363 కోట్లు ఇచ్చాం.
- 30 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు మంచి జరగాలని వారి పేరుతో ఇళ్ల పట్టాలిచ్చాం. వీరిలో 22 లక్షల మంది ఇప్పటికే ఇళ్లు కట్టడం ప్రారంభించారు. ఆ ఇళ్లు పూర్తయితే ఒక్కో ఇంటి విలువ రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలు వేసుకున్నా.. ప్రతి అక్కచెల్లెమ్మ చేతిలో అంత డబ్బు పెట్టినట్టు అవుతుంది. ఇవన్నీ పూర్తయితే ఈ ఒక్క పథకం ద్వారానే రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.3 లక్షల కోట్ల వరకు వారి చేతిలో పెట్టినట్లవుతుంది.

ఈ కార్యక్రమంలో మంత్రులు రోజా, తానేటి వనిత, ఉషాశ్రీచరణ్, కొట్టు సత్యనారాయణ, విశ్వరూప్, కారుమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



వైఎస్సార్ ఆసరా మూడో విడత సాయం కింద లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్



పొదుపు సంఘాల మహిళలు, ప్రజాప్రతినిధులతో సీఎం వైఎస్ జగన్



వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన సీఎం వైఎస్ జగన్

అక్కచెల్లెమ్మల ఆనందమే సీఎం ధ్యేయం

అక్కచెల్లెమ్మలు ఆనందంగా ఉండటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ధ్యేయం. మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాలతో పాటు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలతో మహిళా సాధికారతకు పాటు పడుతున్న ఘనత సీఎందే. వివిధ మార్గాల్లో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు.

– బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి

బాబు మోసం చేస్తే.. జగన్ ఆదుకున్నారు

సీఎం వైఎస్ జగన్ సహకారంతో దెందులూరులో రూ.1900 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం. రూ.85 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్, రూ.70 కోట్లతో మంచినీటి పథకం, నూజివీడు – దెందులూరు మధ్య తమ్మిలేరుపై బ్రిడ్జి శంకుస్థాపన, సీహెచ్‌సీ ప్రారంభోత్సవం సీఎం చేతుల మీదుగా జరగడం ఆనందంగా ఉంది. డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని నాడు చంద్రబాబునాయుడు ఇదే దెందులూరులో హామీ ఇచ్చి మోసం చేశారు. సీఎం జగన్ చెప్పిన మాట మేరకు డ్వాక్రా రుణాల చెల్లింపు దిశగా దెందులూరు వేదికగా మరో అడుగు ముందుకు వేయడం ఆనందంగా ఉంది

– కొఠారు అబ్బయ్యచౌదరి, దెందులూరు ఎమ్మెల్యే

కలకాలం సీఎం చల్లగా ఉండాలి



వైఎస్సార్ ఆసరా కార్యక్రమం మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది. ఈ పథకం ద్వారా మా గ్రూప్ సభ్యులకు రూ.2.95 లక్షలు వచ్చాయి. నా వాటాగా రూ.27,400 దక్కాయి. గత రెండు విడతల ఆసరా కార్యక్రమం ద్వారా అందిన మొత్తాలతో కుట్టు మిషన్, జిగ్ జాగ్ మిషన్ కొనుగోలు చేసి, టైలరింగ్ ద్వారా రోజుకు రూ.500 నుంచి రూ.700 వరకు సంపాదిస్తున్నా. పిల్లలను చదివించుకుంటున్నా. చిన్న కొడుకు 8వ తరగతి చదువుతున్నాడు. జగనన్న ఇచ్చిన ట్యాబ్‌తో బాగా చదివి క్లాస్‌లో ఫస్ట్ ర్యాంక్‌లో నిలిచాడు. కలకాలం మీరు (సీఎం) చల్లగా ఉండాలి.

– ఎండీ.రుబీనా బేగం, 48వ డివిజన్, ఏలూరు

మహిళల జీవితాల్లో వెలుగులు



వైఎస్సార్ ఆసరా ద్వారా మా గ్రూపునకు రూ.5 లక్షలు అందింది. ఇందులో నా వాటాకు తోడుగా ఉన్నతి, స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకుని ట్రాక్టర్ కొనుగోలు చేశాను. నా భర్తకు రోడ్డు ప్రమాదం కారణంగా కాలు విరిగి పోవడం వల్ల ప్రస్తుతం కుటుంబాన్ని నేనే నడిపిస్తున్నాను. ఆరోగ్యశ్రీ ద్వారా నా భర్తకు ఉచితంగా వైద్యం అందింది. వైఎస్సార్ ఆసరా నా లాంటి మహిళలు లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతోంది. మహిళల సంక్షేమం కోసం ఇంతలా తపించే సీఎం వైఎస్ జగన్‌కు దేవుడి ఆశీస్సులు, ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికీ ఉంటాయి.

– కలపాల గంగారత్నకుమారి, దొరమామిడి, బుట్టాయగూడెం మండలం

పనులు ప్రారంభిస్తే అదనపు రాయితీలు

▶ మొదటి పేజీ తరువాయి

ఒప్పందాల కోసం 2023–27 నూతన పారిశ్రామిక విధానంలో ప్రత్యేకంగా ఎర్లీబర్డ్ ప్రాజెక్ట్స్ పేరుతో పలు ప్రోత్సాహకాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఈ సదస్సులో మొత్తం 386 పెట్టుబడుల ఒప్పందాలు కుదరగా, వీటిద్వారా రూ.13,11,468 కోట్ల విలువైన పెట్టుబడులు.. 6,07,383 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనుంది. ఇంత భారీస్థాయిలో ఉపాధి లభించే అవకాశం ఉండటంతో ఈప్రాజెక్టులకు త్వరితగతిన అన్ని అనుమతులూ మంజూరు చేస్తూ పనులు మొదలుపెట్టేలా చూడటం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఇప్పటికే 17 మంది సభ్యులతో ఒక మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.

ఆర్నెల్లల్లో మొదలు పెడితే ప్రోత్సాహకాలు

విశాఖ గ్లోబల్ సమ్మిట్ జరిగిన తేదీ నుంచి ఆర్నెలల్లో నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రాజెక్టులకు ఎర్లీబర్డ్ కింద పలు ప్రోత్సాహకాలను నూతన పారిశ్రామిక విధానం–2023–27లో పేర్కొన్నారు. ఈ ప్రోత్సాహకాలతో పాటు ఆర్నెలల్లో నిర్మాణ పనులు ప్రారంభించిన వారికి అదనపు ప్రోత్సాహకాలను ఇవ్వనున్నారు. ఈ ప్రాజెక్టులకు 100 శాతం స్టాంప్ డ్యూటీ రీయింబర్స్, 100 శాతం ల్యాండ్ కన్వర్షన్ చార్జీలు రీయింబర్స్ చేయనున్నారు. అలాగే, ఈ ప్రాజెక్టుకు అవసరమైన మౌలిక వసతుల కల్పన వ్యయంలో 50 శాతం గరిష్టంగా రూ.కోటి వరకు తిరిగి చెల్లిస్తారు. ప్రపంచంలోని అత్యుత్తమమైన కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడంతో వాటితో సాధ్యమైనంత త్వరగా పనులు ప్రారంభించి స్థానిక ఉపాధితో పాటు రాష్ట్ర ఆదాయం పెంచుకునేందుకు ఈ ప్రత్యేక రాయితీలను ప్రతిపాదించినట్లు పాలసీలో పేర్కొన్నారు. మధ్య తరహా, లార్జ్, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులకు పాలసీలో పేర్కొన్న రాయితీలకు అదనంగా ఎర్లీ బర్డ్ ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు పాలసీలో వివరించారు.

నూతన పారిశ్రామిక పాలసీ-2023-27 ప్రత్యేకతలు..

మధ్యతరహా పరిశ్రమలకు

ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ/ఎస్‌జీఎస్టీ:	ఎఫ్‌సీఐలో 15 శాతం గరిష్టంగా రూ.2.5 కోట్లు, 5 వార్షిక వాయిదాల్లో చెల్లింపు లేదా ఐదేళ్ల పాటు 50% నికర ఎస్‌జీఎస్టీ
ఐపీ అక్విజిషన్:	75 శాతం పరిమితి గరిష్టంగా రూ.10 లక్షలు
టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ :	50 శాతం గరిష్టంగా రూ.25 లక్షలు

భారీ పరిశ్రమలు

- వీటిని 3 విభాగాలుగా కేటాయించి 50% నుంచి 100% ఎస్‌జీఎస్టీ మినహాయింపు ఐదేళ్లపాటు లభిస్తుంది.
- మెగా, అల్ట్రా మెగా ఇండస్ట్రీస్‌కు వారి పెట్టుబడి, ఉపాధి కల్పన ఆధారంగా టైలర్ మేడ్ ఇన్సెంటివ్స్ ఇస్తారు.

ఎర్లీబర్డ్ ప్రోత్సాహకాలు

- 100% స్టాంప్ డ్యూటీ రీ యింబర్స్‌మెంట్
- 100% ల్యాండ్ కన్వర్షన్ చార్జీల రీ యింబర్స్‌మెంట్
- మౌలిక వసతుల కల్పన వ్యయంలో 50 శాతం గరిష్టంగా రూ.కోటి రీయింబర్స్‌మెంట్.






చిన్నారులు దేదీప్య, పి.వెంకటలక్ష్మి, కె.సెఫెల్, భవ్యశ్రీ మల్లిక ఆరోగ్య పరిస్థితి గురించి సీఎం వైఎస్ జగన్‌కు వివరిస్తున్న వారి తల్లులు (ఎడమ నుంచి కుడికి)

నేను విన్నాను.. నేను ఉన్నాను

- సీఎం వద్ద గోడు వెళ్లబోసుకున్న బాధితులు
- తక్షణ స్పందన.. 9 మందికి రూ.లక్ష చొప్పున సాయం
- గంటల వ్యవధిలో చెక్కులు అందజేత

దెందులూరు : 'నేను విన్నాను.. నేను ఉన్నాను..' అని సీఎం వైఎస్ జగన్ చెప్పారంటే బాధితులకు తప్పక న్యాయం జరుగుతుందని మరోమారు రుజువైంది. శనివారం ఏలూరు జిల్లా దెందులూరు పర్యటనకు వచ్చిన సీఎంను హెలిప్యాడ్ వద్ద తొమ్మిది మంది బాధితులు వేర్వేరుగా కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని విన్నవించారు. ప్రతి ఒక్కరి కష్టాన్ని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. అధైర్య పడకండని భరోసా ఇచ్చారు. వారికి మంచి వైద్యం అందేలా చూడాలని, తక్షణ సాయంగా రూ.లక్ష చొప్పున అందజేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. గంటల వ్యవధిలోనే దెందులూరు, ఉంగుటూరు, గోపాలపురం ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, పుప్పాల వాసుబాబు, తలారి వెంకట్రావు, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌లు నేరుగా ఆస్పత్రిలో ఉన్న బాధితుల వద్దకు వెళ్లి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, చింతలపూడి ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు పాల్గొన్నారు.

బాధితులు వీరే..

పేరు	ఊరు	జబ్బు
ఇడుపల్లి ప్రసాద్	దెందులూరు	శ్వాసకోశ వ్యాధి
కొంగర సెఫెల్	దెందులూరు	అనోరెక్టల్‌మాల్ ఫార్మేషన్
క్రాంతి ప్రసాద్	దెందులూరు	బ్రెయిన్ ట్యూమర్
అర్జున్	దెందులూరు	కిడ్నీ వ్యాధి
భవ్యశ్రీ మల్లిక	కొవ్వలి	గుండె సంబంధిత వ్యాధి
మోషేన్‌రాజు	రాయన్నపాలెం	కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్
పెనుబోయిన కృపారావు	రాయన్నపాలెం	కిడ్నీల సమస్య
కుప్పల దేదీప్య	ఉంగుటూరు	పుట్టుకతోనే లివర్ సమస్య
పెండెం వెంకటలక్ష్మి	ద్వారకా తిరుమల	వినికిడి లోపం







తమ ఆరోగ్య సమస్యలను సీఎం వైఎస్ జగన్‌కు వివరిస్తున్న పి.కృపారావు, ఇ.ప్రసాద్, క్రాంతి ప్రసాద్, కె.అర్జున్, మోషేరాజు (ఎడమ నుంచి కుడికి)

క్లుప్తంగా...

ఎస్సీ గురుకులాల్లో ప్రవేశాలకు 31 వరకు గడువు

మంత్రి మేరుగ నాగార్జున వెల్లడి

సాక్షి, అమరావతి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2023–24 విద్యా సంవత్సరానికి ప్రవేశాల దరఖాస్తు తేదీని పొడిగించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున వెల్లడించారు. శనివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 189 ఎస్సీ గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ గడువు మార్చి 24వ తేదీతో ముగిసిందని తెలిపారు. దీన్ని మార్చి 31వ తేదీ వరకు పొడిగిస్తున్నామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు https://apgpcet.apcfss.in అనే వెబ్ సైట్ ద్వారా, ఇంటర్లో ప్రవేశం కోరే విద్యార్థులు https://apgpcet.apcfss.in/Inter అనే వెబ్ సైట్ ద్వారా తమ దరఖాస్తులను ఈనెల 31వ తేదీ లోగా సమర్పించాలని నాగార్జున కోరారు. గురుకుల సీట్ల కేటాయింపులో ఎస్సీలకు 75 శాతం, బీసీ–సీ కేటగిరీకి చెందిన క్రిస్టియన్ దళితులకు 12శాతం, ఎస్టీలకు 7శాతం, బీసీలకు 6 శాతం, ఓసీలకు 2శాతం రిజర్వేషన్ల ప్రకారంగా కేటాయిస్తారని వివరించారు.

నేటి నుంచి విజయవాడ-షిర్డీ విమాన సర్వీస్ ప్రారంభం

గన్నవరం: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం(గన్నవరం) నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం షిర్డీకి ఆదివారం నుంచి ఇండిగో సంస్థ విమాన సర్వీసులను ప్రారంభించనుంది. 78 సీట్ల సామర్థ్యం కలిగిన ఏటీఆర్–72 విమానం ప్రతిరోజు మధ్యాహ్నం 12.25 గంటలకు బయలుదేరి 3 గంటలకు షిర్డీ చేరుకుంటుంది.అదే విధంగా షిర్డీ నుంచి మధ్యాహ్నం 2.20 గంటలకు విమానం బయలుదేరి సాయంత్రం 4.35 గంటలకు ఇక్కడికి చేరుతుంది. విజయవాడ–షిర్డీ మధ్య మొదటి సారిగా నడుపుతున్న ఈ విమాన సర్వీస్‌కు ప్రయాణికుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే మొదటి వారం రోజుల పాటు 80 శాతానికిపైగా టికెట్లు బుకింగ్ జరిగినట్లు ఎయిర్‌పోర్ట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

రాష్ట్రంలో గంజాయి విస్తరిస్తోంది: చంద్రబాబు

సాక్షి, అమరావతి: తిరుమలలో గంజాయి వార్త తనను షాక్‌కు గురిచేసినట్లు టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో గంజాయి భూతం రోజురోజుకూ విస్తరిస్తున్నదనడానికి తిరుమలలో అది దొరకడమే నిదర్శనం అన్నారు. పరమ పవిత్ర పుణ్యక్షేత్రంలో ఇలాంటి పరిస్థితి అత్యంత ఆవేదన కలిగిస్తుందని పేర్కొన్నారు. భక్తుల మనోభావాల విషయంలో ప్రభుత్వం బాధ్యతగా స్పందించాలని కోరారు.

రెవెన్యూ పెరిగినా సంక్షేమంపై పెరిగిన ఖర్చు శూన్యం

టీడీపీ నేత యనమల రామకృష్ణుడు

సాక్షి, అమరావతి: రెవెన్యూ రాబడులు 28.53 శాతం మేర పెరిగినా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంపై ఖర్చు చేసింది అంతంత మాత్రమేనని టీడీపీ నేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. కాగ్ నివేదిక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత భయానకంగా ఉందో ఎత్తి చూపిందని శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదాయ–వ్యయాలు, అప్పులు, అభివృద్ధిపై వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చెబుతున్న లెక్కలు అసత్యాలని విమర్శించారు. మూలధన వ్యయం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో సగటున 14.41 శాతం ఉండగా, రాష్ట్రంలో మాత్రం 9.21 శాతానికి పడిపోవడం ఈ ప్రభుత్వ విధానాలకు నిదర్శనమని తెలిపారు. జీఎస్‌డీపీలో రాష్ట్ర అప్పుల శాతం 20 శాతానికి మించకూడదని ఎఫ్ఆర్‌బీఎం చెబుతుంటే రాష్ట్ర అప్పులు మాత్రం 40 శాతానికి మించిపోయాయని పేర్కొన్నారు. వస్తున్న ఆదాయానికి మించి ఖర్చులు తారాస్థాయికి చేరడంతో రెవెన్యూ లోటు భారీగా పెరిగిపోయిందని తెలిపారు. కొత్త అప్పుల్లో 80 శాతం మొత్తాన్ని పాత అప్పులు తీర్చేందుకే ఉపయోగిస్తున్న విషయం స్పష్టమైందని పేర్కొన్నారు. కాగా, వైఎస్సార్ జిల్లాలో పశుసంవర్థక శాఖధికారి అచ్చెన్న మృతిపై విచారణ జరిపించాలని టీడీపీ నేత వర్ల రామయ్య జాతీయ ఎస్సీ కమిషన్‌తోపాటు డీజీపీకి లేఖలు రాశారు.

బత్తాయి.. భలే భలే..

విదేశాల్లో మంచి డిమాండ్

- పండ్లను ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు
- సాగులో ఏపీదే పైచేయి
- సగానికి పైగా ఉత్తరాది రాష్ట్రాలకే ఎగుమతి
- హైదరాబాద్, బెంగళూరు, చెన్నై మార్కెట్లకూ మన పంట



సాక్షి, అమరావతి: మోసంబిగా పిలిచే బత్తాయి పండ్లకు ఉత్తరాది రాష్ట్రాల్లో మంచి గిరాకీ ఉంది. ఏపీలో సాగవుతున్న బత్తాయిల్లో సగానికి పైగా ఢిల్లీ, యూపీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ఎగుమతి అవుతుండగా.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై మార్కెట్లకు సైతం ఏపీ నుంచే వెళ్తున్నాయి. కొంతకాలంగా బెంగళూరు, ఢిల్లీ నుంచి నేపాల్‌కు ఎగుమతి చేస్తున్న వ్యాపారులు ఇకనుంచి సింగపూర్, మలేషియా, అమెరికా, బ్రిటన్, ఐర్లాండ్ తదితర దేశాలకు కూడా ఎగుమతి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కరోనా తర్వాత ప్రపంచవ్యాప్తంగా బత్తాయి పండ్లకు డిమాండ్ పెరిగింది. దీంతో ఈ ఏడాది పెద్దఎత్తున ఎగుమతి చేసేందుకు వ్యాపారులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జ్యూస్ ఎక్కువగా వచ్చే సాతుగుడి రకం బత్తాయిలను బెంగుళూర్, చెన్నై, ఢిల్లీ నుంచి విదేశాలకు పంపించనున్నారు.

ఏపీలోనే సాగు అధికం

బత్తాయి సాగు, దిగుబడుల విషయంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ పండే బత్తాయి పండ్లకు దేశవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. సాగు విస్తీర్ణంలో సగానికి పైగా రాయలసీమ జిల్లాల్లోనే కేంద్రీకృతమై ఉంది. రాష్ట్రంలో సాతుగుడి, చీని రకాల బత్తాయి సాగవుతుండగా.. రైతులు ఏటా రెండు పంటలు తీస్తున్నారు. 2018–19లో రాష్ట్రవ్యాప్తంగా 2.14 లక్షల ఎకరాల్లో బత్తాయి సాగయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా సాగు విస్తీర్ణం 2.85 లక్షల ఎకరాలకు విస్తరించింది. నాణ్యతకు పెద్దపీట వేస్తూ ఉత్తమ యాజమాన్య పద్ధతులపై రైతులకు తోట బడుల పేరిట శిక్షణ ఇస్తుండటంతో దిగుబడులు కూడా గణనీయంగా పెరిగాయి. రాష్ట్రంలో పండే పంటలో 85 శాతం ఉత్తరాది రాష్ట్రాలకు ఎగుమతి అవుతుండగా.. 15 శాతం మాత్రమే దక్షిణాది రాష్ట్రాలకు వెళుతోంది.

మొదలైన ఎగుమతులు

రాష్ట్రంలో సాగయ్యే బత్తాయిల్లో సగానికి పైగా ఢిల్లీలోని ఆజాద్‌పూర్ మార్కెట్ ద్వారా ఉత్తరాది రాష్ట్రాలకు వెళుతోంది. ప్రస్తుతం బత్తాయి కోతలు ప్రారంభం కాగా.. కళ్లాల నుంచే కొనుగోలు చేసేందుకు వ్యాపారులు క్యూ కడుతున్నారు. ఢిల్లీ మార్కెట్ నుంచి ఆర్డర్లు కూడా మొదలయ్యాయని అనంతపురానికి చెందిన వ్యాపారి శ్రీనివాసరావు తెలిపారు. ఈసారి విదేశాలకు సైతం బత్తాయిల ఎగుమతికి వ్యాపారులు పూనుకోవడంతో ధర కూడా మరింతగా పెరుగుతుందని అంచనా వేస్తున్నామన్నారు.

ఐదేళ్లలో బత్తాయి సాగు విస్తీర్ణం.. దిగుబడులు ఇలా

సంవత్సరం	విస్తీర్ణం (లక్షల హెక్టార్లలో)	దిగుబడి (లక్షల టన్నుల్లో)
2018-19	2.10	20.55
2019-20	2.77	26.63
2020-21	2.88	26.63
2021-22	2.80	22.41
2022-23	2.85	22.67
		(ముందస్తు అంచనా)

ధర బాగుంది



ఈసారి బత్తాయి పంట బాగుంది. రికార్డు స్థాయిలోనే దిగుబడి నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో టన్ను రూ.35 వేల నుంచి రూ.40 వేల మధ్య పలుకుతోంది. గతంలో ఎప్పుడూ ఈ సమయంలో ఇంత రేటు పలికిన సందర్భాలు లేవు. ఈసారి టన్ను రూ.లక్ష మార్క్‌ను అందుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నాం.
– ఎం.వెంకటేశ్వర్లు, అడిషనల్ డైరెక్టర్, ఉద్యాన శాఖ

ఏపీ, పశ్చిమ ఆస్ట్రేలియా పరస్పర సహకారం



సమావేశానికి హాజరైన ప్రతినిధులు

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ – పశ్చిమ ఆస్ట్రేలియా ప్రభుత్వాలు వైద్య రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలను పరస్పరం ఇచ్చిపుచ్చుకోనున్నట్లు పశ్చిమ ఆస్ట్రేలియా ఇన్నోవేషన్, డిజిటల్ ఎకానమీ, మెడికల్ రీసెర్చి మంత్రి స్టీఫెన్ డాసన్ తెలిపారు. శనివారం విశాఖలోని ఏపీ మెడ్‌టెక్ జోన్‌లోని పలు సంస్థలను డాసన్ నేతృత్వంలోని వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రభుత్వ బృందం సందర్శించింది. అనంతరం మంత్రి డాసన్ మీడియా సమావేశంలో మాట్లాడారు. పరస్పర సహకారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఇప్పటికే ఎనిమిది ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెప్పారు. అవి సత్వరమే కార్యరూపం దాల్చేలా రెండు ప్రభుత్వాలు చర్యలు కూడా చేపట్టాయన్నారు. వెస్టర్న్ ఆస్ట్రేలియాకు, ఆంధ్రప్రదేశ్‌కు దగ్గర పోలికలున్నాయని చెప్పారు. సుదీర్ఘ తీర ప్రాంతం, వనరుల లభ్యత వంటి వాటిలో సామీప్యత ఉందన్నారు. రోబోటిక్, ఆటోమేషన్, స్పేస్, రక్షణ, ఇంధన రంగాలపై తాము 60 ఏళ్లుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని, వీటి సాంకేతికతను భారత్‌కూ అందిస్తామని తెలిపారు. తమ విద్యార్థులను భారత్‌లో విద్యాభ్యాసానికి పంపిస్తామన్నారు. ఏపీ మెడ్‌టెక్ జోన్ అద్భుత ఆవిష్కరణలతో ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోందని కొనియాడారు. కోవిడ్–19 సమయంలో మెడ్‌టెక్ జోన్ జరిపిన పరిశోధనలు ప్రపంచానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. కోవిడ్‌తో వైద్యపరమైన అనేక సవాళ్లు ఎదురయ్యాయని, వాటిని వైద్య సాంకేతికతతో ఎదుర్కొగలుగుతున్నామని, వ్యాక్సిన్‌తో ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని తెలిపారు. అంతకుముందు మెడ్‌టెక్ జోన్‌లో వివిధ సంస్థల ప్రతినిధులు, స్టార్టప్‌లతో మంత్రి డాసన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సమావేశంలో డాసన్ మాట్లాడుతూ వైద్య రంగంలో అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా మేధావులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. వైద్య, ఆరోగ్య పరిశోధకులకు మూడు, ఐదు సంవత్సరాల ఫెలోషిప్‌లను అందిస్తున్నట్లు తెలిపారు. అత్యధిక వృద్ధి సామర్థ్యం కలిగిన స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చేందుకు పెర్త్ ల్యాండింగ్ ప్యాడ్ కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. సాంకేతిక రంగంలోని కంపెనీలు వెస్టర్న్ ఆస్ట్రేలియాలో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలను వృద్ధి చేసుకోవచ్చని సూచించారు. ఏపీ మెడ్‌టెక్ జోన్ ఎండీ, సీఈవో జితేంద్రశర్మ మాట్లాడుతూ జీ–20లో భాగంగా వెస్టర్న్ ఆస్ట్రేలియా మెడ్‌టెక్ జోన్‌తో జీ2జీ ఒప్పందానికి ఆలోచన చేయాలని కోరారు. సమావేశంలో వెస్టర్న్ ఆస్ట్రేలియా ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ట్రేడ్ కమిషనర్ (ఇండియా–గల్ఫ్ రీజియన్) నషీద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సమసిన 'కబడ్డీ' వివాదం

వెంకటరెడ్డి, శ్రీకాంత్ వర్గానికి గుర్తింపు జారీ చేసిన ఏకేఎఫ్ఐ

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ గుర్తింపు వివాదానికి తెరపడింది. నాలుగేళ్లుగా రెండు వర్గాల మధ్య కొనసాగుతున్న వివాదానికి అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఏకేఎఫ్ఐ) శనివారం ముగింపు పలికింది. జి.వెంకటరెడ్డి, వై.శ్రీకాంత్ అధ్యక్ష, కార్యదర్శులుగా కొనసాగుతున్న సంఘానికే గుర్తింపునిస్తూ ఏకేఎఫ్ఐ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రెండు వర్గాలు పరస్పరం రాష్ట్ర హైకోర్టు, ఢిల్లీ హైకోర్టులో కేసులు దాఖలు చేసుకున్నాయి. వీటిపై ఇటీవల కోర్టులు తీర్పులను వెలువరించాయి. ఆయా తీర్పులను ఈ నెల 20వ తేదీ నుంచి ఏకేఎఫ్ఐ అడ్మినిస్ట్రేటర్ ఎస్పీ గార్గ్ పరిశీలించారు. ఇరువర్గాలను పిలిచి ఢిల్లీలో విచారణ చేశారు. కోర్టు తీర్పులు వెంకటరెడ్డి, శ్రీకాంత్ వర్గానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో వారి నేతృత్వంలోని అసోసియేషన్‌కు ఫెడరేషన్ గుర్తింపును ఇచ్చింది. అదేవిధంగా ప్రత్యర్థి సంఘ ప్రతినిధులైన కేఈ ప్రభాకర్, వీర్లంకయ్యలు నేషనల్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ కోడ్ (ఎన్ఎస్‌డీసీ) ప్రకారం సంఘంలో ప్రతినిధులుగా కొనసాగడానికి అనర్హులని ఏకేఎఫ్ఐ ఉత్తర్వుల్లో పేర్కొంది.

అణచివేతకు గురైన నన్ను సీఎం ఆదుకున్నారు

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ



ఎమ్మెల్సీ జయమంగళను సన్మానిస్తున్న పెద్దింట్లమ్మ దేవస్థానం ఈవో గోపాలరావు

కైకలూరు: తెలుగుదేశం పార్టీ తనను అణచివేయడానికి ప్రాధాన్యత ఇస్తే... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనను ఆదుకుని ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని జయమంగళ వెంకటరమణ చెప్పారు. ఎమ్మెల్సీగా విజయం సాధించిన తర్వాత ఏలూరు జిల్లాలోని కొల్లేటికోట పెద్దింట్లమ్మను శనివారం జయమంగళ వెంకటరమణ దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ జయమంగళను పెద్దింట్లమ్మ దేవస్థాన ఈవో గోపాలరావు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను పక్కన కూర్చోబెట్టుకుని కొల్లేరు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కొల్లేరులో పేద ప్రజలకు భూముల పంపిణీకి కృషి చేస్తానని జయమంగళ చెప్పారు.

నీట్ కనీస వయో పరిమితిపై జోక్యం చేసుకోలేం

సాక్షి, అమరావతి : జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)కు హాజరయ్యేందుకు కనీస వయో పరిమితి 17 సంవత్సరాలుగా నిర్ణయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. ఈ విషయంలో ఏ రకంగానూ జోక్యం చేసుకోలేమంది. కనీస వయస్సును 17 సంవత్సరాలుగా నిర్ణయించడం సమానత్వపు హక్కును హరించినట్లు కాదని స్పష్టంచేసింది. ఇదే అంశంపై జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తూ ఉమ్మడి హైకోర్టు గతంలోనే తీర్పునిచ్చిందని, ఓసారి తేలిన అంశంలో మరోసారి జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఇటీవల తీర్పునిచ్చింది.నీట్‌కు కనీస వయోపరిమితి నిబంధనను కొట్టేయాలంటూ వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఓ మైనర్ విద్యార్థిని తండ్రి నాగ మునుస్వామి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషనర్ తరపు న్యాయవాది అనూప్ కౌశిక్ వాదనలు వినిపిస్తూ, ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని, సమానత్వ, వ్యక్తిగత స్వేచ్ఛను హరిస్తోందని అన్నారు. పిటిషనర్ కుమార్తెకు నీట్ అర్హత వయస్సుకు నాలుగు రోజులు తక్కువ ఉందన్నారు. పరీక్షకు అనుమతించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తరపున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ (డీఎస్‌జీ) ఎన్.హరినాథ్, జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) తరపున న్యాయవాది ఎస్.వివేక్ చంద్రశేఖర్‌లు వాదనలు వినిపిస్తూ.. ఇదే అంశంపై గతంలో దాఖలైన వ్యాజ్యాలను ఉమ్మడి హైకోర్టు కొట్టేసిందని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. వీరి వాదనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం.. ఉమ్మడి హైకోర్టు ధర్మాసనం ఇదే అంశంపై తీర్పునిచ్చినప్పుడు దానికి విరుద్ధంగా స్పందించలేమంది. పరీక్ష రాసేందుకు నాలుగు రోజులు తక్కువైనా, ఒక్క రోజు తగ్గినా కూడా తాము ఏమీ చేయలేమని స్పష్టం చేసింది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రాయితీపై 'జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్' ప్లాట్లు

ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

సాక్షి, అమరావతి: మధ్య ఆదాయ వర్గాల (ఎంఐజీ) కోసం సీఆర్డీఏ పరిధిలో ఉన్న మంగళగిరిలోని 'జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్'లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని రకాల ప్రభుత్వ అనుమతులతో తీర్చిదిద్దిన ఈ ప్లాట్లలో 10 శాతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రిజర్వు చేయడంతో పాటు జీవో నం.38 ప్రకారం ధరలో 20 శాతం రాయితీ కల్పించినట్లు ఆయన వివరించారు. ఇక్కడి ఎంఐజీ లే అవుట్‌లో 200 చ.గ.ప్లాట్లు 58, 240 చ.గ.ప్లాట్లు 188 అందుబాటులో ఉన్నాయన్నారు. ప్లాటు ధర చదరపు గజానికి రూ. 17,499గా నిర్ణయించామని, మౌలిక సదుపాయాల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఒప్పందం చేసుకున్న నెల రోజుల్లోపు ప్లాట్ ధర మొత్తం ఒకేసారి చెల్లిస్తే 5 శాతం, 40 శాతం అభివృద్ధి ధరపై రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయింపు ఇస్తున్నామన్నారు. కొనుగోలుదారులకు ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. పూర్తి వివరాలను https://migapdtcp.ap.gov.in లేదా https://crda.ap.gov.in వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచామని, ఆసక్తి గలవారు ఏప్రిల్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 0866–2527124 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పునఃపంపిణీ కుదరదు

కృష్ణా జలాలపై తేల్చిచెప్పిన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్

- కేటాయింపుల్లేని ప్రాజెక్టులకే నీటి కేటాయింపుపై విచారణ
- 'పాలమూరు–రంగారెడ్డి' జీవోపై వచ్చే నెలలో విచారణ
- బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు యధాతథం

సాక్షి, అమరావతి: ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు పునఃపంపిణీ చేయడం కుదరదని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ (కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–2) తేల్చి చెప్పింది. నిర్దిష్టమైన కేటాయింపులు లేని ప్రాజెక్టులకు నీటి కేటాయింపుపై మాత్రమే విచారణ చేస్తామని స్పష్టం చేసింది. పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతలకు 90 టీఎంసీలను కేటాయిస్తూ తెలంగాణ జారీ చేసిన జీవో రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన ఇంటర్ లొకేటరీ అప్లికేషన్(ఐఏ)పై విచారణను వచ్చే నెల 13, 14న మరోసారి చేపడతామని పేర్కొంది. ఈ ఐఏపై ట్రిబ్యునల్ శుక్రవారం విచారణ జరిపింది. అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం(ఐఎస్ఆర్‌డబ్ల్యూఏ)–1956 సెక్షన్–3, 5ల ప్రకారం ఇప్పటికే నీటిని పంపిణీ చేశామని ట్రిబ్యునల్ తేల్చిచెప్పింది. విభజన చట్టంలో సెక్షన్–89 ప్రకారం కృష్ణా జలాల కేటాయింపులో తమ పరిధి పరిమితంగా ఉందని గుర్తు చేసింది. నిర్దిష్టంగా నీటి కేటాయింపులు లేని ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు చేయడమే తమ బాధ్యతని స్పష్టం చేసింది. నీటి కేటాయింపులు ఉన్న ప్రాజెక్టుల జోలికి వెళ్లబోమని సంకేతాలిచ్చింది.

తెలంగాణ సగం వాటా కోరడం చట్టవిరుద్ధం

బచావత్ ట్రిబ్యునల్ తీర్పు సుప్రీం కోర్టు డిక్రీతో సమానం. దాన్ని పునఃసమీక్షిస్తే న్యాయ ఉల్లంఘనకు పాల్పడినట్లే. అందుకే బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కూడా ఆ తీర్పు జోలికి వెళ్లలేదని న్యాయ, సాగునీటి రంగ నిపుణులు గుర్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాల్లో సగ భాగం కావాలని తెలంగాణ కోరడం చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తున్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తాజాగా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు యధాతథంగా కొనసాగుతాయని, అదనంగా కేటాయించిన 194 టీఎంసీలపైనే విచారణ చేస్తుందని వివరిస్తున్నారు.

194 టీఎంసీల కేటాయింపుపైనే విచారణ

కృష్ణా జలాల పంపిణీకి 1969లో జస్టిస్ బచావత్ అధ్యక్షతన కేంద్రం ట్రిబ్యునల్ (కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్–1)ను ఏర్పాటు చేసింది. మహారాష్ట్రకు 585 టీఎంసీలు, కర్ణాటకకు 734, ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు పంపిణీ చేస్తూ 1976 మే 27న బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది. ఉమ్మడి రాష్ట్రానికి చేసిన కేటాయింపుల్లో 1976కు ముందే పూర్తయిన ప్రాజెక్టులకు 749.16, ప్రతిపాదన దశలో ఉన్న జూరాలకు 17.84, శ్రీశైలం ఆవిరి నష్టాలకు 33 టీఎంసీల వాటా ఇచ్చింది. పునరుత్పత్తి కింద 11 టీఎంసీలు కేటాయించింది. కృష్ణా జలాల పునఃపంపిణీకి 2004 ఏప్రిల్ 2న బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఏర్పాటైంది. ఈ ట్రిబ్యునల్ 2010 డిసెంబర్ 30న ప్రాథమిక నివేదిక, 2013 నవంబర్ 29న తుది నివేదికను కేంద్రానికి ఇచ్చింది. ఈ నివేదికలను ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో సవాల్ చేయడంతో వాటిని కేంద్రం అమల్లోకి తేలేదు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తుది నివేదికలో బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులు 811 టీఎంసీలను యధాతథంగా కొనసాగించింది. అదనంగా 65 శాతం లభ్యత ఆధారంగా 194 టీఎంసీలను కేటాయించింది. అంటే మొత్తం 1,005 టీఎంసీలను కేటాయించింది. విభజన నేపథ్యంలో ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 1,005 టీఎంసీలను రెండు రాష్ట్రాలకు పంచే బాధ్యతను బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కే కేంద్రం అప్పగించింది. యధాతథంగా కొనసాగిస్తున్న 811 టీఎంసీలు పోను, ఇప్పుడు 194 టీఎంసీల పైనే విచారణ జరుపుతోంది.

వేసవి జాగ్రత్తలతో 'ఆయిల్ పామ్'ను సంరక్షించుకోండి

రైతులకు శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్ సూచన

సాక్షి, అమరావతి: ఏప్రిల్, మే నెలల్లో పెరిగే ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని ఆయిల్ పామ్ తోటలకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎంవీ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో సూచించారు. ఏడాది నుంచి మూడేళ్ల లోపు వయసున్న తోటల్లో.. మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుము నాటాలని సూచించారు. జనుము పూతకు రాగానే చిన్న ముక్కలుగా కోసి పాదులో వేసుకోవాలన్నారు. మైక్రో ఇరిగేషన్‌లో ప్రస్తుతమున్న జెట్‌కు అదనంగా ఇంకొకటి బిగించి.. చెట్లకు తగినన్ని నీళ్లు పెట్టాలని సూచించారు. ఎదిగిన ఆయిల్ పామ్ తోటలకు.. ప్రతినెలా ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీల డీఏపీ, 5 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 2.5 కేజీల మెగ్నీషియం సల్ఫేట్, కేజీ బోరాక్స్‌ను నీటిలో కరిగించి బిందు లేదా తుంపర సేద్య పరికరాలతో మొక్కలకు అందించాలన్నారు. ఈ ఎరువుల్లో మూడో వంతు ఏడాది మొక్కలకు, రెండేళ్ల మొక్కలకు సగం వంతు అందించాలని వివరించారు. మూడేళ్ల లోపు వయసున్న మొక్కలకు వచ్చిన పూల గుత్తులను తొలగించాలన్నారు. ఎదిగిన తోటల్లో గెలలు కోసిన తర్వాత నరికేసిన ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న, వేరుశనగ, కంది, పెసర, మినప చొప్పను, ఖాళీ ఆయిల్ పామ్ గెలలను పాదుల్లో మల్చింగ్ చేయాలన్నారు. ఎండిన, విరిగిన లేదా చీడపీడలు ఆశించిన ఆకులను మాత్రమే తొలగించి, మొక్కపై కనీసం 35 ఆకులు ఉండేలా చూడాలని సూచించారు. మరింత సమాచారం కోసం ఐసీఏఆర్–ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ పామ్ రీసెర్చ్ యూట్యూబ్ చానల్‌ను వీక్షించాలని చెప్పారు.

విద్యుత్ భారం లేనట్లే

పెరగని గృహ వినియోగ ఛార్జీలు



- ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ ఛార్జీలు మాత్రమే పెంపు
- ఛార్జీలు భరించడానికి ప్రభుత్వం ముందుకు రావడం సంతోషం
- రూ.10,135 కోట్ల మేర భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది
- మూడు డిస్కంలు కలిపి రూ.52,590 కోట్లు లోటు బడ్జెట్ ప్రతిపాదనలు
- దీనిలో రూ.3,323 కోట్లు తగ్గించి ప్రతిపాదనలను ఆమోదించిన ఏపీఈఆర్సీ
- స్మార్ట్ మీటర్ల అంశం చట్ట పరిధిలోనిది..
- 2023–24 విద్యుత్ టారిఫ్‌ను ప్రకటించిన ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో వినియోగదారులపై ఈసారి ఎలాంటి విద్యుత్ భారం పడలేదు. ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ ఛార్జీలు మినహా ఎలాంటి ఛార్జీలు పెంచలేదని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి వెల్లడించారు. ఎలక్ట్రిసిటీ యాక్ట్ ప్రకారం 2023–24 ఆర్థిక సంవత్సరానికి గానూ ఏపీఈఆర్సీ నిర్ణయించిన ఆదాయ అంతరం మొత్తంలో రూ.10,135 కోట్లను సబ్సిడీ రూపంలో డిస్కంలకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని.. ఇది చాలా సంతోషకరమన్నారు. నగరంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఏపీఈఆర్సీ సభ్యులు ఠాకూర్ రామ్‌సింగ్, ఎ.రాజగోపాల్‌రెడ్డిలతో కలిసి విద్యుత్ టారిఫ్ చార్జీలను నాగార్జునరెడ్డి శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

టారిఫ్ క్రమబద్ధీకరణకు సబ్సిడీ..

ప్రభుత్వం రాయితీ కల్పిస్తున్న రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ కొనసాగింపుతో పాటు ఎస్సీ, ఎస్టీ, నాయీ బ్రాహ్మణులకు, ఆక్వా రైతుల వినియోగదారులతో పాటు గృహ వినియోగదారులకు టారిఫ్‌ను క్రమబద్ధీకరించడానికి ఏపీఎస్పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ గృహ వినియోగదారులకు సబ్సిడీని ఇచ్చిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గానూ విద్యుత్ పంపిణీ సంస్థలు రూ.52,590.70 కోట్ల మొత్తంతో ఆదాయ అవసరాలను ఏపీఈఆర్‌సీకి సమర్పించాయని.. అందులో రూ.49,267.36 కోట్లను ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందన్నారు. విద్యుత్ అమ్మకాలు, కొనుగోలు అవసరాలు, విద్యుత్ కొనుగోలు ఖర్చులు విద్యుత్ పంపిణీ సంస్థల అంచనాల కంటే తక్కువగా వుండడంతో ఏపీఈఆర్సీ ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

చేనేత పరిశ్రమ, పిండిమిల్లులకు ఊరట

ఇక పవర్‌లూమ్ వినియోగదారులకు కేవీఏహెచ్ (కిలోవోల్ట్ యాంపియర్ అవర్స్) బిల్లింగ్ మినహాయింపు ఇచ్చినట్లు నాగార్జునరెడ్డి చెప్పారు. చేనేత కార్మిక వర్గాలు, పిండి మిల్లుల విద్యుత్ వినియోగదారుల అభ్యర్థనల మేరకు 10 హెచ్‌పీ వరకు కేవీఏహెచ్ బిల్లింగ్‌ను మినహాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే, గతేడాదిలో ఒక్కసారే వున్న ఆఫ్–సీజన్ ఎంపికను ఈ ఏడాదికి రెండుసార్లుగా మార్చామన్నారు. ఇప్పటివరకు ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్‌లో హెచ్‌టీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ డిమాండ్ చార్జీలను వసూలుచేయడం లేదన్నారు. ఈ ఏడాదిలో రూ.475 చొప్పున చెల్లించాల్సి వుంటుందన్నారు.

సోలార్ రైతులకు సమస్యలొస్తే.. ఉచిత విద్యుత్

సోలార్ పంపుసెట్లను వాడుతున్న రైతులకు సోలార్ విద్యుత్ వినియోగంలో సమస్యలు ఎదురైతే ప్రభుత్వ విధానం ప్రకారం విద్యుత్ పంపిణీ సంస్థలు వారికి ఉచిత విద్యుత్‌ను పంపిణీ చేయాలని ఆదేశించినట్లు నాగార్జునరెడ్డి చెప్పారు. అంతేకాక.. సోలార్ రూఫ్‌టాప్ నెట్ మీటరింగ్ మార్గదర్శకాలను డిస్కమ్‌లు ఖచ్చితంగా పాటించాలన్నారు. విద్యుత్ ఆదా అంశానికి సంబంధించి గృహ వినియోగదారులకు ఎల్ఈడీ, ట్యూబ్‌లైట్లు, బీఎల్డీసీ (బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్ మోటార్) సీలింగ్ ఫ్యాన్లు, సూపర్ ఎఫిషియెంట్ ఎయిర్ కండిషనర్లు వంటి ఇంధన ఉపకరణాల విక్రయాల పైలట్ ప్రాజెక్టును ఇప్పటికే ఆమోదించినట్లు తెలిపారు.

ఉచిత విద్యుత్‌లో అలసత్వం వహిస్తే చర్యలు

రైతులకు విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడంలో అలసత్వం వహిస్తే డిస్కమ్ అధికారులపై చర్యలు తప్పవని నాగార్జునరెడ్డి హెచ్చరించారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరాకు సంబంధించి విద్యుత్ సరఫరా నాణ్యత, వినియోగదారుల సంతృప్తిని సమీక్షించేందుకు జిల్లా కమిటీల నివేదికలు, మినిట్స్‌ను విద్యుత్ పంపిణీ సంస్థలు తమ వెబ్‌సైట్లో పొందుపరచడంతో పాటు వివరాలను ఏపీఈఆర్సీకి సమర్పించాలని ఆదేశించామన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రభుత్వ పరిధిలోని అంశం కాదని.. అది చట్టపరిధిలోని అంశమని ఆయన స్పష్టంచేశారు.

• తెలంగాణ

కొడుకును కొట్టి చంపిన తల్లిదండ్రులు

ఆస్తి పంపకాల్లో గొడవలు

వెల్గటూర్(ధర్మపురి): కొడుకు వేధింపులకు విసిగి వేసారిన ఓ దంపతులు అతడిని కొట్టి చంపారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామంలో ఈ ఘటన జరిగింది. పోలీసులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. రాంనూర్‌కు చెందిన కొదురుపాక భూమయ్య–రాజమ్మ దంపతులు. వీరికి మహేశ్ (35)అనే ఒక కుమారుడితోపాటు ఓ కుమార్తె ఉన్నారు. భూమయ్య సింగరేణి సంస్థలో కార్మికుడిగా పనిచేస్తూ గోదావరిఖనిలో నివాసం ఉండేవాడు. కుమారుడు, కుమార్తెకు వివాహాలు జరిపించాడు. భూమయ్య ఉద్యోగ విరమణ చేశాక కుటుంబ సభ్యులతో కలసి స్వగ్రామం రాంనూర్ వచ్చి స్థిరపడ్డాడు. మహేశ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు సంతానం. వెల్గటూర్‌లో ఓ బుక్‌స్టాల్ ఉంది. దీనితోపాటు ఇతర ఆస్తి పంపకాల విషయంలో కొద్దికాలంగా తల్లిదండ్రులు, భార్యతో మహేశ్ గొడవపడుతున్నాడు. గొడవలు తాళలేక మహేశ్ భార్య తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఆరు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. కాగా, ఈనెల 20న తనకు రూ.200 కావాలని తండ్రి భూమయ్యను మహేశ్ అడిగాడు. అయితే తన వద్ద డబ్బులు లేవని చెప్పిన భూమయ్య.. అదే సమయంలో వ్యవసాయ భూమి కౌలుకు తీసుకున్న శేఖర్‌కు రూ.5,000 ఇచ్చాడు. ఇది గొడవకు దారితీసింది. గొడవ పెద్దది కావడంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు, కౌలుదారు శేఖర్ కలసి మహేశ్‌ను తీవ్రంగా కొట్టారు. వెంటనే జగిత్యాలలోని ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించిందని డాక్టర్లు చెప్పడంతో హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మహేశ్ అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేశ్ కుమార్ తెలిపారు.



అన్నపానములు పుచ్చుకొనుటకంటెను,
తన కష్టార్జితము చేత సుఖపడుట కంటెను
నరునికి మేలుకర మైనదేదియు లేదు.

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్‌నామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, చైత్ర మాసం, **తిథి:** శు.పంచమి రా.7.08. వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** కృత్తిక, సా.4.33 వరకు, తదుపరి రోహిణి, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** సా.4.31 నుండి 5.19 వరకు, **అమృతఘడియలు:** ప.2.03 నుండి 3.44 వరకు, శ్రీపంచమి.

సూర్యోదయం : 6.03
సూర్యాస్తమయం : 6.07
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రాహుల్ గాంధీ (కాంగ్రెస్ నేత)

రాయని డైరీ


మాధవ్ శింగరాజు

మనిషి ఎందులోనైనా డిస్‌క్వాలిఫై అవొచ్చు. మనిషిగా మాత్రం ఎప్పటికీ క్వాలిఫైడ్‌గానే ఉండాలి. క్వాలిఫైడ్‌గా ఉండటం కోసం డిస్‌క్వాలిఫై అవడం.. అదింకా గౌరవం.

పార్లమెంటులో నాకు సీటు లేకుండా చేశారు. తుగ్లక్ రోడ్డులో నేను ఉంటున్న ఇల్లూ నాకు లేకుండా చేశారు. ఎనిమిదేళ్లు ఎన్నికల్లో పోటీ చేయడానికి లేకుండా చేశారు. అయితే ఏమైంది? నా లోపలి మనిషిని వీళ్లేమైనా నా నుంచి ఖాళీ చేయించగలిగారా?!

సీటు లేని మనిషి, ఇల్లు లేని మనిషి, జైలుకు వెళ్లబోయే మనిషి, ఎన్నికలకు వరుసగా రెండు టెర్మ్‌లు అర్హత కోల్పోతున్న మనిషి ... వీళ్లు కాదు నా లోపలి మనిషి. ఎవరికీ తలవంచని మనిషి, ఎవరినీ ద్వేషించని మనిషి, సత్యానికి కట్టుబడిన మనిషి, త్యాగం తన స్వభావం అయిన మనిషి.. అతడూ నా లోపల ఉన్న మనిషి.

"ఎంత అహంకారం! కోర్టులో కూడా మనిషిలా ఉంటానంటాడా! నిందితుడిలా చేతులు కట్టుకుని కదా, అపరాధిలా తల దించుకుని కదా, బోనులోంచి బెరుకు బెరుకుగా



చూస్తూ కదా. 'తప్పైపోయింది జడ్జి గారూ..' అన్నట్లుగా కదా ఉండాల్సింది!" అని ప్రహ్లాద్ జోషీ!! పార్లమెంటరీ ఎఫైర్స్ మినిస్టర్ మాత్రమే అతడు. కోర్టులో నేనెలా ఉండాలన్నది అతడెలా చెబుతాడు?

"మీరు అపాలజీ చెప్పుకునేదేమైనా ఉందా?" అని జడ్జి గారు మళ్లీ మళ్లీ అడిగినా నేను అపాలజీ చెప్పలేదని జోషీగారి ఆగ్రహం!

జోషీకైనా, జేపీ నడ్డాకైనా, రాజ్‌నాథ్‌సింగ్‌కైనా నాపై ఆగ్రహమో, అసహనమో ఎందుకు కలగాలి? అపాలజీ చెప్పకపోతే శిక్ష పడేది నాకు. శిక్ష అనుభవించేది నేను! కానీ వారికి కావలసింది నాకు శిక్ష పడటం కాదు. నేను శిక్ష అనుభవించడం కాదు. అంతకన్నా ఎక్కువ. నేను అపాలజీ చెప్పడం!

"అసత్యాలు, అపనిందలే అతడి రాజకీయాలు. అతడిని ప్రజలే శిక్షిస్తారు.." అని నడ్డా నాకు శాపనార్థాలు పెడుతున్నారు.

"కత్తి చేసే గాయం కంటే.. మాట చేసే గాయం లోతుగా ఉంటుందని ఈ తీర్పుతో రాహుల్‌కి అర్థమై ఉంటుంది.." అని రాజ్‌నాథ్ కర్మఫల సిద్ధాంతం ప్రవచిస్తున్నారు.

అపాలజీ చెప్పలేదని కోర్టులో జడ్జి నాకు జైలు శిక్ష వేస్తే, మోదీజీని అన్నందుకు కాకుండా మోదీజీకి అపాలజీ చెప్పనందుకు వీళ్లిక్కడ పార్లమెంటులో నాకు డిస్‌క్వాలిఫై అనే శిక్ష వేశారు! నయం.. అపాలజీ చెప్పి ఉంటే అది నాకు నేనుగా విధించుకున్న జీవిత ఖైదు అయివుండేది.

"ఒక ఎంపీ మాటల ప్రభావం ప్రజలపై తక్కువగా ఏమీ ఉండదు కనుక ఆ ఎంపీకి వేసే శిక్ష కూడా ప్రజలపై తక్కువ ప్రభావం చూపని విధంగానే ఉండాలి.." అని సూరత్ జడ్జిగారు ఇచ్చిన తీర్పు.. రాజ్‌నాథ్‌సింగ్ కర్మసిద్ధాంతానికి ముందుమాటలా ఉంది.

లలిత్ మోదీ, నీరవ్ మోదీ, నరేంద్ర మోదీ.. వీళ్లంతా మోదీలే ఎందుకయ్యారు అన్నానే కానీ.. మోదీలందరూ లలిత్ మోదీ, నీరవ్ మోదీ, నరేంద్ర మోదీ ఎందుకయ్యారు అని నేను అనలేదే! అలాంటప్పుడు నేను అపాలజీ ఎందుకు చెప్పాలి? జడ్జి గారైనా.. 'మీరు చెప్పుకునేదేమైనా ఉందా?' అని కదా అడగాలి! "మీరు అపాలజీ చెప్పుకునేదేమైనా ఉందా?" అని అడగడం ఏమిటి?!


రామ్‌దాస్ అఠవాలే అంటున్నారు.. బ్రిటన్‌లో నేను భారత ప్రజాస్వామ్యం మీద చేసిన వ్యాఖ్యలకు అప్పుడే క్షమాపణ కోరి ఉంటే ఇప్పుడిలా డిస్‌క్వాలిఫై అయ్యే పరిస్థితి వచ్చి ఉండేది కాదని!

అఠవాలే ఉన్నమాటే అన్నారు. రిపబ్లికన్ పార్టీ ఎంపీ అయిన ఈ సామాజిక న్యాయశాఖ సహాయమంత్రి .. మనిషి దశ నుంచి పూర్తిస్థాయి అధికార పార్టీ నాయకుడిగా ఇంకా రూపాంతరం చెందినట్టు లేరు!

సూరత్‌లో నాకు ఈ శిక్ష పడింది.. బ్రిటన్‌లో నేను చేశానని అంటున్న 'నేరానికే' కనుకైతే డిస్‌క్వాలిఫై అవడం కాదు తలవంపు. డిస్‌క్వాలిఫై చెయ్యడం!

జైలు తప్పదా బాబూ?

జనతంత్రం



వర్ధెల్లి మురళి

తోటకూర కట్ట దొంగిలించినప్పుడే మందలించి ఉంటే బిడ్డ గజదొంగగా మారకపోవు గదా అని బాధపడిందట వెనుకటికి ఒక తల్లి. చిన్ననాటి చేతివాటాన్ని చూసి అప్పుడు ముచ్చట పడింది. పెద్దయ్యాక తొండ ముదరడంతో కంగారు పడింది. మన యెల్లో మీడియాకు మాత్రం అటువంటి కంగారేమీ లేదు. ముప్పయ్యేళ్లుగా చంద్రబాబు ప్రదర్శిస్తున్న జిత్తులమారితనానికి అది మురిసిపోతూనే ఉన్నది. బాబు వ్యూహం, బాబు ఎత్తుగడ, బాబు మంత్రాంగం వంటి పేర్లతో భజన చేసింది. ఇప్పుడు కూడా అదే వరస. తెలంగాణలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ అడ్డంగా దొరికిపోయినా, పదేళ్ల ఉమ్మడి రాజధానిని వదిలి పారిపోయినా యెల్లో మీడియా బాణీ మారలేదు. అమరావతి నిర్మాణం కోసం హైదరాబాద్‌ను వదిలి వచ్చాడని సర్దిచెప్పింది. అది బాబు కమిట్‌మెంట్‌గా బాకా ఊదింది.

ప్రజా ధనాన్ని దోపిడీ చేయడమే లక్ష్యంగా చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. స్వార్థ ప్రయోజనాల కోసమే 'ఈనాడు' పత్రికాధిపతి చంద్రబాబుకు తోడుగా నిలబడ్డాడు. ఇవి రాజకీయపరమైన ఆరోపణలు కావు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు పబ్లిగ్గా చెప్పిన మాటలు. 'రామోజీరావు గొంతెమ్మ కోర్కెలు నేను తీర్చలేకపోయాను. అందువల్లనే ఆయన నా మీద కత్తిగట్టాడు. చంద్రబాబు నయవంచకుడు. మొదటి నుంచీ అతనివి స్వార్థపూరిత ఆలోచనలే. అదను కోసం నా దగ్గర పొంచి ఉన్నాడు. సమయం రాగానే వెన్నుపోటు పొడిచాడు' అని రామారావు బహిరంగంగా ఆరోపించారు. ఈ అపవిత్ర కూటమి గురించి ఎన్టీ రామారావు కంటే సాధికారికంగా ఎవరు చెప్పగలరు? అపవిత్ర కూటమికి అందలం దక్కితే పవిత్ర కార్యక్రమాలు చేపడుతుందని ఆశించడం అవివేకం కాదా?

ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొమ్మిదేళ్ల పాలనలో వ్యతిరేక వార్తలు లేవు. అన్ని పత్రికలూ ఆస్థాన భజంత్రీలే. ఉపఎన్నికల్లో గెలుపు కోసం ఆ రోజుల్లోనే చంద్రబాబు కోట్లు గుమ్మరిస్తే, ఎన్నికలను జూదంగా మారిస్తే 'ఆహా చంద్రబాబు చాణక్యం' అని కీర్తించాయి. ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తే, ఎంపీలను ఫిరాయింపజేస్తే, స్థానిక సంస్థల్లో మెజారిటీ లేకున్నా పీఠాలను కైవసం చేసుకుంటే చంద్రబాబు చక్రం తిప్పాడని రాసేవారు. ఇటువంటి చర్యలు తప్పులుగా, ప్రజాస్వామ్య విరుద్ధమైనవిగా యెల్లో ఫోర్త్ ఎస్టేట్‌కు కనిపించలేదు. కనుకనే బాబు చెలరేగిపోయారు. వ్యవస్థలను మచ్చిక చేసుకోవడం నేర్చుకున్నారు. న్యాయ వ్యవస్థలో నెగ్గుకు రావడమెలాగో అభ్యాసం చేశారు. ఎన్టీ రామారావు నుంచి పార్టీని, జెండాను, బ్యాంకు ఎకౌంట్లను 'న్యాయ'బద్ధంగా లాగేసుకున్నారు. ఆ అనుభవం అక్కరకొచ్చింది. ఎవరైనా కోర్టుల్లో కేసులు వేస్తే స్టేలు తెచ్చుకోవడంలో ప్రావీణ్యత సంపాదించారు. ఆయన అవినీతిపై పత్రికలు ఒక్క ముక్కా రాయలేదు.

రెండెకరాల కుటుంబ ఆస్తితో రాజకీయ జీవితం మొదలు పెట్టిన చంద్రబాబు వేలకోట్ల ఆస్తులకు పడగెత్తారు. దేశంలోని రాజకీయ నాయకులందరిలోకి చంద్రబాబే సంపన్నుడని తెహల్కా డాట్‌కామ్ లెక్కలతో సహా ఆనాడే ప్రకటించింది. వామపక్షాలు కూడా ఈయన ఆస్తుల వివరాలతో కరపత్రాలు ప్రచురించాయి. కానీ యెల్లో మీడియా మాత్రం ఏనాడూ బాబు స్కామ్‌ల జోలికి వెళ్లలేదు. ఆయన అక్రమాస్తులపై దర్యాప్తు కోరుతూ న్యాయస్థానాల్లో పిటీషన్లు పడితే సీబీఐ వంటి దర్యాప్తు సంస్థ విచిత్రమైన సాకులు చెప్పింది. తమ దగ్గర తగినంత సిబ్బంది లేని కారణంగా బాబు అక్రమాస్తులపై దర్యాప్తు చేయలేమని న్యాయస్థానానికే చెప్పింది. ఇదీ చంద్రబాబు నిర్వహణా 'దక్షత'. ఈ దక్షతనే యెల్లో మీడియా నేటికీ వేనోళ్ల కొనియాడుతున్నది.

ఏపీ అసెంబ్లీ నుంచి మొన్న జరిగిన కౌన్సిల్ సభ్యుల ఎన్నికలోను చంద్రబాబు చాతుర్యాన్ని యెల్లో మీడియా ప్రశంసించకుండా ఉండలేకపోయింది. 175 మంది సభ్యులున్న అసెంబ్లీ నుంచి ఈ దఫా ఏడుగురిని కౌన్సిల్‌కు ఎన్నుకోవలసి ఉన్నది. సభలో తెలుగుదేశం పార్టీకి 23 మంది సభ్యులుండాలి. కానీ పార్టీతో విభేదించి వేరువేరు సందర్భాల్లో నలుగురు సభ్యులు పార్టీకి దూరంగా జరిగారు. అధికారపక్షం వారు ఫిరాయింపులను ప్రోత్సహించకపోవడం వలన వారు స్వతంత్రంగా ఉంటున్నారు. టీడీపీకి 19 మంది మిగిలారు. ఒక్కరిని కౌన్సిల్‌కు గెలిపించుకోవడానికి 22 ఓట్లు కావాలి. నికరంగా 19 ఓట్లే ఉన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని రంగంలోకి దింపింది. తెలుగుదేశం పార్టీ తన పాత పద్ధతుల్లోనే బేరసారాలకు దిగుతుందని అప్పుడే అర్థమైంది. అందుకు అనువైన వాతావరణాన్ని కూడా వైసీపీ నాయకత్వం కల్పించింది. ప్రజాదరణ కోల్పోతున్న ఎమ్మెల్యేలనూ, గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించడంలో పలుమార్లు విఫలమైన వారినీ వైసీపీ నాయకత్వం గుర్తించింది. వారిలో కొందరికి హెచ్చరికలు జారీ చేసింది. ఇక బాగుపడే అవకాశం లేని కేసులుగా భావించిన వారిని పిలిచి, 'వచ్చే ఎన్నికల్లో మీకు టిక్కెట్

టిక్కెట్ రాదని తెలిసి అసంతృప్తితో ఉండే చేపలను పట్టేందుకు చంద్రబాబు వలవేసి కూర్చున్నారు. రెండు చేపలు ముందుగానే పడ్డాయి. చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు వైసీపీ నాయకత్వానికీ, స్వయంగా ముఖ్యమంత్రికి కూడా తెలుసు. అయినా సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవడానికే ఆయన కట్టుబడ్డారు. ఓటింగ్ రోజు కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి శ్రీదేవి ముఖ్యమంత్రి దగ్గరకు వచ్చారు. ఆరోజు కూడా ఆమెకు టిక్కెట్‌పై హామీ ఇవ్వడానికి ఆయన నిరాకరించారు. ఈ సంగతి యెల్లో మీడియా హెడ్డు 'ఈనాడే' రాసింది. తప్పుడు హామీలిచ్చి ఆ ఒక్క ఎమ్మెల్సీ సీటును గెలుచుకోవాలనుకుంటే చంద్రబాబు వలలో పడ్డ నాలుగు ఓట్లూ వైసీపీ ఖాతాలోనే ఉండేవి. కానీ ఒక సీటును గెలుచుకోవడం కంటే మాటను నిలబెట్టుకోవడం ముఖ్యమనే నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్ ప్రదర్శించారు. ఇది నాయకత్వ లోపంగా, చాతుర్యం లేకపోవడంగా యెల్లో మీడియా పరిగణిస్తున్నది. వైసీపీలో టిక్కెట్ దొరకదని ఖాయంగా తేలిపోయిన నాలుగు పుచ్చు వంకాయల కొనుగోలుకు 50 కోట్లు వెచ్చించడం చంద్రబాబు సమర్థతగా కనిపించింది. తెలుగునాట రాజకీయాలను ఈ స్థాయిలో భ్రష్టుపట్టించిన ఘనత మాత్రం నిస్సందేహంగా బాబు – యెల్లో మీడియా కాంబినేషన్‌దే!

ఇవ్వబోవడం లేద'ని నాయకత్వం ఖరాఖండిగా చెప్పేసింది. ఆనం రామ నారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తమ అసంతృప్తిని రెండు నెలల కిందనే వెళ్లగక్కారు. తెలుగుదేశం పార్టీతో సఖ్యతగా ఉండటం మొదలుపెట్టారు. పార్టీ కూడా వీరిని దూరం పెట్టి నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నది. ఈ రెండు ఓట్లనూ వైసీపీకి లెక్కలోకి తీసుకోలేదు. ఏ అభ్యర్థికీ కేటాయించలేదు.

టిక్కెట్ రాదని తెలిసి అసంతృప్తితో ఉండే చేపలను పట్టేందుకు చంద్రబాబు వలవేసి కూర్చున్నారు. ఈ రెండు చేపలూ ముందుగానే పడ్డాయి. చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు వైసీపీ నాయకత్వానికీ, స్వయంగా ముఖ్యమంత్రికీ కూడా తెలుసు. అయినా సూత్రబద్ధమైన వైఖరి తీసుకోవడానికే ఆయన కట్టుబడ్డారు. ఓటింగ్ రోజు కుటుంబ సభ్యులతో కలిసి ఉండవల్లి శ్రీదేవి ముఖ్యమంత్రి దగ్గరకు వచ్చారు. ఆరోజు కూడా ఆమెకు టిక్కెట్‌పై హామీ ఇవ్వడానికి ఆయన నిరాకరించారు. ఈ సంగతి యెల్లో మీడియా హెడ్డు 'ఈనాడే' రాసింది. తప్పుడు హామీలిచ్చి ఆ ఒక్క ఎమ్మెల్సీ సీటును గెలుచుకోవాలనుకుంటే చంద్రబాబు వలలో పడ్డ నాలుగు ఓట్లూ వైసీపీ ఖాతాలోనే ఉండేవి. కానీ ఒక సీటును గెలుచుకోవడం కంటే మాటను నిలబెట్టుకోవడం ముఖ్యమనే నిబద్ధతను ముఖ్యమంత్రి జగన్ ప్రదర్శించారు. ఇది నాయకత్వ లోపంగా, చాతుర్యం లేకపోవడంగా యెల్లో మీడియా పరిగణిస్తున్నది. వైసీపీలో టిక్కెట్ దొరకదని ఖాయంగా తేలిపోయిన నాలుగు పుచ్చు వంకాయల కొనుగోలుకు 50 కోట్లు వెచ్చించడం చంద్రబాబు సమర్థతగా కనిపించింది. తెలుగునాట రాజకీయాలను ఈ స్థాయిలో భ్రష్టుపట్టించిన ఘనత మాత్రం నిస్సందేహంగా బాబు – యెల్లో మీడియా కాంబినేషన్‌దే!

మీడియాలో ఇప్పటికీ పెద్ద సెక్షన్ బాబు వెంటనే ఉన్నది. వ్యవస్థలతో నెగ్గుకు రావడం తనకు తెలిసిన కనికట్టు విద్యే. మిగిలిన ప్రతిపక్షాలను అవసర సమయాల్లో లొంగదీసుకునే వశీకరణ మంత్రం కూడా తెలుసు. కనుక యెల్లో మీడియా దన్నుతో తాను చేసిన లక్షల కోట్ల అక్రమాలు ఎప్పటికీ నిరూపితం కావనే ధీమా బాబులో ఉండేది. కానీ, ఆయన హిరణ్యకశిపుని కథను మరిచిపోయాడు. పగలు కానీ – రాత్రి కానీ, భూమిపై కానీ – ఆకాశంలో కానీ, ఏ ఆయుధం చేత కానీ, మనిషి చేత – జంతువు చేతకానీ తనకు మరణం సంభవించకుండా బ్రహ్మను మెప్పించి హిరణ్యకశిపుడు వరాన్ని పొందాడు. ఆ వరభంగం కాకుండానే నారసింహావతారం ఆ రాక్షసుడిని సంహరించింది. ఎన్ని రక్షణ కుడ్యాలను నిర్మించుకున్నా పాపం చేసినవాడు తప్పించుకోలేడని ఈ కథ మనకు చెబుతున్నది.

అమరావతి పేరుతో రాజధాని నిర్మాణం అనే కార్యక్రమం వెనుక ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం దాగి ఉన్నదని విజ్ఞులందరికీ ఇప్పుడర్థమవుతున్నది. ఇంగితజ్ఞానం కలిగిన సామాన్యులకు సైతం ఆ కహానీ విన్నప్పుడు అదే అభిప్రాయం కలుగుతుంది. రాజధాని డొంకలో గజిబిజిగా అల్లుకున్న వేలాది అవినీతి తీగెల్లో ఒక తీగె యథాలాపంగా ఒకసారి ఆదాయపు పన్ను అధికారుల కాళ్లకు తగిలింది. ఆ తీగె వెంట బయల్దేరితే అది చంద్రబాబు ఇంటి దొడ్లోకి దారితీసింది. మనోజ్ వాసుదేవ్ పార్థసాని అనే ఒక కన్సల్టెంట్ ఇంట్లో ఏదో కేసుకు సంబంధించి సోదాలు చేసిన ఐటీ అధికారులకు అనుకోకుండా అమరావతి లింకు దొరికింది. దాని మీద శోధన మొదలుపెట్టిన అధికారులు ఈ సృజనాత్మక అవినీతికి నోళ్లు వెళ్లబెట్టారు. చివరకు తాము శోధించినంత మేరకు ఒక నివేదికను పొందుపరుస్తూ గడిచిన నవంబర్‌లో చంద్రబాబుకు నోటీసులు కూడా పంపించారు. ఈ నాలుగు నెలలు విషయం బయటకు పొక్కకుండా ఆపగలిగేందుకు... చక్రం తిప్పే కళ చంద్రబాబుకు ఉపకరించింది. ఇక ఈ నిప్పును ఎంతోకాలం దాచలేడు.

సదరు మనోజ్ వాసుదేవ్ పార్థసాని అనే ఆయన షాపూర్‌జీ పల్లోంజీ అనే కంపెనీకి కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తున్నారు. ఆ కంపెనీకి, దాంతోపాటు ఎల్ అండ్ టీకి చంద్రబాబు ప్రభుత్వం కొన్ని పనులను కాంట్రాక్టు ఇచ్చింది. అమరావతిలో సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు తాత్కాలిక భవనాల నిర్మాణంతో పాటు కొన్ని టిడ్కో ఇళ్లను కూడా అప్పగించారు. ఈ నిర్మాణాల కోసం చదరపు అడుగుకు రూ. పదకొండు వేలకు పైగా చెల్లిస్తున్నారనీ, ఇది అసాధారణమనీ అప్పట్లో విమర్శలు కూడా వచ్చాయి. కానీ కమీషన్లు భారీగా దండుకోవాలంటే ఆ మాత్రం ఉండాలని బాబు ప్రభుత్వం భావించింది. 2019 జనవరిలో తమకు రావాల్సిన కమీషన్లలో కొంత భాగాన్ని తను కోరుకున్నట్టుగా బదిలీ చేయించుకోవడానికి చంద్రబాబు రంగంలోకి దిగారు. తన పీఏ శ్రీనివాస్, లోకేశ్ పీఏ రాజేశ్‌లకు టాస్క్‌ను అప్పగించారు. వారు మనోజ్ వాసుదేవ్‌తో మాట్లాడి తాము చెప్పిన కొన్ని సూట్‌కేస్ కంపెనీల్లోకి నిధుల్ని బదిలీ చేయాలని ఆదేశించారు. అలా చెల్లించడానికి మొదట షాపూర్‌జీ కంపెనీ ప్రతినిధులు అశక్తత వ్యక్తం చేశారట! కావాలంటే పార్టీ ఫండ్‌గా ఇస్తామని ఆఫర్ చేశారట. అందుకు బాబు పీఏ శ్రీనివాస్ అంగీకరించకుండా తాము చెప్పినట్టు చేయకపోతే పెండింగ్ బిల్లులు ఆపేస్తామని బెదిరించారు. దీంతో చేసేదిలేక కంపెనీ ప్రతి నిధులు శ్రీనివాస్ చెప్పినట్టే చేశారు.

అమరావతి పేరుతో రాజధాని నిర్మాణం అనే కార్యక్రమం వెనుక ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం దాగి ఉన్నదని విజ్ఞులందరికీ ఇప్పుడర్థమవుతున్నది. ఇంగితజ్ఞానం కలిగిన సామాన్యులకు సైతం ఆ కహానీ విన్నప్పుడు అదే అభిప్రాయం కలుగుతుంది. రాజధాని డొంకలో గజిబిజిగా అల్లుకున్న వేలాది అవినీతి తీగెల్లో ఒక తీగె యథాలాపంగా ఒకసారి ఆదాయపు పన్ను అధికారుల కాళ్లకు తగిలింది. ఆ తీగె వెంట బయల్దేరితే అది చంద్రబాబు ఇంటి దొడ్లోకి దారితీసింది. మనోజ్ వాసుదేవ్ పార్థసాని అనే ఒక కన్సల్టెంట్ ఇంట్లో ఏదో కేసుకు సంబంధించి సోదాలు చేసిన ఐటీ అధికారులకు అనుకోకుండా అమరావతి లింకు దొరికింది. దాని మీద శోధన మొదలుపెట్టిన అధికారులు ఈ సృజనాత్మక అవినీతికి నోళ్లు వెళ్లబెట్టారు. చివరకు తాము శోధించినంత మేరకు ఒక నివేదికను పొందుపరుస్తూ గడిచిన నవంబర్‌లో చంద్రబాబుకు నోటీసులు కూడా పంపించారు. ఈ నాలుగు నెలలు విషయం బయటకు పొక్కకుండా ఆపగలిగేందుకు... చక్రం తిప్పే కళ చంద్రబాబుకు ఉపకరించింది. ఇక ఈ నిప్పును ఎంతోకాలం దాచలేడు.

మనోజ్ వాసుదేవ్‌ను పిలిచి అర్జెంట్‌గా డబ్బులు కావాలని చంద్రబాబు చెప్పడంతో షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీ నుంచి 52 కోట్ల 50 లక్షలను హయగ్రీవ, అన్నై, షలాకా కంపెనీల్లో, 62 కోట్ల 90 లక్షలు నవొలిన్, ఎవరెట్ కంపెనీల ఖాతాల్లోకి వేయించాడు. ఎల్ అండ్ టీతో మాట్లాడి 41 కోట్ల 90 లక్షలు బోగస్ కంపెనీల్లో వేయించాడు. ఈ కంపెనీల నుంచి మొత్తం 157 కోట్ల రూపాయలు రామోజీ చిన్నకొడుకు వియ్యంకుడైన ఆర్వీఆర్ రఘు, మరికొందరి కంపెనీల్లోకి బదిలీ అయ్యాయి. వారు ఆ సొమ్మును చంద్రబాబుకు చేర్చారు. ఇవి కాకుండా దుబాయ్‌లో చంద్రబాబుకు స్వయంగా క్యాష్ రూపంలో 15 కోట్ల 14 లక్షల రూపాయల విలువైన దీరామ్‌లను అంద జేసినట్టు కూడా మనోజ్ వాసుదేవ్ ఐటీ అధికారుల ఎదుట వాఙ్మూలాన్నిచ్చాడు. ఈ విషయాలన్నీ నిజమేనని బాబు పీఏ శ్రీనివాస్ కూడా అధికారుల ఎదుట అంగీకరించి సంతకం చేశాడు. మనీలాండరింగ్ అంశం కూడా ఇమిడి ఉన్నందువలన నేడో రేపో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టొరేట్ రంగంలోకి దిగే అవకాశం ఉన్నది. పక్కా సాక్ష్యాధారాలున్న నేపథ్యంలో జైలు శిక్షను తప్పించుకోవడం దాదాపు అసాధ్యమే.

స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో చంద్రబాబు సర్కార్ చేసిన మరో స్కామ్‌లో వివిధ బోగస్ కంపెనీల ద్వారా 371 కోట్ల రూపాయలు చంద్రబాబు ఇంటిదారి పట్టాయి. ఈ వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగడమే కాకుండా ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసింది. ఇక్కడ స్కిల్లూ లేదూ, డెవలప్‌మెంటూ లేదు. ప్రజాధనం మాత్రం చంద్రబాబు జూబ్లీ హిల్స్ ప్యాలెస్‌కు చేరింది. రాష్ట్రంలో యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి సీమెన్స్ అనే కంపెనీ ఉదారంగా ముందుకు వచ్చిందనీ, ప్రాజెక్టు విలువ 3,356 కోట్లనీ, అందులో 90 శాతం సీమెన్స్ గ్రాంటుగా ఇస్తుందనీ, మనం పదిశాతం పెడితే సరిపోతుందనీ చంద్రబాబు కేబినెట్‌లో చెప్పారు. ఆ తర్వాత జీవోలో కూడా అదే విషయం చెబుతూ రాష్ట్రంలో 6 క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నామని, ఆ క్లస్టర్లలో ఒక్కో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఉంటుందని చెప్పారు. చివరకు ఒప్పందంలోకి వచ్చేసరికి సీమెన్స్ గ్రాంటు ప్రస్తావన లేదు. కొసమెరుపు ఏమిటంటే ఒప్పందం చేసుకున్నది కూడా సీమెన్స్ సంస్థతో కాదు. అందులో పనిచేసే ఇద్దరు ఉద్యోగులతో! విషయం తెలిసి కంపెనీ ఆ ఉద్యోగులను తొలగించింది. ఒప్పందంతో తమకు సంబంధం లేదని ప్రకటించింది. సీమెన్స్ గ్రాంటు రాలేదు కానీ ప్రభుత్వం పెట్టాల్సిన పదిశాతం పన్నులతో కలిపి 371 కోట్ల రూపాయలు షెల్ కంపెనీల ద్వారా ప్రయాణం చేసి చంద్రబాబు ఇంటికి చేరుకున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఈడీ రంగ ప్రవేశం చేసింది. ఇప్పుడు సాక్ష్యాధారాలు లభించిన ఈ రెండు కేసులూ చంద్రబాబు అవినీతి పురాణానికి సంబంధించిన టిప్ ఆఫ్ ది ఐస్‌బర్గ్ మాత్రమే. తవ్వాల్సిన కొండ ఇంకా చాలా ఉన్నది. ఇప్పటికే వెలుగు చూసిన కొండ కొస అంచు కూడా చాలు – బాబుకు శిక్ష పడేందుకు! అందుకే ఆయనలో భయం పెరిగింది. ఆ భయాన్ని కప్పిపుచ్చుకోవడానికి జగన్ గజగజ వణుకుతున్నాడనే పాట మొదలుపెట్టాడు. యథా బాప్... తథా బేటా! పితాశ్రీని చూసి సుతాశ్రీ కూడా మొదలుపెట్టాడు. నన్ను చూసి జగన్ భయపడుతున్నాడనీ పాదయాత్రకు వచ్చే కార్యకర్తలకు వినోదాన్ని పంచుతున్నాడు. సుతాశ్రీ డైలాగులు వింటుంటే కిల్ బిల్ పాండే (బ్రహ్మానందం క్యారెక్టర్) గుర్తుకొస్తున్నాడని కార్యకర్తలు మురిసిపోతున్నారు.

vardhelli1959@gmail.com

ప్రత్యామ్నాయ సాగుకు బ్రాండ్ అంబాసిడర్

నివాళి




సక్కరి కిరణ్

పీవీ సతీశ్ 1987లో రిలయన్స్ కప్ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేసిన దూరదర్శన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. తన మిత్రులతో కలిసి ఒక స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామీణ, నిరక్షరాస్య, దళిత మహిళల చేత కెమెరా పట్టించి క్రికెట్ మ్యాచ్‌లకు ఏమాత్రం తీసిపోని అంతర్జాతీయ పురస్కారాలు పొందే విధంగా తీర్చిదిద్దడం మామూలు విషయం కాదు. చిరుధాన్యాల గురించి 30 ఏళ్ల ముందు మాట్లాడినప్పుడు అందరూ వెర్రివాడని అనుకున్నా, పట్టుబట్టి వాటిని పండించడమే కాక, ఏకంగా చిరుధాన్యాలతో చేసిన వంటకాలను అందించే హోటల్‌ను ప్రారంభించిన ఆయన ధైర్యాన్ని మెచ్చుకోకుండా ఉండలేము. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రపంచం అంతా జరుపుకొంటున్న ఈ 2023 సంవత్సరంలోనే సతీశ్ అసువులు బాయడం కాకతాళీయం.

వ్యవసాయం, జీవ వైవిధ్యం, సంప్రదాయ పద్ధతులు, విత్తనాలు, మెట్ట వ్యవసాయం – ఇలా ఆయన స్పృశించని అంశమే కనపడదు. 25 ఏళ్ళ ముందు జీవవైవిధ్య జాతరలు మొదలు పెట్టి గ్రామాల్లో వాటి ఆవశ్యకతను అందరికీ తెలిసేలా చేస్తూ, వాటిలో గ్రామస్థుల భాగస్వామ్యం సాధించాడు. ప్రత్యామ్నాయ రేషన్ షాప్ అన్న కలను సాకారం చెయ్యడం కోసం గ్రామాలలో పడావుగా ఉన్న భూములలో జొన్నలను పండించి, గ్రామీణ రైతు కూలీలకు పని కల్పించి, పండిన జొన్నలను సేకరించి, తిరిగి గ్రామాలలోనే పేదవారికి తక్కువ ధరకు అందించడం అనే మహత్తరమైన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాడు.

జహీరాబాద్ ప్రాంతంలో రబీలో కేవలం మంచుకే పండే పంటలను 'సత్యం' పంటలుగా ప్రాచుర్యానికి తెచ్చి, వాటి పోషక విలువలను అందరికీ తెలియచేశాడు. అందరూ గడ్డి మొక్కలుగా తీసిపారేసే వాటిని 'అన్‌కల్టివేటెడ్ ఫుడ్స్' (సాగు చేయని ఆహారాలు)గా ప్రాచుర్యంలోకి తెచ్చాడు. 'ఎకనామిక్స్ ఆఫ్ ఎకొలాజికల్ అగ్రికల్చర్' అనే ప్రాజెక్టును మొదలుపెట్టి ఎటువంటి రసాయన ఎరువులు, పురుగు మందులు లేని పంటలను పండించే రైతుల అనుభవాలను క్రమబద్ధంగా డాక్యుమెంట్ చెయ్యడం ద్వారా వారికి ఎటువంటి సహాయం



పీవీ సతీశ్

అందాలో అక్షరబద్ధం చేశాడు. కమ్యూనిటీ మీడియా ట్రస్టును ఏర్పాటు చేసి గ్రామీణ, దళిత మహిళల చేత వీడియో డాక్యుమెంట్‌లను తీయించడమేకాక, అంతర్జాతీయ వేదికలలో ఈక్వేటర్ ప్రైజ్ సాధించే స్థాయిలో వారిని నిలబెట్టాడు. దేశంలో మొట్టమొదటి కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను నెలకొల్పడం, కేవలం 10వ తరగతి చదివిన ఇద్దరు అమ్మాయిలతో దాన్ని నడపడం ఆషామాషీ కాదు. విత్తన బ్యాంక్ ద్వారా దాదాపు 75 గ్రామాలలో విత్తనాలను సకాలంలో అందే ఏర్పాటు చేసి మంచి పంటలు పండించుకునేలా చెయ్యడం చిన్న విషయం కాదు. బడి మానేసిన పిల్లల కోసం 'పచ్చ సాల' ఏర్పాటు చేసి, దానిలో పదవ తరగతి పూర్తి చేసేలోపు కనీసం ఆరు రకాల లైఫ్ స్కిల్స్‌లో ప్రావీణ్యం సంపాదించేలా వాళ్లకు తర్ఫీదు ఇప్పించి వారి కాళ్ళ మీద వాళ్ళు బతికే ధైర్యం కల్పించడంలో ఆయన పాత్ర కీలకం. పీజీఎస్ (పార్టిసిపేటరీ గ్యారంటీ సిస్టం) వంటి ఒక ప్రత్యామ్నాయ సర్టిఫికేషన్ పద్ధతిని మన దేశంలో తీసుకువచ్చి అమలు చేయడం, ఆర్గానిక్ ఫార్మింగ్ సొసైటీలో వ్యవస్థాపక పాత్ర అనేవి చిన్న విజయాలు కాదు.

జన్యుమార్పిడి పంటలపై అలుపెరగని పోరాటం చెయ్యడం ఆయన జీవితంలో ఒక ముఖ్య భూమిక పోషించింది. దీనికోసం ప్రత్యేకంగా సౌత్ ఎగైనెస్ట్ జెనెటిక్ ఇంజినీరింగ్ అనే వేదికను ఏర్పాటు చేసి, చాలా దేశాలలోని స్వచ్ఛంద సంస్థలను ఒకే తాటిమీదకు తెచ్చి, అసత్య ప్రచారం చేస్తున్న కంపెనీల మాయాజాలాన్ని రుజువులతో సహా ఎండగట్టి కొన్ని రకాలపై నిషేధం విధించే స్థాయి పోరాటం నెరిపాడు. మిల్లెట్స్ నెట్‌వర్క్‌ను మొదలుపెట్టి, దేశంలోని కొన్ని ప్రధాన ప్రాంతాలలో చిరుధాన్యాల మీద చర్చా వేదికలు ఏర్పాటు చేసి వినియోగదారులకు చైతన్యం కలిగించే పనిని నెత్తికెత్తుకుని ప్రపంచం దృష్టిని మిల్లెట్స్ వైపు మరల్చారు. ఇన్ని వైవిధ్యభరితమైన పనులతో నిమిషం తీరిక లేని జీవితం గడిపిన సతీశ్ మన వ్యవసాయ రంగం గురించి కన్న కలలు ఒక్కొక్కటిగా ఇప్పుడిప్పుడే సాకారమవుతున్నాయి. ప్రత్యామ్నాయ వ్యవసాయ పద్ధతులకే ఒక బ్రాండ్‌గా నిలిచారు సతీశ్. ఆయన ప్రస్థానంలో నాకూ భాగం కల్పించిన ఆ ప్రియ మిత్రుడికి అశ్రు నివాళి.

వ్యాసకర్త ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వికాస స్వచ్ఛంద సంస్థ

ఆయనది క్రాంతి మార్గం

కేవీ రమణారెడ్డి జీవిత కాలమంతా విప్లవ సాహిత్యంలో భాగమయ్యారు. సాహిత్యాన్నీ, రాజకీయాలనూ, మానవజీవన సున్నితత్వాన్నీ ఒకే రీతిన దర్శించారు. అన్వయించుకున్నారు. పుట్టుక నుండి మృత్యువు వరకు జీవితాన్ని సాహిత్య ఉత్సవంగా మార్చుకొని 1998 జనవరి నెలలో భౌతికంగా నిష్క్రమించారు. కులనామాన్ని శాశ్వతంగా వదులుకొని కేవీఆర్‌గా తెలుగు సాహిత్యానికి చిరపరిచితులైన ఆయన కథ, కవిత, నాటకం, వ్యాసం, ఉపన్యాసం వంటి అనేక సాహిత్య ప్రక్రియలో తనదైన కంఠస్వరాన్ని నమోదు చేశారు. అభ్యుదయ, విప్లవ ప్రగతిశీల భావజాల ఎరుకలో ప్రజాఉద్యమాలలో నడుస్తున్న వారందరికీ ఆయన ఒక నమూనా. అభ్యుదయ రచయితల సంఘం నుండి విప్లవ రచయితల సంఘం వరకు సాగిన ఆయన ప్రయాణం కేవలం భావజాల ఘర్షణ మాత్రమే కాదు. కేవీఆర్ ఇవాల్టి భారతదేశ నడకను ముందే ఊహించినవారు. సంఘ పరివార్ వికృత క్రీడలు దాని ఏకత్వాన్నీ ముందే గ్రహించారు. ఆ ప్రమాద తీవ్రతను గుర్తించి తన రచనలు, ఆలోచనల ద్వారా నమోదు చేశారు.



కేవీ రమణారెడ్డి

నెల్లూరు జిల్లా రేబాల గ్రామంలో 1927 మార్చి 23న జన్మించిన కేవీఆర్ విజయవాడలో 1998 జనవరిలో మరణించారు. సహచరి శారదాంబ జీవన ప్రయాణం కేవీఆర్ నడకతో ముడిపడి ఉన్నది. వీరిద్దరి సాన్నిహిత్యం ప్రజా ఉద్యమాలతో నడుస్తున్న వారందరికీ ఒక నమూనా. 'కేవీఆర్–శారదాంబ స్మారక కమిటీ' 2011లో ఏర్పడింది. కేవీఆర్ రచనలు స్మారక ఉపన్యాసాల వెలుగులో పనిచేయాలని నిర్ణయించింది. ఆ కృషిలో భాగంగా వచ్చిన 'మహోదయం', 'భారతీయ సాహిత్య నిర్మాతలు', 'అనితరసాధ్యం–శ్రీశ్రీ మార్గం' ఆవిష్కరణలు మార్చి 26న ఉంటాయి. స్మారక ఉపన్యాసం...'మతవర్గతత్వం భావన –కేవీఆర్ ప్రాసంగిత' అనే అంశంపై ఉంటుంది.

– కేవీఆర్ – శారదాంబ స్మారక కమిటీ
(నేడు విజయవాడలో కేవీఆర్ స్మారకోపన్యాస సభ)

సంతోష సూచీలో మనమెక్కడ?



టాప్‌-3లో నార్డిక్‌ దేశాలు

- తొలి మూడు స్థానాల్లో ఫిన్‌లాండ్, డెన్మార్క్, ఐస్‌లాండ్
- 126వ స్థానంలో నిలిచిన భారత్‌
- మనకంటే మెరుగైన స్థానాల్లో పాక్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌
- అఫ్గనిస్థాన్‌కు చివరి స్థానం
- యూఎన్‌ సస్టైన్‌బుల్‌ డెవలప్‌మెంట్‌ సొల్యూషన్స్‌ నెట్‌వర్క్‌ సంతోషకర దేశాల జాబితా

(ఎం.విశ్వనాథరెడ్డి, సాక్షి ప్రతినిధి)

ప్రపంచంలో సంతోషకర దేశాల గురించి తెలుసుకోవడం ఎప్పుడూ ఆసక్తికరమే. ఈ దేశాల ఎంపికకు తీసుకుంటున్న ప్రమాణాలపై పలు అభ్యంతరాలు ఉన్నాయి. అయినప్పటికీ ఈ జాబితాపై అంతా ఆసక్తి చూపుతుంటారు. తాజాగా ప్రపంచ సంతోషకర దేశాల (హ్యాపీనెస్‌ ఇండెక్స్‌) జాబితాలో భారత్‌ 126వ స్థానంలో నిలిచింది. ఈ జాబితా కోసం మొత్తం 150 దేశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ప్రపంచంలోనే సంతోషకర దేశాలుగా నార్డిక్‌ దేశాలుగా పేరున్న ఫిన్‌లాండ్, డెన్మార్క్, ఐస్‌లాండ్‌ తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. చిట్టచివరి స్థానంలో అఫ్గనిస్థాన్‌ నిలిచింది. మొత్తం 10 పాయింట్లకుగాను తొలి స్థానంలో నిలిచిన ఫిన్‌లాండ్‌కు 7.8 పాయింట్లు లభించాయి. మన దేశానికి కేవలం 4.6 పాయింట్లు మాత్రమే దక్కాయి. ఇక అట్టడుగున నిలిచిన అఫ్గనిస్థాన్‌కు 1.9 పాయింట్లు మాత్రమే వచ్చాయి.

సంతోషానికి కొలమానం ఏమిటి?

ఇది అత్యంత క్లిష్టమైన ప్రశ్న. మనిషి ఎంత సంతోషంగా ఉన్నారని చెప్పడానికి కొలమానం ఏమీ లేదు. సంపదకు, సంతోషానికి ప్రత్యక్ష సంబంధం లేదని సంతోష సూచీ ఫలితాలనుబట్టి చూస్తే అర్థమవుతుంది. సైనిక, ఆర్థిక వ్యవస్థల పరంగా పెద్ద దేశాలైన అమెరికా, చైనా టాప్‌–10లో లేకపోవడం గమనార్హం. ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న మన దేశం కంటే నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, పాకిస్థాన్‌.. సంతోష సూచీలో ముందుండటం గమనార్హం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ.. సంతోష సూచీలో కీలకపాత్ర పోషిస్తున్నాయని నివేదిక రూపకర్తలు అభిప్రాయపడ్డారు. కానీ ప్రజాస్వామ్యం లేని దేశాలు కూడా సంతోష సూచీలో మెరుగైన స్థానాలు సంపాదించడం గమనార్హం.

ఈ అంశాల ఆధారంగా నివేదిక

'యూఎన్‌ సస్టైన్‌బుల్‌ డెవలప్‌మెంట్‌ సొల్యూషన్స్‌ నెట్‌వర్క్‌'.. ఏటా సంతోష సూచీ నివేదిక రూపొందిస్తోంది. మార్చి మూడో వారంలో ఈ నివేదికను విడుదల చేస్తోంది. ఇందులో భాగంగా తాజా నివేదికను ఇటీవల విడుదల చేసింది. జీవితంలో ఎంత సంతృప్తిగా ఉన్నారు? అనే తొలి ప్రశ్నతో మొదలుపెట్టి, ప్రజల సంతృప్తస్థాయి, ఆరోగ్యకర జీవనం, విద్య, వైద్య రంగాల్లో నాణ్యత, భద్రత, తలసరి ఆదాయం, సామాజిక మద్దతు, అతి తక్కువ అవినీతి, సమాజంలో ఔదార్యం.. వంటి ప్రశ్నలకు ప్రజలు ఇచ్చిన జవాబుల ఆధారంగా సూచీని రూపొందించారు.

నివేదికపై భిన్నాభిప్రాయాలు

భారతీయ సమాజంలో సంక్లిష్టతను పాశ్చాత్య దేశాలు అర్థం చేసుకోలేవని, ఒకే రకమైన కొలమానంతో మన దేశ ప్రజల సంతోషాన్ని కొలవడంలో అర్థం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబంతో కలిసి సంవత్సరానికి ఎన్నిసార్లు భోజనం చేశారు? అనే ప్రశ్న అడిగితే పాశ్చాత్య దేశాలు సంతోష సూచీల్లో వెనుకబడి ఉంటాయని ప్రముఖ సినీ దర్శకుడు వివేక్‌ అగ్నిహోత్రి (ది కాశ్మీర్‌ ఫైల్స్‌ ఫేమ్‌) ప్రశ్నించడం గమనార్హం. దీనిపై సోషల్‌ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆయన అభిప్రాయంతో కొందరు ఏకీభవిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు.

యుద్ధం చేస్తున్నా ఆనందంగానే..

కాగా ఏడాదికిపైగా రష్యా, ఉక్రెయిన్‌ మధ్య యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌ తీవ్రంగా దెబ్బతింది. అయినా సరే సంతోష సూచీలో మెరుగైన స్థానంలోనే ఉంది. గతేడాది 98వ స్థానంలో ఉన్న ఉక్రెయిన్‌ తాజా నివేదికలో 92కు చేరింది. దేశం కోసం స్వచ్ఛంద సేవ చేయడం, వివిధ రూపాల్లో రోజూ కరుణ చూపడం, తోటి ప్రజలకు సహాయం అందించడం, ఉన్నంతలో పొరుగువారికి పంచడం, ఒకరికోసం ఒకరు నిలబడటం, యుద్ధంలో గాయపడిన వారికి సేవలు చేయడం.. ఇవన్నీ ప్రజల్లో సంతృప్తస్థాయిని పెంచాయని సంతోష సూచీ రూపకర్తల్లో ఒకరైన లారా అక్‌నిన్‌ నివేదికలో పేర్కొనడం గమనార్హం.

గతంతో పోలిస్తే కాస్త మెరుగుపడ్డ భారత్‌ ర్యాంక్‌

కాగా గతేడాది నివేదికలో మన దేశానికి 136వ స్థానం దక్కగా ఈ సంవత్సరం కాస్త మెరుగుపడి 126వ స్థానానికి చేరింది. సంతోషకర దేశాల జాబితాలో మన దాయాది పాకిస్తాన్‌ 108, ఆర్థిక సంక్షోభంతో అతలాకుతలమైన శ్రీలంక 112, బంగ్లాదేశ్‌ 118 స్థానాల్లో నిలిచాయి. నేపాల్‌ 78వ స్థానం దక్కించుకుంది. ప్రపంచంలోని అన్ని దేశాలు స్థూల జాతీయ ఉత్పత్తి(జీడీపీ) గణాంకాలను రూపొందిస్తుండగా.. గ్రాస్‌ నేషనల్‌ ఇండెక్స్‌ రూపొందిస్తున్న భూటాన్‌ను ప్రపంచ సంతోష సూచీలో పరిగణనలోకి తీసుకోకపోవడం గమనార్హం.

టాప్‌-10 సంతోషకర దేశాలివే..

ర్యాంకు	దేశం	స్కోరు పాయింట్లు (పదికి)
1	ఫిన్‌లాండ్‌	7.804
2.	డెన్మార్క్‌	7.586
3.	ఐస్‌లాండ్‌	7.530
4.	ఇజ్రాయెల్‌	7.473
5.	నెదర్లాండ్స్‌	7.403
6.	స్వీడన్‌	7.395
7.	నార్వే	7.315
8.	స్విట్జర్లాండ్‌	7.240
9.	లగ్జంబర్గ్‌	7.228
10.	న్యూజిలాండ్‌	7.123
126.	భారత్‌	4.640

28న విచారణకు హాజరుకండి

- అయ్యన్న తనయుడు విజయ్‌కు సీఐడీ నోటీసు

నర్సీపట్నం: ఈనెల 28న మంగళగిరి సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలంటూ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కు శనివారం రాజమండ్రి సీఐడీ ఇన్‌స్పెక్టర్‌ గోపాలకృష్ణ నోటీసు ఇచ్చారు. ఇంటి స్థలానికి సంబంధించి తప్పుడు డాక్యుమెంట్‌ను చూపించారన్న అభియోగంపై చింతకాయల విజయ్‌పై మంగళగిరి సీఐడీ పోలీసులు 2022 నవంబర్‌లో కేసు నమోదు చేశారు. ఈ కేసులో విజయ్‌కు నోటీసు ఇచ్చేందుకు రాజమండ్రి నుంచి సీఐడీ పోలీసులు శనివారం అయ్యన్నపాత్రుడు ఇంటికి వచ్చారు. విజయ్‌ ఇంటి దగ్గర లేరని సీఐడీ పోలీసులకు అయ్యన్నపాత్రుడు బదులిచ్చారు. మీరైనా నోటీసు తీసుకోవాలని పోలీసులు కోరారు. విజయ్‌ ఢిల్లీ టూర్‌లో ఉన్నందున విచారణకు రాలేడని, పది రోజులు సమయం ఇస్తే నోటీసు తీసుకుంటానని అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. తప్పనిసరిగా నోటీసు తీసుకోవాలని సీఐడీ పోలీసులు చెప్పడంతో అయ్యన్నపాత్రుడు నోటీసు తీసుకున్నారు.



మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడితో మాట్లాడుతున్న సీఐడీ పోలీసులు

వృద్ధ దంపతులపై తేనెటీగల దాడి

- కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ భర్త మృతి
- భార్య పరిస్థితి విషమం
- అనకాపల్లి జిల్లా రావికమతం మండలం గర్నికంలో ఘటన

రావికమతం: అనకాపల్లి జిల్లా రావికమతం మండలం గర్నికం గ్రామంలో తేనెటీగలు బీభత్సం సృష్టించాయి. పొలంలో పనిచేసుకుంటున్న వృద్ధ దంపతులు ఆర్లె కామునాయుడు (61), అతని భార్య నూకాలమ్మ(57)పై శుక్రవారం సాయంత్రం మూకుమ్మడిగా దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన వీరిని విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ భర్త కామునాయుడు శనివారం మధ్యాహ్నం మృతి చెందగా, భార్య నూకాలమ్మ అక్కడే చికిత్స పొందుతోంది. గ్రామానికి సమీపంలో వారి పశువుల పాకలు ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం పొలంలో గొర్రెలు కాస్తూ పనులు చూసుకుంటున్న తరుణంలో మేతకు వెళ్లి వచ్చే పశువులు సమీపంలో ఉన్న ఒక చెట్టు వద్ద ఒకదానితో మరొకటి తలపడి అలజడి చేశాయి. దీంతో ఆ చెట్టుపై ఉన్న తేనెపట్టులోని ఈగలు బెదిరి పశువులతోపాటు వృద్ధ దంపతులపైనా గుంపుగా దాడి చేశాయి. దీంతో వారు కేకలు వేయగా సమీపంలోని రైతులు గోనె సంచులు చుట్టుకుని వెళ్లి వారిని రక్షించి స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో విశాఖ తీసుకువెళ్లారు. కేజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కామునాయుడు శనివారం మృతి చెందారు.

క్లుప్తంగా...

27న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల



తిరుమల ఆలయం వెలుపల ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ మానవేంద్రనాథ్‌ రాయ్‌

తిరుమల: తిరుమల శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల ఏప్రిల్‌ నెల కోటాను ఈ నెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. భక్తులు ఈ విషయాన్ని గమనించి దర్శన టికెట్లు బుక్‌ చేసుకోవాలని టీటీడీ కోరుతోంది.కాగా, తిరుమలలో శనివారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 63,507 మంది స్వామి వారిని దర్శించుకున్నారు. హుండీలో రూ.3.72 కోట్లు సమర్పించారు. దర్శన టికెట్లు లేని వారికి 10 గంటల్లో దర్శనం లభిస్తోంది. శ్రీవారిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్‌ మానవేంద్రనాథ్‌ రాయ్, కేంద్ర సమాచార శాఖ సహాయక మంత్రి ఎల్‌.మురుగన్, సినీ నటుడు అల్లు అర్జున్‌ సతీమణి స్నేహారెడ్డి దర్శించుకున్నారు.

మే 25 నుంచి శ్రీశైలంలో మహాకుంభాభిషేకం



మాట్లాడుతున్న జగద్గురు పీఠాధిపతి

శ్రీశైలం టెంపుల్‌: శ్రీశైల మహాక్షేత్రంలో లోక కల్యాణార్థం మే 25 నుంచి 31వ తేదీ వరకు మహాకుంభాభిషేకం నిర్వహించనున్నట్లు శ్రీశైల జగద్గురు పీఠాధిపతి డాక్టర్‌ చెన్నసిద్ద రామ శివాచార్య మహాస్వామి వెల్లడించారు. శనివారం దేవస్థాన పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో ఈవో లవన్నతో కలిసి పీఠాధిపతి మీడియాతో మాట్లాడారు. ఏడు రోజులు జరిగే మహాకుంభాభిషేకానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే విశాఖ శ్రీశారదాపీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతిని, తనని సంప్రదించారని చెప్పారు. మహాకుంభాభిషేకంలో భాగంగా శివాజీగోపురం కలశ ప్రతిష్ఠాపనలు, పంచమఠాల లింగాల ప్రతిష్ఠాపనలు నిర్వహించాలని సూచించామన్నారు. వీరశైవ ఆగమ శాస్త్రం, బ్రాహ్మణ ఆగమ శాస్త్రం ప్రకారం, ఉభయ దేవాలయాల అర్చకులు, వేదపండితులు, స్థానాచార్యుల సలహా మేరకు కలశ ప్రతిష్ఠాపనలు జరుగుతాయని వివరించారు.

మహిళలకు మంచి చేసిన ప్రభుత్వం మాదే..!



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి రజని తదితరులు

సంక్షేమాభివృద్ధిల్లో భాగంగా ప్రభుత్వం మహిళల బ్యాంక్‌ ఖాతాల్లో ఇప్పటివరకు రూ.1.41 లక్షల కోట్లను నేరుగా జమ చేసిందని, మహిళలకు ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వాలు ఇంత లబ్ధి చేకూర్చలేదని మంత్రి విడదల రజిని చెప్పారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్‌ హాల్‌లో నిర్వహించిన వైఎస్సార్‌ ఆసరా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో సీఎం వైఎస్‌ జగన్‌ చిత్రపటానికి ఆమె క్షీరాభిషేకం చేశారు. – చిలకలూరిపేట

ఎర్రుపాలెం–చెరువు మాధవరం మధ్య

మూడో రైల్వే లైన్‌ ప్రారంభం..

రైల్వేస్టేషన్‌ (విజయవాడ పశ్చిమ): విజయవాడ–కాజీపేట విద్యుదీకరణతో మూడో లైన్‌ ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఎర్రుపాలెం–చెరువుమాధవరం రైల్వే స్టేషన్ల మధ్య 16.6 కిలోమీటర్ల పొడవునా విద్యుద్దీకరణ పనులు పూర్తిచేసుకోవడంతో శనివారం నుంచి రైళ్ల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ–కాజీపేట విభాగం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో విస్తరించి ఉంది. ఇది అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఒకటి. దేశంలోని తూర్పు భాగాలు దక్షిణ ప్రాంతాల వైపు నిరంతరం ప్రయాణికులు, సరుకు రవాణాకు ఈ మార్గం ఎంతో కీలకం. ఈ మార్గంలో ట్రాఫిక్‌ రద్దీని తగ్గించేందుకు విజయవాడ–కాజీపేట ట్రిప్లింగ్‌–విద్యుద్దీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా 219 కి.మీ (ఆంధ్రప్రదేశ్‌–35 కి.మీ, తెలంగాణ–184 కి.మీ) దూరం మేర పనులు చేపట్టేందుకు రైల్వేశాఖ రూ. 1,952 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టింది. ఇప్పటికే విజయవాడ న్యూ వెస్ట్‌ క్యాబిన్‌–చెరువుమాధవరం క్యాబిన్‌ మధ్య 16.7 కిలోమీటర్ల దూరం విద్యుద్దీకరణతో మూడో లైన్‌ పనులు సెప్టెంబర్, 2022లో పూర్తి చేసి ప్రారంభించారు. ఇప్పుడు ఎర్రుపాలెం–చెరువుమాధవరం మధ్య 16.6 కిలోమీటర్ల మేర మూడో లైను విద్యుద్దీకరణతో పాటు లైన్‌ ప్రారంభమైంది. దక్షిణ మధ్య రైల్వే జనరల్‌ మేనేజర్‌ అరుణ్‌కుమార్‌ జైన్‌ మాట్లాడుతూ .., ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాల పనుల పురోగతి వేగంగానూ, సంతృప్తికరమైన స్థాయికి చేరుకుందని అన్నారు.



ఎర్రుపాలెం–చెరువుమాధవరం మధ్య విద్యుద్దీకరణతో పూర్తయిన మూడో లైన్‌ పనులు

బాలుడి పొట్ట నుంచి తాళం చెవి తొలగింపు



బాలుడి పొట్టలో నుంచి తీసిన తాళం చెవి



ఎండోస్కోపి చేసిన అనంతరం బాలుడు సుబ్బారావుతో డాక్టర్‌ నాగూర్‌బాషా, వైద్య సిబ్బంది

గుంటూరు మెడికల్‌: ఆడుకుంటూ తాళం చెవిని మింగిన బాలుడి పొట్ట నుంచి సకాలంలో తాళం చెవి బయటకు తీసి ప్రాణాపాయ స్థితి నుంచి బాలుడిని వైద్యులు కాపాడారు. స్థానిక గుంటూరు వారితోట ఏడోలైనులోని కేర్‌వెల్‌ సూపర్‌ స్పెషాలిటీ హాస్పిటల్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్‌ డాక్టర్‌ షేక్‌ నాగూర్‌బాషా మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం గంటాపురానికి చెందిన వడ్లమాని బాలసుబ్బయ్య కుమారుడు సుబ్బారావు మార్కాపురంలో హాస్టల్‌లో ఉంటూ 8వ తరగతి చదువుతున్నాడు. గతనెల 11న హాస్టల్‌లో తనకున్న పెట్టె తాళం చెవిని నోట్లోపెట్టుకుని ఆటలాడుతూ మింగేశాడు. మలద్వారం నుంచి బయటకు వస్తుందిలే అని వదిలేశారు. 40 రోజులు అయినా తాళం చెవి బయటకు రాకపోగా, పది రోజులుగా కడుపు నొప్పి రావడంతో శనివారం గుంటూరు కేర్‌వెల్‌ ఆస్పత్రికి వచ్చారు. డాక్టర్‌ నాగూర్‌బాషా పరీక్షలు చేసి తాళం చెవి చిన్నపేగులో ఇరుక్కుపోయినట్లు గుర్తించారు. ఎండోస్కోపిక్‌ ద్వారా చిన్న పేగులో ఇరుక్కుపోయిన తాళం చెవిని కేవలం పది నిమిషాల వ్యవధిలో బయటకు తీశారు. ఈ సందర్భంగా డాక్టర్‌ షేక్‌ నాగూర్‌బాషా మాట్లాడుతూ సుమారు 40 రోజులు చిన్నపేగులో తాళం చెవి ఉండటంతో తుప్పు పట్టిందని, పేగు లోపల రంధ్రం పడేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. తాళం చెవి బయటకు తీయని పక్షంలో పేగుకు రంధ్రాలు పడి పిల్లవాడికి ప్రాణాపాయం సంభవించేదన్నారు. పిల్లలు ఏవైనా వస్తువులు మింగినప్పుడు ఆలస్యం చేయకుండా తక్షణమే వైద్యులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా నిరాకరించడం సరికాదంటూ చేసిన తీర్మానంపై హర్షం

- సీఎం వైఎస్‌ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన దళిత, క్రైస్తవ, ప్రజాసంఘాలు

సాక్షి,అమరావతి/లబ్బీపేట(విజయవాడతూర్పు): దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా నిరాకరించడం సరికాదంటూ ఆంధ్రప్రదేశ్‌ అసెంబ్లీ తీర్మానం చేయడంపై దళిత, క్రైస్తవ, వివిధ ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ గాంధీనగర్‌లోని కందుకూరి ఫంక్షన్‌ హాల్‌లో శనివారం జరిగిన దళిత, గిరిజన, క్రైస్తవ ఐక్య కార్యాచరణ సమితి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ దళిత క్రైస్తవుల సమస్యను తెలుసుకుని వారికి మేలు చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చరిత్రాత్మకమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అన్నవరపు నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు నత్తా నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లాం జైబాబు, ట్రెజరర్‌ కోట జయరాజు, కార్యదర్శి పీతల శ్యామ్‌కుమార్‌ మాట్లాడారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలనేది 50 ఏళ్ల కల అని, దానిని సాకారం చేసే దిశగా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేయడం సంతోషకరమని ఆంధ్రప్రదేశ్‌ కౌన్సిల్‌ ఆఫ్‌ చర్చెస్‌ ప్రధాన కార్యదర్శి జీఎస్‌ సుధీర్‌ ఒక ప్రకటనలో తెలిపారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేయడం హర్షణీయమని, మతంతో నిమిత్తం లేకుండా దళితులందరినీ ఎస్సీ జాబితాలో చేర్చాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్‌) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.మాల్యాద్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

'దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్‌ రాజ్యాంగ విరుద్ధం'

రాజమహేంద్రవరం సిటీ/ఎంవీపీ కాలనీ(విశాఖ తూర్పు): క్రిస్టియన్‌లకు ఎస్సీ రిజర్వేషన్‌ కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో రాజ్యాంగ విరుద్ధంగా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్‌ నరసింహారావు ప్రకటించారు. శనివారం జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని బీజేపీ కార్యాలయంలో సోము వీర్రాజు, విశాఖ లాసన్స్‌ బే కాలనీలోని బీజేపీ కార్యాలయంలో ఎంపీ జీవీఎల్‌ విలేకరులతో మాట్లాడుతూ ఈ తీర్మానంపై గ్రామ, మండలస్థాయినుంచి తీవ్రస్థాయి ఉద్యమానికి సిద్ధమౌతున్నట్లు తెలిపారు. కులవ్యవస్థలో భాగంగా ఎస్సీలు పొందుతున్న రిజర్వేషన్లను మతపరమైన మార్పు పొందిన క్రైస్తవులకు అమలు చేయడం సాధ్యం కాదని తెలిపారు. 27న రాష్ట్ర గవర్నర్‌ను కలుస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌ చేశారు. విశాఖలో జరిగిన కార్యక్రమంలో భోజ్‌పురి హీరో, ఉత్తర తూర్పు ఢిల్లీ ఎంపీ మనోజ్‌ తివారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు, అధికార ప్రతినిధి సుహాసిని, జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నీచ సంస్కృతికి తెరలేపుతున్న బాబు అండ్‌కో

- 909వ రోజు రిలే దీక్షలో మండిపడ్డ బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: ప్రజాస్వామ్యంలో నీచ సంస్కృతికి తెరలేపుతూ చంద్రబాబు అండ్‌కో సమాజ వ్యవస్థలను భ్రష్టుపట్టిస్తున్నారని, వారికి కాలం చెల్లిందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు మండిపడ్డారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్‌ యాక్సిస్‌రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 909వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శనివారం పలువురు మాట్లాడారు. బహుజనులు, పలు సంఘాలు హక్కుల కోసం మూడు సంవత్సరాలుగా తాము పోరాటం చేస్తుంటే.. కులం ముసుగులో ఉన్న కొన్ని పార్టీలు తమ ఉద్యమానికి సహకరించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్ష పార్టీలు కనీసం పేదల సమస్యలను తెలుసుకొనే ప్రయత్నం చేయకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తుండడం దేనికి సంకేతమో చెప్పాలని కోరారు. అధికారం కోసమే చంద్రబాబు రాష్ట్రంలో తనదైన శైలిలో రాజకీయాలను కలుషితం చేసేందుకు నైతిక విలువలను పక్కన బెట్టి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రభావితం చేసేందుకు యత్నించి పట్టుబడిన బాబును అప్పుడే అరెస్టు చేసి ఉంటే ఏపీకి ఈ దుస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. నాయకులు మాదిగాని గురునాథం, నూతక్కి జోషి, పులి దాసు, ఈపూరి ఆదాం, బేతపూడి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులపై

మరింత శ్రద్ధ

- తాజా బడ్జెట్‌లో తగినన్ని నిధుల కేటాయింపు
- సబ్సిడీపై పరికరాల కొనుగోళ్లకు నిధులు
- స్థానిక పాఠశాలల్లోనూ విద్యార్థులకు అడ్మిషన్లు
- నాడు–నేడు కార్యక్రమం ద్వారా ఆయా పాఠశాలల్లో సౌకర్యాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతుల పట్ల ప్రభుత్వం మరింత శ్రద్ధ వహిస్తోంది. వారి ప్రత్యేక హాస్టళ్లు, పాఠశాలలకు తాజా బడ్జెట్‌లోను తగినంత నిధులు కేటాయించింది. రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రభుత్వం 20 వసతి గృహాలు నిర్వహిస్తోంది. వాటిలో 1,675 మంది విద్యార్థులకు వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తోంది. బధిరుల కోసం బాపట్లలో రెసిడెన్షియల్‌ జూనియర్‌ కాలేజీతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆరు రెసిడెన్షియల్‌ పాఠశాలలు నిర్వహిస్తోంది. వాటిలో విజయనగరం, బాపట్ల, ఒంగోలులో బధిరులకు, విజయనగరం, విశాఖపట్నం, హిందూపురంలో అంధుల కోసం పాఠశాలలు నిర్వహిస్తున్నారు. వీటిని విభిన్న ప్రతిభావంతులకు అనుకూలంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన నాడు–నేడు కార్యక్రమంలోను వారి కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

బడ్జెట్‌లో ప్రాధాన్యం..

- రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా వారికి అవసరమైన ఆసరా కల్పించేందుకు ప్రస్తుత బడ్జెట్‌లో రూ. 4,201.26 లక్షలు కేటాయించారు. వారికి సబ్సిడీపై పరికరాలు, కృత్రిమ అవయవాలు, పునరావాసం, వైఎస్సార్‌ కళ్యాణమస్తు తదితర వాటి కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు.
- రాష్ట్రంలో అంధ, బధిర విద్యార్థుల కోసం నిర్వహించే పాఠశాలలకు రూ. 973.02 లక్షలు, బాపట్లలోని బధిరుల రెసిడెన్షియల్‌ జూనియర్‌ కళాశాలకు రూ. 45.67 లక్షలు కేటాయించారు.
- విభిన్న ప్రతిభావంతుల క్రీడా ఉత్సవాలను నిర్వహించేందుకు రూ.25 లక్షలు కేటాయించారు.
- నిపుణులతో 300 మందికి కోచింగ్‌ ఇచ్చి పోటీ పరీక్షలకు విభిన్న ప్రతిభావంతులను సన్నద్ధం చేసేలా విజయవాడ కేంద్రంగా నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్‌కు రూ. 20 లక్షలు కేటాయించారు.
- అనంతపురం, కాకినాడలలో అంధులకు హోమ్‌లు ఏర్పాటు చేసేందుకు రూ. 66.86 లక్షలు ప్రతిపాదించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోను సౌకర్యాలు

రాష్ట్రంలో విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు, కాలేజీలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోనూ వారికి సౌకర్యాలు కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. దూర ప్రాంతాల్లో ఉండే ప్రత్యేక పాఠశాలలకు వెళ్లలేని వారికి స్థానిక బడుల్లోనే అడ్మిషన్‌ ఇస్తున్నారు. ఇందుకు అనుగుణంగానే విద్యా వ్యవస్థలో మార్పులు తెచ్చారు. నాడు–నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ పాఠశాల్లోని తరగతి గదుల్లో విభిన్న ప్రతిభావంతులకు సౌకర్యంగా ఉండేలా.. వీల్‌చైర్లు, నడిచి వెళ్లేందుకు వీలుగా ర్యాంపు వంటి నిర్మాణాలు చేపట్టారు.

–బి.రవిప్రకాశ్‌రెడ్డి, విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సంచాలకులు.

ఇక చాలు.. తప్పుకుంటా

బీవీ రాఘవులు

- సుత్తీ కొడవలి పార్టీలో కొట్లాట
- రాఘవులు పోకడలపై ఏపీ నేతల ఫిర్యాదు.. విచారణ జరిపించిన సీపీఎంకేంద్ర కమిటీ
- మనస్తాపంతో పొలిట్‌ బ్యూరో నుంచి తప్పుకోవాలని రాఘవులు నిర్ణయం
- దీనిపై నేడు పార్టీలో కీలక నిర్ణయం

సాక్షి, హైదరాబాద్‌: సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు తన పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నారా..? ఆయన ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ఏపీకి చెందిన పార్టీ నేతలు పార్టీ కేంద్ర నాయకత్వానికి రాసిన లేఖ, దానిపై నాయకత్వం ప్రత్యేక కమిటీతో విచారణ జరిపించిన నేపథ్యంలో రాఘవులు తన పదవి నుంచి తప్పుకోనున్నట్లు లేఖ ద్వారా స్పష్టం చేసినట్టు సమాచారం. ఏపీలో పార్టీ పదవులకు సంబంధించి తలెత్తిన అభిప్రాయబేధాలు, కొందరిపట్ల రాఘవులు వ్యతిరేక వైఖరి ప్రదర్శిస్తున్నారంటూ పంపిన ఫిర్యాదు లేఖపై కేంద్ర నాయకత్వం విచారణ జరిపించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రాఘవులు తన పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్టు చెబుతున్నారు. విచారణ నివేదిక, రాఘవులు తప్పుకుంటానన్న లేఖపై ఆదివారం ఢిల్లీలో జరిగే పార్టీ పొలిట్‌బ్యూరోలో ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. విచారణ కమిటీ రాఘవులు చర్యలను తప్పుపట్టిందా..? లేక విచారణ జరిపించడంపైనే ఆయన మనస్తాపం చెంది పార్టీ పదవి నుంచి తప్పుకుంటానని లేఖ ఇచ్చారా..? అన్న దానిపై నాయకులు స్పష్టత నివ్వడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న సమయంలో పార్టీ పటిష్టత కోసం పలు పోరాటాలను రాఘవులు ఆధ్వర్యంలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ఆయన పొలిట్‌బ్యూరో సభ్యునిగా వెళ్లారు.

క్వారీలో పేలుడు.. ఇరువురి మృతి

మరో ఇరువురికి గాయాలు • వీరంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు

వినుకొండ (నూజెండ్ల): పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులోని క్వారీలో జరిగిన పేలుడు ఘటనలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఇద్దరు మృతి చెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. నిర్వాహకుడు వెంకట్రావుకు చెందిన క్వారీలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కూలీలు కొంతకాలంగా పనిచేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం క్వారీలో రాళ్లను పేల్చేందుకు సిద్ధపడిన తరుణంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఘటనలో బుద్‌రామ్‌ (31) అక్కడికక్కడే మృతి చెందగా, డ్యాంగో (19) అనే కూలీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే సాటి కూలీలైన సాము, మాంగుడ్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఇరువురిని పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. క్వారీ నిర్వహణ తీరుపై తహసీల్దార్‌ కిరణ్‌కుమార్, వినుకొండ పట్టణ సీఐ అశోక్‌కుమార్‌ విచారణ చేపట్టారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలకు క్వారీ యజమాని న్యాయం చేయాలని, ఘటనపై విచారించాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.

క్లుప్తంగా..

నా లోక్‌సభ సభ్యత్వాన్ని... వెంటనే పునరుద్ధరించండి

సుప్రీంను ఆశ్రయించిన లక్షద్వీప్ ఎంపీ

న్యూఢిల్లీ: తనపై అనర్హత వేటు ఎత్తేసి లోక్‌సభ సభ్యత్వాన్ని వెంటనే పునరుద్ధరించాలంటూ లక్షద్వీప్ ఎంపీ మహమ్మద్ ఫైజల్ శనివారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హత్య కేసులో ఫైజల్‌ను దోషిగా నిర్ధారించి కవరత్తీ కోర్టు పదేళ్ల జైలు శిక్ష విధించడంతో ఆయన లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ జనవరి 13న నోటిఫికేషన్ విడుదల చేసింది. తీర్పుపై కేరళ హైకోర్టు స్టే విధించింది. అయినా అనర్హతను లోక్‌సభ సెక్రటేరియట్ ఎత్తేయలేదని సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌లో ఎంపీ పేర్కొన్నారు.

ఆటోమేటిక్ అనర్హత రాజ్యాంగ విరుద్ధం

సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ: ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 9(3) ప్రకారం క్రిమినల్ కేసులో రెండేళ్లు, అంతకంటే ఎక్కువగా జైలు శిక్ష పడిన ప్రజాప్రతినిధులు చట్టసభల సభ్యత్వాన్ని ఆటోమేటిక్‌గా కోల్పోవడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కేరళకు చెందిన సామాజిక కార్యకర్త అభా మురళీధరన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ''ఈ సెక్షన్ రాజ్యాంగ విరుద్ధం. ఏకపక్షం. ప్రజాప్రతినిధులను హఠాత్తుగా విధుల నుంచి దూరం చేస్తే ప్రజా తీర్పుకు విలువేముంటుంది? సాదాసీదా కేసుల్లోనూ కోర్టులు శిక్ష విధిస్తే వెంటనే అనర్హత వేటు వేయడం తప్పుడు సంకేతాలు పంపుతోంది'' అని పిటిషనర్ పేర్కొన్నారు. పరువు నష్టం కేసులు ప్రజాప్రతినిధుల భావప్రకటనా స్వేచ్ఛను హరిస్తున్నాయన్నారు.

గాంధీకి డిగ్రీ కూడా లేదు

జమ్మూకశ్మీర్ ఎల్జీ వివాదాస్పద వ్యాఖ్యలు

శ్రీనగర్: మహాత్మాగాంధీ విద్యార్హతలపై జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ''డిగ్రీ ఉన్నంత మాత్రానా విద్యావంతులమని అనుకోవాల్సిన పని లేదు. గాంధీకి చదువు రాదని అనుకోలేం కదా. కానీ ఆయనకు యూనివర్సిటీ డిగ్రీ లేవీ లేవు. అంతా అనుకుంటున్నట్టు లా డిగ్రీ కూడా లేదు. ఉన్నదల్లా హైస్కూలు డిప్లమా మాత్రమే. అయినా జాతి పిత అయ్యారు'' అని గ్వాలియర్‌లో ఒక కార్యక్రమంలో సిన్హా అన్నారు. వీటిపై గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ సహా పలువురు మండిపడ్డారు. లండన్ వర్సిటీ కాలేజీ నుంచి గాంధీకి లా డిగ్రీ ఉన్నట్టు పేర్కొంటున్న ఆయన ఆత్మకథలోని పేజీని తుషార్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.'' దీన్ని కశ్మీర్ రాజ్‌భవన్‌కు పంపా. వాస్తవమేమిటో ఎల్జీ తెలుసుకోవాలి'' అన్నారు.

పోరాడుతూనే ఉంటా..

బీజేపీకి వణుకు, మోదీకి భయం • నాపై వేటు విపక్షాలకు బ్రహ్మాస్త్రమే: రాహుల్



విపక్షాలన్నీ ఏకమవ్వాలి

వేటును నిరసిస్తూ తనకు సంపూర్ణ సంఘీభావం ప్రకటించిన విపక్షాలకు రాహుల్ కృతజ్ఞతలు తెలిపారు. భయాందోళనలతో మోదీ తీసుకున్న ఈ వేటు నిర్ణయం విపక్షాలకు చెప్పలేనంత మేలు చేస్తుందని జోస్యం చెప్పారు. ''దాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందాం. విపక్షాలు ఒక్కతాటిపైకి రావడం తక్షణావసరం. అందరమూ కలసికట్టుగా పని చేద్దాం'' అని పిలుపునిచ్చారు.

న్యూఢిల్లీ: అధికార బీజేపీ ఆగడాల మీద మరింత దూకుడుగా పోరాడతానని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తేల్చి చెప్పారు. ''కావాలంటే నాపై జీవిత కాలం పాటు వేటు వేయండి. జైల్లో పెట్టుకోండి. మీరేం చేసినా నన్నాపలేరు. సత్యం కోసం, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటా. అందుకోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడను'' అని ప్రకటించారు. ''దేశ పౌరుల ప్రజాస్వామిక గళాన్ని పరిరక్షించేందుకే నేనున్నా. ఇలాంటి హెచ్చరికలు, అనర్హతలు, ఆరోపణలు, జైలు శిక్షలతో నన్నెప్పటికీ బెదిరించలేరు. వాటికి ఎంత మాత్రం వెరవబోను. వీళ్లకు నేనింకా అర్థం కాలేదు. అదానీ అవినీతిపై ఎక్కడ నిజాలు బయటికొస్తాయోనని బీజేపీ సర్కారు నిలువెల్లా భయంతో కంపించిపోతోంది. నా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం ద్వారా విపక్షాలకు చేజేతులారా అతి పెద్ద అస్త్రాన్ని అందించింది'' అన్నారు. పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించిన 24 గంటల్లోపే రాహుల్‌పై అనర్హత వేటు వేస్తూ శుక్రవారం స్పీకర్ సంచలన నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. ఆ తర్వాత తొలిసారి రాహుల్ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై వేటును కేవలం అదానీ ఉదంతం నుంచి దృష్టి మళ్లించేందుకు ఆడిన గేమ్‌గా అభివర్ణించారు. ''అదానీ గ్రూప్ అవకతవకలపై పార్లమెంటులో నా తర్వాతి ప్రసంగంలో ఏం మాట్లాడతానోనని ప్రధాని నరేంద్ర మోదీ వణికిపోయారు. అదానీతో ఆయన బంధం పూర్తిగా బయట పడిపోతుందని కలవరపాటుకు లోనయ్యారు. ఆ భయాన్ని మోదీ కళ్లలో నేను స్పష్టంగా చూశా'' అంటూ ఎద్దేవా చేశారు. ''అందుకే నా ప్రసంగాన్ని ఎలాగైనా అడ్డుకోవాలనుకున్నారు. నాపై ఆరోపణలు, అనర్హత వేటు తదితరాలతో విషయాన్ని పక్కదారి పట్టించేందుకు చూస్తున్నారు'' అని ఆరోపించారు. ''కానీ అదానీతో మోదీ బంధం బయట పడితీరుతుంది. దాన్నెవరూ ఆపలేరు. అప్పటిదాకా అదానీ అవినీతిపై ప్రశ్నలు సంధిస్తూనే ఉంటా. అదానీ షెల్ సంస్థల్లో రూ.20 వేల కోట్లు పెట్టుబడిగా పెట్టిందెవరు? అదానీతో మోదీ సంబంధమేమిటి? సమాధానాలు దొరికేదాకా వీటిని లేవనెత్తుతూనే ఉంటా'' అన్నారు. అదానీ వంటి అవినీతిపరున్ని ప్రధాని ఎందుకు కాపాడుతున్నారన్న ప్రశ్నే ఇప్పుడు ప్రజలందరి మనసుల్లోనూ మెదులుతోందన్నారు.

ప్రజాస్వామ్యానికి పాతర

బీజేపీ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం పూర్తిగా నశించిపోయిందని రాహుల్ అభిప్రాయపడ్డారు. బీజేపీ సర్కారు దృష్టిలో అదానీ అంటే దేశం, దేశమంటే అదానీ అంటూ ఎద్దేవా చేశారు. తాజా పరిణామాలతో ఆందోళన చెందుతున్నారా అని ప్రశ్నించగా, తానలా కనిపిస్తున్నానా అంటూ ఎదురు ప్రశ్న వేశారు. ''నిజానికి నాకెంతో ఉత్సాహంగా, సంతోషంగా ఉంది. అనర్హత వేటు బహుశా వాళ్లు నాకివ్వగలిగిన అత్యుత్తమ కానుక!'' అన్నారు. ''బ్రిటన్లో నేను ఎక్కడా భారత వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని కోరలేదు. కానీ కేంద్ర మంత్రులు దీనిపై పార్లమెంటులో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. వాటిపై స్పందించాలనుకుంటే అవకాశమివ్వలేదు. పైగా ఓబీసీలను అవమానించానంటూ నాపై తప్పుడు ఆరోపణలతో అదానీ అవినీతి నుంచి అందరి దృష్టీ మళ్లించజూస్తోంది. తప్పు చేసిన వాళ్లు ఇలాగే వ్యవహరిస్తారు. దొంగ అడ్డంగా దొరికినా తానేమీ తప్పు చేయలేదనే అంటాడు. 'అదుగో, అటు చూడండి' అంటూ దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తాడు. కానీ బీజేపీని వదిలిపెట్టబోను. విపక్షాలన్నీ కలసికట్టుగా మోదీ–అదానీ బంధాన్ని బయట పెట్టి తీరతాయి'' అన్నారు.

..సభ్యత్వం ముఖ్యం కాదు

తన లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని ఆశ పడటం లేదని ఒక ప్రశ్నకు బదులుగా రాహుల్ చెప్పారు. ''దానితో నిమిత్తం లేకుండా నా విధి నేను నిర్వర్తిస్తూనే ఉంటా. శాశ్వతంగా వేటు వేసినా, నా సభ్యత్వాన్ని పునరుద్ధరించినా ఈ విషయంలో తేడా ఉండదు. పార్లమెంటులో ఉన్నా, బయట ఉన్నా నా తపస్సు కొనసాగుతుంది'' అన్నారు. ''ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజల గొంతుకను కాపాడటం. ప్రధానితో సాన్నిహిత్యాన్ని దుర్వినియోగం చేస్తున్న అదానీ వంటివారి గురించి ప్రజలకు నిజాలు చెప్పడం. ఆ పని చేసి తీరతాం'' అని స్పష్టం చేశారు.

నా పేరు సావర్కర్ కాదు...!

'బ్రిటన్లో చేసిన వ్యాఖ్యలపై మీ క్షమాపణకు బీజేపీ డిమాండ్ చేస్తోంది. మోదీ ఇంటి పేరు వ్యాఖ్యలపై కోర్టులో విచారం వ్యక్తం చేసుండాల్సిందని భావిస్తున్నారా?' అని విలేకరులు ప్రశ్నించగా అలాంటిదేమీ లేదని రాహుల్‌బదులిచ్చారు. ''నా పేరు సావర్కర్ కాదు, గాంధీ. గాంధీ ఎవరికీ ఎప్పుడూ క్షమాపణలు చెప్పడు'' అన్నారు. ''వీటిపై లోక్‌సభలో మాట్లాడతానని స్పీకర్‌కు రెండుసార్లు లేఖ రాసినా అవకాశమివ్వలేదు. తానలా చేయలేనంటూ నవ్వి చాయ్ ఆఫర్ చేశారు. ఆయన మరింకేం చేయగలరు? ఇక బహుశా మోదీనే అడగాలేమో. కానీ ఆయనా నాకు మాట్లాడే అవకాశమివ్వరు'' అన్నారు.

కాంగ్రెస్ ఆందోళనలు

మోదీ దిష్టి బొమ్మ దగ్ధం

రాహుల్‌పై వేటును నిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శనివారం ఆందోళనలకు దిగింది. ఆయన ప్రాతినిధ్యం వహించిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానంతో సహా పలుచోట్ల నిరసనలు వెల్లువెత్తాయి. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనంచేశారు. మరోవైపు బీజేపీ కూడా సావర్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలను నిరసిస్తూ ముంబైలో ఆందోళనకు దిగింది. ఓబీసీలను అవమానించే ప్రయత్నాలను సహించబోమని పార్టీ నేతలు హెచ్చరించారు.

వేటును సొమ్ముచేసుకునే యత్నం: బీజేపీ

పరువు నష్టం కేసు, అనర్హత వేటు తదితరాలు అదానీ ఉదంతం నుంచి జనం దృష్టి మళ్లించేందుకేనన్న రాహుల్ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. జైలు శిక్ష నేపథ్యంలో రాహుల్‌పై వేటును కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో సొమ్ము చేసుకోవాలని కాంగ్రెస్ ఆరాటపడుతోందని పార్టీ నేత రవిశంకర్ ప్రసాద్ ఎద్దేవా చేశారు. అందుకే వేటు పడకుండా ముందస్తు చర్యలేవీ చేపట్టలేదని ఆరోపించారు. ఓబీసీలను రాహుల్ అవమానించిన తీరును దేశమంతటా ప్రచారం చేస్తామన్నారు.



అనర్హతను నిరసిస్తూ ఢిల్లీలో ఆందోళనకు దిగిన కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు

ఆ ఎమ్మెల్యే ఇంటిపేరు... మోదీ కాదు, భూత్‌వాలా



అహ్మదాబాద్: పరువు నష్టం కేసుతో రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష పడేందుకు కారణమై గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోదీ వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. 'దొంగలందరికీ మోదీ ఇంటి పేరే ఎందుకుంటుందో' అన్న వ్యాఖ్యలతో మోదీ ఇంటి పేరు ఉన్నవారందరినీ రాహుల్ అవమానించారంటూ ఆయన కేసు పెట్టారు. ఇంతా చేస్తే పూర్ణేశ్ ఇంటి పేరు మోదీ కాదు, భూత్‌వాలా! వాదనల సందర్భంగా ఈ విషయాన్ని రాహుల్ లాయర్ కూడా కోర్టు దృష్టికి తెచ్చారు. దీనికి కౌంటర్‌గా తమ కులం పేరు మోదీ ఘాంచీ అని పూర్ణేశ్ చెప్పారు. ''మేం గుజరాత్‌లో నూనె తయారీ వ్యాపారంలో ఉన్నాం. మా సామాజిక వర్గానికి చెందిన వారు దేశంలో పలు ఇంటి పేర్లతో 13 కోట్ల మంది దాకా ఉన్నారు. వారిని రాజస్థాన్‌లో ఘాంచీ, గుజరాత్‌లో మోదీ అని పిలుస్తారు. మేం చేసే పనిని బట్టి లప్సీవాలా, దాల్‌వాలా, చోంఖ్‌వాలా, ఖాదీవాలా ... ఇలా మా ఇంటిపేరు వస్తుంది. మా పూర్వీకులు సూరత్‌లో భూత్ సేరిలో నివాసముండటంతో భూత్‌వాలా అని ఇంటి పేరు వచ్చింది. 1988లో దాన్ని మోదీగా మార్చుకున్నా'' అన్నారు!

అమెరికాలో టోర్నడో బీభత్సం

రోలింగ్‌ఫోర్క్: అమెరికాలోని మిసిసిపి, అలబామా రాష్ట్రాల్లో శుక్రవారం గంటకు 113 కి.మీ. వేగంతో శక్తిమంతమైన టోర్నడో పెనువిధ్వంసం సృష్టించింది. గోల్ఫ్ బాల్ సైజులో వడగండ్లు పడ్డాయి. 23 మంది చనిపోగా చాలామంది గాయపడ్డారు. భవనాలు ధ్వంసమయ్యాయి. కరెంటు సరఫరా నిలిచిపోయింది. ఇళ్లలోనే ఉండాలని జాతీయ వాతావరణ సంస్థ సూచించింది. మిసోరిలో గురు, శుక్రవారాల్లో భారీ వర్షాలు, వరదల్లో ఇద్దరు చనిపోయారు.

అవి కాంగ్రెస్ మాటలే...

మోదీపై తన పాత ట్వీట్‌పై ఖుష్బూ

బెంగుళూరు: బీజేపీ నాయకురాలు ఖుష్బూ సుందర్ కాంగ్రెస్‌లో ఉండగా 2018లో ప్రధాని నరేంద్ర మోదీపై చేసిన ట్వీట్ వార్తల్లోకి వచ్చింది. 'మోదీ పేరుకు అర్థం అవినీతి అని మారిస్తే సరిపోతుంది'' అంటూ ఆమె అప్పట్లో చేసిన ట్వీట్‌ను కాంగ్రెస్ నేతలు తాజాగా తెరపైకి తెచ్చారు. ''ప్రస్తుతం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలైన ఖుష్బూ అప్పట్లో మోదీపై ఇలాంటి కామెంట్లు చేశారు కదా!'' అని ప్రశ్నించారు. దాంతో కాంగ్రెస్ నేతలపై ఖుష్బూ ఎదురుదాడికి దిగారు. తానప్పుడు మాట్లాడిన ప్రతి మాటా, చేసిన ప్రతి ట్వీట్‌ను కాంగ్రెస్ హైకమాండ్ భాషగానే చూడాలన్నారు. ''ఐదేళ్ల నాటి ఆ ట్వీట్‌ను నేనిప్పటికీ డిలీట్ చేయలేదు. అప్పుడు కాంగ్రెస్ అగ్రశ్రేణి నాయకత్వం ఏం చెబితే అదే చేశా'' అని చెప్పుకొచ్చారు.

న్యాయ వృత్తిలో మహిళలు పెరగాలి: సీజేఐ

ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మధ్య అభిప్రాయ భేదాలే: రిజిజు



మదురై: న్యాయ వృత్తిని చేపడుతున్న పురుషులతో పోలిస్తే మహిళల సంఖ్య చాలా తక్కువగా ఉందంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ మరోసారి తీవ్ర ఆవేదన వెలిబుచ్చారు. ''నైపుణ్యమున్న మహిళా లాయర్లకు మన దేశం కొదవేమీ లేదు. అయినా పురుషులతో పోలిస్తే వారి సంఖ్య ఎప్పుడూ చాలా తక్కువే. మహిళలు ఇంటిపని తదితరాల కారణంగా వృత్తికి న్యాయం చేయలేరేమోనని లా చాంబర్లు భావిస్తుండటం వంటివి ఇందుకు కారణాలు'' అన్నారు. ''పిల్లల్ని కనడం, వారి సంరక్షణ తదితరాల వల్ల మహిళలకు వృత్తిపరంగా శిక్ష పడకూడదు. రెండింటినీ బ్యాలెన్స్ చేసుకోవడానికి వారికి వ్యక్తిగతంగానే గాక వ్యవస్థాగతంగా కూడా చేయూతనివ్వాలి. కోర్టు సముదాయాల్లో క్రెష్ సదుపాయం దిశగా సుప్రీంకోర్టు, ఢిల్లీ హైకోర్టు తీసుకున్న చర్యల వంటివి దేశ వ్యాప్తం కావాలి'' అని అభిప్రాయపడ్డారు. శనివారం మదురైలో జిల్లా కోర్టుల సముదాయం తదితరాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ వృత్తి మహిళలకు సమానావకాశాలు కల్పించడం లేదన్నారు. తమిళనాడులో న్యాయవాదులుగా నమోదు చేసుకుంటున్న పురుషుల సంఖ్య 50 వేల దాకా ఉంటే మహిళలు ఐదు వేలకు మించడం లేదంటూ ఉదాహరించారు. ''ఇటీవల పరిస్థితి మారుతుండటం శుభసూచకం. జిల్లా స్థాయి న్యాయ నియామకాల్లో 50 శాతానికి పైగా మహిళలే చోటుచేసుకున్నారు. ఈ ధోరణి మరింత పెరగాలి'' అని సీజేఐ ఆకాంక్షించారు. జూనియర్ లాయర్లకు నెలకు కేవలం రూ.5,000–12,000 వేతనం సరికాదన్నారు.

ఘర్షణ లేదు: రిజిజు

ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ మధ్య ఉన్నది అభిప్రాయ భేదాలేనని తప్ప ఘర్షణ కాదని కేంద్ర న్యాయ మంత్రి కిరెణ్ రిజిజు చెప్పారు. ''మా మధ్య ఉన్న అభిప్రాయ భేదాలు గొడవలేమీ కాదు. అవి సంక్షోభం కాదు. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి సూచిక. న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించేందుకు కేంద్రం ఎప్పుడూ సహకరిస్తుంది'' అని చెప్పారు. చెన్నై, ముంబై, కోల్‌కతా నగరాల్లో సుప్రీంకోర్టు బెంచిలు ఏర్పాటు చేయాలని తమిళనాడు సీఎం ఎం.కె.స్టాలిన్ సీజేఐని కోరారు.

తుది దశకు మావోయిస్టులపై పోరు

సీఆర్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో అమిత్ షా



సుక్మా జిల్లాలోని నక్సల్ ప్రభావిత ప్రాంతంలోని స్కూల్లో ఓ చిన్నారితో అమిత్ షా

జగదల్‌పూర్: దేశంలో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతోన్న పోరాటం తుది దశకు చేరుకుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. రేపో మాపో ఈ పోరాటంలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సీఆర్‌పీఎఫ్ సిబ్బంది చేస్తున్న ఆత్మత్యాగాలే ఈ పోరాటంలో అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) 84వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లుగా నక్సలిజంపై భద్రతా సిబ్బంది పోరాటం చేస్తున్నారని విజయం సాధించే దిశగా ముందడుగు వేశారని అన్నారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ఎదురయ్యే అడ్డంకుల్ని అధిగమించడంలో సీఆర్‌పీఎఫ్ జవాన్ల పాత్ర ప్రశంసనీయమని కితాబునిచ్చారు.

కాంగ్రెస్ పనైపోయింది: మోదీ

కర్ణాటకలో సుడిగాలి పర్యటన



బెంగళూరులో మెట్రో రైల్లో విద్యార్థులతో మాట్లాడుతున్న మోదీ

సాక్షి, బళ్లారి/ కృష్ణరాజపురం: కర్ణాటకలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలంటే బీజేపీకే ఓటేయాలని ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అభివృద్ధి కోసం కుట్రపూరిత రాజకీయాలను రాష్ట్రం నుంచి పారదోలాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని పార్టీ నేతల జేబులు నింపే ఏటీఎం లాగా మార్చాలని కాంగ్రెస్ చూస్తోందని దుయ్యబట్టారు. కర్ణాటకలో శనివారం ప్రధాని విస్తృతంగా పర్యటించారు. బెంగళూరులో కేఆర్ పురం–వైట్‌ఫీల్డ్ నూతన నమ్మ మెట్రో రైలు మార్గాన్ని ప్రారంభించారు. టిక్కెట్ కొని ప్రయాణించారు. రైలు సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటించారు. తర్వాత చిక్కబళ్లాపురలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య సమాధిని, మ్యూజియాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం దావణగెరెలో విజయ సంకల్పయాత్రలో ప్రసంగించారు. భారీ రోడ్ షో ద్వారా సభాస్థలికి చేరుకున్నారు. ''ఇది విజయ సంకల్పయాత్రలా లేదు. రాష్ట్రంలో బీజేపీ విజయోత్సవ సభలా ఉంది. డబుల్ ఇంజిన్ సర్కారు వల్లే కర్ణాటకలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. దేశాభివృద్ధే బీజేపీ మంత్రం'' అన్నారు.

మోదీ వైపు పరుగెత్తుతూ వచ్చిన ఓ వ్యక్తి

దావణగెరె రోడ్‌షోలో మోదీ వైపు ఓ వ్యక్తి పరుగెత్తుతూ రావడం కలకలం రేపింది. భద్రతా సిబ్బందిని తప్పించుకుని మోదీ ప్రయాణిస్తున్న కారు వైపు దూసుకొచ్చిన ఆ వ్యక్తిని పోలీసులు ముందుగానే పట్టుకున్నారు. ఈ విషయంలో ఎటువంటి భద్రతా పరమైన ఉల్లంఘన చోటుచేసుకోలేదని పోలీసులు చెప్పారు. కాగా, ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. కొప్పాల్‌కు చెందిన ఆ వ్యక్తిని విచారిస్తున్నామని ఎస్పీ రిష్యంత్ చెప్పారు.

మిసా, తేజస్వీ యాదవ్ విచారణ

న్యూఢిల్లీ: రైల్వేలో ల్యాండ్ ఫర్ జాబ్స్ కుంభకోణం మనీలాండరింగ్ ఆరోపణలపై ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ కూతురు మిసా భారతిని ఈడీ అధికారులు శనివారం ప్రశ్నించారు. ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఇదే కేసులో మిసా సోదరుడు, బిహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్‌ను కూడా సీబీఐ అధికారులు ప్రశ్నించారు.

కర్ణాటకలో కాంగ్రెస్ తొలి జాబితా

బెంగళూరు: కర్ణాటకలో కాంగ్రెస్ శనివారం 124 మంది అభ్యర్థులతో ఎన్నికల తొలి జాబితా విడుదల చేసింది. సీఎం రేసులో ఉంటారని భావిస్తున్న పీసీసీ చీఫ్ డీకే శివకుమార్, శాసనసభా పక్ష నేత సిద్దరామయ్య పేర్లు జాబితాలో ఉన్నాయి. ఇందులో 8 మంది ముస్లింలు, ఆరుగురు మహిళలున్నారు.

క్లాస్‌మేట్‌ను 114 సార్లు పొడిచాడు

అమెరికాలో ఓ బాలుని నిర్వాకం • 40 ఏళ్ల జైలుశిక్ష

ఫ్లోరిడా: అమెరికాలో ఫ్లోరిడా రాష్ట్రం జాక్సన్‌విల్లేకు చెందిన అయిడెన్ ఫుస్సి అనే 13 ఏళ్ల బాలుడు తోటి విద్యార్థినిని అతి దారుణంగా పొట్టన పెట్టుకున్నాడు. ఏకంగా 114 సార్లు పొడిచి చంపాడు! అకారణంగా ఈ అమానుషానికి పాల్పడ్డ బాలునికి కోర్టు 40 ఏళ్ల జీవిత ఖైదు విధించింది. ఈ ఘటన 2021లో జరిగింది. తన క్లాస్‌మేట్, చీర్ లీడర్ అయిన ట్రిస్టిన్ బైలీ (13)ని ఫుస్సి సమీపంలోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి పొట్టన పెట్టుకున్నాడు. కేవలం ఎవరో ఒకరిని చంపాలనే ఉద్దేశంతోనే, ముందస్తు ప్రణాళిక ప్రకారమే అతనీ దారుణానికి ఒడిగట్టినట్లు జడ్జి చెప్పారు.

చాకొలెట్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు..ఐదుగురు మృతి

వెస్ట్‌రీడింగ్: అమెరికాలోని పెన్సిల్వేనియాలో ఓ చాకొలెట్ కర్మాగారంలో పేలుడు ఐదుగురిని బలి తీసుకుంది. ఆరుగురు గల్లంతయ్యారు. వెస్ట్‌రీడింగ్‌లోని ఆర్ఎం పామర్ కంపెనీలో శుక్రవారం ఈ దారుణం జరిగింది.

మిషన్ 6జీ

టెలికమ్యూనికేషన్ రంగంలో ప్రపంచ దేశాలతో భారత్ పోటీ పడుతోంది. 5జీ సేవల్ని 125 నగరాల్లో అందుబాటులోకి తెచ్చి ఆరు నెలలైందో లేదో 6జీపై అధ్యయనం కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. 2030 నాటికి దేశంలో 6జీ సేవలు అందుబాటులోకి తెచ్చి ప్రజా జీవనంలోనూ, సామాజికంగా సమూల మార్పు తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది. 6జీని ఒక మిషన్‌లా తీసుకువెళ్లి దక్షిణ కొరియా, చైనా, జపాన్ వంటి దేశాల సాంకేతికతతో పోటీపడతామని సగర్వంగా ప్రకటించింది.

- దక్షిణ కొరియా, జపాన్‌తో పోటీగా భారత్
- 5జీ సేవలొచ్చిన ఆరు నెలల్లోనే 6జీ సేవలపై అధ్యయనం
- 2030 నాటికి అందుబాటులోకి తెచ్చే లక్ష్యం
- సామాజికంగా విప్లవాత్మకమైన మార్పులు
- మొబైల్ వినియోగదారులు మనకే ఎక్కువ



ప్రస్తుతం భారతీయులు 100 కోట్ల మొబైల్ ఫోన్లను వాడుతున్నారు. ఇంటర్నెట్ వాడే వారి సంఖ్య 2014లో 25 కోట్లు ఉంటే ఇప్పుడు 85 కోట్లకు చేరుకుంది. ఇక ఏడాదికేడాది స్మార్ట్ ఫోన్లు వాడే సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రస్తుతం 30 కోట్ల గృహాలకు చెందిన వారు ఏడాదికి 16 కోట్ల కంటే ఎక్కువగానే స్మార్ట్ ఫోన్లను కొనుగోలు చేస్తున్నారు. అంటే ప్రతీ ఇంటివారు రెండేళ్లకి ఒకసారి కొత్త ఫోన్‌ను కొంటున్నట్టు లెక్క. భారతీయులు ఫోన్ లేకుండా ఒక నిముషం కూడా గడిపే పరిస్థితి లేదు. అన్ని పనులు ఫోన్‌ద్వారా చేస్తున్నారు. ఏదైనా బిల్లు కట్టాలన్నా, సినిమాలు చూడాలన్నా, ఆన్‌లైన్ క్లాసులు వినాలన్నా , బ్యాంకింగ్ లావాదేవీలు, యూపీఐ చెల్లింపులు ఇలా.. ఏ పనైనా అరచేతిలో ఉన్న ఫోన్‌తోనే. అందుకే స్మార్ట్ ఫోన్ మార్కెట్ కూడా మన దగ్గరే ఎక్కువ. 6జీ ద్వారా నెట్ స్పీడ్ పెరిగితే మరింత సులభంగా పనులన్నీ అయిపోతాయి. ఆ మేరకు మార్కెట్ కూడా విస్తృతమవుతుంది. పదేళ్లలో 6జీ సేవలు అందుబాటులోకి తెచ్చేలా కేంద్రం ప్రణాళికలు రచిస్తోంది.

ఏమిటీ 6జీ...?

టెలికమ్యూనికేషన్ రంగంలో ఆరో తరం సేవల్ని 6జీ అంటారు. 5జీ సేవలు పూర్తిగా విస్తరించకుండానే 6జీపై కేంద్రం పరిశోధనలు మొదలు పెట్టింది. 5జీ కంటే దీని నెట్ స్పీడ్ వందరెట్లు వేగంగా ఉంటుంది. సెకనుకు ఒక టెరా బైట్ వేగంతో పని చేస్తుంది. క్షణ మాత్రం ఆలస్యం లేకుండా డేటా ట్రాన్స్ఫర్ అవుతుంది.

కేంద్రం ప్రణాళికలు ఇవే ..!

భారత్ 6జీ ప్రాజెక్టును రెండు దశల్లో అమలు చేస్తారు. తొలి దశలో ప్రధానంగా పరిశోధనలపై ఫోకస్ ఉంటుంది. రెండో దశలో వాణిజ్యపరంగా 6జీ సేవల వాడకంపై సమగ్ర అధ్యయనం జరుగుతుంది. ప్రాజెక్టు పర్యవేక్షణకు కేంద్రం అత్యున్నత కౌన్సిల్‌ను ఏర్పాటు చేసింది. 6జీ ప్రమాణాలు, స్పెక్ట్రమ్‌ల గుర్తింపు, సిస్టమ్స్, డివైజ్‌లకు ఎకో సిస్టమ్ ఏర్పాటు, పరిశోధన, అధ్యయనాలకు ఆర్థిక సాయం తదితరాలను ఈ కౌన్సిల్ పర్యవేక్షిస్తుంది. రూ.10వేల కోట్లతో ఒక కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసి 6జీపై తొలి దశ పరిశోధనలు మొదలు పెట్టనున్నారు. మొత్తంగా 6జీ పరిశోధనలకు రూ. 63 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలున్నాయి. కొత్త సాంకేతిక వ్యవస్థలైన టెరాహెర్ట్జ్ కమ్యూనికేషన్, రేడియో ఇంటర్‌ఫేసెస్, టాక్టిల్ ఇంటర్నెట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కొత్త ఎన్‌కోడింగ్ పద్ధతులు, 6జీ పరికరాలకు అవసరమయ్యే చిప్ సెట్స్ వంటివాటిపై కూడా ప్రధానంగా అత్యున్నత మండలి దృష్టి పెడుతుంది.

- సాక్షి, నేషనల్ డెస్క్

ఎలాంటి మార్పులు వస్తాయి?

- 6జీ అందుబాటులోకి వస్తే ఫ్యాక్టరీలన్నీ రిమోట్ కంట్రోల్‌తో ఆపరేట్ చేయొచ్చు
- రియల్–టైమ్ గేమింగ్ ఇండస్ట్రీకి కొత్త హంగులు చేకూరుతాయి.
- స్వయంచోదక కార్లు రోడ్లపై ఇక పరుగులు తీస్తాయి
- డేటా ట్రాన్స్‌ఫర్ జాప్యం లేకుండా క్షణాల్లో జరగడం వల్ల సుదూరంలో ఉండి కూడా సర్జరీ చేసే అవకాశం ఉంటుంది.
- 6జీ సపోర్ట్‌తో నడిచే డివైజ్‌లన్నీ బ్యాటరీలతో నడుస్తాయి. దీంతో బ్యాటరీ తయారీ రంగం పరుగులు పెడుతుంది
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) మరో దశకు చేరుకుంటుంది.
- ఆత్మనిర్భర్ భారత్ కింద ఉన్న డిజిటల్ ఇండియా, రూరల్ బ్రాడ్‌బ్యాండ్, స్మార్ట్ సిటీలు, ఈ–గవర్నెన్స్ వంటివి పుంజుకుంటాయి.
- రేడియో ఫ్రీక్వెన్సీ వినియోగం మరింత సామర్థ్యంతో పని చేస్తుంది. ఎలాంటి నెట్‌వర్క్ సమస్యలు లేకుండా ఒకేసారి అత్యధిక డివైజ్‌లకు నెట్ కనెక్షన్ ఇవ్వొచ్చు. 5జీతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువ పరికరాలకు 6జీ కనెక్షన్ ఒకేసారి ఇచ్చే అవకాశముంటుంది.
- వైర్‌లెస్ కమ్యూనికేషన్లలో విప్లవాత్మక మార్పులు రావడంతో పర్యావరణం అనుకూలంగా ఉంటుంది. 5జీ రేడియేషన్‌తో పర్యావరణానికి దెబ్బ ఎక్కువగా ఉందనే ఇప్పటికే విమర్శలున్నాయి.
- సామాజికంగా పలు మార్పులు చోటు చేసుకుంటాయి. అత్యంత వేగంతో పని చేసే ఇంటర్నెట్ అందుబాటులోకి రావడం వల్ల ఎక్కడ నుంచైనా పని చేసే అవకాశం ఉంటుంది. దీంతో పల్లెలు, పట్టణాల మధ్య తేడా తగ్గిపోతుంది. పల్లెల నుంచి వలసల్ని నిరోధించవచ్చు
- 6జీ సర్వీసులు అందరికీ అందుబాటులోకి రావడం, ఎక్కడ నుంచైనా రిమోట్ కంట్రోల్‌తో ఆపరేట్ చేసే అవకాశాలు ఉండడంతో గ్రామీణ జీవనంలో కూడా విప్లవాత్మక మార్పులు వస్తాయి.

ఇతర దేశాల్లో ఎలా..?

- 6జీ సేవల్లో ప్రస్తుతం దక్షిణ కొరియా ముందంజలో ఉంది. రూ.1200 కోట్ల పెట్టుబడులతో 2025కల్లా తొలి దశ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఉంది.
- జపాన్‌లో ఐఒడబ్ల్యూఎన్ ఫోరమ్ 6జీ సేవలపై 2030 విజన్ డాక్యుమెంట్‌ని విడుదల చేసింది.
- చైనా 6జీపై 2018లోనే అధ్యయనం ప్రారంభించింది. 2029లో అందుబాటులోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది.
- అమెరికా కూడా ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్‌సీసీ)తో కలిసి 2018లో 6జీపై అధ్యయనాలు మొదలు పెట్టింది. యాపిల్, గూగుల్ వంటి కంపెనీలతో కూడా కలిసి పని చేస్తోంది.



హబ్బ హంగులు

బెంగళూరు హబ్బ శనివారం కబ్బన్ పార్క్‌లో ఆరంభమైంది. ఈ సందర్భంగా విధానసౌధ వద్ద విశేష అలంకరణ

న్యూస్‌రీల్

పోరాటం ఆగదు

- 2డీలోకి పంచమసాలిలు

శివాజీనగర: పంచమసాలి లింగాయత్ 2ఏ రిజర్వేషన్ల పోరాటం ఓ పరిష్కార మార్గానికి వచ్చిందని కూడల సంగమ పంచమసాలి జగద్గురు జయ మృత్యుంజయ స్వామి శనివారం తెలిపారు. పంచమసాలిలను వెనుకబడిన వర్గమైన 2ఏకు చేర్చాలని డిమాండ్ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం మంత్రి మండలిలో ప్రస్తుతమున్న 3బీ నుంచి 2డీకి మార్చిందని ఆయన తెలిపారు. న్యాయసమ్మతమైన రిజర్వేషన్ లభించేవరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. లింగాయత్ సముదాయపు ఇతర వర్గాలకు 7 శాతం రిజర్వేషన్ కల్పించగా, ఉప కులాలు ఈ రిజర్వేషన్ పొందేందుకు సహకరిస్తుందన్నారు. అనేక పోరాటాలను తెలుసుకొని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సుదీర్ఘంగా చర్చించి భరోసానిచ్చారు. అదే ప్రకారంగా నేడు రిజర్వేషన్ కల్పించారని తెలిపారు.

బంగారం దొరికితే ఇచ్చేశారు



తుమకూరు: దారిలో దొరికిన బంగారు చెవి పోగులను యజమానికి అందించి ఇద్దరు వ్యక్తులు తమ నిజాయితీని చాటుకున్నారు. ఈ ఘటన హుళియారు పట్టణ పంచాయతీలో జరిగింది. హుళియారు హోబళి మరనడుపాళ్యకు చెందిన శ్యామరాజు ఓ నగల షాపులో రూ. 60 వేలు విలువ చేసే బంగారు చెవిపోగులను కొన్నాడు. అదే దారిలో వెళుతున్న సాధిక్, నిర్వాణస్వామి అనే వ్యక్తులకు ఆ చెవిపోగులు దొరికితే, దానిపై ఉన్న నగల షాపు పేరు ఆధారంగా షాపులో అప్పగించారు. షాపు యజమాని శ్యామరాజుకు కాల్ చేసి వాటిని తిరిగి అప్పగించారు.

ఇంటిపై పడిన కారు



యశవంతపుర: వేగంగా ఘాట్ రోడ్డులో వెళ్తున్న కారు అదుపుతప్పి కింద ఉన్న ఇంటి మీద పడింది. చిక్కమగళూరు జిల్లా కళస తాలూకా గంగనకుడికె గ్రామం వద్ద జరిగింది. బెంగళూరుకు చెందిన ఐదు మంది భక్తులు శుక్రవారం రాత్రి హొరనాడు అన్నపూర్ణేశ్వరి ఆలయానికి బయలుదేరారు. శనివారం ఉదయం గంగనకుడికె వద్ద కారు అదుపుతప్పి దిగువన ఉన్న ఇంటిపై పడింది. కారులోని ఐదు మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఇల్లు పాక్షికంగా దెబ్బతింది.

రాష్ట్రాన్ని హస్తగతం చేయొద్దు



దావణగెరెలో ఊరేగింపుగా సభాస్థలికి చేరుకుంటున్న ప్రధాని మోదీ



బెంగళూరు వైట్‌ఫీల్డ్‌లో ప్రధానికి ప్రజల అభివాదం

- దావణగెరె సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- బెంగళూరు, చిక్కబళ్లాపురలో విస్తృత పర్యటన
- మెట్రో రైల్లో ప్రయాణం

సాక్షి, బళ్లారి: దావణగెరెలో నా సోదర, సోదరీమణులకు, కర్ణాటక బీజేపీ కార్యకర్తలకు నమస్కారాలు. దావణగెరెకు వచ్చిన ప్రతిసారీ మీరు చూపిన ప్రేమ, అభిమానాలు నాకు అమిత శక్తినిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆయన శనివారం దావణగెరెలో జీఎంఐటీ మైదానంలో ఏర్పాటు చేసిన విజయ సంకల్ప యాత్ర బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పిస్తూ, అలాగే డబుల్ ఇంజిన్ సర్కార్లు అవసరమని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకలించి వేయాలన్నారు. కాంగ్రెస్ ఆటలను కొనసాగించేందుకు కర్ణాటక ప్రజలు అవకాశం ఇవ్వకూడదన్నారు.

ఎంతో అభివృద్ధి జరిగింది

శివమొగ్గ ఎయిర్‌పోర్టు, హుబ్లీ జంక్షన్, మైసూరు–బెంగళూరు ఎక్స్‌ప్రెస్ వే, ధార్వాడ ఐఐటీ క్యాంపస్, జలజీవన్ మిషన్ ఇలాంటి ఎన్నో అభివృద్ధి పనులు ఇక్కడ జరిగాయని ప్రధాని అన్నారు. ఇదే తమ అభివృద్ధికి సాక్షి అని, డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలతో ప్రయోజనాలు చూపించామన్నారు. రాష్ట్రంలో 40 లక్షల కొత్త కొళాయిలు ఏర్పాటు చేశారన్నారు. అన్ని వర్గాలకు మేలు చేసేది ప్రభుత్వం బీజేపీనే అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం బీజేపీకి పూర్తి మెజార్టీ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని, వాటిని ప్రజలు నమ్మరన్నారు. బెంగళూరు ఐటీ రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు సీఎం బొమ్మై, మాజీ సీఎం యడియూరప్ప పాల్గొన్నారు.

బెంగళూరులో రోడ్ షో, మెట్రో ప్రయాణం

కృష్ణరాజపురం: శనివారం ఉదయం ప్రత్యేక విమానంలో బెంగళూరుకు చేరుకున్న ప్రధాని మోదీ రోడ్ షో నిర్వహించారు. కేఆర్‌పురం– వైట్‌ఫీల్డ్ మధ్య నూతన మెట్రో రైలు మార్గాన్ని అంకితం చేశారు. వైట్‌ఫీల్డ్ స్టేషన్‌లో టికెట్ కొని మెట్రో రైలులో ఆయన ప్రయాణించారు. గవర్నర్ గెహ్లాట్, సీఎం బొమ్మై తదితరులు ఆయనతో ఉన్నారు. ఈ సందర్భంగా మెట్రో సిబ్బందితో ప్రధాని మాటామంతీ నిర్వహించారు. తరువాత చిక్కబళ్లాపురం వద్ద సాయి వైద్య విద్యాసంస్థను ప్రారంభించారు. ప్రఖ్యాత నిర్మాణకర్త మోక్షగుండం విశ్వేశ్వరయ్య సమాధిని, మ్యూజియాన్ని ప్రధాని సందర్శించారు.



చిక్కబళ్లాపుర వద్ద ముద్దేనహళ్లిలో మోక్షగుండం సమాధికి మోదీ శ్రద్ధాంజలి



మెట్రో రైలులో విద్యార్థులతో ప్రధాని మోదీ



మోక్షగుండం విశ్వేశ్వరయ్య మ్యూజియంలో..



కేఆర్ పురం- వైట్‌ఫీల్డ్ మధ్య ప్రధాని ప్రయాణించిన మెట్రో రైలు

కారుకు జీపీఎస్ అమర్చి గుట్టు రట్టు

- భార్యపై టెక్కీ నిఘా

యశవంతపుర: టెక్నాలజీ అనేది ఎప్పుడో విడిపోయిన వారిని కలుపుతుంది, అలాగే కలిసి ఉన్నవారిని విడిపోయేలా కూడా చేస్తుంది. కారులో అమర్చిన జీపీఎస్ ద్వారా భార్యపై నిఘా పెట్టి బండారాన్ని బయటపెట్టాడో భర్త. ఈ ఘటన ఐటీ సిటీ మహాలక్ష్మీ లేఔట్ పరిధిలో జరిగింది.

పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. నిఖిల్ అంగడి- ప్రియాంక దంపతులు. నిఖిల్ ఐటీ ఇంజినీరుగా పనిచేస్తున్నాడు. వీరికి 9 ఏళ్ల కిందట పెళ్లి కాగా, ఆరేళ్ల కొడుకు ఉన్నాడు. మూడేళ్ల కిందట నిఖిల్ హుండై ఐ-20 కారును కొని దానికి జీపీఎస్‌ను అమర్చాడు. కారు ఎక్కడికి వెళ్లినా తన మొబైల్‌కు సమాచారం వచ్చేలా సెట్ చేశాడు. ఇటీవల నిఖిల్ కారును ఇంట్లో వదిలి ఆఫీసుకు వెళ్లాడు.

హత్య చేస్తానని బెదిరింపులు

భార్య ప్రియాంక కారును తీసుకొని బయటకు వెళ్లింది. బీఈఎల్ సర్కిల్ వద్దనున్న లాడ్జి ఆవరణలో కారు ఆగింది. తెల్లవారుజామున ఐదు గంటల వరకు అక్కడే కారు ఉండింది. గతంలో కూడా ఇలాగే పలుమార్లు జరిగింది. జీపీఎస్ ద్వారా గమనిస్తున్న నిఖిల్ మరుసటి రోజు అనుమానంతో హోటల్‌కు వెళ్లి విచారించాడు. అక్కడ ప్రియాంక, ప్రియుడు ఓటర్ ఐడి కార్డులతో ఒకే రూం తీసుకున్నట్లు తెలిపింది. ఇదేమిటని భార్యను ప్రశ్నించగా ప్రియుడు అశోక్ గుత్తేదార్ వచ్చి హత్య చేస్తానంటూ నిఖిల్‌ని బెదిరించాడు. ఈనేపథ్యంలో భార్య, ప్రియుని నుంచి తనను రక్షించాలని నిఖిల్ శనివారం మహాలక్ష్మీ లేఔట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



వ్యాపారవేత్తకు భారీ టోకరా

- సోలార్ పవర్ ప్లాంట్ పేరుతో కోట్లు వసూలు



నిందితుడు ప్రకాశ్‌రావ్ (ఫైల్)

యశవంతపుర: బెంగళూరు నగరంలో ఘరానా మోసం వెలుగుచూసింది. సోలార్ పవర్ ప్లాంట్ స్థాపించడానికి ఓ వ్యాపారవేత్త నుంచి రూ. కోట్లు తీసుకుని మోసం చేసిన నిందితుడు ప్రమోద్ ప్రకాశ్ రావ్‌ను సంజయ నగర పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలు... సమృద్ధి రినివెబల్ సొల్యూషన్ సంస్థకు యజమానిగా ప్రకాశ్ రావ్ ఉన్నాడు. సోలార్ ఫ్యాక్టరీ స్థాపన కోసం గోరగుంటెపాళ్యలోని జెమిని డైయింగ్ అండ్ ప్రిటింగ్ మిల్స్ సంస్థ యజమాని గుల్లు తలరేజ్ నుంచి విడతల వారీగా ప్రకాశ్ రూ.4.51 కోట్లు తీసుకున్నాడు. అయితే సోలార్ ప్లాంట్‌కు సంబంధించి ఎటువంటి పనులు చేపట్టకపోవడంతో తలరేజ్ బనశంకరి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ప్రకాశ్‌పై కేసు నమోదైంది. బాడీ వారెంట్‌పై పోలీసులు కస్టడీకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఇలా పలువురు వద్ద నుంచి సోలార్ ప్లాంట్లు స్థాపిస్తామని నమ్మించి ప్రకాశ్, ఆయన భార్య డబ్బులు తెచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది.

బంగారు నాణేలని బురిడీ

- మహిళ నుంచి రూ. 2 లక్షలు వసూలు
- మోసగాళ్లపై ఫిర్యాదు

పెద్దవడుగూరు: మొదట రెండు అసలైన బంగారు నాణేలను ఇచ్చారు. ఇలాంటివే చాలా ఉన్నాయి, తక్కువ ధరకే అమ్ముతాం అని మహిళకు ఓ ముఠా టోకరా వేసింది. ఈ సంఘటన అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దవడుగూరు మండల పరిధిలో జరిగింది. ఆమె నుంచి రూ.2 లక్షలు అపహరించారు.

బాధితులు తెలిపిన వివరాలు రెండు నెలల క్రితం సికింద్రాబాద్‌కు చెందిన విష్ణుదీపిక నైనీ అలియాస్ గాయత్రీ అనే మహిళకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. మేడమ్ మీరు నాకు తిరుపతికి వచ్చినప్పుడు నంబర్ ఇచ్చారు అని మాటలు కలిపాడు. మా వద్ద బంగారు నాణేలు ఉన్నాయి, తక్కువ ధరకే ఇస్తామని చెప్పడంతో అమాయకురాలు నమ్మి తీసుకురమ్మని చెప్పింది. మార్చి 7న కర్ణాటకలో హొసపేటె వద్ద 2 బంగారు నాణేలు ఇచ్చి కొంత డబ్బును తీసుకొని వెళ్లాడు.

ఈసారి 2 కేజీలు ఉన్నాయని చెప్పి..

మీరు నమ్మితే మా వద్ద సుమారుగా 2 కేజీల దాకా ఉన్నాయని చెప్పి వెళ్లాడు. మహిళకు మళ్లీ ఫోన్ చేయగా, నాణేలు తీసుకురండి అని గాయత్రీ చెప్పింది. దీంతో శనివారం గుత్తి దగ్గరలోని గేట్స్ కళాశాల వద్ద మహిళ, ఆమె కొడుకును మోసగాళ్లు కలిసి పెద్దసంఖ్యలో నకిలీ నాణేలను ఆమెకు అందజేసి, ఆమె నుంచి రూ.2 లక్షలు తీసుకొన్నారు. పోలీసులు వస్తున్నారని హడావుడి చేసి అక్కడి నుండి పరారీ అయ్యారు. మహిళ నాణేలను పరిశీలించగా అవి నకిలీవని తెలిసి గొల్లుమంది. పెద్దవడుగూరు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



దుండగులు ఇచ్చిన నకిలీ బంగారు నాణేలు

కామాంధులకు 20 ఏళ్ల కారాగారం

పావగడ: తుమకూరు జిల్లా పావగడ తాలూకా లోని దొమ్మతమరి గ్రామ పంచాయతీ పరిధి లోని యల్లగానగుట్ట గ్రామంలో ఏడేళ్ల చిన్నారిపై లైంగిక దాడి చేసిన కేసులో నిందితుడు కృష్ణమూర్తి కి 20 ఏళ్ళ జైలు శిక్షతో పాటు రూ 75 వేల జరినామా విధిస్తూ తుమకూరు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి శనివారం తీర్పు ఇచ్చారు. వివరాలు.. 2021లో జూలైలో 30వ తేదీన మధ్యాహ్నం ఇంటి వద్ద ఆడుకుంటున్న బాలికను, ఆమె తమ్ముని నిందితుడు కృష్ణమూర్తి తన ఇంటి సమీపంలో మైదానంలో ఉన్న నేరేడు చెట్టు వద్దకు పండ్లు కోసిస్తానని పిలుచుకు పోయాడు. అక్కడ బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అప్పటి సీఐ లక్ష్మీకాంత్ నిందితున్ని అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో జడ్జి పి.సంధ్యారావ్.. పై మేరకు తీర్పు వెలువరించారు. జరినామా లో రూ 70 వేలు బాధితురాలికి ఇవ్వాలని, అలాగే జిల్లా న్యాయ సేవా సమితి నుంచి రూ 4 లక్షలు పరిహారాన్ని బాలిక కుటుంబానికి అందించాలని జడ్జి ఆదేశించారు.

మరో మృగాడికి 20 ఏళ్ల జైలు

యశవంతపుర: ఇన్‌స్టా ద్వారా పరిచయమైన బాలికపై అత్యాచారానికి పాల్పడిన కామాంధుడికి మంగళూరు అడిషినల్ కోర్టు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. వివరాలు...బస్ డ్రైవర్‌గా పని చేస్తున్న కావూరు మరకడ నివాసి దయానంద దానణ్ణనవర్ (30)కు 13 ఏళ్ల విద్యార్థిని ఇన్‌స్టాగామ్‌లో పరిచయం అయింది. బాలికకు 2022 జనవరి 27న బయటకు వెళ్దామంటూ సందేశం పెట్టాడు. బాలిక నిరాకరించినా ఒత్తిడి చేసి జనవరి 28న ఆటోలో మంగళూరు పంపనకట్టెలోని లాడ్జికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. విషయం ఇంటిలో చెబితే చంపేస్తానని బెదిరించాడు.

బాలిక విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పాండేశ్వర పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేశారు. కేసు విచారణ చేపట్టిన మంగళూరు అడిషనల్ కోర్టు నేరం రుజువు కావడంతో దోషికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ శనివారం తీర్పు చెప్పారు.



ఆ రెండు వర్గాలకు అగ్ర తాంబూలం

- 124 మంది అభ్యర్థులతో కాంగ్రెస్ తొలి జాబితా
- లింగాయత్, ఒక్కలిగ నేతలు అధికం
- కనకపురలో డీకేశి, వరుణలో సిద్దరామయ్య పోటీ

శివాజీనగర: మరికొన్ని రోజుల్లో జరగబోతున్న రాష్ట్ర విధానసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం అతి త్వరలో నోటిఫికేషన్ వెలువరించనుండగా, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అప్పుడే తొలి విడత అభ్యర్థులను ప్రకటించింది. 124 నియోజకవర్గాల అభ్యర్థులను శనివారం ఉదయం విడుదల చేసింది. ఈ జాబితాలో బలమైన కులాలైన లింగాయిత్, ఒక్కలిగలకు పెద్దపీట వేయడం గమనార్హం. మిగతా 100 నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక పెండింగ్‌లో ఉంది. అనేక మంది ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ దక్కింది. తీవ్ర చర్చనీయాంశమైన సీఎల్పీ నేత సిద్దరామమయ్య చివరకు వరుణ నుంచే పోటీకి సిద్ధమయ్యారు. అక్కడ తనయుడు, సిట్టింగ్ ఎమ్మెల్యే యతీంద్రకు చాన్సు లేనట్లే. ఇక కేపీసీసీ అధ్యక్షుడు డీ.కే.శివకుమార్‌కు కనకపుర నుంచే బరిలో ఉంటారు.

ఏ వర్గంవారు ఎంత మంది?

ఈ జాబితాలో లింగాయిత్‌లు– 32 మంది, ఒక్కలిగులు 19 మంది, ముస్లింలు– 8, బ్రాహ్మణ, రెడ్డి, కురుబ కులాలవారు 5 మంది చొప్పున ఉన్నారు. ఈడిగ– 4, మరాఠా– 2, క్రైస్తవ, బంట్, రాజపుత్ర కులాలవారు ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. ఇక 22 ఎస్సీ, 10 ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గాలు. తీవ్ర పోటీ, వివాదాస్పదమైన నియోజకవర్గాలకు అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు.





తండ్రీ తనయులు, తండ్రీ కూతురు..

- పావగడలో ఎమ్మెల్యే వెంకటరమణప్పకు కాకుండా కుమారుడు హెచ్.వీ.వెంకటేశ్‌కు టికెట్ ఇచ్చారు.
- దావణగెరె దక్షిణ నుంచి శామనూరు శివశంకరప్పకు, దావణగెరె ఉత్తరలో తనయుడు ఎస్.ఎస్.మల్లికార్జునకు టికెట్ దక్కింది.
- మాజీ ముఖ్యమంత్రి ఎస్.బంగారప్ప కుమారుడు మాజీ ఎమ్మెల్యే మధు బంగారప్పకు సొరబలో అవకాశం ఇచ్చారు.
- బీజేపీ ఎంపీ అయిన బీ.ఎస్.బచ్చేగౌడ కుమారుడు, హొసకోట స్వతంత్ర్య ఎమ్మెల్యే శరత్ బచ్చేగౌడకు హొసకోట టికెట్ రావడం విశేషం.
- ఎన్నికల నుంచి తప్పుకోవాలనుకున్న తన్వీర్ సేట్‌ను మళ్లీ మైసూరు నరసింహరాజ నియోజకవర్గం నుంచే బరిలో నిలిపారు. కేపీసీసీ కార్యాధ్యక్షుడు సతీశ్ జార్కిహొళి యమకనమరడి నుంచి, ఈశ్వర్ ఖండ్రె భాల్కి నుంటీ పోటీ చేస్తారు.
- మరో కార్యాధ్యక్షుడు రామలింగారెడ్డి బెంగళూరు బీటీఎం లేఔట్ నుంచి, ఆయన కుమార్తె సౌమ్యారెడ్డి జయనగర నుంచి పోటీలో ఉంటారు. ఇక ఎంపీ డీకే సురేశ్ పేరు లేకపోవడం బట్టి ఆయన ఈ ఎన్నికల్లో పోటీ చేయరని తెలుస్తోంది.

పీయూసీ విద్యార్థినిపై హత్యాచారం



స్కూటర్‌పై వెళ్లిపోతున్న నిందితులు



- బెంగళూరు శివార్లలో దారుణం

దొడ్డబళ్లాపురం: బెంగళూరు శివార్లలో బన్నేరుఘట్ట సమీపంలోని కగ్గలీపుర పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘోరం జరిగింది. మైనర్ బాలికపై అత్యాచారం జరగగా తీవ్ర రక్త స్రావంతో మృతిచెందింది. ప్రథమ పీయూసీ చదువుతున్న బాలిక (17)ను ఆమె స్నేహితులు నిర్జనప్రదేశానికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా మొబైల్‌లో ఫొటోలు తీసుకున్నారు. ఫోటోలను బట్టి ముగ్గురు నిందితులు ఉన్నారని పోలీసులు తేల్చారు. వారు స్కూటర్‌లో వచ్చారు.

కాలేజీకి వెళ్లి తిరిగి రాలేదు

శుక్రవారం ఉదయం కళాశాలకు వెళ్లిన బాలిక ఇంటికి తిరిగి రాలేదు. తల్లిదండ్రులు కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి విచారించగా మధ్యాహ్నం ఒంటిగంటకే వెళ్లిపోయినట్టు తెలిపారు. అదే సమయంలో నిందితుడు వెంకటేశ్ బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి మీ అమ్మాయి నాతో భైరసంద్రకు వచ్చింది.అయితే ఆమె స్పృహతప్పి పడిపోయిందని, ఊపిరి ఆడడం లేదని చెప్పాడు. బాలికను ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. నిందితుడు వెంకటేశ్ గతంలో బాలికతో అసభ్యంగా ప్రవర్తించినందున బాలిక తల్లిదండ్రులు అతన్ని దండించారు. ఇంతలోనే హత్యాచారం చోటుచేసుకుంది. నిందితుడు వెంకటేశ్‌ని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

క్లుప్తంగా

63 కేజీల గంజాయి స్వాధీనం



స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసులు

రాయచూరు రూరల్: జిల్లాలో 63 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ నిఖిల్ తెలిపారు. శనివారం తన కార్యాలయ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సదర్ బజార్, నేతాజీ నగర్, యరగేరా, యాపలదిన్ని, సింధనూరు, మాన్వి, జాలహళ్లి, గబ్బూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు.

బైక్ ప్రమాదంలో యువకుడు మృతి

మైసూరు: బైకు పైన వెళుతూ కింద పడడంతో యువకుడు మృతిచెందిన ఘటన మైసూరు నగరంలో ఐపాక్ సర్కిల్ వద్ద జరిగింది. మృతుడు సరస్వతిపురంలో నివాసం ఉంటున్న సుప్రీత్ (21). ఇతను తన మరో ముగ్గురు స్నేహితులతో కలిసి బైక్‌లలో చాముండికొండకు వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు అదుపుతప్పి బైక్ కింద పడింది. సుప్రీత్ తలకు తీవ్రంగా గాయమై రక్తస్రావం జరిగి అక్కడికక్కడే చనిపోయాడు. సిద్దార్థ నగర ట్రాఫిక్ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు.

100 కేజీల గంజాయి కాల్చివేత

మైసూరు: మైసూరు నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో స్వాధీనం చేసుకున్న రూ.27.29 లక్షల విలువచేసే గంజాయిని పోలీసులు ధ్వంసం చేశారు. 23 కేసుల్లో సుమారు 100 కేజీల గంజాయిని సీజ్ చేశారు. జయపుర దగ్గర గజ్జిగౌడపుర గ్రామంలోని దానిని దహన యంత్రంలో వేసి బూడిద చేశారు.

పునశ్చేతన పనులకు శ్రీకారం



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణేష్

కంప్లి: రైతాంగపు చిరకాల వాంఛ మేరకు రూ.5.58 కోట్ల ఖర్చుతో కంప్లి కాలువ ఆయకట్టును పునశ్చేతనం చేయనున్నట్లు ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. శనివారం రామసాగర సమీపంలో తుంగభద్ర నది వద్ద హెడ్‌స్లూయిస్ వద్ద ఆయకట్టు పునశ్చేతన పనులను ప్రారంభించి మాట్లాడారు. దీని వల్ల 23 కిలోమీటర్ల వరకు అనుకూలం అవుతుందన్నారు. తాలూకాలోని వివిధ ప్రాంతాల్లో రూ.7.58 కోట్లలో సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ జరిపామన్నారు. మన్నె సుబ్బయ్య, కోనేరు శ్రీరామకృష్ణ, బొర్రా బుద్దేశ్వర్రావ్, మేకా శ్రీనివాసరావు, రఘురాం, కోనేరు నాగేశ్వరరావు, ప్రకాష్, ఎం.అప్పారావు, కే.పల్లంరాజు, హెచ్.శివశంకరగౌడ, జగలి మంజునాథ, నిరంజనస్వామి, హెచ్‌డీ.లింగనగౌడ, ఆర్ఎం.రామయ్య పాల్గొన్నారు.

మైనార్టీలకు అన్యాయం



మాట్లాడుతున్న రజాక్ ఉస్తాద్

రాయచూరు రూరల్: రాష్ట్రంలో బీజేపీ పాలనలో రిజర్వేషన్లు కల్పించడంలో మైనార్టీలకు అన్యాయం జరిగిందని అంజుమన్ ఏ రాయచూరు సంచాలకులు రజాక్ ఉస్తాద్ ఆరోపించారు. ఆయన శనివారం పాత్రికేయుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్ల విషయంలో తీసుకున్న నిర్ణయం సరికాదన్నారు. రాష్ట్రంలో 14.2 శాతం ఉన్న మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్ కేటాయించడం తగదన్నారు. 10 శాతం రిజర్వేషన్లు కేటాయించకుండా 4 శాతం కేటాయించడం వారిని అవమాన పరిచేలా ఉందన్నారు. మైనార్టీల్లో పేదలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఆర్థికంగా, విద్య, వైద్య, ఆరోగ్య, సాంఘిక, ఉద్యోగ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఎన్నికల్లో తమకు ఓటు వేయరనే భావంతో బీజేపీ సర్కార్ మైనార్టీలకు రిజర్వేషన్ కోటాలో కోత విధించి మోసం చేసిందన్నారు.

రూ.65 లక్షల నగదు పట్టివేత

- గంగావతి తాలూకాలో ఘటన



పట్టుకున్న నగదును చూపుతున్న ఎస్పీ

గంగావతి: తగిన ఆధారాలు లేకుండా రూ.65 లక్షల నగదును కారులో తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి నగదుతో పాటు కారును స్వాధీనం చేసుకున్న ఘటన శుక్రవారం తాలూకాలోని బసాపట్న వద్ద జరిగింది. ఆ సొమ్ముకు సంబంధించిన దాఖలాలు కారులో ఉన్న వారి వద్ద లభ్యం కానందున నగదును, కారును సీజ్ చేశారు. కారులో గంగావతికి చెందిన వెంకటేష్ సింగనాళ్, వీరభద్రప్ప పల్లేద్, విరుపాక్షిగౌడ పాటిల్, డ్రైవర్ అబ్దుల్ రజాక్‌లు ఉన్నారు. వారిని విచారించిన అనంతరం ఈ నగదుపై ఆదాయ పన్ను(ఐటీ) అధికారులకు సమాచారం ఇచ్చారు. కాగా శనివారం ఎస్పీ యశోద నేతృత్వంలో రూ.500 ముఖ విలువ కలిగిన రూ.65 లక్షల నగదును ప్రదర్శించారు. డీఎస్పీ శేఖరప్ప, రూరల్ పీఐ మంజునాథ్, ఎస్ఐ సుజాత, సిబ్బంది వర్గాన్ని ఎస్పీ అభినందించారు.

ఆరుగురికి టికెట్లు ఖరారు

- సిట్టింగ్‌ల్లో ఐదుగురికి మళ్లీ చోటు
- జిల్లాలో వేడెక్కిన రాజకీయాలు



సాక్షి,బళ్లారి: మే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన తొలి జాబితాలో ఉమ్మడి బళ్లారి జిల్లా నుంచి ఆరుగురికి టికెట్లు ఖరారు చేశారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, అందులో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఐదుగురికి, ఒకరు మాజీ ఎమ్మెల్యేకు టికెట్ ఖరారు చేశారు. బళ్లారి గ్రామీణ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే నాగేంద్ర, సండూరు నుంచి తుకారాం, కంప్లి నుంచి గణేష్‌లకు టికెట్ ఖరారు కాగా, విజయనగర జిల్లా హగరిబొమ్మనహళ్లి నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే భీమానాయక్, హడగలి నుంచి పరమేశ్వర నాయక్, విజయనగర నుంచి మాజీ ఎమ్మెల్యే హెచ్ఆర్ గవియప్పలకు టికెట్ ఖరారు చేశారు. ఆరు నియోజకవర్గాలకు ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ టికెట్లు ఖరారు కాగా, మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో ఎవరికి టికెట్ కేటాయిస్తారన్న దానిపై ఉత్కంఠత నెలకొంది. బళ్లారి నగరం నుంచి తీవ్ర పోటీ నెలకొనడంతో తుది జాబితాలో అభ్యర్థి పేరు ప్రకటించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.

బళ్లారి సిటీ టికెట్ ఎవరికో?

బళ్లారి సిటీ నియోజకవర్గం నుంచి 17 మంది అభ్యర్థులు పోటీకి దరఖాస్తు చేసుకోగా, వీరిలో ప్రముఖంగా టచ్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు నారా భరత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అనిల్ లాడ్, మాజీ జెడ్పీ మెంబర్ అల్లం ప్రశాంత్, మాజీ మంత్రి ఎం.దివాకర్‌బాబు పేర్లు పరిశీలనలో ఉన్నా, వీరిలో ఇద్దరి పేర్లను మాత్రమే హైకమాండ్ మరీ ముఖ్యంగా పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. ఈనేపథ్యంలో బళ్లారి సిటీ నియోజకవర్గం నుంచి తెరపైకి మాజీ సీఎం సిద్దరామయ్య పోటీ చేయాలని స్వయానా పోటీలో ఉన్న మాజీ మంత్రి దివాకర్‌బాబు ప్రకటన చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈనేపథ్యంలో బళ్లారి సిటీ నుంచి ఎవరికి టికెట్ దక్కుతుందో ఇప్పట్లో తేలే అంశం కాదని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది.

ఇంకా ఖరారు కాని స్థానాలివే

హరపనహళ్లి నియోజకవర్గం నుంచి మాజీ డిప్యూటీ సీఎం దివంగత ఎంపీ ప్రకాష్ కుమార్తె టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. సిరుగుప్ప నియోజకవర్గం నుంచి ఇద్దరు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ పడుతున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే బీ.ఎం.నాగరాజు తీవ్ర పోటీ పడుతుండగా పేరును ఖరారు చేయలేకపోయారని తెలుస్తోంది. కూడ్లిగి నియోజకవర్గం నుంచి తీవ్ర పోటీ నెలకొనడంతో. బీజేపీ తరపున ఎవరిని అభ్యర్థిగా ప్రకటిస్తారో వేచి చూసి అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి పేరు ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉమ్మడి జిల్లాలో ఆరుగురు అభ్యర్థుల పేర్లు ప్రకటించిన నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో అసెంబ్లీ ఎన్నికల రాజకీయం వేడెక్కింది.

అంబేడ్కర్ కాంస్య విగ్రహావిష్కరణ





దప్పు కొట్టి ప్రారంభిస్తున్న మంత్రి ఆనంద్‌సింగ్ తదితరులు, (కింద) ప్రతిష్ఠించిన డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం

హొసపేటి: స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం రాత్రి మంత్రి ఆనంద్‌సింగ్ ప్రారంభించారు. పార్లమెంట్ మాదిరిగా కట్టించిన కట్టడంలో సుమారు 12.6 అడుగుల ఎత్తు గల కాంస్య విగ్రహాన్ని వందలాది మంది నగర ప్రజల సమక్షంలో, జైభీమ్ అంటూ నినాదాలతో విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనంద్‌సింగ్ మాట్లాడుతూ సుమారు రూ.కోటి ఖర్చుతో నగరంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ కాంస్య విగ్రహం దేశంలోనే అతిపెద్ద రెండవ విగ్రహం అన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్ ఆంజనేయ, నగరసభ అధ్యక్షురాలు సుంకమ్మ, ఉపాధ్యక్షుడు ఆనంద్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు ఉమాపతి, వీరస్వామి, మానయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు దేవదుర్గకు అమిత్‌షా

రాయచూరు రూరల్: జిల్లాలోని దేవదుర్గ తాలూకా గబ్బూరులో ఆదివారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటిస్తారని ఎమ్మెల్యే శివనగౌడ నాయక్ పేర్కొన్నారు. శనివారం గబ్బూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. 11 గంటలకు గబ్బూరులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లో భాగంగా రూ.3800 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారన్నారు. రూ.350 కోట్లతో నారాయణపుర కుడి కాలువ మరమ్మతులు, డిగ్రీ కళాశాల, జలజీవన్, జలధార వంటి పథకాలు, రాయచూరులో 14 చెరువులకు నీటి పంపింగ్, మైనార్టీ కళాశాల, విమానాశ్రయం, పిల్లల ఆస్పత్రి, మోడల్ బాలికల పాఠశాలను ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో సీఎం బొమ్మై, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



తుమకూరు: నగరంలో 23వ వార్డులో ఉన్న జగన్నాథపురం నుంచి నవిలహళ్లి వరకు సుమారు 2.20 కిలోమీటర్ల రహదారి, జాతీయ రహదారి– 48 నుంచి అగ్ని బన్నిరాయ లేఔట్, సాయి లేఔట్‌కు వెళ్లే మార్గంలో 7.1 కిలోమీటర్ల వరకూ ప్రజాపనుల శాఖ ఆధ్వర్యంలో తారు రోడ్డు పనులను ఎమ్మెల్యే జ్యోతిగణేష్ శనివారం ప్రారంభించారు. కౌన్సిలర్ టి.కే.నరసింహ మూర్తి, సత్యమంగళ జగదీష్, అధికారులు పాల్గొన్నారు.

అక్రమార్కులకు బుద్ధి చెప్పండి

రాయచూరు రూరల్: కోట్లాది అక్రమ ఆస్తులు సంపాదించిన ఎమ్మెల్యేలు శివనగౌడ నాయక్, శివరాజ పాటిల్‌లకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని జేడీఎస్ జిల్లాధ్యక్షుడు విరుపాక్షి పేర్కొన్నారు. ఆయన శనివారం అంబేడ్కర్ సర్కిల్‌లో ఆందోళన చేపట్టి మాట్లాడారు. బినామీ పేర్లతో 800 ఎకరాల మేర ఆస్తులు సంపాదించారని ఆయన ఆరోపించారు. ఇద్దరు ఎమ్మెల్యేలు అభివృద్ధి కోసం కోట్లాది నిధులు మంజూరు చేయించామని చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం తగదన్నారు. ఆందోళనలో నేతలు శివశంకర్, మహంతేష్ పాటిల్, లక్ష్మీపతి, విశ్వనాథ్ పట్టి, నరసింహులు, ప్రభు, యూసఫ్‌లున్నారు.

వెబ్‌సైట్లో పరీక్షల జవాబులు

బనశంకరి: ఇటీవల నిర్వహించిన ద్వితీయ పీయూసీ ఫైనల్ పరీక్షల సమాధానాలను పీయూసీ మండలి వెబ్‌సైట్‌లో శనివారం ప్రకటించింది. దీనిపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్ ద్వారా 27వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా తెలియజేయాలి. మండలి వెబ్‌సైట్లో సమాధానాలు అందుబాటులో ఉంటాయి.

150 బస్తాల అక్రమ బియ్యం పట్టివేత

గంగావతి: అక్రమంగా తరలిస్తున్న 150 బస్తాల బియ్యాన్ని రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా అశోక్ లైలాండ్ మినీ గూడ్స్ లారీలో 25 కేజీల చొప్పున ప్యాక్ చేసిన బియ్యం బస్తాలను శ్రీరామనగర్ నుంచి గంగావతికి తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2.70 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఘటనపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

బీదర్‌కు మణిమకుటం అమరుల స్థూపం

- నేడు హోంమంత్రి అమిత్‌షాచే ప్రారంభం

సాక్షి,బళ్లారి: దక్షిణ భారత జలియన్ వాలాబాగ్ అని ప్రసిద్ధి చెందిన బీదర్ జిల్లా హలసూరు తాలూకాలో గోటా(బి) గ్రామంలో అమర వీరుల స్మారక స్థూపాన్ని ఆదివారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారు. 2014లో అప్పటి బీజేపీ అధ్యక్షుడుగా ఉన్న అమిత్ షా ఇక్కడ అమర వీరుల స్మారక స్థూపానికి భూమిపూజ చేశారు. అమర వీరుల స్మారక స్థూపంతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరిస్తారు. దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ అమరవీరుల స్మారక స్థూపం ప్రారంభోత్సవానికి అమిత్‌షాతో సీఎం బొమ్మై, మాజీ సీఎం యడియూరప్ప కూడా పాల్గొంటారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భారీ ప్రచార సభగా నిర్వహించాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది.



అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న అధికారులు

రాహుల్‌పై అనర్హత వేటు బ్లాక్ డే

హుబ్లీ: రాహుల్‌గాంధీపై అనర్హత వేటు దేశానికి బ్లాక్ డే అని విపక్ష నేత సిద్దరామయ్య తెలిపారు. హుబ్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ నేతలు కావాలనే ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోలేక కుయుక్తులకు పాల్పడ్డారన్నారు. విజయ మల్యా, నీరవ్ మోదీ తదితర చాలా మంది లూటీ చేసి విదేశాలకు వెళ్లిపోయారన్నారు. ప్రజల డబ్బులు దోచుకున్న వీరిని ఏమని పిలవాలని నిలదీశారు. రాహుల్‌గాంధీ పిలిస్తే తప్పా? ప్రజాస్వామ్యంలో వాక్ స్వాతంత్య్రం లేదా అని ప్రశ్నించారు. నిజం చెబితే బీజేపీ నేతలు తట్టుకోలేక పోతున్నారని ఆరోపించారు.

హైకమాండ్‌దే తుది నిర్ణయం

హైకమాండ్ చెప్పిన చోట నుంచి పోటీ చేస్తాను, సుమారు 20 నియోజకవర్గాల నుంచి తనను పోటీకి ఆహ్వానిస్తున్నారని, ఈ విషయంలో తుదినిర్ణయాన్ని హైకమాండ్‌కే వదిలివేశానన్నారు. బాదామికి అప్పుడప్పుడు వస్తుంటానన్నారు. తనకు నియోజకవర్గం దొరకలేదన్న బీజేపీ నేతల వ్యాఖ్యలపై స్పందించిన ఆయన తాను గెలవలేకపోతే 20 స్థానాల నుంచి ఎందుకు తనను పిలుస్తారని ప్రశ్నించారు. గెలిచే వాడిని కాబట్టే తనను పలు స్థానాల నుంచి పోటీ చేయమని కోరుతున్నారన్నారు.



మాట్లాడుతున్న మాజీ సీఎం సిద్దరామయ్య

శిరిడిసాయి ట్రస్ట్‌కు స్థలం మంజూరు

బళ్లారిఅర్బన్: సమాజంలో మంచి చేస్తున్న వారికి ఎప్పటికైనా మంచి జరుగుతుందని బుడా అధ్యక్షులు మారుతీ ప్రసాద్ తెలిపారు. శనివారం బైపాస్ రోడ్డులోని అల్లం భవన్ వెనుక ఎస్ఆర్ఎం లేఅవుట్‌లో శిరిడిసాయి సేవా సత్సంగ్ ట్రస్ట్‌కు మంజూరైన స్థలం పత్రాలను అందించి ఆయన మాట్లాడారు. తాను బుడా అధ్యక్షుడు అయినప్పటి నుంచి ఆయా సమాజ బాంధవులకు సముదాయ భవనాలకు, సేవా ట్రస్ట్‌లకు ఇప్పటి వరకు 19 సీఏ సైట్లను ఇచ్చానన్నారు. అనంతరం ట్రస్ట్ అధ్యక్షులు ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ తమ ట్రస్ట్ నుంచి జరుగుతున్న ప్రతి సేవా కార్యక్రమాన్ని గుర్తించి ట్రస్ట్‌కు స్థలాన్ని మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికేట్లను అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభంజన్, ఆర్యవైశ్య అధ్యక్షులు డాక్టర్ డీఎల్ రమేష్ గోపాల్, అయ్యప్ప స్వామి ట్రస్ట్ అధ్యక్షులు జయప్రకాష్ గుప్తా, ఆర్ఎస్‌బీ ట్రస్ట్ అధ్యక్షులు పోలా రాధాకృష్ణ, కార్యదర్శి గుడదూరు విజయ్‌కుమార్, నగరేశ్వర దేవస్థాన అధ్యక్షులు నామా సత్యనారాయణ, పీఎస్.రావ్, ట్రస్ట్ పదాధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కమీషన్ సర్కార్‌తో అభివృద్ధికి గ్రహణం

రాయచూరు రూరల్ : రాష్ట్రంలోని బీజేపీ సర్కార్‌లో 40 శాతం కమీషన్‌తో అభివృద్ధి కుంటుపడిందని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రచార సమితి అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రు ఆరోపించారు. ఆయన శనివారం పాత్రికేయుల భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆప్ ఏడేళ్ల పాలనలో ప్రజల మనస్సులను చూరగొని ఢిల్లీతో పాటు పంజాబ్‌లోనూ అధికారం చేపట్టిందని గుర్తుచేశారు. నేడు దేశం రూ.155 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకు పోయిందన్నారు. ప్రతిపక్షాలు అడ్డు పడితే ఈడీ, సీబీలతో కేసులు పెట్టి జైళ్లకు పంపి సభ్యత్వాన్ని రద్దు చేసే పరిస్థితికి దిగజారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. సమావేశంలో జిల్లాధ్యక్షుడు బసవరాజ్, అభ్యర్థులు వీరేష్, సుబాష్ శంభూజీ తదితరులున్నారు.

శోభాయాత్ర ప్రశాంతం

రాయచూరు రూరల్: నగరంలో శనివారం శ్రీరామోత్సవం సందర్భంగా వీహెచ్‌పీ, భజరంగ దళ్‌ల ఆధ్వర్యంలో ప్రశాంతంగా శోభాయాత్రను నిర్వహించారు. మహాబలేశ్వర సర్కిల్ వద్ద కిల్లే బృహన్మఠాధిపతి శాంతమల్ల శివాచార్యులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్.శంకరప్ప శోభాయాత్రకు శ్రీకారం చుట్టారు. నగర సంచాలకులు శరణ బసవ నేతృత్వంలో వివిధ ప్రాంతాల్లో శోభాయాత్ర సంచరించి ముంగ్లీ ప్రాణ దేవాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వీహెచ్‌పీ సంచాలకులు విజయ్ కుమార్, భజరంగ దళ్ సంచాలకులు మల్లికార్జున, రవి కుమార్, మాజీ ఆర్డీఏ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, బండేష్‌లున్నారు.

పిల్లల్లో సాహిత్యాభిరుచి పెంచాలి


కంప్లి: పిల్లల్లో బాల్యం నుంచే సాహిత్యాభిరుచిని పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని కళ్యాణి చౌకిమఠ బసవరాజ్ శాస్త్రి తెలిపారు. శనివారం పట్టణంలోని ఎస్ఎన్‌పేట్ పాఠశాల ఆవరణలో బాల సాహిత్య పరిషత్ తాలూకా శాఖను ప్రారంభించి ఆయన మాట్లాడారు. పిల్లలు మొబైల్‌కు బానిసలు కావడం విచారకరం అన్నారు. పిల్లల్లో సాహిత్య సృజనశీలతను పెంచాలన్నారు. తల్లులు జానపద పాటలు పాడుతూ పిల్లల్లో సాహిత్య మనోభావాన్ని రూపొందించాలన్నారు. బాలల సాహిత్య పరిషత్ తాలూకా అధ్యక్షులు నారనగౌడ ద్యామనగౌడ, ఎస్.శ్యాంసుందరరావు చిటగుబ్బి పిల్లల కవితా హస్త ప్రతులను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు అనిల్‌కుమార్, పదాధికారులు దేవసముద్ర పరిమళ, రత్నమ్మ, పీఎం జ్యోతి, కేఆర్ అశ్విని, వైఎల్ లత సించన పాల్గొన్నారు.

గెలుపోటములు సమానం

రాయచూరు రూరల్: క్రీడల్లో గెలుపు ఓటమిలను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని మాజీ నగర సభ అధ్యక్షుడు వినయ్ కుమార్ అన్నారు. ఆయన శనివారం క్రీడా మైదానంలో టెన్నిస్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. మానసికంగా, శారీరకంగా ఎదగడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమనాగరాజ గౌడ, నాగనగౌడ, చెన్నప్ప, రవి పాటిల్, గోపాల్, శివరాజ్, అశోక్, రాజేంద్రలున్నారు.

కాంగ్రెస్‌ని గెలిపిస్తే మేనిఫెస్టో అమలు

రాయచూరు రూరల్: బీజేపీకి వ్యతిరేకంగా మహిళలు నడుం బిగించాలని తెలంగాణ మహిళా ఎమ్మెల్యే సీతక్క పిలుపు ఇచ్చారు. శనివారం బోళమానుదొడ్డిలో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, బీపీఎల్ కార్డులకు 10 కేజీల బియ్యం, ఇంటి యజమానికి నెలకు రూ.2 వేలు, యువతకు యువనిధి పథకాలు మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బోసురాజు, జిల్లాధ్యక్షుడు బి.వి.నాయక్, నగర అధ్యక్షుడు బసవరాజరెడ్డి, నగరసభ ఉపాధ్యక్షురాలు నరసమ్మ, నిర్మల, మహిళా జిల్లాధ్యక్షురాలు నాగవేణి, శాంతప్ప, కరీం, రుద్రప్ప, అమరేగౌడ, జయన్న, శివమూర్తిలున్నారు.



గ్యారెంటీ కార్డులను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇంటి నిర్మాణంలో ప్రమాదం

- ముగ్గురు కూలీలు సజీవ సమాధి

యశవంతపుర: సెంట్రింగ్ పని చేస్తుండగా మట్టి చరియలు విరిగి పడి ముగ్గురు కార్మికులు మృతి చెందిన ఘటన దక్షిణ కన్నడ జిల్లా సుళ్య తాలూకా గురుంపు వద్ద జరిగింది. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో కార్మికులు సెంట్రింగ్ పని చేస్తుండగా ఒక్కసారిగా మట్టి చరియలు విరిగి పడ్డాయి. ఘటనలో ఇద్దరు పురుషులు, ఒక మహిళ కార్మికురాలు మట్టిలో చిక్కుకొని మృతి చెందారు. ఫైర్, పోలీసులు జేసీబీ సాయంతో తవ్వి మృతదేహాలను బయటకు తీశారు. మృతులు గదగ జిల్లా ముండరిగికి చెందిన వలస కూలీలు సోమశేఖర్, ఆయన భార్య శాంత ఉన్నారు. మరో యువకుని వివరాలు తెలియవలసి ఉంది. అబూబకర్ అనే వ్యక్తి ఇంటిని నిర్మిస్తున్నారు. మట్టి చరియలు విరిగి ఇంటిపై పడకుండా ఉండడానికి వెనుక వైపు మట్టి చరియలను తవ్వి పిల్లర్ సాయంతో గోడను నిర్మిస్తున్నారు. ఈ సమయంలో దుర్ఘటన జరిగింది. మృతదేహాలను సుళ్య ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని మంత్రి ఎస్ అంగార పరిశీలించారు.



మృతదేహాలను బయటకు తీస్తున్న దృశ్యం

గ్రామాల్లో కేఆర్‌పీపీ ముమ్మర ప్రచారం

గంగావతి: తాలూకాలోని విఠలాపుర, సిద్దికేర, అగోలి గ్రామాల్లో కేఆర్‌పీపీ అధ్యక్షులు గాలి జనార్దన్ రెడ్డి ముమ్మర ప్రచారాన్ని చేపట్టారు. గ్రామాల్లో జనార్దన్‌రెడ్డికి మహిళలు హారతులిచ్చి తిలకం దిద్దగా, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మారథం పట్టారు. ఏ గ్రామానికి వెళ్లినా ఆయన మొదట అక్కడ ఉన్న గ్రామాల్లోని ఆలయాలకు వెళ్లి దర్శనం చేసుకున్న అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రూ.5 కోట్లతో కర్మాగారాన్ని స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను అందిస్తామన్నారు. బసవేశ్వర ఆరోగ్య శ్రీ కింద రూ.20 లక్షల వరకు పేదలకు ఉచిత వైద్యం కల్పిస్తామన్నారు. రైతులకు రూ.15 వేల ధన సహాయం, 9 గంటల విద్యుత్, వ్యవసాయ పని ముట్లను వారి ఇంటి వాకిటికే అందిస్తామని అన్నారు. ఆయన వెళ్లిన ప్రతి గ్రామంలోను ఇతర పార్టీలకు చెందిన వారు కేఆర్‌పీపీలో చేరారు.



ప్రచారంలో భాగంగా గ్రామాల్లో పర్యటిస్తున్న గాలి జనార్దన్‌రెడ్డికి హారతులు పడుతున్న జనం

కోలారు వార్తలు...

సౌకర్యాల కల్పనకు పెద్దపీట

కోలారు: నియోజకవర్గంలో మౌలిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిచ్చినట్లు ఎమ్మెల్యే కె ఆర్ రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం చిక్కరంగేపల్లిలో వివిధ పథకాల్లో రూ.30 లక్షల వ్యయంతో కూడిన పనులను, కోముల్ పాల సమాఖ్య నుంచి నిర్మించిన పాల డైరీని కట్టడాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీలకతీతంగా వసతి రహితులకు వసతి సౌలభ్యాన్ని కల్పించామన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడిని కూడా కొనసాగించాలని సలహా ఇచ్చారు. పేద కుటుంబాల మహిళలకు డీసీసీ బ్యాంకు నుంచి వడ్డీలేని రుణాలను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీఎల్‌డీ బ్యాంకు తాలూకా అధ్యక్షుడు దింబాల అశోక్, నెలవంకి జీపీ అధ్యక్షురాలు గౌతమి మునిరాజు, సభ్యుడు సీఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆ ఆరోపణలు పట్టించుకోను

కేజీఎఫ్: ఎన్నికల ముందు ప్రత్యర్థులు తనపై చేస్తున్న ఆరోపణలను తాను పట్టించుకోనని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ఎమ్మెల్యే రూపా శశిధర్ తెలిపారు. శనివారం ఉరిగాం పేటలోని ప్రైవేట్ కళ్యాణ మంటపంలో స్త్రీశక్తి సంఘాలకు డీసీసీ బ్యాంకు నుంచి అందిస్తున్న ఏటీఎం కార్డులను అందించి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబ యజమానికి ప్రతి నెలా రూ.2 వేలు భృతి ఇస్తామన్నారు. 10 కిలోల బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, నిరుద్యోగ భృతిని అందిస్తామన్నారు. గత ఐదేళ్లలో తాను నియోజకవర్గంలో అంచనాలకు మించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానన్నారు. ఈ సందర్భంగా నగరసభ అధ్యక్షుడు వళ్లల్ మునిస్వామి పాల్గొన్నారు.

ఆశయ సాధనలో విఫలం

కోలారు: రాజ్యాంగ ఆశయ సాధనలో జాతీయ పార్టీలు పూర్తిగా విఫలం అయ్యాయని జేడీఎస్ ఎమ్మెల్సీ భోజేగౌడ అసంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని బైరేగౌడ నగర్‌లో ప్రజ్ఞావంత దళిత సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జేడీఎస్ ఎస్సీ, ఎస్టీ సెల్ బృహత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి దృష్ట్యా కుమారస్వామిని ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా శ్రమించాలన్నారు. దేవనహళ్లి ఎమ్మెల్యే నిసర్గ నారాయణస్వామి మాట్లాడుతూ జాతీయ పార్టీలు దళితుల సంక్షేమం కోసం చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్సీ ఇంచర గోవింద రాజులు మాట్లాడుతూ జిల్లాలో 6 నియోజకవర్గాల్లోను జేడీఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో కోలారు జేడీఎస్ అభ్యర్థి సీఎంఆర్ శ్రీనాథ్, జేడీఎస్ జిల్లా అధ్యక్షుడు బణకనహళ్లి నటరాజ్, మాజీ ఎమ్మెల్సీ తూపల్లి చౌడరెడ్డి పాల్గొన్నారు.

వైభవం..హనుమంత వాహనోత్సవం



హనుమంత వాహనోత్సవ దృశ్యం

మాలూరు: తాలూకాలోని లక్కూరులో కోదండ రామస్వామి బ్రహ్మ రథోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి హనుమంత వాహనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కోదండ రామస్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకలు 10 రోజుల పాటు గ్రామంలో జరుగుతున్నాయి. దేవుడి ఉత్సవ మూర్తిని వివిధ పల్లకీల్లో ఉంచి నిత్యం గ్రామంలో ఊరేగిస్తారు. ఈ నెల 28న కోదండరామస్వామి బ్రహ్మ రథోత్సవ వేడుకలు జరుగుతాయి. హనుమంత వాహనోత్సవంలో భాగంగా కోదండ రామస్వామి ఉత్సవ విగ్రహాన్ని హనుమంతుడిపై ఉంచి ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హనుమంత వాహనోత్సవంలో పాల్గొన్నారు.

పిల్లలకు సరైన విద్యే ఆస్తి

శ్రీనివాసపురం : తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తుల కంటే సరైన విద్యను అందించాలని ఎమ్మెల్యే కె ఆర్ రమేష్ కుమార్ తెలిపారు. శనివారం తాలూకాలోని గౌడతాతగడ్డ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికల్లో ఓటర్లు సరైన వ్యక్తులను, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించగలిగే వారిని గెలిపించాలన్నారు. గౌడతాతనహళ్లిలో గతంలో గుడిసెల్లోనే నివాసం ఉండేవారందరికీ ప్రస్తుతం ఇళ్లు నిర్మించి ఇచ్చామన్నారు. రాబోయే రోజుల్లో గ్రామంలో రూ.10 కోట్ల వ్యయంతో వసతి పాఠశాలను నిర్మిస్తామన్నారు. రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇదే సందర్భంగా గ్రామంలోని 35 కుటుంబాలు జేడీఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా లక్ష్మీపుర జీపీ అధ్యక్షురాలు మంగమ్మ, పీఎల్‌డీ బ్యాంకు అధ్యక్షుడు దింబాల అశోక్ పాల్గొన్నారు.

2న శోషితుల సంకల్ప సమావేశం

కోలారు: బెంగళూరులోని ప్యాలెస్ మైదానంలో ఏప్రిల్ 2న అణగారిన వర్గాల(శోషితుల) బృహత్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర శోషిత సముదాయాల మహా సమాఖ్య సంచాలకుడు, అహింద నాయకుడు ఎం.రామచంద్రప్ప తెలిపారు. శనివారం పాత్రికేయుల భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగ రక్షణ కోసం సామాజిక న్యాయం, సహజీవనం, స్వాభిమాన రక్షణ కోసం శోషితుల సంకల్ప సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాజీ సీఎం సిద్దరామయ్యతో పాటు అహింద నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 5 లక్షల మంది చేరే అవకాశం ఉందన్నారు. అహిందా సముదాయం పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అహింద నాయకుడు, న్యాయవాది ఎస్ అనంత నాయక్, దసంస నాయకుడు మావళ్లి శంకర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్యశాస్త్రంపై విద్యార్థులు మొగ్గు

కోలారు : నేడు విద్యార్థులు ఎక్కువగా వాణిజ్య శాస్త్రం వైపు మొగ్గు చూపుతున్నారని కేజీఎఫ్ మహవీర్ భగవాన్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ రాధ తెలిపారు. శనివారం నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆర్థిక నిర్వహణపై నిర్వహించిన ఒక రోజు సదస్సులో ఆమె మాట్లాడారు. స్వతంత్ర జీవితానికి దారి చూపే విధంగా నేడు వాణిజ్య విద్య కనిపిస్తోందన్నారు. విద్యార్థులకు ఉద్యోగ భద్రత కలిస్తోందన్నారు. ప్రతి పరిశ్రమ, ప్రభుత్వ ఉద్యోగం, ఆర్థిక సంస్థలు అన్ని చోట్లా వాణిజ్య విద్యకు ప్రాధాన్యత ఉందన్నారు. ప్రభుత్వ ఆర్థిక నీతి, పన్నుల వసూలులో వాణిజ్య శాస్త్రం ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర సంయోజకుడు డాక్టర్ రమేష్, ఉపన్యాసకురాలు డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

డ్రిప్ సామగ్రి భస్మం

- రూ.5 లక్షల వరకు నష్టం

శ్రీనివాసపురం: తాలూకాలోని కొత్తపేట గ్రామ సమీపంలో ఓ రైతుకు చెందిన డ్రిప్ ఇరిగేషన్ సామగ్రి అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైంది. 15 వేల సీడ్స్ కోలు, మూడు ఎకరాల విస్తీర్ణంలో అమర్చిన డ్రిప్ ఇరిగేషన్ పైపు, బోరు బావి పైపు కాలిపోయాయి. గ్రామానికి చెందిన పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడు వెంకటకృష్ణప్పకు చెందిన వ్యవసాయ సంబంధిత వస్తువులు కాలి పోయి వెంకటకృష్ణప్పకు రూ.5 లక్షల వరకు నష్టం కలిగింది. ఆకతాయిల చర్య వల్లే వ్యవసాయ సామగ్రి కాలిపోయిందని, నిందితులపై చర్యలు తీసుకోవాలని రైతు వెంకటకృష్ణప్ప రాయలపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

క్లుప్తంగా

వాలీబాల్ ఆటలో ఘర్షణ

- తాగిన మత్తులో కత్తితో దాడి



గాయపడ్డ రవికుమార్

దొడ్డబళ్లాపురం: వాలీబాల్ ఆడుతుండగా తలెత్తిన వివాదం ఘర్షణకు దారితీసి కత్తులతో పొడుచుకున్న సంఘటన దేవనహళ్లి తాలూకా దొడ్డసన్నె గ్రామంలో చోటుచేసుకుంది. దొడ్డసన్నె గ్రామానికి చెందిన రవికుమార్ (24) కత్తిపోట్లకు గురైన బాధితుడు. పండుగ నేపథ్యంలో గ్రామంలో వాలీబాల్ టోర్నీ ఏర్పాటు చేసారు. ఆట సమయంలో మద్యం తాగి వచ్చిన అదే గ్రామానికి చెందిన మైనర్ బాలుడు (17) కార్తిక్ అనే యువకుడికి ఆట ఆడేందుకు అనుమతించాలని డిమాండు చేసాడు. అది సాధ్యం కాదని రవికుమార్ సర్ది చెప్పడానికి ప్రయత్నించగా తనతో తెచ్చుకున్న కత్తితో పొడిచాడు. గాయపడ్డ రవికుమార్‌ను ఆస్పత్రికి తరలించారు. దేవనహళ్లి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

బొమ్మనహళ్లి: నగరంలోని బొమ్మనహళ్లి వార్డు పరిధిలో విరాట్ నగర, ఎన్‌జీఆర్ లేఔట్‌లో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ సతీష్ రెడ్డి శనివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో హోంగసంద్ర బీజేపీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓం శక్తి పూజలు

నగరంలోని బొమ్మనహళ్లి పరిధిలో ఉన్న బోవి కాలనీలో శనివారం ఓం శక్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

క్రీడా పోటీలు ప్రారంభం



బొమ్మనహళ్లి: నగరంలోని హెచ్‌ఎస్‌ఆర్ క్లబ్ సభ్యుల కోసం శనివారం హెచ్‌ఎస్‌ఆర్ లేఔట్‌లో ఉన్న అటల్ బిహారీ వాజ్‌పేయి క్రీడా మైదానంలో క్రీడాపోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీశ్‌రెడ్డి జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభించారు. అనంతరం మహిళలకు వాలీబాల్, త్రోబాల్, స్విమ్మింగ్ పోటీలు నిర్వహించారు. పురుషులకు క్రికెట్, వాలీబాల్, చిన్నారులకు ఇండోర్ గేమ్స్ నిర్వహించారు. పెద్ద ఎత్తున క్లబ్ సభ్యులతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సాహిత్యం అంటే జ్ఞానం ఇచ్చే వెలుగు

విజయపుర (బెంగళూరు గ్రామీణ): సాహిత్యం అంటే చీకటి కాదని, అందరికీ జ్ఞానం ఇచ్చే వెలుగు అని పురసభ అధ్యక్షురాలు విమలా బసవరాజు అన్నారు. శనివారం విజయపుర పట్టణంలోని గాంధీచౌక్‌లో బెంగళూరు గ్రామీణ జిల్లా తాలూకా కన్నడ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ... కన్నడ భాష క్రీస్తు పూర్వం నుంచి కూడా ఉందని, ఒకటవ శతమానంలోనే మంచి భాషగా పేరు పొందిందని అన్నారు.

రాహుల్‌పై బీజేపీ కుట్ర

మైసూరు: పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీపై కుట్రలు చేసి ఆయనను జైలుకు పంపించాలని బీజేపీ పన్నాగం చేస్తోందని శాసన మండలి సభ్యుడు హెచ్.విశ్వనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మైసూరు నగరంలోని జిల్లా విలేకరుల భవనంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ...పరువునష్టం కేసులో రాహుల్‌ను ఎంపీ స్థానం నుంచి సస్పెండ్ చేసి శిక్ష పడేలా చేయడం కుట్రలో భాగమని అన్నారు.

పది విద్యార్థులకు బీఎంటీసీలో ఉచితం

శివాజీనగర: ఇప్పటికే కేఎస్ ఆర్టీసీ ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించింది. అదే విధంగానే బీఎంటీసీ కూడా ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. ఈ మేరకు బీఎంటీసీ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది.

వెండి సామగ్రి, వస్త్రాలు సీజ్



పోలీసులు సీజ్ చేసిన చీరలు,వెండి వస్తువులు

దొడ్డబళ్లాపురం: ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు పంపిణీ చేయడానికి తీసుకువస్తున్న చీరలు, వెండి వస్తువులను నెలమంగల పోలీసులు సీజ్ చేసారు. నెలమంగల పరిధిలోని తుమకూరు రోడ్డులో జీస్ టోల్ చెక్‌పోస్టు వద్ద పట్టుబడ్డాయి. సుమారు రూ.20 లక్షల విలువైన 48 కేజీల 156 గ్రాముల వెండి వస్తువులను సీజ్ చేసిన పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసారు. అలాగే హాసన్ రోడ్డులో ల్యాంకో టోల్ వద్ద 18 బ్యాగుల్లో తరలిస్తున్న చీరలు, ప్యాంట్లు, షర్ట్‌లతోపాటు రినాల్ట్ కారు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ముగ్గురిని అరెస్టు చేసారు.

ఉత్సాహంగా బెంగళూరు హబ్బ షురూ



కబ్బన్ పార్కులో స్టాళ్ల వద్ద సందడి



స్టాళ్ల వద్ద ఆకట్టుకునే కళాకృతులు

- కబ్బన్ పార్క్ కళకళ

బనశంకరి: మన బెంగళూరు హబ్బను ప్రారంభించడం సంతోషకరంగా ఉందని, ఇది బ్రాండ్ బెంగళూరును పెంచుతుందని రెవెన్యూ శాఖా మంత్రి ఆర్.అశోక్ తెలిపారు. శనివారం కబ్బన్ పార్కులో నమ్మ బెంగళూరు హబ్బను కవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత చంద్రశేఖర కంబారతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఒకప్పుడు 64 పేటలను నిర్మించడం ద్వారా కెంపేగౌడ బెంగళూరుకు పునాది వేశారని, తిగళరపేటే, బళేపేటే, చిక్కపేటే, సుల్తాన్‌పేటే ఇతర అన్ని జాతుల సముదాయాలు ఇక్కడ ఉండాలనే లక్ష్యంతో నగరాన్ని నిర్మించారని తెలిపారు. నేడు బెంగళూరు ప్రపంచనగరంగా ఖ్యాతి గడించిందని, అమెరికా, లండన్, ప్యారిస్‌తో పాటు ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినప్పటికీ బెంగళూరు అందరికీ చిరపరిచితమన్నారు. ఇక్కడ వేర్వేరు రాష్ట్రాలు, దేశాలు ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. వారికి బెంగళూరు కళలు, భాష సంస్కృతులు తెలియజేయాలని అన్నారు. ముఖ్యమంత్రి తనకు ఈ పండుగ బాధ్యతలను అప్పగించారని నేను బెంగళూరువాసిగా ఇక్కడే పుట్టి పెరిగిన తాను హబ్బను నిర్వహించడం అదృష్టమన్నారు.

చాలా సంతోషం: కంబార

హబ్బలో చిత్రసంతె, ఆహారశాలలు, పోలీస్ బ్యాండ్‌తో పాటు అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం విధానసౌధ ముందు ప్రముఖ సంగీత కళాకారులతో సంగీత కార్యక్రమం ఉంటుంది. చంద్రశేఖర కంబార మాట్లాడుతూ హబ్బను చూడడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో నగరవాసులు హబ్బను సందర్శించారు. అక్కడ ఏర్పాటైన కళాకృతుల స్టాల్స్, ఇతర షాపుల్లో షాపింగ్ చేశారు.



జ్యోతి వెలిగిస్తున్న మంత్రి అశోక్

మైలాక్‌లో ఒడెయార్ విగ్రహం



మైసూరు: మైసూరు పెయింట్స్ అండ్స్ వార్నిష్ కంపెనీ ఆవరణలో మైసూరు సంస్థానాధిపతి రాజర్షి నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ కాంస్య విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు,. నజర్‌బాద్‌లోని సంస్థ ఆవరణలో మైలాక్ అమృత మహోత్సవానికి గుర్తుగా సంస్థ వ్యవస్థాపకుడు కృష్ణరాజ ఒడెయార్ కాంస్య విగ్రహాన్ని సంస్థ అధ్యక్షుడు ఆర్.రఘు కౌటిల్య ఆవిష్కరించారు.

యువకుడి ఆత్మహత్య



అక్షయ్ (ఫైల్)

యశవంతపుర: మొబైల్ షోరూంలో పని చేస్తున్న యువకుడు ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన దక్షిణ కన్నడ జిల్లా ఉళ్లాల కుంపల మూరు కట్టెలో జరిగింది. అక్షయ్ (25) ఇంటిలో ఎరులేని సమయంలో ఉరి వేసుకున్నాడు. ఉళ్లాల తోక్కోట్టెలో మొబైల్ దుకాణంలో పనిచేస్తున్న అక్షయ్ 20 రోజులుగా విధులకు వెళ్లకుండా ఇంటిలో ఉన్నాడు. అతని ఆత్మహత్యకు కారణాలు తెలియటం లేదు.

మద్యం మత్తులో హత్య

బనశంకరి: స్నేహితునిపై రాయితో దాడిచేసి హత్య చేసిన వ్యక్తిని శనివారం గోవిందరాజనగర పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం నాగరబావి మెయిన్‌రోడ్డులో ఒక బార్‌లో నరేశ్, మారిముత్తు మద్యం మత్తులో గొడవ చోటుచేసుకుంది. బయటకు వచ్చి కొట్లాటకు దిగారు. రోడ్డుపై ఉన్న రాయితో నరేశ్ తలపై మారిముత్తు దాడిచేసి ఉడాయించాడు. తీవ్రంగా గాయపడిన నరేశ్ అక్కడే మృతి చెందాడు. పోలీసులు గాలింపు జరిపి మారిముత్తును అరెస్టు చేశారు. ఇతని ముందునుంచీ నేరస్తుడని తేలింది. 12 ఏళ్ల వయసులోనే విజయనగర పరిధిలో ఒక హత్యచేసి జైలుకెళ్లి బయటికి వచ్చాడు. జాతకాలు చెబుతానంటూ అందరినీ విసిగించేవాడు.

కొండమీద నుంచి దూకిన ప్రేమజంట

దొడ్డబళ్లాపురం: రామనగర తాలూకాలోని రామదేవరకొండ మీద ఆత్మహత్యాయత్నం చేసిన ప్రేమికులను పోలీసులు రక్షించారు. బెంగళూరు ఆర్ఎన్ శెట్టి కళాశాలలో ప్రథమ బీఈ విద్యార్థి చేతన్ (19), ఇదే కళాశాలలో ప్రథమ బీకాం చదువుతున్న విద్యార్థిని (19) శనివారం ఉదయం 11 గంటల సమయంలో కొండమీద నుంచి కిందకి దూకారు. అయితే అక్కడే చెట్లు, పొదల మధ్య చిక్కుకుని గాయాలపాలయ్యారు. కాపాడాలని కేకలు వేస్తుండగా కొందరు గమనించి రామనగర రూరల్ పోలీసులకు కాల్‌చేశారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని 3 గంటలపాటు శ్రమించి ప్రేమికులను కిందకు తీసుకువచ్చారు. తమ ప్రేమను పెద్దలు అంగీకరించలేదని వారు కొండ మీద నుంచి దూకారు. గాయపడ్డ ఇద్దరినీ రాజరాజేశ్వరి ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

నవజాత శిశువు అపహరణ

- గంటల వ్యవధిలో నిందితురాలు పట్టివేత



నిందితురాలు

కృష్ణరాజపురం: ఇంటిలో పడుకుని ఉన్న నవజాత శిశువును ఒక మహిళ అపహరించిన ఘటన శనివారం ఉదయం కలాసీపాళ్య దుర్గమ్మ వీధిలోని జరిగింది. కొన్ని గంటల వ్యవధిలోనే పోలీసులు నిందితురాలిని అరెస్ట్ చేశారు. వివరాలు... దుర్గమ్మ వీధిలో నివాసం ఉంటున్న ఫర్విన్ తన నెలన్నర చిన్నారికి పాలు తాపించి తలుపు వేయకుండా నిద్రపోయింది. ఇదే అదునుగా భావించిన ఆయేషా అనే మహిళ ఇంటిలోకి దూరి చిన్నారిని ఎత్తుకెళ్లింది. మొబైల్ కూడా దొంగతనం చేసింది. కొద్దిసేపు అనంతరం ఫర్విన్ నిద్రలేచి చూసేసరికి చిన్నారి కనిపించలేదు. హుటాహుటిన కలాసిపాల్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు రంగంలోకి దిగి గాలింపు చేపట్టారు. అదే రోజు మధ్యాహ్నం మాగడి రోడ్డు రైల్వే క్వార్టర్స్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ఓ మహిళ ఉన్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో అక్కడికి చేరుకుని ఆమెను పట్టుకుని శిశువును రక్షించారు.

పనస కాయలు అధరహో



మసీదులో కాసిన పనస

యశవంతపుర: దక్షిణ కన్నడ జిల్లా బంట్వాళ మూలరపట్ల మసీదులోని ఒక పనస చెట్టుకు కాసిన కాయలు ఏకంగా రూ.4.33 లక్షలు పలికి అందరినీ ఆశ్చర్య పరిచాయి. మూలరపట్లకు చెందిన సీరాజుద్దీన్ ఖాసిమి పత్తనాపురం మసీదులో కాసిన పనస చెట్టుకు కాసిన పండ్లను వేలం వేశారు. ఇందులో అజాజ్, లతీఫ్ అనే ఇద్దరు వ్యక్తులు పోటీ పడగా లతీఫ్ రూ.4.33 లక్షలకు వేలం దక్కించుకున్నాడు. పనస కాయలను వేలం వేసిన వీడియో సామాజిక మాధ్యమాలలో వైరల్‌గా మారింది. పెద్ద మొత్తంలో పనస కాయలు వేలంలో పలకటంపై ఆశ్చర్యం కలిగిస్తోంది. వచ్చిన ఆదాయాన్ని మసీదు ఖాతాలో జమ చేస్తామని మసీదు నిర్వాహకులు తెలిపారు.

ఎమ్మెల్యే విశ్వనాథ్ ఎన్నికల ప్రచారం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

బనశంకరి: కర్ణాటక శాసనసభ ఎన్నికలకు కౌంట్‌డౌన్ ప్రారంభకానుండటంతో యలహంక బీజేపీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఎస్ఆర్.విశ్వనాథ్ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. శనివారం యలహంక పరిధిలోని సింగనాయకనహళ్లి, గంటిగానహళ్లి పంచాయతీ పరిధిలో బీజేపీ అభ్యర్థి ఎస్ఆర్.విశ్వనాథ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. యలహంక నియోజకవర్గాన్ని తన హయాంలో అభివృద్ధి పథంలో నడిపించానని తనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. బీజేపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ ఆమోదం

- ఎంఆర్‌పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ

శివాజీనగర: ఎస్సీల్లో అన్యాయానికి గురవుతున్న మాదిగ, ఉప కులాలకు న్యాయం చేయాలని కోరుతూ సుదీర్ఘ కాలంగా మాదిగ దండోరా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పోరాట ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలుపుతూ కేంద్ర సిఫారస్సుకు పంపిందని ఎంఆర్‌పీఎస్ చీఫ్ మందకృష్ణ మాదిగ హర్షం వెలిబుచ్చారు. శుక్రవారం సాయంత్రం విధానసౌధలో ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై నేతృత్వంలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో తీసుకొన్న నిర్ణయానికి రాత్రికి రాత్రి బెంగళూరు చేరుకొని మంత్రి గోవింద కారజోళకు, కేంద్ర మంత్రి ఏ.నారాయణస్వామికి అభినందనలు తెలిపారు. శనివారం ఉదయం ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులచే అభినందనలు అందుకొన్న తరువాత ఆయన మీడియాతో మాట్లాడారు. సుదీర్ఘ ఎంఆర్‌పీఎస్ పోరాటానికి విజయం దక్కిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి బొమ్మై సామాజిక న్యాయానికి కట్టుబడి ఎస్సీ రిజర్వేషన్ వర్గీరణను కేంద్ర ప్రభుత్వ శిఫారస్సుకు పంపటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగను ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు కత్తి శంకర్, రాష్ట్ర నాయకులు బీ.నరసప్ప, ఎంసీ శ్రీనివాస్, ఫెర్నాండెస్, రామకృష్ణ, ప్రసాద్, గంగాధర్, సీఎం లక్ష్మణ్, నారాయణమ్మ, లక్ష్మణ్ తదితరులు సత్కరించారు.



మందకృష్ణ మాదిగను సన్మానిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

మూడు స్థానాలకు అభ్యర్థులు ప్రకటన



శివమొగ్గ: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన శాసన సభ ఎన్నికల మొదటి లిస్ట్‌లో శివమొగ్గ జిల్లాలో మూడు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. సొరబ నుంచి మధు బంగారప్ప, భద్రావతి నుంచి బీకే సంగమేశ్, సాగర నుంచి బేళూరు గోపాల కృష్ణ పేర్లను మొదటి జాబితాలో ప్రకటించారు. జిల్లాలో మొత్తం ఏడు నియోజకవర్గాలు ఉండగా ప్రస్తుతం మూడు ప్రకటించారు. శివమొగ్గ నగర, శివమొగ్గ గ్రామీణ, తీర్థహళ్లి, శికారిపుర నియోజకవర్గ అభ్యర్థులను పెండింగ్‌లో పెట్టారు.

రాజకీయ ద్వేషంతో రాహుల్‌పై అనర్హత వేటు

- కేపీసీసీ అధ్యక్షుడు డీ.కే.శివకుమార్

శివాజీనగర: రాజకీయ ద్వేషంతో రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని కేపీసీసీ అధ్యక్షుడు డీకే.శివకుమార్ ధ్వజమెత్తారు. శనివారం మీడియా వారు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. కర్ణాటకలో ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలు చెక్ బౌన్స్, ఇతర కేసుల్లో జైలు శిక్షకు గురయ్యారు. వారిని ఎందుకు అనర్హులుగా చేయలేదు? వారికి ఒక న్యాయం తమకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీని అనర్హుడిగా చేసి, రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేయడమేనని, తాము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. న్యాయస్థానంలో ఈ విషయమై పోరాటం చేస్తామని, తమకు న్యాయం లభిస్తుందనే భరోసా ఉందని డీ.కే.శివకుమార్ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

చంద్రుడి తరువాత సూర్యుడి వెలుతురు వస్తుంది

రానున్న విధానసభ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా విడుదలపై మాట్లాడిన శివకుమార్, అందరు ఉగాది చంద్రుడిని చూడటానికి నిరీక్షిస్తుండేవారు. అదే ప్రకారంగానే తొలి జాబితా విడుదల చేశాము, మరో మూడు నాలుగు రోజుల్లో రెండో జాబితా ప్రకటిస్తామని, దీని ద్వారా చంద్రుడి తరువాత సూర్యుడి వెలుతురు వస్తుందని డీ.కే.శివకుమార్ తెలిపారు. దాదాపుగా 95 శాతం ప్రస్తుత ఎమ్మెల్యేలకు టికెట్ లభించనుంది. కొన్ని నియోజకవర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రెండో జాబితాలో మిగతా పేర్లు ప్రకటిస్తామన్నారు. సిద్దరామయ్య వరుణ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి చూపటంతో పార్టీ టికెట్ ఇచ్చిందని శివకుమార్ తెలిపారు.

బాణసవాడిలో కారు బీభత్సం

- మద్యం మత్తులో యువకుడి డ్రైవింగ్
- రాచమర్యాదలతో ఇంటికి !



కారు నడిపిన వ్యక్తి



ఈ కారులోనే మద్యం మత్తులో వీరంగం

కృష్ణరాజపురం: నగరంలోని బాణసవాడిలో శుక్రవారం అర్ధరాత్రి మత్తులో ఉన్న ఓ యువకుడు కారు అతి వేగంగా నడుపుతూ బీభత్సం సృష్టించాడు. బాణసవాడి ప్రధాన రోడ్డులో అతి ఖరీదైన కారులో 120 కిలోమీటర్ల వేగంతో వెళ్తుండగా ఒక్కసారిగా ముందు టైర్ పేలిపోయింది. అయినా కూడా యువకుడు కారు ఆపలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా రోడ్డుపై ఉంటే ప్రాణాలు కోల్పోయి ఉండేవారని స్థానికులు చెబుతున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు మూడు కిలోమీటర్లు వాహనాన్ని వెంబడించి ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు గంట వ్యవధిలోనే మరో ఖరీదైన కారులో సదరు వ్యక్తిని ఇంటికి పంపడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇంత పెద్ద సంఘటన జరిగినా పోలీసులు మాత్రం మద్యం మత్తులో ఉన్న ఆ యువకుడిపై ఎలాంటి కేసు నమోదు చేయలేదు. దీంతో ఎవరా వీఐపీ అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఆ యువకుడిని స్టేషన్ నుంచే కారులో పంపడం వెనుక ఎవరున్నారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని, కారకులు ఎంతటి వారైనా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

హోసూరు వార్తలు..

ఈతకెళ్లి యువకుడు మృతి

హోసూరు: ఈత నేర్చుకొనేందుకెళ్లిన యువకుడు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన హడ్కో పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకొంది. వివరాల మేరకు పట్టణంలోని ఆర్.కే.నగర్ ప్రాంతానికి చెందిన పార్థిభన్ కొడుకు శాంతకుమార్ (18). ప్లస్టూ చదువుతున్నాడు. ఈత నేర్చుకొనేందుకు కుముదేపల్లి దగ్గర ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఉండే కొలనుకు వెళ్లాడు. అయితే నీటిలో మునిగి మరణించాడు.

పెళ్లి కాలేదని డ్రైవర్ ఆత్మహత్య

క్రిష్ణగిరి: వయసు మీరిపోతున్నా పెళ్లి కాలేదని ఆవేదనతో ప్రైవేట్ బస్సు డ్రైవర్ ప్రాణాలు విడిచాడు. వివరాలు.. పోచ్చంపల్లి సమీపంలోని మోటుకొటాయ్ గ్రామానికి చెందిన శరవణన్ (30) ప్రైవేట్ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇంత వరకూ పెళ్లి కాలేదు. ఈ ఆవేదనతో శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు.

ప్రైవేటు టెన్త్ విద్యార్థుల ఆవేదన

హోసూరు: ప్రైవేట్‌గా ఎస్ఎస్ఎల్‌సీ (టెన్త్) పబ్లిక్ పరీక్షలు రాసే ప్రైవేట్ వ్యక్తులు తమిళంలోనే రాయాలని విద్యాశాఖాధికార్లు ఒత్తిడి చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్ఎల్‌సీ పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. ఈ పరీక్షల్లో గతంలో తప్పిపోయిన మైనార్టీ భాషా విద్యార్థులు కూడా ప్రైవేట్‌గా పరీక్షలు రాయనున్నారు. వారు దరఖాస్తు చేసుకొనేందుకు వెళ్తే, రెగ్యులర్ విద్యార్థులకు మాత్రమే మాతృభాషలో పరీక్షలు రాసేందుకు అవకాశం ఉంది, ప్రైవేట్‌గా పరీక్షల్లో పాల్గొనేవారు తప్పనిసరిగా తమిళంలోనే పరీక్షలు రాయాలని ఒత్తిడి చేస్తున్నారని పలువురు ఇతర భాషా విద్యార్థులు ఆవేదన వెలిబుచ్చారు. చెన్నై హైకోర్టు తీర్పు మేరకు మైనార్టీ భాషల విద్యార్థులు 2023 వరకు వారి వారి మాతృభాషల్లోనే పబ్లిక్ పరీక్షలు రాసుకోవచ్చునని తీర్పు ఉంది, ఇది ప్రైవేట్‌గా పబ్లిక్ పరీక్షలు రాసేవారికి కూడా వర్తిస్తుందని, విద్యాశాఖాధికార్లు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అవకాశం కల్పించాలని తెలుగు సాహిత్య పరిషత్, రాష్ట్రేతర తెలుగు సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు కోరారు.

నరేంద్రబాబుకు గౌరవ డాక్టరేట్



బనశంకరి: ప్రముఖ రచయిత, కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య కార్యవర్గ సభ్యులు సింగూరు నరేంద్రబాబు గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్నారు. శనివారం హోసూరులో ఆసియన్ వేదిక్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక, సాహితీ రంగాల్లో సేవలందిస్తున్న సింగూరు నరేంద్రబాబుకు, తమిళనాడు ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కేఏ.మనోకరన్ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి సన్మానించారు. శ్రీకాకుళంకు చెందిన నరేంద్రబాబు వృతిరీత్యా సివిల్ ఇంజనీర్. ప్రభుత్వరంగ సంస్థలో సీనియర్ మేనేజర్‌గా సేవలందిస్తూ బెంగళూరులో నివాసం ఉంటున్నారు. వీ.బాబువిజయన్, డాక్టర్ ఎస్.జ్ఞానశేఖర్, కేఏఎస్ అధికారిణి ఎంపీ.రూపా, డాక్టర్ గుణవంత మంజు, ఎస్.పరశివమూర్తి, డాక్టర్ హరీశ్, డాక్టర్ సురేశ్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

లాభం పేరుతో రూ.8.50 లక్షలు టోపీ

హోసూరు: డబ్బును రెండింతలు చేస్తామని రైతులను నమ్మించి రూ. 8.50 లక్షలు మోసగించిన ఇద్దరిని రాయకోట పోలీసులు అరెస్ట్ చేశారు. కోయంబత్తూరు జిల్లా సారిపాళ్యం ప్రాంతానికి చెందిన రైతు లోకనాథన్ (56). ధర్మపురి జిల్లా పాలకోడు సమీపంలోని మల్లుపట్టి గ్రామానికి చెందిన మునిరాజ్ మిత్రులు. తన వద్ద డబ్బు అందజేస్తే కొద్ది రోజుల్లోనే రెండింతలు అందజేస్తానని మునిరాజ్ చెప్పాడు. సరేనన్న లోకనాథన్ గత నెల 22వ తేదీ రాయకోట టమోటో మార్కెట్ వద్దకు రూ. 8.50 లక్షల డబ్బుతో చేరుకొన్నాడు. ఇది తెలిసి మునిరాజ్, అతని అనుచరులు శక్తివేల్(26), జక్కసముద్రం ప్రాంతానికి చెందిన తమిళరసన్(32), ఉద్దనపల్లి సమీపంలోని అగరం ప్రాంతానికి చెందిన రెడ్డితో కలిసి డబ్బును తీసుకున్నారు. కానీ నెల రోజులైనా మునిరాజ్ ఏమీ చెప్పలేదు. లోకనాథన్ కాల్ చేయగా స్విచ్ ఆఫ్ అని రావడంతో బాధితుడు రాయకోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని శక్తివేల్, తమిళరసన్‌లను అరెస్ట్ చేసి పరారీలో ఉన్న మునిరాజ్, రెడ్డి కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

టిప్పర్ లారీ బీభత్సం

- కారు, స్కూటర్‌ను ఢీ
- ముగ్గురికి తీవ్రగాయాలు



ధ్వంసమైన స్కూటర్



డివైడర్‌ను ఢీకొన్న టిప్పర్ లారీ

హోసూరు: బెంగళూరు– హోసూరు జాతీయ రహదారి దర్గా సమీపంలో శనివారం ఉదయం ఓ టిప్పర్ లారీ కారు, ద్విచక్రవాహనాన్ని ఢీకొని డివైడర్‌ను దూసుకెళ్లింది. ఈ ఘటనలో టిప్పర్ లారీ డ్రైవర్‌తో పాటు ముగ్గురికి గాయాలు తగిలాయి. వివరాలు.. దర్గా సమీపంలోని మారియమ్మ ఆలయం వద్ద బెంగళూరువైపు నుంచి హోసూరుకు వస్తున్న టిప్పర్ లారీ అదుపుతప్పి సర్వీస్ రోడ్డుపై వెళుతున్న కారు, స్కూటర్‌ను ఢీకొట్టి డివైడర్‌పై దూసుకెళ్లి కొద్ది దూరంలో ఆగింది. టిప్పర్ లారీ డ్రైవర్, స్కూటర్ మీద వెళ్తున్న ఇద్దరికి గాయాలు తగిలాయి. పోలీసులు చేరుకుని ఆస్పత్రికి తరలించారు. ముగ్గురికీ తీవ్ర గాయాలు అయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ప్రమాదంలో హైవేపై గంటపాటు ట్రాఫిక్ సమస్య ఎదురైంది. క్రేన్‌తో టిప్పర్ లారీని దూరంగా తరలించారు. ఇక్కడ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

రథోత్సవానికి భారీ విరాళం



మల్లిగై ఫాం యాజమాని సురేష్‌బాబు



రథోత్సవానికి సిద్ధమైన రథం

హోసూరు: శ్రీ మదనగిరి మునేశ్వర స్వామి ఆలయ రథోత్సవానికెళ్లే భక్తులకు సౌకర్యంగా విద్యుత్ దీపాలు, అన్నదాన కార్యక్రమం, లడ్డూలు అందజేసేందుకు ముందుకొచ్చిన మల్లిగై ఫాం యాజమానికి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది. డెంకణీకోట తాలూకా తంద్రి పంచాయతీ స్వామీపురం వద్ద సనత్‌కుమార్ నదీ తీరంలో వెలసిన మదనగిరి మునేశ్వరస్వామి ఆలయ రథోత్సవం ఆదివారం వైభవంగా జరగనుంది. ఈ నేపథ్యంలో బేళూరు గేట్ వద్ద ఉన్న మల్లిగైఫాం (హాలిడే వ్యాలీ) యజమాని సురేష్‌బాబు దాదాపు 20 లక్షల ఖర్చుతో బేళూరు గేట్ నుంచి మదనగిరి మునేశ్వరస్వామి కొండవరకు విద్యుత్ దీపాల ఏర్పాటు, 2 వేల మందికిపైగా భక్తులకు అన్నదానం, 5000 లడ్డూలు, కళ్యాణ మంటపానికి వంటపాత్రలు, కొండపైకి మెట్ల ఏర్పాటుకు విరాళం ఇచ్చారు.

ఆస్పత్రిలో యువకుడి మృతి ?

- సకాలంలో వైద్యం అందలేదని ఆరోపణ

తుమకూరు: తాలూకా కళ్లంబెళ్ల గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం తీసుకొచ్చిన యువకుడికి సకాలంలో చికిత్స లభించకపోవడంతో మరణించాడు. ఆ సమయంలో వైద్యులు లేకపోవడంతో నర్సు చికిత్స అందిస్తున్న సమయంలో యువకుడు మరణించాడు. కళ్లిపాళ్య గ్రామానికి చెందిన శాంతరాజు (23)ను ఆస్పత్రికి తరలించినప్పుడు వైద్యులు లేరు. యువకుడిని పరీక్షించిన నర్సు యువకుడు మరణించినట్లు ధ్రువీకరించింది. విధులకు డాక్టర్ రామేగౌడ గైర్హాజరయ్యారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు. శాంతరాజుకు కడుపులో మంటగా ఉండడంతో మజ్జిగ తాగి పడుకున్నాడు. ఆ తర్వాత ఎంత లేపినా లేవలేదు. దీంతో వెంటనే ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. కాగా, రోగి ఆస్పత్రికి వచ్చేలోపే మరణించాడా లేక తీసుకొచ్చిన తర్వాత మరణించాడనే అనే విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, ఈ ఘటనపై సమగ్ర నివేదిక ఇవ్వాలని శిరా తాలూకా వైద్యాధికారిని జిల్లా వైద్యారోగ్య సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ మంజునాథ్ ఆదేశించారు.

క్లుప్తంగా...

నిర్విఘ్నంగా చతుర్వేద హవనాలు



భద్రాచలం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శ్రీ రామాయణ క్రతువు నిర్విఘ్నంగా కొనసాగుతోంది. ఆలయంలో శనివారం చతుర్వేద హవనాలు, రామాయణ హవనం నిర్వహించారు. అనంతరం సంక్షేప రామాయణ సామూహిక పారాయణం చేశారు. ఈనెల 30, 31వ తేదీల్లో నిర్వహించే శ్రీరామనవమి, పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. శ్రీరామనవమికి వచ్చే భక్తుల కోసం 2 లక్షల లడ్డూలు తయారు చేస్తున్నారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్, అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ రమాదేవి శ్రీరామనవమి వేడుక ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.

27న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల

తిరుమల: తిరుమల శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల ఏప్రిల్ నెల కోటాను ఈ నెల 27న ఉదయం 11 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. కాగా, తిరుమలలో శనివారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. దర్శన టికెట్లు లేని వారికి 10 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్‌కు సీఎస్‌ఐ ఎస్‌ఐజీ అవార్డు

సాక్షి, హైదరాబాద్: కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా స్పెషల్ ఇంట్రెస్ట్ గ్రూప్ (సీఎస్‌ఐ ఎస్‌ఐజీ) 20వ వార్షికోత్సవం సందర్భంగా ఇ–గవర్నెన్స్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ స్టేట్ కేటగిరీలో తెలంగాణకు ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ప్రాజెక్టు కేటగిరీలో తెలంగాణ ప్రభుత్వ ప్రాజెక్టు 'టి చిట్స్'కు కూడా ప్రశంసలు అందాయి. ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీలో జరిగిన సీఎస్‌ఐ ఎస్‌ఐజీ ఇ–గవర్నెన్స్–2022 అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్ డైరెక్టర్ రమాదేవి లంకా, ప్రాజెక్ట్ హెడ్ రుషిత అవార్డు అందుకున్నారు. చిట్ మాంక్స్ సీఈఓ పవన్ ఆదిపురం కూడా టి చిట్స్‌కు అవార్డును అందుకున్నారు. ఐటీ శాఖకు అనుబంధంగా ఏర్పాటైన ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్.. ఆధునిక టెక్నాలజీలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించేందుకు అనువైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడంలో విజయవంతమైందని రమాదేవి వ్యాఖ్యానించారు. ఇ–గవర్నెన్స్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీ ఉపయోగం ద్వారా మెరుగైన పాలన కోసం తెలంగాణలో జరిగిన కృషికి ఈ అవార్డు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ఎమర్జింగ్ టెక్నాలజీ వింగ్‌కు అవార్డులు దక్కడం పట్ల మంత్రి కేటీ ఆర్, ఐటీ శాఖ ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్ అభినందనలు తెలిపారు.

టామ్‌కామ్ ద్వారా విదేశాల్లో సెమీ స్కిల్డ్ ఉద్యోగాల భర్తీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టామ్‌కామ్) ద్వారా విదేశాల్లో సెమీస్కిల్డ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు టామ్‌కామ్ సీఈఓ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియాలోని భారతీయ రెస్టారెంట్లలో టెక్నీషియన్స్, ఫిట్టర్, మెషినిస్ట్, చెఫ్ ఉద్యోగాలతో పాటు యూఏఈలో పెయింటర్, క్లీనర్, ఫ్లోర్‌మెన్, వెల్డర్, ఫ్యాబ్రికేటర్, సెక్యూరిటీ సిస్టమ్స్ టెక్నీషియన్, అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ మేనేజర్ ఉద్యోగాల భర్తీ కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు టామ్‌కామ్ వెబ్‌సైట్‌లో లేదా మొబైల్ యాప్‌లో వివరాలను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 99519 09863, 83286 02231 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నౌహీరాషేక్ కేసులో మరోసారి అటాచ్‌మెంట్

రూ.33.06 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసిన ఈడీ

సాక్షి, న్యూఢిల్లీ: హీరాగ్రూప్ సంస్థల ఆస్తుల జప్తు కొనసాగుతోంది. నౌహీరాషేక్, హీరా గ్రూప్ కంపెనీలకు చెందిన రూ.33.06 కోట్ల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శనివారం ఓ ప్రకటనలో వెల్లడించారు. తాజాగా జప్తు చేసిన ఆస్తుల్లో 24 చరాస్తులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు గతంలో రూ.367 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకోగా..తాజాగా చర్యలతో కలిపి ఇప్పటివరకు రూ.400.06 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఎలక్ట్రానిక్ వేస్ట్ బంగారమే!

త్వరలో హైదరాబాద్ శివార్లలో రీసైక్లింగ్ ప్లాంట్



మన చేతిలోని సెల్‌ఫోన్.. చూసే టీవీ.. కంప్యూటర్.. కీబోర్డు.. ఇలా ఎన్నో ఎలక్ట్రానిక్ వస్తువులు. పాడైపోతేనో, పాతబడిపోతేనో పడేస్తూ ఉంటాం. ఇలాంటి ఎలక్ట్రానిక్ చెత్త (ఈ–వేస్ట్) నుంచి బంగారం, వెండి, లిథియం వంటి ఎన్నో విలువైన లోహాలను వెలికి తీయవచ్చు తెలుసా? ఎలక్ట్రానిక్ పరికరాల్లోని మదర్‌బోర్డులు, ఇంటిగ్రేటెడ్ చిప్‌లు, పలు ఇతర భాగాల్లో స్వల్ప స్థాయిలో విలువైన లోహాలను వినియోగిస్తారు. బోర్డులు, చిప్‌లు మన్నికగా పని చేయడంతోపాటు వాటిలో వేగంగా/సమర్థవంతంగా విద్యుత్ ప్రసారానికి ఇవి తోడ్పడతాయి. మరి ఎలక్ట్రానిక్ పరికరాలను పడేసినప్పుడు.. వాటి నుంచి సదరు లోహాలను వెలికితీసే 'ఈ–వేస్ట్ రీసైక్లింగ్'ప్లాంట్ త్వరలో హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతోంది.

- అమెరికా సంస్థ రెల్డాన్ రిఫైనింగ్‌తో కలసి ఏర్పాటు చేస్తున్న 'రీసస్టెయినబిలిటీ' కంపెనీ
- రూ. 65 కోట్ల అంచనా వ్యయంతో పనులు
- మే నెలలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు
- 'ఈ–వేస్ట్'సమస్యకు పరిష్కారం.. విలువైన లోహాల రీసైక్లింగ్
- దీనితో పర్యావరణానికీ మేలు అంటున్న నిపుణులు

సాక్షి, హైదరాబాద్: ఎలక్ట్రానిక్ వ్యర్థాలను (ఈ–వేస్ట్) రీసైకిల్ చేసి విలువైన లోహాలను వెలికితీసే ప్లాంట్ హైదరాబాద్ శివార్లలోని దుండిగల్‌లో ఏర్పాటుకానుంది. వివిధ రకాల వ్యర్థాలను శాస్త్రీయంగా రీసైక్లింగ్, రీయూజ్ చేయడంలో గుర్తింపు పొందిన రాంకీ కంపెనీకి చెందిన 'రీసస్టెయినబిలిటీ లిమిటెడ్'సంస్థ.. అమెరికాకు చెందిన రెల్డాన్ రిఫైనింగ్ సంస్థతో కలిసి ఈ–వేస్ట్ రిఫైనరీ ప్లాంట్ పనులు చేపట్టింది. పాడైపోయిన కంప్యూటర్లు, మొబైల్‌ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను హైదరాబాద్‌తోపాటు బెంగళూర్, ఢిల్లీ, చెన్నై, ముంబై, హల్దియా, వైజాగ్ తదితర కేంద్రాల్లో ధ్వంసం చేసి వాటిల్లోని విలువైన మెటల్స్ ఉండే భాగాలను వేరు చేస్తారు. వాటిని హైదరాబాద్ ప్లాంట్‌లో రీసైక్లింగ్ చేస్తారు.

మే నాటికి అందుబాటులోకి..

ఈ ప్లాంట్‌లో అధునాతన 'పైరో మెటలర్జికల్ టెక్నాలజీ'ద్వారా ఈ–వేస్ట్‌తోపాటు పారిశ్రామిక వ్యర్థాలు కలిపి ఏటా దాదాపు 20 వేల మెట్రిక్ టన్నుల వరకు రీసైకిల్ చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ రీసైక్లింగ్ ద్వారా విలువైన బంగారం, వెండి, కోబాల్ట్, లిథియం, నికెల్, పల్లాడియం, ప్లాటినం వంటివి వేరుచేస్తారు. ఈ లోహాలను తిరిగి ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, ఎలక్ట్రికల్ రంగాలతోపాటు స్టీల్, ఫర్నిచర్, భారీ మెషినరీ పరిశ్రమల్లో వినియోగిస్తారు. దాదాపు రూ.65 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్లాంట్‌ను వచ్చే మే నెలలో ప్రారంభించే లక్ష్యంతో పనులు చేస్తున్నారు. భవిష్యత్తులో ఫార్మాస్యూటికల్, పెట్రో కెమికల్, జ్యువెలరీ వ్యర్థాలను సైతం రీసైక్లింగ్ చేసే యోచనలో ఉన్నట్టు 'రీసస్టెయినబిలిటీ'ప్రతినిధులు చెప్తున్నారు.

ఉత్పత్తి మేరకు రీసైక్లింగ్ లేదు

ప్రపంచంలో ఈ–వేస్ట్ ఎక్కువగా ఉత్పత్తవుతున్న దేశాల్లో భారత్ మూడో స్థానంలో ఉన్నప్పటికీ.. ఈ–వేస్ట్‌లో నాలుగో వంతు కంటే తక్కువే రీసైకిల్ చేయగల పరిస్థితులు ఉన్నాయి. దేశంలో 2019లో వెలువడిన ఈ–వేస్ట్ 3.2 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా.. 2030 నాటికి ఇది మరో 21 శాతం పెరుగుతుందని అంచనా.

90శాతం రీసైక్లింగ్ అశాస్త్రీయంగానే..

దేశంలోని ఈ–వేస్ట్‌లో దాదాపు 90 శాతం రీసైక్లింగ్ అనధికారికంగా, అశాస్త్రీయంగా జరుగుతోంది. నీతి ఆయోగ్ గణాంకాల మేరకు దేశవ్యాప్తంగా మూడు వేలకుపైగా కేంద్రాల్లో ఈ పనులు జరుగుతున్నాయి. వాటిలో పనిచేసే కార్మికులు మాన్యువల్‌గానే వ్యర్థాల్ని వేరు చేస్తుండటంతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపుతోందని.. వాటి పరిసరాల్లోని ప్రజలు తీవ్ర వ్యాధులబారిన పడే ప్రమాదం పొంచి ఉందని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సాంకేతికతతో పరిష్కారం

అధిక మొత్తాల్లో ఈ–వేస్ట్‌ను రీసైక్లింగ్ చేయగల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చైనా, ఫ్రాన్స్, అమెరికా వంటి దేశాల్లో మాత్రమే ఉంది. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలోని దుండిగల్‌లో 13.6 ఎకరాల స్థలంలో ఏర్పాటవుతున్న ఈ–వేస్ట్ రిఫైనరీ ప్లాంట్ కూడా ఆధునికమైనదే. దీనితో ఈ–వేస్ట్ సెక్టార్ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించనుందని.. సర్క్యులర్ ఎకానమీ బలోపేతమయ్యేందుకు ఇది ఉపయోగపడుతుందని పర్యావరణవేత్తలు చెప్తున్నారు. ఈ–వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్–2022 సవ్యంగా అమలు కావాలన్నా ఇలాంటి ప్లాంట్లు అవసరమని అంటున్నారు.



ఈ-వేస్ట్ రీసైక్లింగ్ ప్లాంట్

వీలైనంత వరకు ఉపయోగించుకోవాలి



ఇబ్బందులు తలెత్తినప్పుడు ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పారేద్దాం అనే ఆలోచనా ధోరణి మారాలి. వాటి జీవితకాలం వరకు వినియోగించుకోవాలి. ఈ అంశాల్ని దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రానిక్ పరికరాల డిజైన్, ఉత్పత్తి జరగాలి. రిపేర్లు చేయించడం, రీయూజ్ చేయడం అలవాటు చేసుకోవాలి. వీటితోపాటు రీసైక్లింగ్ కార్యక్రమాలు అవసరం. అధునాతన పద్ధతుల ద్వారా ఈ–వేస్ట్ సమస్య పరిష్కారానికి 'రీ సస్టెయినబిలిటీ' కట్టుబడి ఉంది. త్వరలో అందుబాటులోకి రానున్న ప్లాంట్‌లో ఎలక్ట్రానిక్, ఇండస్ట్రియల్ వ్యర్థాలను ప్రాసెస్ చేసి మెటల్స్ వేరు చేస్తాం. వాటిని తిరిగి వినియోగించడం ద్వారా ఆర్థిక ప్రయోజనంతోపాటు పర్యావరణాన్ని దెబ్బతీసే మైనింగ్ పద్ధతులు కూడా తగ్గుతాయి. – గౌతమ్‌రెడ్డి, రీసస్టెయినబిలిటీ ఎండీ

'స్థానిక' ఖాళీలపై ఎన్నికల కమిషన్ కదలిక

హైకోర్టు నోటీస్ నేపథ్యంలో సర్కార్ అనుమతి కోరనున్న ఎస్‌ఈసీ

రాష్ట్రవ్యాప్తంగా ఆరువేలకుపైగా పోస్టులు రెండేళ్లుగా ఖాళీ



సాక్షి, హైదరాబాద్: వివిధ స్థానిక సంస్థల్లో ఖాళీలు ఏర్పడిన పలు ప్రజాప్రతినిధుల స్థానాల ఎన్నికల నిర్వహణకు అనుమతినివ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరనున్నట్టు స్టేట్ ఎలక్షన్ కమిషన్(ఎస్‌ఈసీ) వర్గాలు వెల్లడించాయి. పలు సర్పంచ్, ఎంపీటీసీ, వార్డుసభ్యులు, ఇతర పోస్టులకు ఎన్నికలెందుకు నిర్వహించడం లేదంటూ తాజాగా ఎస్‌ఈసీకి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలు ఎన్ని రోజుల్లోగా నిర్వహిస్తారో వెల్లడించాలని, అందుకు నెల రోజుల సమయం కూడా కోర్టు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వానికి ఎస్‌ఈసీ విజ్ఞప్తి చేయనున్నట్టు తెలుస్తోంది. దీంతోపాటు కోర్టు నోటీస్ జారీకి సంబంధించిన ఆర్డర్ కాపీ ఎస్‌ఈసీకి, పీఆర్ శాఖకు చేరేందుకు మరికొన్ని రోజుల సమయం పట్టొచ్చని అంచనా వేస్తున్నారు. ఆ లోగా ఖాళీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు గ్రీన్‌సిగ్నల్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్టు ఎస్‌ఈసీ వర్గాలు తెలిపాయి. పీఆర్ శాఖ కమిషనర్‌కు కూడా కోర్టు నోటీస్ ఇచ్చిన నేపథ్యంలో ఆయా అంశాల ప్రాతిపదికన సమాధానం పంపేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. నూతన పీఆర్ చట్టం ప్రకారం... స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తేదీలకు సంబంధించి ప్రభుత్వ సమ్మతి, ఆమోదంపొందాకే ఎస్‌ఈసీ వాటిని ఖరారు చేయాల్సి ఉంటుందనే నిబంధన విధించారు. వివిధ గ్రామీణ స్థానికసంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం 2024 జనవరిలో ముగియనుంది. ఖాళీలు ఏర్పడిన స్థానాలకు ఇంకా 9 నెలల పదవీ కాలం మాత్రమే మిగిలి ఉంది. అయితే ఏదైనా కారణంతో స్థానిక సంస్థల పోస్టులు ఖాళీ అయితే ఆరునెలల్లో భర్తీ చేయాల్సి ఉండగా, వీటి ఎన్నిక మాత్రం వాయిదా పడుతూ వస్తోంది.

మినీ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత

వివిధ గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లోని ప్రజాప్రతినిధుల పోస్టులు ఆరువేలకుపైగా ఖాళీలు ఏర్పడి రెండేళ్లు కావొస్తున్నా వాటికి ఎన్నికలు నిర్వహించకపోవడం చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో వేడెక్కిన రాజకీయ వాతావరణంలో ఈ 'మినీ పంచాయతీ'ఎన్నికలు జరుగుతాయో, లేదోననే చర్చ ఆసక్తికరంగా మారింది. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచాక ఎన్నికల వ్యయం వెల్లడించకపోవడం, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించడం, అక్రమాలు, పీఆర్ చట్ట ఉల్లంఘనకు పాల్పడటం వంటి కారణాలతో కొన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, వార్డు సభ్యులు, మున్సిపల్ వార్డు సభ్యుల పోస్టులు ఖాళీ అయ్యాయి. వీటికి ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాల్ చేస్తూ న్యాయవాది భాస్కర్ వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఎస్‌ఈసీకి, పీఆర్ కమిషనర్‌లకు తాజాగా హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

వివిధ గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లో వివిధ స్థాయిల్లోని స్థానిక ప్రజాప్రతినిధుల ఖాళీలు ఇలా..

సర్పంచ్‌లు	వార్డుసభ్యులు	ఎంపీటీసీలు	జెడ్పీటీసీలు	మున్సిపాలిటీలు
235	5,630	110	03	17 వార్డు మెంబర్ పోస్టులు



కేటీఆర్ నిధులతో కోనాపూర్‌లో సిద్ధమైన పాఠశాల భవనం

నాయనమ్మ ఊరిలో బడి రెడీ!

మంత్రి కేటీఆర్ సొంత నిధులతో నిర్మాణం

సాక్షి, కామారెడ్డి: మనవడు ముందుకు వచ్చి నాయనమ్మ ఊరిలో బడి నిర్మాణం చేపట్టారు. ఇప్పుడు ఆ పనులన్నీ పూర్తికావచ్చాయి. మంత్రి కేటీఆర్ తన నాయనమ్మ వెంకటమ్మ పేరిట సొంతంగా రూ.2.50 కోట్లతో కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం కోనాపూర్‌లో చేపట్టిన స్కూల్ భవన నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయి. కేటీఆర్ నాయనమ్మ వెంకటమ్మ, తాత రాఘవరావు చాలాకాలంపాటు కోనాపూర్‌లో నివసించి, ఎగువ మానేరు ప్రాజెక్టు నిర్మాణం ముంపు బాధితులుగా సిద్దిపేట జిల్లా చింతమడకకు వలస వెళ్లారు. ప్రాజెక్టుల నిర్మాణం, ముంపు సమస్యల గురించి చర్చ వచ్చినప్పుడల్లా కేటీఆర్ తన నాయనమ్మ ఊరిని ప్రస్తావిస్తూ వచ్చారు. నాయనమ్మ ఊరికి ఏదైనా చేయాలన్న పట్టుదలతో కేటీఆర్ సొంత డబ్బులతో స్కూల్ భవనం నిర్మించాలని భావించారు. దీంతో రెండు అంతస్తుల భవన నిర్మాణం చేపట్టారు. గ్రౌండ్‌ఫ్లోర్, పైఅంతస్తులో తొమ్మిది గదుల చొప్పున నిర్మించారు. ఈ నెలాఖరులోగానీ లేదా ఏప్రిల్ తొలివారంలోగానీ దీనిని ప్రారంభించనున్నారు. కోనాపూర్ పర్యటన సందర్భంగా మంత్రి కేటీఆర్ ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.5 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ నిధులతో గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీలు, ఆలయాలు, కుల సంఘాల భవనాలు, మహిళా సంఘ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రం ఇలా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నారు. గ్రామానికి వెళ్లే రోడ్డుపై వంతెన నిర్మాణానికి రూ. 2.40 కోట్లు మంజూరు చేయగా, ఆ పనులు పూర్తి కావచ్చాయి. రూ.75 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించారు. రూ.24 లక్షలతో పంచాయతీ భవనం నిర్మించారు.

సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్



మెట్‌పల్లి(కోరుట్ల): కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా సేవలందిస్తున్నామని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన సబ్‌కోర్టును శనివారం చీఫ్ జస్టిస్ ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. కక్షిదారులు సత్వర న్యాయం కోరుకుంటున్నారని, అందుకనుగుణంగా సేవలు విస్తరిస్తున్నామని తెలిపారు. కోర్టు వ్యవహారాల్లో న్యాయవాదుల పాత్ర కీలకమని, వారు విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలని సూచించారు. న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ కక్షిదారులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. మెట్‌పల్లిలో దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్న సబ్‌కోర్టును, కోరుట్లలో మున్సిఫ్ కోర్టు సొంత భవనం, సిబ్బంది క్వార్టర్స్ పనులను తన చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, న్యాయవాదులు చీఫ్ జస్టిస్‌తోపాటు ఇతర న్యాయమూర్తులకు పుష్పగుచ్ఛాలు అందించి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ నవీన్‌రావు, జస్టిస్ జువ్వాడి శ్రీదేవి, జస్టిస్ అనుపమ చక్రవర్తి, జస్టిస్ సంతోష్‌రెడ్డి, జస్టిస్ పుల్లా కార్తీక్, జస్టిస్ నీలిమ, కలెక్టర్ యాస్మిన్‌బాషా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు పాల్గొన్నారు.

3 నుంచి టెన్త్ పరీక్షలు

11 పేపర్లకు బదులు 6 పేపర్లతో పరీక్షల నిర్వహణ

- 2,652 పరీక్ష కేంద్రాలు, 4,94,620 మంది విద్యార్థులు
- ఇందులో రెగ్యులర్ విద్యార్థులు 4,85,826 మంది
- ఇప్పటికే అన్ని పాఠశాలలకు హాల్ టికెట్లు



సాక్షి, హైదరాబాద్: పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 3వ తేదీన ప్రారంభమయ్యే పరీక్షలు 13వ తేదీ వరకు జరుగుతాయి. గత సంవత్సరం వరకు పదోతరగతిలో 11 పేపర్లతో పరీక్షలు జరగగా, వాటిని ఈసారి 6 ప్రశ్నపత్రాలకు కుదించారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. కాంపోజిట్ కోర్సు, సైన్స్ పేపర్ల వ్యవధి ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.50 వరకు ఉంటుంది. 2,652 కేంద్రాల్లో జరగనున్న పరీక్షలకు 4,94,620 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో 4,85,826 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారు. కాగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాల్‌టికెట్లను ఈ నెల 24 నుంచి రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు పంపించినట్లు విద్యాశాఖ తెలిపింది. హాల్‌టికెట్లను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వెబ్‌సైట్ www.bse.telangana.gov.in నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు

పదో తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను విడుదల చేసింది. జిల్లా విద్యాశాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతుల పరిశీలన ప్రక్రియ పూర్తి చేశారు. పరీక్షా సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్‌ల నియామకంతో పాటు స్టోరేజీ పాయింట్లకు రహస్య సామగ్రి పంపిణీ ప్రక్రియ పూర్తయింది. పరీక్షలు జరిగే అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. పరీక్ష విధులకు నియమించిన సిబ్బంది అందరికీ గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ పూర్తయినట్లు ప్రభుత్వం తెలిపింది. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థుల కోసం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్‌లను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచనున్నారు. పరీక్షలు జరిగే అన్ని రోజులలో ఒక ఏఎన్‌ఎంను పరీక్ష కేంద్రానికి డిప్యూట్ చేయడం జరుగుతుంది. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా టీఎస్‌ఆర్టీసీ ఎక్కువ సంఖ్యలో బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. ప్రిపరేషన్ రోజులలో, పరీక్షా కాలంలో విద్యుత్ శాఖ నిరంతర విద్యుత్ సరఫరాను అందించనుందని ప్రభుత్వం తెలిపింది. పదో తరగతి పరీక్షలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లు, డీఈవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ప్రమాదాల నివారణ ఎలా?

- ఆర్టీసీ డ్రైవర్లకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ
- తొలిసారి బయటి నిపుణులతో తర్ఫీదు
- చెన్నైకు చెందిన చోలమండలం రిస్క్ సర్వీసెస్‌తో ఒప్పందం
- ఈనెల 27 నుంచి ఏప్రిల్ 30 వరకు కార్యక్రమాలు



సాక్షి, హైదరాబాద్: ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం చెన్నైకు చెందిన చోలమండలం రిస్క్ సర్వీసెస్ లిమిటెడ్‌తో ఆర్టీసీ ఒప్పందం కుదుర్చుకుంది. రెప్పపాటులో జరిగే ప్రమాద వేళల్లో డ్రైవర్లు చురుగ్గా స్పందించ గలిగితే ప్రమాద తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఈ సంస్థ కొన్నేళ్లుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇంతకాలం సొంత నిపుణులతో డ్రైవర్లకు శిక్షణ ఇప్పించిన ఆర్టీసీ, ఇప్పుడు తొలిసారి బయటి నిపుణులతో తర్ఫీదునిప్పిస్తోంది. ఈనెల 27 నుంచి వచ్చే నెల 30 వరకు నిరంతరాయంగా ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

ఎందుకీ శిక్షణ అంటే...

సాలీనా సగటున 600 ఆర్టీసీ బస్సులు రోడ్డు ప్రమాదాల్లో భాగమవుతున్నాయి. ఇందులో ప్రాణాంతక ప్రమాదాలు దాదాపు 200వరకు ఉంటున్నాయి. సగటున ఏడాదికి 300 మంది చనిపోతున్నారు. ఇది ఎన్నో కుటుంబాల్లో తీరని దుఃఖాన్ని కలిగిస్తోంది. మరోవైపు ప్రమాద మృతులు, బాధితుల కుటుంబాలకు ఏడాదికి సగటున రూ.50 కోట్ల వరకు ఆర్టీసీ పరిహారంగా చెల్లించుకోవాల్సి వస్తోంది. ఇటీవల ప్రమాదాల సంఖ్య మరింత పెరిగింది. పైగా బస్సులు ప్రమాదాలకు గురవుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గతంలో ఆర్టీసీలో 15 శాతం వరకు మాత్రమే అద్దె బస్సులుండేవి. ఇప్పుడు సొంత బస్సులు కొనటం భారీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావటంతో, ఆ భారం నుంచి తప్పించుకునేందుకు క్రమంగా నిబంధనలు సవరించి అద్దె బస్సుల సంఖ్య పెంచుకుంటోంది. ప్రస్తుతం మూడో వంతుకు అవి చేరుకున్నాయి.

అద్దె బస్సులకు డ్రైవర్ల కొరత...
ఆర్టీసీ డ్రైవర్లకు పనిభారం

అద్దె బస్సులు దాదాపు 3 వేలకు మించిపోయాయి. ఈ అద్దె బస్సులకు వాటి నిర్వాహకులే డ్రైవర్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సరైన డ్రైవర్లు దొరకని సందర్భంలో లారీలు, ట్రాక్టర్ల డ్రైవర్లను పిలిపించి బస్సులు అప్పగిస్తున్నారు. సరైన డ్రైవింగ్ నైపుణ్యం లేని కారణంగా వారు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇక మెరుగైన శిక్షణ ఉన్నప్పటికీ, ఆర్టీసీ బస్సు డ్రైవర్లపై ప్రస్తుతం విపరీతమైన పని భారం ఉంటోంది. ఆదాయం కోసం బస్సులను ఎక్కువగా తిప్పాల్సి రావటం, దీంతోపాటు డ్రైవర్ల కొరత వల్ల డబుల్ డ్యూటీలు చేయాల్సి రావటం, బస్సులు పాతబడిపోవటం.. ఇలా రకరకాల కారణాలతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. దీంతో సొంత డ్రైవర్లు, అద్దె బస్సు డ్రైవర్లు.. అందరికీ మంచి శిక్షణ ఇవ్వాలని ఆర్టీసీ నిర్ణయించింది.

రీజియన్ల వారీగా శిక్షణ

చోలమండలం రిస్క్ సర్వీసెస్ లిమిటెడ్ మూడు బ్యాచ్‌ల శిక్షకులను పంపుతోంది. రీజియన్ల వారీగా డ్రైవర్లకు శిక్షణ ఇస్తారు. తొలుత సికింద్రాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి రీజియన్లతో ఈ శిక్షణ ప్రారంభిస్తారు. రీజియన్ కేంద్రాల్లోనే ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నాయి. 50 మంది డ్రైవర్లను ఒక బ్యాచ్‌గా చేసి శిక్షణ ఇస్తారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పద్ధతిలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ఆయా ప్రాంతాల్లో గతంలో చోటుచేసుకున్న భారీ ప్రమాదాలను ఉదాహరణగా తీసుకుని, వాటి ఫొటోలు, వీడియోలు, ప్రమాదానికి కారణమైన ప్రాంతం, బస్సు, ఎదురు వాహనం .. ఇలా దృశ్యాలు చూపుతూ.. ప్రమాదాలకు కారణం, అలాంటి సమయంలో డ్రైవర్లు ఎలా అప్రమత్తంగా ఉండాలి, ప్రమాదం జరగబోతోందని గ్రహించిన క్షణంలో డ్రైవర్లు ఏం చేయాలి.. తదితరాలను శిక్షణలో వెల్లడిస్తారు. ఇది మంచి ఫలితాలను ఇస్తుందని ఆర్టీసీ భావిస్తోంది.

నేడు జీఎస్‌ఎల్‌వీ మార్క్3-ఎం3 ప్రయోగం

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): తిరుపతి జిల్లా సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్(షార్)లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఆదివారం జీఎస్‌ఎల్‌వీ మార్క్3–ఎం3(ఎల్‌వీఎం3–ఎం3) రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇందుకోసం ఇస్రో అధికారులు శనివారం ఉదయం 8.30 గంటలకు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించారు. 24.30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రయోగాన్ని నిర్వహించేందుకు సిద్ధం చేశారు. శనివారం ఉదయం నుంచే రెండో దశలో 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రియను చేపట్టారు. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకుని ప్రయోగంపై సమీక్షించారు. ఆయన ఆధ్వర్యంలోనే శనివారం కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ ప్రయోగం ద్వారా యూకేకు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేట్ లిమిటెడ్ కంపెనీ, భారత్‌కు చెందిన భారతి ఎంటర్‌ప్రైజెస్ సంయుక్తంగా వన్‌వెబ్ ఇండియా–2 పేరుతో రూపొందించిన 5,805 కిలోల బరువు కలిగిన 36 ఉపగ్రహాలను భూమికి 450 కిలోమీటర్ల ఎత్తులోని లియో ఆర్బిట్‌లో 87.4 డిగ్రీల వంపులో వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశపెడతారు.

నండూరి ఎంకిపాటల సొగసుదనం..
ఆ పదాల మాధుర్యం ఈ తెలుగు నేలకు సుపరిచయమే.
ముత్తాత రాసిన పాటలను తన నోట ఆలపించడానికి
అమెరికా నుంచి హైదరాబాద్‌కు వచ్చింది మునిమనమరాలు శ్రుతి.
మెడిసిన్ చదువుకుంటూనే శాస్త్రీయ సంగీత సాధన చేస్తోంది.
సంగీతకార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన శ్రుతి నండూరిని పలకరిస్తే
ఎన్నో విషయాలు ఇలా మన ముందుంచింది.

నండూరి ఇంటి అమ్మాయి నోట ఎంకి పాట


శ్రుతి నండూరి

‘‘అమ్మ లక్ష్మి, నాన్న సుధాకర్ నండూరి ఇద్దరూ ముప్పై ఏళ్లుగా న్యూజెర్సీలోనే ఉంటున్నారు. నేను అక్కడే పుట్టి పెరిగాను. కర్ణాటక సంగీతం ఐదేళ్ల వయసు నుంచే నేర్చుకుంటున్నాను. లలిత సంగీతం కూడా గురువుల దగ్గరే శిక్షణ తీసుకున్నాను. సంగీతానికి సంబంధించిన వీడియోలు చేస్తుంటాను. న్యూజెర్సీలో చాలా చోట్ల ప్రదర్శనలు కూడా ఇచ్చాను.

అమెరికాలో తెలుగు మహాసభలు జరిగినప్పుడు వెళుతుంటాను. ఆ విధంగా ఇండియా నుంచి వచ్చే సింగర్స్, మ్యూజిక్ డైరెక్టర్లు పరిచయం అయ్యారు. వాళ్లతో కలిసి స్టేజ్ షోలలో పాల్గొన్నాను. అక్కడ నా ఇంటి పేరులో నండూరి ఉండటంతో ‘నండూరి వారి అమ్మాయంట’ అని చెప్పుకునే వారు. నాతో నేరుగా ‘మీ ముత్తాత గారి గురించి తెలుసా!’ అని అడిగేవారు. దీంతో ‘నండూరి గురించి ఇంత గొప్పగా చెప్పుకుంటున్నారు ఏంటి’ అని అమ్మ నాన్నలను అడిగాను. అప్పుడు తెలిసింది ముత్తాతగారి గురించి, ఆ పేరులోని ప్రత్యేకత గురించి. అప్పటి నుంచి ఇంకా తెలుసుకునే ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. మా పెదనాన్న, మామయ్య, బంధువులను అడుగుతుంటాను. నాన్నను కూడా ఇంకా సమాచారం తెలుసుకొని చెప్పమని వేధిస్తుంటాను.


నండూరి వెంకట సుబ్బారావు రచయితగా తెలుగువారికి సుపరిచితులు. నండూరి రచించిన గేయ సంపుటి ‘ఎంకిపాటలు.’ తెలుగు సాహిత్యంలో ప్రణయ భావుకతకూ, పదాల పొందికకూ కొత్త అందాలు అద్దిన ఈ రచనను సాహిత్యకారులు గొప్పగా ప్రస్తావిస్తుంటారు.

ఒక్కో పదాన్ని పలుకుతూ..

అమ్మ వైపు కళాకారులు ఉన్నారు కాని నాన్నవైపు మా ముత్తాత నండూరి సుబ్బారావుగారి తర్వాత ఆర్ట్స్‌లో ఎవరూ లేరు. ఆయన రైటింగ్ గురించి గొప్పగా చెబుతుంటారు. కానీ, తాతగారి గురించి తెలిసిన విషయాలు అంతగా చెప్పేవారు లేరు. నాన్న ద్వారా కొద్దిగా విని ఉన్నాను. సంగీతం నేర్చుకుంటూ, చదువుకుంటూ నా ధ్యాసలో నేనుండిపోయాను. ఆయన పుస్తకాలు మా ఇంట్లో ఉన్నాయి. అయితే, నాకు తెలుగు రాయడం, చదవడం రాదు. ఆయన ప్రత్యేకత తెలిశాక నాన్నను కూర్చోబెట్టి ఆ బుక్స్‌లోని ఒక్కో పదాన్ని పలుకుతూ, అర్థం తెలుసుకుంటూ ఉండేదాన్ని. కొన్ని రోజుల పాటు ఇదే పనిలో ఉన్నాను. చాలా అద్భుతం అనిపించింది.

ఎంకిపాట నా నోట

ఎంకిపాటల లిరిక్స్ తీసుకొని, కొత్తగా కంపోజ్ చేసి, నేనే పాడాలని నిశ్చయించుకున్నాను. ఈ ప్రాజెక్ట్ కోసం కొందరు మ్యూజిక్ డైరెక్టర్లను కూడా కలిశాను. అదే సమయంలో మ్యూజిక్ డైరెక్టర్ ఆర్పీపట్నాయక్ గారు ఇదే ప్రాజెక్ట్ చేయబోతున్నారని తెలిసింది. ఒకేసారి మా ఇద్దరిలో ఇలాంటి ఆలోచన రావడం నాకే వింతగా అనిపించింది.

‘ఎంకిపాటల్లో నుంచి కొన్ని లైన్స్ పాడమని అడిగారు. నేను పాడడంతో ‘నీ వాయిస్ ఈ పాటలకు చాలా బాగా సూటవుతుంది’ అని ఆ ప్రాజెక్ట్‌లో సింగర్‌గా నాకే అవకాశం ఇచ్చారు. ఆ విధంగా ఎంకి పాటలు నా నోట పాడించారు.

‘‘నన్నిడిసి పెట్టెల్లినాడే నా రాజు
మొన్నెతిరిగొస్తనన్నాడే...’’ ఎంకిపాట ఆర్పీనోట అనే మ్యూజిక్ ఆల్బమ్‌లో పాడాను.

ఆ పదాలను వింటూ అర్థం చేసుకుంటూ వాటికి తగిన న్యాయం చేయాలనుకున్నాను.

చదువు.. సంగీతం

అమెరికాలో మెడిసిన్ చేస్తున్నాను. ఫిజికల్ మెడిసిన్‌లో రిహాబిలిటేషన్ అనేది నా స్పెషలైజేషన్. బ్రెయిన్ ఇంజ్యూరీ, స్పోర్ట్స్ మెడిసిన్.. వంటి వాటిలో మ్యూజిక్ థెరపీ కొంత ఫిట్ అవుతుంది. అందుకే ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తున్నాను. నా బ్రాండ్, డ్రీమ్, లైఫ్ గోల్ అదే. రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేయగలుగుతున్నారు.. అని కొందరు అడుగుతుంటారు. బెస్ట్ డాక్టర్ని, అలాగే బెస్ట్ సింగర్‌ని కూడా అవ్వాలనేది నా డ్రీమ్. అందుకు ఎంత రిస్క్ అయినా చేస్తానని చెబుతుంటాను.

మా ఫ్రెండ్స్‌కు షేర్ చేస్తుంటాను

మా ఫ్రెండ్స్ అంతా తెలుగురానివారే. వాళ్లకు మా ముత్తాతగారి గురించి ఎంతసేపు చెప్పినా చాలా ఆసక్తిగా వింటారు. ఇంకా విషయాలు అడుగుతారు. నేను ఎంకి పాటలు పాడి, ఆడియో క్లిప్పింగ్స్ మా ఫ్రెండ్స్‌కు పంపిస్తుంటాను. ఆప్పటి పాటలన్నీ విలేజ్ స్టైల్ అవడంతో ఒక్కసారిగా ఆ టైమ్ పీరియడ్ నుంచి ఈ పీరియడ్‌కు ఏదో కలిసిపోయిన ఫీల్ కలుగుతుంది. ఒక్కోసారి నైన్టీన్త్ సెంచరీ అమ్మాయినేమో అనిపిస్తుంటుంది(నవ్వుతూ). వెస్ట్రన్ మ్యూజిక్ షోస్ కూడా చేస్తుంటాను. నన్ను తెలుగువారు కూడా గుర్తించాలి. అందుకే, ఇంగ్లిషు, తెలుగు రెండూ కవర్ చేస్తూ ఉంటాను. తెలుగు సినిమాల పాటలన్నీ పాడుతుంటాను. నిద్రలేస్తూనే ఏదో పాటతో నా డే మొదలైపోతుంది. వెస్ట్రన్, కర్ణాటిక్ మ్యూజిక్ నేర్చుకుంటున్నప్పుడే హిందీ, తెలుగు పాటలు పాడటం, స్పష్టంగా పదాలు పలకడం సాధన చేయడం అలవాటు చేసుకుంటూ వచ్చాను.

గాయనిగా పేరు..

సింగర్‌గా బాగా గుర్తింపు తెచ్చుకోవాలని, మంచి మంచి పాటలు పాడాలనేది నా డ్రీమ్. అందుకోసం ఎంతదూరమైనా ప్రయాణిస్తాను. ఆ ప్రయత్నంలో ఎక్కడా ఆగకూడదు. అందుకే, ‘ఆహా వేదికగా జరిగే తెలుగు ఇండియన్ ఐడియల్ 2’ లో పాల్గొనడానికి ఇక్కడకు వచ్చాను. ఇక్కడ ఎంతోమంది నుంచి నా వర్క్‌ని ఇంకా బెటర్ చేసుకుంటున్నాను. నేర్చుకోవాల్సింది చాలా ఉందని అర్థమైంది. తెలుసుకుంటూ, నేర్చుకుంటూ ప్రయాణించడమే’’ అంటూ నవ్వుతూ వివరించింది శ్రుతి నండూరి.

– నిర్మలారెడ్డి

బ్యూటిప్



● చేతులను సబ్బు లేదా లిక్విడ్‌తో శుభ్రపరుచుకున్నాక గోళ్లు పొడిబారినట్లుగా అనిపిస్తే తప్పక లోషన్‌తో మసాజ్ చేసుకోవాలి. దీంతో గోళ్ల చుట్టూ చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ● గోళ్లను స్నానానంతరం కత్తిరించడం మేలు. నీళ్లలో నాని గోళ్ల గరుకుదనం తగ్గుతుంది. దీంతో ట్రిమ్ చేయడం సులువు అవుతుంది.

భగవాని దేవిని అందరూ ‘పరుగుల అవ్వ’ అంటారు.
వయసు 95కు చేరినా ఆమె ఉత్సాహంగా పరుగు తీస్తోంది.. మెడల్స్ సాధిస్తోంది.
35 ఏళ్లు దాటిన వారి కోసం నిర్వహించే ‘వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఇండోర్ ఛాంపియన్‌షిప్స్’ కోసం
ఇప్పుడు ఆమె పోలాండ్‌లో ఉంది. ‘గోల్డ్ మెడల్ తెస్తాను ఉండండి’ అంటోంది.

వయసు 95.. పరుగుకు రెడీ



వంద మీటర్ల దూరాన్ని మీరు ఎన్ని సెకన్లలో పరిగెడతారు? హుసేన్ బోల్ట్ 9.58 సెకన్లలో పరిగెత్తాడు. టీనేజ్ పిల్లలు చురుగ్గా ఉంటే పదిహేను సెకన్లలో పరిగెడతారు. ఇరవై ఏళ్లు దాటిన వారు ఇరవై సెకన్లు తీసుకోక తప్పదు. మరి 90 దాటిన వారు? ఫిన్లాండ్‌లో గత ఏడాది జరిగిన వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో భగవాని దేవి (94) వంద మీటర్లను కేవలం 24.74 సెకన్లలో పరిగెత్తింది. అది మన నేషనల్ రికార్డ్. ఆ రికార్డ్‌తో గోల్డ్ మెడల్ సాధించింది భగవాని దేవి.

ఇప్పుడు ఆమెకు తొంభై ఐదు ఏళ్లు. మార్చి 25 నుంచి 31 వరకు పోలాండ్‌లోని టోరాలో వరల్డ్ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు విమానంలో బయలుదేరింది. పోయిన సంవత్సరం ఫిన్లాండ్‌కు పది గంటలు ప్రయాణించడం ఆమెకు కష్టమైంది. అందుకే ఈసారి స్పాన్సరర్లు ఆమెకు బిజినెస్ క్లాస్ బుక్ చేసి మరీ పంపించారు. ఆమె మెడల్ కొట్టకుండా వెనక్కు రాదని వాళ్ల గట్టి నమ్మకం.


భగవాని దేవి

హర్యానా దాదీ

భగవాని దేవిది హర్యానాలోని ఖేడ్కా అనే గ్రామం. పన్నెండు ఏళ్లకు పెళ్లయితే ముప్పై ఏళ్లు వచ్చేసరికల్లా వితంతువు అయ్యింది. పుట్టిన ముగ్గురు పిల్లల్లో ఇద్దరు చనిపోగా మిగిలిన ఒక్క కొడుకు కోసం మళ్లీ పెళ్లి చేసుకోకుండా సేద్యం చేసి కొడుకును పెంచింది భగవాని దేవి. చదువుకున్న కొడుకు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగిగా మారడంతో ఢిల్లీ చేరుకుంది. ఆ తర్వాత నానమ్మ (దాదీ) అయ్యింది. ముగ్గురు మనవల్లో వికాస్ డాగర్ క్రీడల్లో గుర్తింపు సంపాదించాడు. అతడే తన దాదీలో ఆటగత్తె ఉందని గ్రహించాడు. ‘ఒకరోజు నేను షాట్ పుట్ ఇంటికి తెచ్చాను. నువ్వు విసురుతావా నానమ్మా అని అడిగితే మొహమాట పడింది. కాని మరుసటి రోజు ఉదయం ఆమె దానిని విసరిన తీరు చూసి నేను ఆశ్చర్యపోయాను’ అని తెలిపాడు వికాస్. ఆ తర్వాత అతడే తన దాదీకి కోచ్‌గా మారి ఆమెను అథ్లెట్‌ను చేశాడు. ‘చిన్నప్పుడు కబడ్డీ ఆడటం తప్ప నాకు వేరే ఏం గుర్తు లేదు’ అని నవ్వుతుంది భగవాని దేవి.

బైపాస్ ఆపరేషన్ జరిగినా

భగవాని దేవికి 2007లో బైపాస్ ఆపరేషన్ జరిగింది. అయినా సరే ఆమె పూర్తి ఆరోగ్యంగా, చురుగ్గా ఉంది. పరిగెడితే అలసిపోదు. వేరే ఏ ఇబ్బందులు లేవు. అందువల్ల త్వరలోనే ఆమె వయోజనులకు పెట్టే పోటీల్లో పతకాలు సాధించడం మొదలెట్టింది. కాని గత ఏడాది ఫిన్లాండ్‌లో గోల్డ్ మెడల్ సాధించడంతో ఆమెకు విశేష గుర్తింపు వచ్చింది. ‘నాకు ఏదైనా అవుతుందని భయపడవద్దు. దేశం కోసం పరుగెట్టి ప్రాణం విడిచినా నాకు సంతోషమే’ అని చెప్పి బయలుదేరిందామె పోయిన సారి. ఈసారి కూడా ఆ స్ఫూర్తి చెక్కుచెదరలేదు. సెంచరీ వయసులోనూ పరిగెడతాను’ అంటుంది భగవాని దేవి.

హెల్త్

మూత్రవ్యవస్థకూ టీబీ అదే జీయూటీబీ!

ట్యూబర్క్యులోసిస్ వ్యాధిగా పిలిచే టీబీ ఎంతో పాత వ్యాధి. క్రీస్తుపూర్వం దాదాపు 8000 ఏళ్ల కిందట ఈజిప్షియన్ మమ్మీలలో కూడా ఈ వ్యాధి ఆనవాళ్లు కనిపించాయంటే ఇదెంతటి పురాతనకాలం నుంచి వ్యాపిస్తుందో తెలుస్తుంది. అయితే ఆనాటి నుంచి దాదాపు 20వ శతాబ్దం మొదటివరకూ దీన్ని బయటకు చెప్పుకోలేని వ్యాధిగానే చూశారు. యాంటీబయాటిక్స్ కనుగొనేవరకూ దీన్ని ఓ చికిత్స లేని వ్యాధిగానే పరిగణించడంతోనూ, గాలీ వెలుతురూ ధారాళంగా వచ్చే ప్రదేశాల్లో రోగులు ఉన్నప్పుడు తగ్గే వ్యాధి కావడంతో శానిటోరియాలలో ఉంచి, రోగులకు చికిత్స చేసేవారు. ఇప్పటికీ ప్రపంచంలో దాదాపు 25% రోగులు భారత్‌లోనే ఉన్నారు. మనలో వ్యాధి నిరోధక వ్యవస్థ పనితీరు తగ్గినప్పుడు బయటడే ఈ వ్యాధి ప్రధానంగా కేవలం ఊపిరితిత్తులనే కాకుండా దేహంలోని అన్ని వ్యవస్థలనూ తాకుతుంది. అలా మూత్రవ్యవస్థ, మూత్రవిసర్జక వ్యవస్థలను దెబ్బతీసే టీబీనే ‘జెనైటో యూరినరీ ట్యూబర్క్యులోసిస్’ లేదా ‘జీయూటీబీ’ అంటారు. ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.



టీబీ మొదట ప్రధానంగా ఊపిరితిత్తుల వ్యవస్థలనే దెబ్బతీస్తుంది. వాటితో పాటు మిగతా దేహ వ్యవస్థలను దెబ్బతీసే టీబీని ‘ఎక్స్‌ట్రా పల్మునరీ టీబీ’గా చెబుతారు. ఇలాంటి మొత్తం ఎక్స్‌ట్రా పల్మునరీ కేసుల్లో నాలుగు శాతం జీయూటీబీ కేసులు ఉంటాయి.

వ్యాప్తి ఇలా / ప్రభావితమయ్యే అవయవాలివి...

మిగతా టీబీ కేసుల్లోలాగే ‘జీయూటీబీ’ కూడా వ్యక్తి నుంచి వ్యక్తికి వ్యాప్తి చెందుతుంది. అలా వ్యాపించిన ‘ట్యూబర్క్యులోసిస్ బ్యాసిల్లస్’ బ్యాక్టీరియా క్రిములు రక్తంలోకి వ్యాప్తించి అక్కడ్నుంచి మూత్రవిసర్జన వ్యవస్థలోకి కూడా వ్యాప్తి చెందుతాయి. మూత్రవ్యవస్థలోకి బ్యాక్టీరియా వ్యాపించినప్పుడు సాధారణంగా అవి మూత్రపిండా (కిడ్నీ)లను దెబ్బతీస్తాయి. కిడ్నీల నుంచి క్రమంగా మూత్రాశయానికి వచ్చే పైపులైన ‘యూరేటర్స్’, అక్కడ్నుంచి మూత్రాశయం (యూరినరీ బ్లాడర్), ప్రొస్టేట్ గ్రంథి, వృషణాల నుంచి శుక్రకణాలను బయటకు తెచ్చే సెమినల్ వెసికిల్స్‌తో పాటు వృషణాలకూ వ్యాపించి, ఆ అన్ని అవయవాలనూ దెబ్బతీయవచ్చు.

నిర్ధారణ: మామూలు మూత్రపరీక్షలతో ‘జీయూటీబీ’ని నిర్ధారణ చేయడం అంతగా కుదరని పని. అందుకే ఇందుకోసం ప్రత్యేకంగా నిర్వహించాల్సిన ‘న్యూక్లియిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ (ఎన్ఏఏటీ) సాంకేతికత సహాయంతో ‘పాలిమరేజ్ చైన్ రీయాక్షన్’ (పీసీఆర్) పరీక్ష చేయించాల్సి ఉంటుంది. అయితే ఈ పరీక్ష కూడా నూరు శాతం కేసుల్లో పూర్తిగా సరిగా నిర్ధారణ చేయదు. అయినప్పటికీ జీయూటీబీకి ఇదే చాలావరకు మంచి నిర్ధారణ పరీక్ష. కొన్ని సందర్భాల్లో ‘ఫాల్స్ నెగెటివ్’ ఫలితం కూడా రావచ్చు. అందుకే సాధారణ ఇన్ఫెక్షన్‌లలా కనిపిస్తూ కనుగప్పే లక్షణాల్ని దృష్టిలో ఉంచుకోవాలి.


డాక్టర్ సూరజ్ పిన్ని
సీనియర్ కన్సల్టెంట్
యూరాలజిస్ట్

అలాగే సీటీ స్కాన్, ఎక్స్‌-రే పరీక్షలనూ నిర్వహించాల్సి ఉంటుంది. ఇలా కేవలం ఒక నిర్దిష్ట పరీక్ష కాకుండా... లక్షణాల ఆధారంగా, ప్రత్యేక పరీక్షలతో పాటు రొటీన్ సీటీ స్కాన్, ఎక్స్‌-రే పరీక్షలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని వ్యాధి నిర్ధారణ జరగాలి.

సాధారణంగా టీబీ వచ్చినవాళ్లలోనూ, ఎక్స్‌ట్రా పల్మునరీ టీబీ వచ్చినవాళ్లలోనూ, వ్యాధి నిరోధక శక్తి తగ్గినవాళ్లలో, చాలాకాలం పాటు టీబీతో బాధపడేవారితో సన్నిహితంగా ఉండే వాళ్లలో అన్ని రకాల టీబీలతో పాటు ‘జీయూటీబీ’ కూడా వచ్చే అవకాశాలు / ముప్పు ఉంటుంది.

లక్షణాలు : ‘జీయూటీబీ’ ఉన్నవారిలో కనిపించే సాధారణ లక్షణాలివి... ● చాలా తరచుగా మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుండటం ● మూత్ర విసర్జన ఫీలింగ్ కలిగినప్పుడు దాన్ని ఆపుకోలేకపోవడం ● కొన్ని సందర్భాల్లో మూత్రం ఎరుపు రంగులో రావడం.

పై లక్షణాలను చూసి ఒక్కోసారి ‘జీయూటీబీ’ని మూత్రంలో వచ్చే సాధారణ ఇన్ఫెక్షన్ (జనరల్ యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్‌-యూటీఐ)గా పొరబడే అవకాశాలు ఉంటాయి. లేదా తరచూ మూత్రవిసర్జనకు వెళ్తుండటంతో ‘ఓవర్ యాక్టివ్ బ్లాడర్’ అని కూడా పొరబడే అవకాశాలున్నాయి.

మూత్రపరీక్ష నిర్వహించినప్పుడు మూత్రంలో ఇన్ఫెక్షన్ ఉన్నట్లు తేలవచ్చు. కాకపోతే అది నిర్దిష్టంగా ఫలానా ఇన్ఫెక్షన్ అని తెలియకపోవచ్చు. అలాంటి ఇన్ఫెక్షన్‌ను ‘స్టెరైల్ పైయూరియా’ అంటారు. అలాంటి సందర్భాల్లో మామూలుగానే ఇన్ఫెక్షన్ ఉన్నదని అనుకున్నందున ‘యాంటీబయాటిక్స్’ వాడతారు. కానీ వాటితో ఎలాంటి ప్రయోజనమూ కనిపించదు. అయితే కొందరిలో నిర్దిష్టంగా కొన్ని సూచనలు కనిపిస్తాయి. చాలా తీవ్రమైన నిస్సత్తువ, నీరసం, బరువు బాగా తగ్గిపోవడం, సాయంత్రాలు ఒళ్లు వెచ్చబడటం వంటి లక్షణాలు కొందరిలో కనిపించవచ్చు. వీటి ఆధారంగా ‘జీయూటీబీ’ని అనుమానించాలి.

ఈ వ్యాధిని అలాగే నిర్లక్ష్యం చేస్తే కొందరిలో కిడ్నీ పూర్తిగా దెబ్బతినవచ్చు. ఒకసారి కిడ్నీ దెబ్బతిన్న తర్వాత అది మళ్లీ మునుపటి పనితీరును ప్రదర్శించలేనంతగా దెబ్బతినే అవకాశమూ ఉండవచ్చు. మూత్రాశయం (బ్లాడర్) సామర్థ్యం కూడా తగ్గవచ్చు. అలాగే ఈ సమస్య వచ్చినవారిలో సంతానలేమి (ఇన్‌ఫెర్టిలిటీ) కూడా కనిపించే అవకాశం ఉంది. అందుకే సాధారణ యాంటీబయాటిక్ కోర్సు ముగిశాక కూడా మూత్రం ఇన్ఫెక్షన్ తగ్గని సందర్భాల్లో చాలా అప్రమత్తంగా ఉండి తగిన పరీక్షలు చేయించాలి.

మరికొన్ని చికిత్సలు: కొందరు బాధితుల్లో మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్ పెరగడంతో వ్యాధి బాగా ముదురుతుంది. దాంతో వాళ్లలో మూత్ర విసర్జక వ్యవస్థ దెబ్బతినే అవకాశాలుంటాయి. ఇలాంటి కొందరిలో శస్త్రచికిత్స అవసరం పడవచ్చు. అరుదైన కొందరిలో కిడ్నీల నుంచి మూత్ర విసర్జనకు తోడ్పడే యురేటర్స్‌ను పునర్నిర్మించడం వంటివి అవసరం పడవచ్చు. మరికొందరిలో మూత్రాశయం దెబ్బతిన్నవారిలో మూత్రాశయాన్ని, వారి చిన్నపేగులను అనుసంధానిస్తూ చేసే ‘ఆగుమెంటేషన్ సిస్టోప్లాస్టీ’ అనే చికిత్స అవసరం పడవచ్చు. మూత్రాశయం పనితీరును మెరుగుపరచడానికి ఇలా చేస్తారు.

చికిత్స : ఒకసారి అది జీయూటీబీ అని నిర్ధారణ అయ్యాక ‘యాంటీ ట్యూబర్క్యులార్ చికిత్స’ (ఏటీటీ)ని మొదలుపెట్టాల్సి ఉంటుంది. ఇది కొన్ని మందుల కాంబినేషన్లతో (మల్టీ డ్రగ్ థెరపీ) రూపంలో ఆరు నెలల నుంచి తొమ్మిది నెలలు లేదా కొన్ని సందర్భాల్లో అంతకంటే ఎక్కువ రోజుల పాటు చికిత్స కొనసాగాలి. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ టీబీకి ప్రత్యేకంగానూ, ఉచితంగానూ మందులు ఇస్తుంటారు. కొన్ని కేసుల్లో ‘యాంటీ ట్యూబర్క్యులార్ చికిత్స-ఏటీటీ’ చేస్తూనే.... కిడ్నీలు మరింతగా దెబ్బతినకుండా ఉండేందుకు, వాటి పనితీరును సంరక్షించడానికి తాత్కాలిక స్టెంట్లు వేయడం, శస్త్రచికిత్స చేయాల్సి రావడం కూడా జరగవచ్చు.

సూచన : కొందరిలో ఈ వ్యాధి పూర్తిగా ఖచ్చితంగా నిర్ధారణ చేయడం సాధ్యం కాకపోవచ్చు. అయితే కొన్ని మార్గదర్శకాల ఆధారంగా బాధితులు ‘యాంటీ ట్యూబర్క్యులార్ చికిత్స-ఏటీటీ’కి అర్హులని డాక్టర్లు నిర్ణయిస్తారు.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, ప్రభుత్వ సంస్థలు టీబీని పూర్తిగా రూపుమాపడానికి ప్రయత్నిస్తున్నాయి. ఈ ప్రయత్నంలో భాగంగా 2025 నాటిని టీబీని పూర్తిగా నిరోధించే లక్ష్యంతో ‘ప్రధాన్ మంత్రి టీబీ ముక్త్ అభియాన్’ అనే కార్యక్రమం మొదలైంది. ఈ నేపథ్యంలో సాధారణ ప్రజల్లో అంతగా అవగాహన లేని ‘జీయూటీబీ’ పై మరింత అవగాహన, చైతన్యం అవసరం.

గర్భవతులు ఎక్కువగా వాకింగ్ చేయకూడదనీ, అది గర్భస్రావానికి దారితీసే అవకాశం ఉందని కొందరు సలహా ఇస్తుంటారు. కానీ అది కేవలం అపోహ మాత్రమే. అది హైరిస్క్ ప్రెగ్నెన్సీ కాకపోతే... గర్భవతులకు వాకింగ్ కంటే మించిన మంచి వ్యాయామం మరొకటి లేదు. నడక ఒకవైపు కాబోయే తల్లికీ, మరోవైపు పుట్టబోయే బిడ్డకూ ఏకకాలంలో మేలు చేస్తుంది. కాకపోతే ఆ మహిళ ఫిట్‌నెస్‌ను బట్టి ఎంతసేపు నడవాలి, వాకింగ్ పరిమితి ఏ మేరకు ఉండాలన్నది ఒకసారి డాక్టర్ సలహా తీసుకోవడం మాత్రం తప్పనిసరి. గర్భవతుల్లో నడకతో ప్రయోజనాలివి.

గర్భవతులు – నడక!




● గర్భం దాల్చిన తొలినాళ్లలో గర్భవతుల్లో కనిపించే సాధారణ సమస్య మార్నింగ్ సిక్‌నెస్ కారణంగా కనిపించే వికారం, వేవిళ్లు. వాకింగ్ చేసే గర్భవతుల్లో ఈ మార్నింగ్ సిక్‌నెస్ దుష్ఫలితాలు బాగా తగ్గుతాయి. కండరాలు పట్టేయడం (క్రాంప్స్) వంటి సమస్య కూడా తగ్గుతుంది. ● గర్భవతుల్లో కనిపించే మరో సాధారణ సమస్య మలబద్ధకం. వాకింగ్ వల్ల ఇది నివారితమవుతుంది. వేరికోస్ వెయిన్స్ వచ్చే అవకాశాలు కూడా గణనీయంగా తగ్గుతాయి. ● ప్రసవం సమయానికి తల్లి బరువు ఎంత ఉండాలో, ఎంత ఉంటే మంచిదో ఆ మేరకు బరువు తగ్గే అవకాశం ఉంది. కడుపులోని బిడ్డ బరువు కూడా ఆరోగ్యకరమైన రీతిలో పెరుగుతుంది. ●నడక వల్ల గర్భవతుల్లో సాధారణంగా కనిపించే జెస్టేషనల్ డయాబెటిస్ నివారితమయ్యే అవకాశం ఎక్కువ. ● గర్భవతులు అనేక రకాలుగా ఒత్తిడికి లోనవుతారు. అంటే... కడుపులో బిడ్డ ఎలా ఉంది, సుఖప్రసవం అవుతుందా లేదా వంటి అనేక అంశాలు మామూలుగానే వారిలో ఒత్తిడి పెంచుతాయి. మిగతా వ్యాయామాల్లోలాగే నడక వల్ల ఒంట్లో ఆరోగ్యకరమైన ఎండార్ఫిన్లు, సంతోషాన్ని కలిగించే రసాయనాలు వెలువడతాయి. అవి గర్భవతుల్లో ఉండే సాధారణ ఒత్తిడిని తొలగిస్తాయి. అంతేకాదు... ఎండార్ఫిన్ వంటి హార్మోన్ల కారణంగా వారు మరింత హాయిగా సంతోషంగా ఫీలవుతారు. ● వాకింగ్ చేసే గర్భవతులకు కంటినిండా నిద్రపడుతుంది. ●వాకింగ్ వల తుంటి కండరాల్లో సాగే గుణం పెరుగుతుంది. ఇది సుఖప్రసవం అయ్యేందుకు దోహదపడుతుంది. చాలామందిలో స్వాభావికమైన ప్రసవం (నేచురల్ డెలివరీ) అయ్యేందుకు కూడా నడక దోహదపడుతుంది.

మెడిటిప్స్

వేరికోస్ వెయిన్స్

నొప్పి నుంచి ఉపశమనం ఇలా!



కొందరి కాళ్ల మీది రక్తనాళాలు చర్మం కింద ఉబ్బినట్లుగా, అలాగే మెలికలుగా తిరిగినట్లుగా చర్మం పైనుంచే కనిపిస్తుంటాయి. చెడు రక్తం తీసుకుపోయే రక్తనాళాలైన సిరలు ఇలా ఉబ్బి కనిపించడాన్ని ‘వేరికోస్ వెయిన్స్’ అంటారు.

మన రక్తనాళాల్లో ప్రవహించే రక్తం క్రమబద్ధంగా ఒకే దారిలో ప్రవహించేలా చేయడానికీ, రివర్స్‌లో రాకుండా అడ్డుకోడానికి రక్తనాళాల్లో కవాటాలు ఉంటాయి. కొందరిలో ఈ కవాటాలు పాడైపోవడంతో పైకి ప్రవహించాల్సిన రక్తం భూమ్యాకర్షణ శక్తికి లోనై మళ్లీ కాళ్లవైపే ప్రవహిస్తుంది. దాంతో రక్తనాళాలు పైకి ఉబ్బి కనిపిస్తాయి. ఇవి కాస్త నొప్పిని కలిగించడంతో పాటు, కాళ్లు బరువుగా ఉన్న ఫీలింగ్‌తో చాలా ఇబ్బందిని కలగజేస్తాయి. ఈ సమస్య నుంచి ఉపశమనం కోసం చేయాల్సినవి... ● రోజూ వ్యాయామం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది ● కంప్రెషన్ స్టాకింగ్స్, క్రేప్ బ్యాండ్స్ వంటి బిగుతుగా ఉండే తొడుగులను ధరించడం వల్ల రక్తనాళాలపై ఒత్తిడి కలిగి వాటి ఉబ్బు, వాపును తగ్గించవచ్చు ● కాళ్లను తలగడ వంటివి ఉపయోగించి కాస్త ఎత్తులో ఉంచి పడుకోవడం వల్ల నొప్పి, బరువు తగ్గుతాయి. ఈ సమస్య నుంచి చాలావరకు ఉపశమనం కలుగుతుంది.



మనూ భాకర్‌కు కాంస్యం

భోపాల్‌లో జరుగుతున్న ప్రపంచకప్ షూటింగ్‌లో భారత్ ఖాతాలో ఆరో పతకం చేరింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో మనూ భాకర్ (20 పాయింట్లు) కాంస్య పతకం గెలుచుకుంది. టోర్నీలో భాకర్‌కు ఇదే మొదటి పతకం. ఈ పోరులో డోరీనా (30 పాయింట్లు), జియూ డు (29 పాయింట్లు) స్వర్ణ, రజతాలు గెలుచుకున్నారు. ఇదే విభాగంలో మరో భారత షూటర్, తెలంగాణకు చెందిన ఇషా సింగ్ పతకం సాధించడంలో విఫలమైంది. శనివారం ఈవెంట్లు ముగిసే సరికి భారత్ 1 స్వర్ణం, 1 రజతాలు, 4 కాంస్యాలతో రెండో స్థానంలో కొనసాగుతుండగా...6 స్వర్ణాలు, 2 రజతాలు, 2 కాంస్యాలు (మొత్తం 10 పతకాలు) చైనా అగ్రస్థానంలో నిలిచింది.

అఫ్గన్ చేతిలో పాక్ చిత్తు



షార్జా: అంతర్జాతీయ క్రికెట్‌లో పాకిస్తాన్‌తో తొలి మ్యాచ్ ఆడిన పుష్కరకాలం తర్వాత అఫ్గనిస్తాన్‌కు ఆ జట్టుపై మొదటి విజయం దక్కింది. శుక్రవారం జరిగిన తొలి టి20లో అఫ్గన్ 6 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. ముందుగా పాకిస్తాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. అనంతరం అఫ్గనిస్తాన్ 17.5 ఓవర్లలో 4 వికెట్లకు 98 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మొహమ్మద్ నబీ (38 బంతుల్లో 38 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) అఫ్గన్‌ను గెలిపించాడు.

తొలి టి20 విండీస్‌దే

సెంచూరియన్: దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టి20లో వెస్టిండీస్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా 11 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో ముందుగా దక్షిణాఫ్రికా 8 వికెట్లకు 131 పరుగులు చేసింది. డేవిడ్ మిల్లర్ (22 బంతుల్లో 48; 4 ఫోర్లు, 3 సిక్సర్లు) చెలరేగాడు. అనంతరం విండీస్ 10.3 ఓవర్లలో 7 వికెట్లకు 132 పరుగులు సాధించింది. రావ్‌మన్ పావెల్ (18 బంతుల్లో 43 నాటౌట్; 1 ఫోర్, 5 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు.

కివీస్‌ను గెలిపించిన షిప్లీ



ఆక్లాండ్: శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలో న్యూజిలాండ్ 198 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ముందుగా కివీస్ 49.3 ఓవర్లలో 274 పరుగులకు ఆలౌటైంది. ఫిన్ అలెన్ (51), రచిన్ రవీంద్ర (49), డరైల్ మిచెల్ (47) రాణించారు. అనంతరం శ్రీలంక 19.5 ఓవర్లలో 76 పరుగులకే కుప్పకూలింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హెన్రీ షిప్లీ (5/31) ప్రత్యర్థిని కుప్పకూల్చాడు.

సిరీస్ జింబాబ్వే సొంతం

హరారే: నెదర్లాండ్స్‌తో జరిగిన చివరి వన్డేలో 7 వికెట్లతో నెగ్గి జింబాబ్వే సిరీస్‌ను 2–1తో సొంతం చేసుకుంది. చివరి వన్డేలో ముందుగా నెదర్లాండ్స్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 231 పరుగులు చేసింది. మ్యాక్స్ ఒ డౌడ్ (38), స్కాట్ ఎడ్వర్డ్స్ (34) రాణించారు. అనంతరం జింబాబ్వే 41.4 ఓవర్లలో 3 వికెట్లకు 235 పరుగులు చేసింది. గ్యారీ బ్యాలెన్స్ (64 నాటౌట్), మదెవెర్ (50), ఇర్విన్ (44), సీన్ విలియమ్స్ (43) జట్టును గెలిపించారు.

'డబుల్' గోల్డెన్ పంచ్



స్వీటీ



నీతూ

ప్రపంచ మహిళల బాక్సింగ్‌లో భారత జెండా మరోసారి సగర్వంగా ఎగిరింది. భారత్‌నుంచి మరో ఇద్దరు కొత్త ప్రపంచ చాంపియన్లు రావడంతో ఆ ఘనత సాధించిన బాక్సర్ల సంఖ్య ఏడుకు చేరింది. హరియాణాకే చెందిన నీతూ ఘంఘాస్, స్వీటీ బూరా విశ్వవేదికపై విజేతలుగా నిలిచారు. గతంలో యూత్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో రెండు సార్లు విజేతగా నిలిచిన నీతూకు సీనియర్ విభాగంలో ఇది తొలి టైటిల్ కాగా... తొమ్మిది సంవత్సరాల క్రితం సీనియర్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లోనే రజతంతో సరిపెట్టుకొని ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు స్వర్ణం అందుకోవడం స్వీటీ బూరా సాధించిన ఘనత.

- ప్రపంచ చాంపియన్లుగా నీతూ, స్వీటీ
- ఫైనల్ మ్యాచ్‌లలో అద్భుత ప్రదర్శన
- మహిళల వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్
- నేడు నిఖత్, లవ్లీనా తుది సమరాలు

న్యూఢిల్లీ: మహిళల ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. 48 కేజీల విభాగంలో నీతూ ఘంఘాస్, 81 కేజీల కేటగిరీలో స్వీటీ బూరా విశ్వ విజేతలుగా నిలిచారు. శనివారం జరిగిన ఫైనల్ పోరులో నీతూ తన ప్రత్యర్థిపై పూర్తి స్థాయిలో ఆధిపత్యం ప్రదర్శించి అగ్రస్థానంలో నిలవగా...హోరాహోరీ సమరంలో స్వీటీ పైచేయి సాధించింది. వీరిద్దరు తొలి సారి ప్రపంచ చాంపియన్‌షిప్‌లో టైటిల్ సాధించడం విశేషం. ఫైనల్లో నీతూ 5–0తో లుట్‌సైఖన్ అల్టాన్‌సెట్సెగ్ (మంగోలియా)ను చిత్తు చేయగా, స్వీటీ 4–3తో వాంగ్ లినా (చైనా)ను ఓడించింది. ఈ చాంపియన్‌షిప్‌లో భారత్‌నుంచి నలుగురు బాక్సర్లు ఫైనల్ చేరగా, శనివారం ఇద్దరు చాంపియన్లుగా నిలిచారు. నేడు జరిగే ఫైనల్లో భారత్ మరో రెండు స్వర్ణాలను ఆశిస్తోంది. 50 కేజీల కేటగిరీలో నిఖత్ జరీన్, 75 కేజీల విభాగంలో లవ్లీనా బొర్గొహైన్ ఫైనల్ బరిలోకి దిగుతారు.

ఏకపక్షంగా...

భివానికి చెందిన నీతూ భారీ ప్రేక్షకసమూహం మధ్య తొలి రౌండ్‌లో ప్రత్యర్థిపై వరుస పంచ్‌లతో విరుచుకుపడింది. లుట్‌సైఖన్ వద్ద జవాబు లేకపోవడంతో 5–0తో ఆధిక్యం లభించింది. రెండో రౌండ్ మాత్రం సమంగా సాగింది. అటాక్, కౌంటర్ అటాక్‌తో సమరం పోటాపోటీగా నడిచింది. ఈ క్రమంలో నీతూకు రిఫరీలు ఒక పాయింట్ పెనాల్టీ కూడా విధించారు. దాంతో రెండో రౌండ్ 3-2తో ముగిసింది. చివరి మూడు నిమిషాల్లో నీతూకు ఎదురు లేకుండా పోయింది. ఒత్తిడికి గురైన మంగోలియా బాక్సర్ కోలుకోలేకపోయింది. గత ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తనను ఓడించిన లుట్‌సైఖన్‌పై ఈ రీతిలో నీతూ ప్రతీకారం తీర్చుకుంది. ప్రేక్షకుల మధ్య ఉన్న నీతూ మెంటార్, ఒలింపిక్ కాంస్యపతక విజేత విజేందర్ సింగ్ ఆమెను ప్రోత్సహిస్తూ కనిపించాడు.

అటాక్...డిఫెన్స్...

గతంలో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో రెండు పతకాలు గెలిచిన వాంగ్ లినాతో స్వీటీ పోరు హోరాహోరీగా సాగింది. ఆరంభంలో స్వీటీ పంచ్‌లు ప్రభావం చూపలేదు. వాంగ్ సమర్థంగా వాటినుంచి తప్పించుకోగలిగింది. అయితే ఆ తర్వాత నేరుగా స్వీటీ విసిరిన పంచ్‌లు సరిగ్గా వాంగ్‌ను తాకాయి. దాంతో తొలి రెండు రౌండ్‌లను ఆమె 3–2 ఆధిక్యంతో ముగించింది. మూడో రౌండ్‌లో స్వీటీ అటు అటాక్, ఇటు డిఫెన్స్ కలగలిపి జాగ్రత్తగా ఆడింది. వాంగ్ పంచ్‌లను ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎదుర్కోగలిగింది. దాంతో చివరి రౌండ్‌లో స్కోరు 4–1గా తేలింది. అయితే ఈ బౌట్‌పై వాంగ్ రివ్యూ కోరినా అంతిమ విజయం స్వీటీదే అయింది. విజేతలుగా నిలిచిన నీతూ, స్వీటీలకు చెరో లక్ష డాలర్లు (సుమారు రూ. 82.7 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

భారత్ నుంచి గతంలో ఐదుగురు ప్రపంచ చాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచారు. మేరీ కోమ్ (ఆరు సార్లు - 2002, 2005, 2006, 2008, 2010, 2018), సరితా దేవి (2006), ఆర్ఎల్ జెన్నీ (2006), కేసీ లేఖ (2006), నిఖత్ జరీన్ (2022) ఈ ఘనత సాధించగా, ఇప్పుడు ఈ జాబితాలో నీతూ, స్వీటీ చేరారు.

22 ఏళ్ల నీతూ అతి వేగంగా బాక్సింగ్ తెరపైకి దూసుకొచ్చింది. తన ఎడమ చేతి వాటం శైలితో 'మరో మేరీకోమ్'గా గుర్తింపు తెచ్చుకున్న ఆమె 2016లో యూత్ నేషనల్స్‌లో తొలిసారి విజేతగా నిలిచి అందరి దృష్టిలో పడింది. కేవలం ఏడేళ్ల వ్యవధిలోనే ఆమె ప్రపంచ చాంపియన్‌గా నిలవడం విశేషం. గత ఏడాది జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణం సాధించడం ఇప్పటి వరకు నీతూ అత్యుత్తమ ప్రదర్శన.

30 ఏళ్ల స్వీటీ ఆరంభంలో కబడ్డీ క్రీడాకారిణి. కబడ్డీలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన తర్వాత తండ్రి ప్రోత్సాహంతో బాక్సింగ్ వైపు మారింది. మూడు ఆసియా చాంపియన్‌షిప్ పతకాలు ఆమె ఖాతాలో ఉన్నాయి. 2014లో వరల్డ్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఫైనల్ చేరింది. అయితే ఆ తర్వాత వేర్వేరు కారణాలతో కొంత కాలం ఆటకు దూరమైనా ఇప్పుడు తిరిగొచ్చి సత్తా చాటింది. భారత కబడ్డీ జట్టు కెప్టెన్ దీపక్ నివాస్ హుడా ఆమె భర్త.



డబ్ల్యూపీఎల్ ట్రోఫీతో ఇరు జట్ల కెప్టెన్లు లానింగ్, హర్మన్‌ప్రీత్

తొలి విజేత ఎవరో?

- నేడు డబ్ల్యూపీఎల్ ఫైనల్
- ఢిల్లీ క్యాపిటల్స్‌తో ముంబై ఇండియన్స్ ఢీ
- రా.గం. 7.30 నుంచి స్పోర్ట్స్ 18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ముంబై: ప్రతిష్టాత్మకంగా తొలి సారి నిర్వహించిన మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) చివరి ఘట్టానికి చేరింది. టోర్నీ మొదటి విజేతను తేల్చే సమయం ఆసన్నమైంది. నేడు డీవై పాటిల్ స్టేడియంలో జరిగే ఫైనల్లో ముంబై ఇండియన్స్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తలపడుతుంది. టోర్నీ ఆరంభంలో దూకుడు కనబర్చి దూసుకెళ్లిన ముంబై ఆ తర్వాత వెనుకబడటంతో ఫైనల్ చేరేందుకు ఎలిమినేటర్ ఆడాల్సి వచ్చింది. ఢిల్లీ మాత్రం సరైన సమయంలో సత్తా చాటి వరుస విజయాలతో పాటు రన్‌రేట్‌ను పెంచుకొని అగ్రస్థానంతో తుది పోరుకు అర్హత సాధించింది. ఢిల్లీ బ్యాటింగ్ భారం ఓపెనర్ లానింగ్‌తో పాటు షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్‌లపై ఉంది. ఆల్‌రౌండర్‌గా మరిజాన్ కప్ ఇప్పటి వరకు కీలక పాత్ర పోషించింది. మరో వైపు హర్మన్‌ప్రీత్ ఫామ్‌లో లేకపోయినా నాట్ సివర్, హీలీ మాథ్యూస్ ముంబైకి భారీ స్కోరు అందించగలరు. అమేలియా కెర్ రూపంలో ధాటిగా ఆడే మరో బ్యాటర్ కూడా ఉంది. ప్రత్యర్థి కంటే బలమైన బౌలింగ్ లైనప్ ముంబై ఆశలను పెంచుతోంది. సైకా ఇషాక్ 15 వికెట్లతో ఫామ్‌లో ఉండగా, పేసర్ ఇసీ వాంగ్ పదునేమిటో ఎలిమినేటర్‌లో కనిపించింది. ఈ నేపథ్యంలో ఆసక్తికర ఫైనల్ సమరం ఖాయం.

ఫైనల్లో సాత్విక్ - చిరాగ్

స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్



బాసెల్: భారత బ్యాడ్మింటన్ డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్ – చిరాగ్ శెట్టి మరోసారి మేజర్ టోర్నీలో సత్తా చాటింది. బీడబ్ల్యూఎఫ్ సూపర్ సిరీస్–300 టోర్నీ స్విస్ ఓపెన్‌లో సాత్విక్ – చిరాగ్ ఫైనల్లోకి ప్రవేశించారు. ఈ టోర్నీలో ఈ జంట మినహా ఇతర భారత షట్లర్లంతా ముందే నిష్క్రమించగా...వీరిద్దరు మాత్రం తమపై ఉన్న అంచనాలను నిలబెట్టుకుంటూ ముందుకు సాగారు. హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో రెండో సీడ్ సాత్విక్ – చిరాగ్ ద్వయం 19–21, 21–17, 17–21తో మూడో సీడ్ మలేసియా జోడి ఆంగ్ యూ సిన్ – టియో ఈ యీపై విజయం సాధించింది. 69 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి గేమ్‌ను కోల్పోయినా...తర్వాతి రెండు గేమ్‌లలో సత్తా చాటి భారత జంట విజయాన్ని అందుకుంది. నేడు జరిగే ఫైనల్లో చైనాకు చెందిన అన్‌సీడెడ్ జంట రెన్ జియాంగ్ యు – టాన్ ఖియాంగ్‌తో సాత్విక్ – చిరాగ్ తలపడతారు.

సినిమా



రామ్‌చరణ్, కియారా అద్వానీ హీరో హీరోయిన్లుగా శంకర్ దర్శకత్వంలో 'దిల్' రాజు, శిరీష్ ఓ సినిమా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా తాజా షెడ్యూల్ షూటింగ్ హైదరాబాద్‌లో ముగిసింది. ప్రభుదేవా కొరియోగ్రఫీలో ఓ పాటను చిత్రీకరించారు. అలాగే శనివారం సెట్స్‌లో రామ్‌చరణ్ ముందస్తు బర్త్ డే (ఈ నెల 27న పుట్టినరోజు) సెలబ్రేషన్స్ జరిగాయి. ఆ ఫొటోలను చిత్రబృందం షేర్ చేసింది.

నచ్చావులే..



సంయుక్తా మీనన్, సాయిధరమ్ తేజ్

సాయిధరమ్ తేజ్, సంయుక్తా మీనన్ జంటగా నటిస్తున్న పాన్ ఇండియా థ్రిల్లర్ 'విరూపాక్ష'. కార్తీక్ దండు దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పీ, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు బి. సమర్పణలో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో ఏప్రిల్ 21న ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'నచ్చావులే.. నచ్చావులే' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. 'కాంతార' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ స్వరపరచిన ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా, కార్తీక్ ఆలపించారు. 1990లో ఓ ప్రాంతంలో ప్రజలు విచిత్రమైన సమస్యతో బాధపడుతుంటారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఆ సమస్యకు పరిష్కారం చూపడానికి విరూపాక్ష (సాయిధరమ్ పాత్ర పేరు) ఏం చేశాడనేది కథ. ఈ చిత్రానికి దర్శకుడు సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించారు.

వాస్తవ ఘటనలతో...



పూజ

పూజ, స్వాతి విఘ్నేశ్వరి, అల్లు రమేష్, రోహిణి ముఖ్య తారలుగా బాబు నిమ్మగడ్డ దర్శకత్వంలో ఎదుబాటి కొండయ్య నిర్మించిన చిత్రం 'సత్యం వధ ధర్మం చెర'. ఈ చిత్రం ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా బాబు నిమ్మగడ్డ మాట్లాడుతూ – ''సమాజంలో జరిగిన కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా మా చిత్రకథని తయారు చేశాం'' అన్నారు. ''అందరికీ నచ్చేలా ఈ చిత్రం ఉంటుంది'' అన్నారు పూజ.

సెంటిమెంట్.. యాక్షన్



శ్రీ కల్యాణ్, శశి, రఘుబాబు

శ్రీ కల్యాణ్, శశి జంటగా గేదెల రవిచంద్ర దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'మెగా పవర్'. అడబాల నాగ బాబు, సాయి నిర్మల, ఇల్లా అభిషేక్, సత్యమూర్తి గేదెల నిర్మిస్తున్న ఈ చిత్రం పూజా కార్యక్రమాలు ఇటీవల హైదరాబాద్‌లో జరిగాయి. హీరో కిరణ్ అబ్బవరం కెమెరా స్విచ్చాన్ చేయగా, నటుడు రఘుబాబు క్లాప్ ఇచ్చారు. తొలి సన్నివేశానికి పృథ్వీరాజ్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ– ''మదర్ సెంటిమెంట్‌తో సాగే యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది'' అని అన్నారు.



'దసరా'లో కీర్తి సురేష్

లెక్కలు వేసుకుని సినిమా ఒప్పుకోను

మహానటి...
బొద్దుగా కనిపించడానికి
ప్రోస్థటిక్ మేకప్.
రంగ్ దే... గర్భవతిగా కనిపించడానికి
కడుపు చుట్టూ కుషన్
సాని కాయిదమ్... చింపిరి జుత్తు, కమిలిపోయిన చర్మం...
ఇప్పుడు 'దసరా'.. డార్క్ మేకప్. కీర్తీ సురేష్ ఓ ఐదారు సినిమాలు చేస్తే అందులో పైన చెప్పినట్లు లుక్ పరంగాను.. నటన పరంగానూ చాలెంజ్ చేసే పాత్రలే ఎక్కువ. 'క్యారెక్టర్ కోసం ఎంత కష్టపడితే అంత ఆత్మసంతృప్తి దక్కుతుంది' అంటారు కీర్తి. నాని, కీర్తి జంటగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మించిన 'దసరా' ఈ 30న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా కీర్తీ సురేష్ చెప్పిన విశేషాలు.

మహానటి, రంగ్ దే, సాని కాయిదమ్ (తెలుగులో 'చిన్ని') వంటి చిత్రాల్లో చాలెంజింగ్ రోల్స్ చేశారు. ఇప్పుడు 'దసరా'లో చేసిన వెన్నెల క్యారెక్టర్ పెట్టిన కష్టాల గురించి?

వెన్నెల క్యారెక్టర్ ఫిజికల్‌గా కొంచెం కష్టం అనిపించింది. డార్క్ మేకప్‌తో కనిపిస్తాననే సంగతి తెలిసిందే. ఈ మేకప్ వేయడానికి గంట పట్టేది. తీయడానికి ఇంకా ఎక్కువ టైమ్ పట్టేది. చాలా ఓపిక అవసరం. ఇక బొగ్గు గనుల బ్యాక్‌డ్రాప్ కాబట్టి లొకేషన్లో ఒకటే దుమ్ము. ఇలా ఫిజికల్ కష్టాలు చాలానే. ఇక నటనపరంగా చాలెంజ్ ఏంటంటే.. ఈ చిత్రంలో తెలంగాణ ప్రాంతానికి చెందిన అమ్మాయిని కాబట్టి ఇప్పటివరకూ చేసిన పాత్రలకన్నా వ్యత్యాసం చూపించాల్సి వచ్చింది.

తెలంగాణ యాసని పట్టుకోగలిగారా?

నిజానికి దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ కథ చెప్పినప్పుడు నాకస్సలు అర్థం కాలేదు. నాలుగు గంటలు ఓపికగా కథ చెప్పారు. అయినా తికమకగానే అనిపించింది. మరోసారి చెప్పాక అర్థం అయింది. అలాగే తెలంగాణ యాసలో డైలాగులు పలకడానికి కాస్త కష్టం అనిపించింది. కొన్ని రోజులు ఇబ్బందిపడ్డాను. ఆ తర్వాత పట్టుకోగలిగాను. శ్రీకాంత్ ఓదెల అసోసియేట్ శ్రీనాథ్‌కు తెలంగాణ యాస మీద పట్టుంది. ఆయనే నేర్పించారు. అలాగే ఒక ప్రొఫెసర్ చిన్న చిన్న వివరాలను కూడా యాడ్ చేశారు.

డబ్బింగ్ చెప్పారా? ఇంతకుముందు క్యారెక్టర్లకు చెప్పినంత త్వరగా చెప్పగలిగారా?

నా గత క్యారెక్టర్స్‌కి మూడు రోజుల్లో డబ్బింగ్ పూర్తి చేసేదాన్ని. వెన్నెలకు చెప్పడం అంత సులువు కాదు. ఈ పాత్రకు ఐదారు రోజులు పట్టింది.

ఇప్పటివరకు చేసిన పాత్రలకన్నా 'వెన్నెల' క్యారెక్టర్‌కే ఎక్కువ శ్రమపడ్డారనుకోవచ్చా?

అలా ఏం కాదు. శ్రమ పెట్టిన పాత్రల్లో ఇదొకటి. అయితే ఈ సినిమా చేసేటప్పుడు నాకు చాలా సందర్భాల్లో 'మహానటి' గుర్తొచ్చింది.

'మహానటి' గుర్తుకు రావడానికి కారణం?

జనరల్‌గా ఒక సినిమా చేసినప్పుడు ఒక ఫీల్ ఉంటుంది. ఆ సినిమా పూర్తయినా దానితో ఒక ఎమోషనల్ కనెక్షన్ ఉంటుంది. అన్ని సినిమాలకూ ఇలా జరుగుతుందని చెప్పను. 'మహానటి' విషయంలో అలాంటి ఓ కనెక్షన్ ఉండేది. ఇప్పుడు 'దసరా'కి ఆ ఫీల్ వచ్చింది. అందుకే 'దసరా' చేస్తున్నప్పుడు 'మహానటి' వైబ్స్ వచ్చాయన్నాను.

అంటే.. ఆ సినిమాకి వచ్చినట్లే 'దసరా'కి కూడా మీకు జాతీయ అవార్డు వస్తుందనుకోవచ్చా?

యాక్చువల్‌గా 'మహానటి'కి అవార్డుని ఆశించలేదు. వచ్చింది... చాలా ఆనందపడ్డాను. ఇప్పుడు ఈ సినిమాకి కూడా అవార్డులు ఎదురు చూడటంలేదు. నేను ఏ సినిమా చేసినా బెస్ట్‌గా చేయాలనుకుంటాను. ఆ సినిమా బాగా ఆడాలని కోరుకుంటాను.. అంతే.

ఈ సినిమాలో 'చమ్కీల అంగీలేసుకొని...' పాట చాలా పాపులర్ అయ్యింది.. ఇది ముందే ఊహించారా?

ఆ పాట వినగానే అన్ని పెళ్లి వేడుకల్లో ఇదే పాట మారుమ్రోగుతుందని అనుకున్నాం. పాటలో ఆ వైబ్రేషన్ ఉంది. లిరిక్స్ చాలా బాగుంటాయి. ట్యూన్ అద్భుతంగా కుదిరింది. పెద్ద హిట్ అవుతుందని అనుకున్నాం. మేం ఊహించినదానికంటే పెద్ద విజయం సాధించింది.

శ్రీకాంత్ ఓదెల గురించి..

'దసరా' కథని శ్రీకాంత్ అద్భుతంగా రాసుకున్నారు. ఏ పాత్ర ఎలా ఉండాలో అయనకి చాలా క్లారిటీ వుంది. నా విషయానికి వస్తే.. కథ, నా పాత్ర, డైరెక్టర్‌ని అర్థం చేసుకుంటాను. దర్శకుడు నా నుంచి ఎలాంటి నటన కోరుకుంటున్నారో అలా చేస్తాను.

కష్టానికి తగిన ప్రతిఫలం అంటారు.. మరి సింపుల్ క్యారెక్టర్లు చేసినప్పుడు తీసుకునే పారితోషికమే చాలెంజింగ్ రోల్స్‌కీ తీసుకుంటారా.. పెంచుతారా?

రెమ్యునరేషన్ లెక్కలు వేయను. ఆ లెక్కలు వేసుకుని సినిమా ఒప్పుకోను. ఏదైనా క్యారెక్టర్ ఒప్పుకునే ముందు నాకు లభించే ఆత్మసంతృప్తి గురించి మాత్రమే ఆలోచిస్తాను.

'దసరా' పాన్ ఇండియా మూవీ... మామూలుగా పాన్ ఇండియా చిత్రాలకు హీరోలకు భారీ రెమ్యునరేషన్ ఉంటుందంటారు.. మరి ఈ చిత్రానికి మీ రెమ్యునరేషన్...

అలా ఒక్క సినిమాకే పెంచేస్తామా? ఈ సినిమాతో పాన్ ఇండియా ప్లాట్‌ఫామ్‌లోకి వచ్చాను. అయినా ఒక మంచి సినిమా చేసేటప్పుడు రెమ్యునరేషన్ పట్టింపు కాదు. ఏ సినిమాకైనా ఇంతే. ఆ సినిమా వల్ల నాకెంత ఆనందం, ఆత్మసంతృప్తి లభించాయన్నదే నాకు ముఖ్యం.

'మహానటి' తర్వాత మీకు హిందీ నుంచి ఆఫర్స్ వచ్చినా మీరు వెళ్లలేదు.. కారణం?

హిందీలో కొన్ని కథలు విన్నాను. అయితే ఆ కథల్లో నాది బలమైన పాత్ర అనిపించలేదు. బాలీవుడ్‌లో మంచి పాత్రలు వస్తే చేయాలనే ఉంది. కథ కూడా చాలా ముఖ్యం.

అది ఓ కమర్షియల్ సాంగ్.. అంతే!

– ఎమ్ఎమ్ కీరవాణి

''నాటు నాటు' పాటకు అవార్డులు వస్తాయిని నేను ఊహించలేదు. ఆస్కార్ అవార్డు వస్తుందని కలలో కూడా అనుకోలేదు'' అన్నారు సంగీత దర్శకుడు ఎమ్ఎమ్ కీరవాణి. ఇటీవల జరిగిన 95వ ఆస్కార్ అవార్డ్స్‌లో బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో 'నాటు నాటు' పాటకు సంగీత దర్శకుడు కీరవాణి, రచయిత చంద్రబోస్ ఆస్కార్ అవార్డులు అందుకున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి దర్శకత్వంలో డీవీవీ దానయ్య నిర్మించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని ఈ 'నాటు నాటు' పాటను కాలభైరవ, రాహుల్ సిప్లిగంజ్ పాడగా ప్రేమ్‌రక్షిత్ కొరియోగ్రఫీ చేశారు. కాగా 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు రావడం గురించి తాజాగా సంగీత దర్శకుడు కీరవాణి స్పందించారు. ఓ తమిళ మీడియా చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీరవాణి చెప్పిన విశేషాల్లో కొన్ని ఈ విధంగా...



- 'నాటు నాటు' ఓ కమర్షియల్ సాంగ్... అంతే. ఒక వినూత్నమైన పాటలో మన ప్రతిభను క్లాసికల్ మ్యూజిక్ పరంగా, ఆర్కెస్ట్రాలో కొత్త డిజైనింగ్ కంపోజిషన్, అద్భుతమైన పొయిట్రీ వంటి వాటితో కనబరిచి ఉంటే.. అప్పుడు ఆ పాటకు అవార్డులను ఊహిస్తాం. కానీ 'నాటు నాటు' పాట పక్కా ఫాస్ట్ బీట్ కమర్షియల్ నెంబర్. ఆస్కార్‌ని మరచిపోండి.. అసలు 'నాటు నాటు' పాటకు నేను ఏ అవార్డునూ ఊహించ లేదు. ఈ పాటను రాజమౌళి తీసిన విధానం, ప్రేమ్‌రక్షిత్ కొరియోగ్రఫీ చేసిన విధానానికి మేజర్ క్రెడిట్ దక్కుతుంది. ఆఫ్‌కోర్స్ చంద్రబోస్‌కి కూడా. 'నాటు నాటు వీరనాటు.. నాటు నాటు ఊర నాటు' అనే ఆ రెండు వాక్యాలు ఒక మంత్రంలాంటివి. వాటిని క్రియేట్ చేసిన చంద్రబోస్ ఆస్కార్ అవార్డుకి అర్హుడు. ఈ పాటను తమిళ, మలయాళం, హిందీ భాషల్లో కూడా చేశాం. అక్కడి రచయితలు కూడా వారి స్థాయికి తగ్గట్లుగా బాగానే కష్టపడ్డారు. కానీ తెలుగు వెర్షన్‌కి మంచి సౌండింగ్, రైమింగ్ కుదిరాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయ్యింది.
- ఇక నాకు లభించిన తొలి ఆస్కార్ రామ్‌గోపాల్ వర్మగారు. ఇప్పుడు తీసుకున్నది రెండో ఆస్కార్. కెరీర్ స్టార్టింగ్‌లో నా సంగీత ప్రతిభను గుర్తించమన్నట్లుగా నా మ్యూజిక్ క్యాసెట్స్‌ను కొందరికి షేర్ చేశాను. వాటిని కొందరు డస్ట్‌బిన్‌లో వేశారు. ఇండస్ట్రీకి ఓ స్ట్రేంజర్ వచ్చి నా పాటలు వినండని క్యాసెట్స్ ఇస్తే ఎవరు మాత్రం పట్టించుకుంటారు. కానీ 'క్షణక్షణం' సినిమాకు రామ్‌గోపాల్‌వర్మగారు చాన్స్ ఇచ్చారు. ఆయన కెరీర్‌లో 'శివ' ఆస్కార్ రోల్ ప్లే చేస్తే.. నా కెరీర్‌లో రామ్‌గోపాల్‌వర్మగారు ఆస్కార్ రోల్ ప్లే చేశారు. 'రామ్‌గోపాల్‌వర్మతో వర్క్ చేస్తున్నాడు కాబట్టి కీరవాణిని మన సినిమాకి తీసుకుందాం' అంటూ నాకు అవకాశాలు ఇచ్చారు.
- గునీత్ మోంగాగారి (బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ సబ్జెక్ట్‌లో ఆస్కార్ పొందిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' నిర్మాత)కి ఆస్కార్ వేదికపై మాట్లాడటానికి తగిన సమయం దక్కలేదు. దీంతో ఆమె తన యాక్సెప్టెన్సీ స్పీచ్ తర్వాత సరిగా శ్వాస తీసుకోలేక హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎటువంటి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



2వ పెళ్లి/ కుల ప్రసక్తిలేదు 50సం॥ BE/ S.Govt ఆఫీసర్ 3 లక్షలు (PM) ఏ బాదర బందీ లేని ఒంటరి 20కోట్ల ఆస్తి గల వెల్ సెటిల్డ్ వరుడుకి వధువు కావలెను (పిల్లలు ఉన్న ఓకే) సంప్ర: 8519990447 [H-793393]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి/59 Years, Govt. Rtd, 50,000/-PM & Own House వరునికి తగిన వధువు కావలెను. అర్జెంట్. Ph: 8179207047 [HA-13920]

హిందూ మాల/కట్న ప్రసక్తి లేదు/ 28/ 5'9"/B.Tech/C.Govt.రిసెర్చ్ ఆఫీసర్/ DRDO/1 Lakh. PM అందమైన వరునికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-13920]

ముదిరాజ్/ 28 / 5'9" / B.Tech/ SWE/80,000/-PM/అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 6309258463 [HA-13920]

రజక/ ఏకైక కుమారుడు/B.Tech/ Govt. Asst.ఇంజినీర్/R&B Dept/ 80,000/-PM/5'8"ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8897389698 [HA-13920]

SC మాదిగ/B.Tech/C.Govt. Asst. మేనేజర్/పోస్టల్ Dept/60,000/-PM/ 5'10"ఎత్తు/30 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7032058965 [HA-13920]

గౌడ/కట్న ప్రసక్తిలేదు/B.Tech/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ మిధాని/ 95,000/-pm/ 6' ఎత్తు, 28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-10388]

SC హిందుమాల/B.Tech/ C.Govt. Jr. ఇంజినీర్/ రైల్వేస్/ 72,000/-pm/ 6' ఎత్తు, 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-10388]

నూర్‌బాషా (దూదేకుల ముస్లిం)/27/5'10"/MS/ Job in USA/80L P/A, 32y/5'9"/MDS, 30y/5'7"B.Tech, MBA/28L P/A, 32y/5'7"M.Tech/ Job/ 11L P/A గల వరులకు తగిన వధువులు కావలెను. Ph: 9948820402, 9640999003 [H-796881]

రెడ్డి/విడో/56/5'10"/Ph.D/Govt. Principal/ 1.5 L pm/ Own house, Lands కోట్ల ప్రాపర్టీ ఉన్న పిల్లలులేని వరుడికి కుల పట్టింపులేని FC/BC వధువు కావలెను. Ph: 7386919413 [HA-10826]

గౌర/CNB/35/5'6"/ Ph.D/ Job/ 14 Laksh PA/ Own House/ మంచి గుణము, తెలుపు, అందము గల వరుడికి వధువు కావలెను. అర్జెంట్. Ph: 6303293337, వాట్సప్: 8187053655 [HA-13918]

SC మాదిగ & క్రిస్టియన్/M.Tech (NIT)/ C.Govt. A.E.E/ ONGC/ 14 Laksh PA/ 5'9" ఎత్తు/ 28 సం॥ల వరుడికి వధువు కావలెను. కట్న ప్రసక్తిలేదు. Ph: 9515755529, 9912280929 [HA-13918]

రెడ్డి/డైవర్సీ /కులపట్టింపులేదు/ 32y/5'9"/ B.Tech/ SWE/ 1 Lakh pm/ 30 Cr ప్రాపర్టీ/ వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ గల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 8019230588, 7386715262 [HA-13918]

కాపు: 41, 5"11 (Un Married Govt ఆఫీసర్. 75000/-PM (దృష్టిలోపం) గల వరునికి, వివాహం ఆలస్యమైన 30yrs పైబడిన Un Married హిందూ వధువు కావలెను. Ph: 9177904999 (No Brokers) [H-793735]

వెలమ: /40/5'6"/MCA/ బిజినెస్/ మొదటి వివాహ వరుడికి వయస్సుతో నిమిత్తం లేకుండా 1/2వ వివాహ వధువు కావలెను. నేరుగా సంప్రదించగలరు. 9848581224 [H-793735]

36/5.4/B.Tech/Software ఎంప్లాయి 18 LPA / 90K PM Any Cast తోడుకు అందమైన అమ్మాయి కావలెను. డైరెక్ట్‌గా సంప్ర : 90597 78982 [L-795022]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/BS / MS/USA/H1 1997/ 6'/ 400Cr / 150K. * Cont : K.C. Reddy -Mar- Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ BE/BITS/MS/H1/USA/200K /10 Cr*VIT/MS/H1/USA/ 1994/6'/135K/15Cr. *Cont: K.C. Reddy - Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ (Divorcee)/B.Tech/ MBA/ Job/Business/Hyd/1994/5'10"/300Cr-Hyd. Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/(Divorcee) /MBBS /MD(GM)/ 1994/ 5'9"/50 Cr. *1985/ 5'8"/ MD/ 50 Cr. * Cont: K.C. Reddy-Mar-Bur-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech(NIT)/MS/MBA / USA/ 140K / 200Cr Needs Beautiful Girls USA or India. *Cont: K.C. Reddy-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD / Very Handsome Boy/1995/5'10"/400Cr. * Cont: K.C. Reddy-Road No.3-B.Hills-Hyd Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS/MD/1990/5'10"/500Cr /Hyd- *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills-Hyd. Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/Good Business/Very Handsome Boy/B.Tech/1997/6'/100Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau - Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/IIT/MS/H1/ USA/1992/ 5'11"/495K/10Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Road No. 3-B.Bhills-Hyd. Ph:9849321309/9347807015

Reddy/USA-Doc / USA - Citizen/ MBBS/ MS (Surgeon)/Very Handsome Boy/1990/6'/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

వరుడు కావలెను

Reddy/B.Tech/Most Beautiful/ V. young /2001 / 5'3"/20Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/9849321309

Reddy/B.Tech(NIT) / MBA/1996/ 5'4"/ SWE /Bang / 10Cr. *Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/ 9347807015

Reddy/MBBS /MD /Final yr/ 1995/ 5'5"/100Cr-Needs Doc or any Business. *Cont: K.C. Reddy- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Buautiful/1996/5'9"/100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/(Divorcee)/B.Tech/IIT/MS/H1/USA /Most Beautiful/ Rich / 1992 / 5'6"/110K. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/1993/5'3"/1000Cr. *IIT/B.Tech/1994/5'7"/1500Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd. Ph: 9849321309

Reddy/(Divorcee)Most Beautiful/ B.Tech/MS/1993/5'7"/15Cr-Most Beautiful. *Cont: K.C. Reddy - Hyd- Ph:9849321309/9347807015

Reddy/CATHOLIC /B.Tech / MS/ India /1993/5'3"/Beautiful/100Cr-Hyd. *Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/USA-Doctor/Most Beautiful/1992/5'7"/50Cr. *Cont: K.C. Reddy-Marriage Bureau- Hyd- Ph: 9849321309/9347807015

Reddy/ Divorcee / B.Tech / Most Beautiful/1993/5'6"/50Cr. *Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3-B.Hills-Hyd- Ph: 9849321309/9347807015

[D-506]

కాపు/60 సం॥/5'7"/M.Sc.,/గవర్న మెంట్ జాబ్ గెజిటెడ్ ఆఫీసర్ నెలకు 1,50,000/- సంపాదించు వరునకు తగిన వధువు కావలెను. బ్రోకర్లు లేరు. ✆ : 95503 95951 [R-1687]

ఫ్రీ రిజిస్ట్రేషన్ 1వ, 2వ, లేట్ మ్యారేజ్ వధువులు కావలెను. అన్ని కులాల (OC, BC, SC, ST మైనారిటీ) వారు సంప్ర/ వాట్సాప్ నెం. 7207211109/ 8919607701. వివరాలు సెండ్ చేయండి. సంబంధాలు ఫోన్‌గా చూపబడును. [HA-1036]

★

రెడ్డి/లేట్ మ్యారేజ్/39y/నెలకు లక్ష రూపాయల ఆదాయం సొంత ఇల్లు, కోట్ల ప్రాపర్టీ గల హైదరాబాద్ వరుడికి కుల, కట్న ప్రసక్తి లేని అమ్మాయి కావలెను. డైవర్సీ/విడో అయినా OK డైరెక్ట్. Ph: 7989079290 [H-792998]

ముదిరాజ్ / 34y / 5'3" / జూ.లెక్చరర్ / M.Com/30K PM/సొంత పొలం & స్థలం గల వరుడికి తగిన వధువు కావలెను. Ph: 7989459954 [HA-92744]

ఆర్యవైశ్య అబ్బాయి 34, M.Sc., M.Ed., నల్లగొండ ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం 30 వేలు, ఆస్తి 40 లక్షలు ఆర్యవైశ్య అమ్మాయి కావలెను. డైరెక్ట్ : 9121325068 [Y-772529]

★★

పద్మశాలి, 29సం., 5'11", ఎరుపు, మేనేజర్ HDFC బ్యాంక్, 10L PA, అందమైన యువకునికి 5'3" ఎత్తు తగ్గని అందమైన యువతి కావలెను. సంప్ర॥ 93921 34606, 73828 99350. [B-786514]

BC/ కుల ప్రసక్తి లేదు / 50 yrs / B.Tech, MBA / Govt. Engineer 2 LC PM / 2 పిల్లలు ఉన్నారు / Divorce / వరునికి తగిన వధువు కావలెను.No brokers.Ph : 62810 06161 [B-1166887]

కాపు, 52Y, రైల్వే ఉద్యోగి, విడోవర్, కుల పట్టింపు మరియు బాధ్యతలు లేని స్థిరపడిన వరునకు వధువు కావలెను. ✆ 95530 97077. [B-1234683]

సొంత ఇల్లు & ఉద్యోగము ఉన్న 48 yrs. Divorcee (క్యాస్ట్: తెలగాలు) ఒంటరి వరుడుకి, 30 నుంచి 40 లోపు వయస్సు ఉండే వధువు కావలెను. Candidate: 8895608411/ 8984180242 [DA-1637]

రెడ్డి /Age: 36Yrs/5'.11"/Contractor 8 కోట్లు ఆస్తి గల వరుడుకి వధువు కావలెను. కుల, కట్నం పట్టింపులేదు. సంప్రదించండి సెల్: 9063714942. [T-4111]

వైశ్య (డైవర్సీ) వయసు 56, పిల్లలు లేరు, ఒంటరి, నెలకు 30,000/- సంపాదన కలిగిన వరునికి తగిన వధువు కావలెను. కులప్రసక్తి లేదు, నోబ్రోకర్స్, డైరెక్ట్ ఫోన్: 7386213167 [G-51]

డైరెక్ట్/ 48 / 5'6" / ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్న వరుడికి కుల, మత, వయసు, ఆస్తి ప్రసక్తి లేని వధువు పెళ్ళి, లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్ – 83417 12438 [L-795026]

38/5'9" / B.Tech / 2L P.M. బిజినెస్ చేయు వరుడుకి తగిన 1వ, 2వ, విడో వధువు కావలెను. పిల్లలు ఉన్న OK. CNB. ఫోన్ : 87906 41404 [V-778126]

SC మాల క్రైస్తవ 2nd 50 సం॥ Pvt టీచర్‌కు విద్య, వైద్యశాఖ నుండి తగిన వధువు తోడు విశాఖ జిల్లాల నుండి కావలెను. నో బ్రోకర్స్ డైరెక్ట్. సంప్ర : 95811 85079 [V-776908]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen BS, 25 6' 1", Engineer, 150 K, Rich, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 30, 6' Asst Manager, 18 L P/A, 20 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 10", SWE, 120 K, 5 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Business, BBA, 29, 5' 8", 80 Crores, Hyd, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BS, 23, 5' 5", Analyst, 85 K, 25 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBA, 26, 5' 3", 18 L P/A, Hyderabad, 18 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 25, 5' 5", Hyd, Rich, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 5", SWE, 120 K, 1 Crore, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి UK, BE BITS, 28, 5' 10", SWE, 120 K Pounds, 5 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 24, 5' 8", Engineer, 40 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", SWE, 100 K, 7 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 29, 5' 11", 22 L P/A, 100 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, 23, 5' 5", Doctor, 60 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BS, 28, 5' 7", Doctor, USA, Rich Family, Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.


రెడ్డి Bengaluru, BE, 26, 5' 3", Analyst, 6 L P/A, 2 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MS, 31, 5' 7", Manager, 200 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

(BC) నాయిబ్రాహ్మిన్ /Rtd. డిప్యూటీ MRO/65+ y/pm. 50వేలు, Well Settled వారికి, ఏ బాధ్యత లేని ఆంధ్రప్రాంతానికి చెందిన 50y పైబడిన (Any) B.C వధువు కావలెను. డైరెక్ట్ Ph: 9110761160, 8886339797 [S-1156468]

వరుడు కావలెను



కుల పట్టింపు లేదు/46సం॥/ 5'3" Govt. జాబ్ 1 లక్ష (PM.) సొంత ఇల్లు గల వధువుకు 1వ, 2వ గల వరుడు కావలెను (పిల్లలు ఉన్నా & ఇల్లరికం OK) అర్జెంట్ సంప్రదించండి : 7416453963 [H-793396]

No Caste Bar/ 1, 2వ 1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు, వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం Ok, త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. Ph:W: 7794960803 [H-796826]

ముదిరాజ్/ఏకైక కుమార్తె/B.Tech/ Govt. Jr. Asst. MPDO/ 40,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-10388]

విశ్వబ్రాహ్మిన్/B.Tech/ Govt. Asst. ఎగ్జి॥ ఇంజినీర్/ ఇరిగేషన్ Dept./ 50,000/-pm/ 5'4" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-10388]

క్రిస్టియన్ మాల/B.Tech/ C. Govt. Asst. మేనేజర్/SBI బ్యాంక్/70,000/-pm/ 5'5" ఎత్తు, 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-10388]

రెడ్డి/విడో/60yrs/ Retd./ Pentioner/ సొంత ఇల్లు/ Rents గల ఏ బాదరబందీలేని సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్‌సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తిలేదు. Ph: 9133521622 [H-796826]

బ్రాహ్మణ/విడో/54y / డిగ్రీ /Govt. రిటైర్డ్ / వెల్‌సెటిల్డ్/ పిల్లలులేని వధువుకు కులప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 9550629225 [H-796826]

రెడ్డి/విడో/35 సం॥/ 5'3" ఎత్తు/ సొంత ఇల్లు/ 20 ఎకరాల పొలం స్థిరాస్తి కలిగి పిల్లలులేని ఒంటరి వధువుకు వరుడు కావలెను. (ఆస్తి, కుల పట్టింపులేదు) Send Whatsapp: 9441145961 [H-796826]

కుల పట్టింపు లేదు/2వ పెళ్లి 34సం॥/ Govt. ఎంప్లాయ్/ 250000/- PM. బాగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను (ఇల్లరికం OK & పిల్లలు ఉన్నా OK) సంప్రదించండి : 7386550413 [H-793396]

కాపు/45 సం॥లు/కులపట్టింపు లేదు/Fair/ Govt. ఎంప్లాయ్/1.50 లక్షలు (PM) వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 3 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: 9492081545 [H-793393]

రెడ్డి/ 2వ పెళ్లి/ కుల ప్రసక్తి లేదు/ 37yrs.B.Com, MBA / Govt. బ్యాంక్ మేనేజర్ 1 లక్ష 25వేలు (PM) సొంత ఇల్లు, ఏ బాదర బందీ లేని ఒంటరి వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను (పిల్లలున్న & ఇల్లరికం OK) సంప్ర: 8519990447 [H-793393]

యాదవ/విడో/48/ 5'4"/PG/ Govt. Emp (VRS)/ 60K/ Dairy Business, Own House (Rents)/ 4L pm/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. పిల్లలున్నా Ok. Ph: 9177631661 [H-796881]

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యారేజ్ బ్యూరో (రెడ్డీస్)

గజ్జెల ప్రభాకర్ రెడ్డి Mobile : 9059189869, 9966808059

రెడ్డీస్ : హై రిచ్ ఫ్యామిలీస్: డాక్టర్స్/సాఫ్ట్‌వేర్/ బిజినెస్ /Govt / IAS / IPS / IRS / IFS / IES & All ఇండియా & విదేశీ సంబంధాలు 1వ, 2వ Matches కలవు.

వధువు కావలెను

రెడ్డి/1994/6'2"/MS Engg/UK/600 Crs ప్రాపర్టీ/ఇండియాలో OWN Business గల వరుడికి తగిన వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1996/5'8"/LLM/500 Crs ప్రాపర్టీ /OWN Business/20 Lakhs Rents Per Month గల వరుడికి మధ్య తరగతి వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1996 / 5'11"/ B.Tech / 100 Crs ప్రాపర్టీ / OWN Pharmaceuticals Pvt Ltd/10 Lakhs Rents Per Month గల వరుడికి తగిన వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1990 / 5'9"/ D.M Gastrology/Pvt Job/30 Lakhs P/A/Middle Class వరుడికి తగిన వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1993 / 5'8"/ D.M Cardiology/ 150 Crs/వెల్ Settled Family గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1994/ 5'11"/ B.Tech (CSE)/ MBA/ 35 Lakhs Package/10 Cr ప్రాపర్టీ గల వరుడికి Good Education గల వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1993/5'7"/Master Computer Science/ USA/USD 150/100Crs ప్రాపర్టీ గల వరుడికి USA or India లో ఉన్న Good Looking వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1987/5'11"/MS Engg/ USA/ USD/260/10Crs ప్రాపర్టీ గల వరుడికి India or USA లో ఉన్న వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1993 /5'10" / MCH Surgical Gastroenterology/50Crs ప్రాపర్టీ గల వరుడికి డాక్టర్ వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1987/5'8" /MBA UK / 100 Crs ప్రాపర్టీ/ Own Business గల వరుడికి 1వ, 2వ వధువు కావలెను. Ph: 9059189869, 9966808059

వరుడు కావలెను

రెడ్డి/1996 / 5'5" / MBBS / 100Crs ప్రాపర్టీ/Father Business గల వధువుకి డాక్టర్స్ or Business వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1997 / 5'7" / MBBS/MD GM/30 Crs ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1997 / 5'6" / MBBS / 500Crs ప్రాపర్టీ గల వధువుకి 500 Crs above గల డాక్టర్ or బిజినెస్ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1995 / 5'5" / MBBS /MD/70Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled గల డాక్టర్ or బిజినెస్ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1994 / 5'6" / M.Tech/50Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1999 / 5'4" / MBA/150Cr ప్రాపర్టీ (Industrialist) గల వధువుకి బిజినెస్ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1987/5'6"/MBBS MS OBG/30Crs ప్రాపర్టీ గల వధువుకి డాక్టర్ or బిజినెస్ వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/డైవర్సీ/1993/5'4"/B.Tech/Software Job/10Crs ప్రాపర్టీ/25 Lakhs P.A/ గల వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9059189869, 9966808059

రెడ్డి/1997/5'5"/MS Engg/ USA/ USD/40/మంచి ప్రాపర్టీ గల వధువుకి USA లో ఉన్న వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

రెడ్డి/1992/5'4"/MS Engg/ USA/ 20/25Cr ప్రాపర్టీ గల వధువుకి USA లో ఉన్న వరుడు కావలెను. Ph : 9059189869, 9966808059

[D-000]

కుల పట్టింపులేదు/ విడో/50y/ డిస్ట్రిక్ట్ Informatic ఆఫీసర్/1.5L pm/ Own House/ 50 ఎ॥ ల్యాండ్స్ గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు వరుడు కావలెను. Ph: 9000648037 [H-796881]

కుల పట్టింపులేదు/ విడో/47y/5'4"/PG/Govt. Emp (VRS)/60K pm, Own Business, House Rents/ పొలాలు, తోటలు/ 3L pm కోట్ల ఆస్తి, ఫుల్ ఫ్యామిలీ కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. పిల్లలున్నా Ok. Ph: 8297518729 [H-796881]

ఆర్యవైశ్య/ విడో/51y/ ప్రభుత్వ ఉద్యోగం/ సొంత ఇల్లు/ ఫంక్షన్ హాల్, ఆంధ్రాలో పొలాలపై నెలకు మంచి ఆదాయం గల వధువుకు ఆస్తి పట్టింపులేని OC/BC ఇల్లరికం వరుడు కావలెను. Ph: 9505858232 [H-796881]

వైశ్య : /58y/ విడో/5'4"/ గవర్నమెంట్/ టీచర్/70,000/ సొంత ఇల్లు/ రెంట్స్ 50,000/- ఆస్తి, కుల, పట్టింపు లేని వధువుకి వరుడు కావలెను. పిల్లలులేరు. Ph: 7793999346 [H-793735]

2వ పెళ్ళి/B.Tech/SWE/50,000/-PM/5'4"ఎత్తు/30 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9963757612 [HA-13920]

బ్రాహ్మణ/26/5'3"/ఇంటర్. "28/5'3"/MBA. "30/ 5'2"/B.Sc. "31/5'3"/B.Com కట్నం ఇవ్వలేని మధ్య తరగతి వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ /వధువున్న పురోహితులు అయినా సంప్ర: 7207634758 [HA-13920]

రెడ్డి/విడో/కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/వయసు: 30/ఎత్తు 5'4"/ సొంత బిజినెస్‌లు కలిగిన వధువుకి వరుడు కావలెను. 1st (or) 2nd అయినా పరవాలేదు. (ఇల్లరికం OK) సంప్ర: 9100717575 [HA-13920]

చౌదరి/విడో/48/5'1"/PG/Govt. Emp/ VRS/ 60K pm/ Own మార్బుల్ & గ్రానైట్ బిజినెస్/Own House, 10 ఎ॥ పొలం, తోటలు (Rents)/ 4L pm/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. (పిల్లలున్నా Ok). Ph: 9063710965 [HA-10826]

పద్మశాలి/విడో/49/5'4"/MBA/Bank Emp/ VRS/ 40K pm/ Own గ్రానైట్ బిజినెస్/Own House/ 3L pm/ Lands. కోట్ల ప్రాపర్టీ గల ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC ఇల్లరికం వరుడు కావలెను. (పిల్లలున్నా Ok). Ph: 9542259979 [HA-10826]

రెండవపెళ్ళి/విడో/50y/Fair/ Guntur/ Own Complex Rents, Lands/ కోట్ల ప్రాపర్టీ/ 1 పాప USA లో సెటిల్డ్/ ఎలాంటి బాదరబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును). Ph: 7997175138 [HA-10826]

SC మాదిగ/29/5'2"/ B.Com/ బ్యాంక్ ఎంప్లాయి/ 20,000/-pm/- అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 9701743336 [HA-13918]

వడ్డెర/CA/ చార్టర్డ్ అకౌంటెంట్/ 60,000/-pm/- /5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-13918]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 65,000/-pm/-/5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13918]

యాదవ/B.Tech (సివిల్)/C. Govt. Asst. మేనేజర్/ బ్యాంక్ ఆఫ్ బరోడా/55,000/-pm/- /5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9515755529 [HA-13918]

బ్రాహ్మణ/25/5'3"/ఇంటర్ "28/5'2"/B.Sc "30/5'3"/ఇంటర్ "27/5'3"/MBA వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ Ok. పురోహితులకు సంబంధాలు కలవు. Ph: 7815999246 [HA-13918]

Padmasali, 5'5", 23yrs, Fair, Beautiful, M.Sc., 2 Cr Property, Doctor Parents only Daughter Looking for Fair & Handsome Professional from Weavers Community. Ph: 9440735174 [HA-1146]

★

SC, మాల హిందు, డైవర్సీ, 37సం॥లు, C.Govt. టీచర్ వధువుకు, Govt. టీచర్, Govt. లెక్చరర్, Govt. ఎంప్లాయ్ గల వరుడు కావలెను. Ph: 7013362957. [HA-13921]

★★

వడ్డెర/కన్వర్టెడ్/B.Tech/ SBI/ 55,000 PM/ 5"ఎత్తు/ 30 సం॥ల అందమైన వధువుకు గవర్నమెంట్ జాబ్ గల వరుడు కావలెను. నోబ్రోకర్స్. Cont: 8096062262 [G-795271]

కమ్మ / విడో /30/ఇంటర్, కమ్మ / విడో / 28 / 10th / ఇండ్లు, పొలములు కల, పిల్లలు లేని వధువులకు కమ్మ వరులు కావలెను. కాంటాక్ట్ నెం. ✆ 76710 76288 [B-1201875]

వేదికలు



ఫ్రీ..ఫ్రీ..ఫ్రీ.. కాపు, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, OC/BC/SC/ST, NRI, Govt. డాక్టర్, ఇంజినీర్, SWE, లేట్ మ్యారేజ్ ఫాస్ట్ సెటిల్‌మెంట్ కై సంప్ర: Ph: 9247217621 [HA-13918]

నిఖిల్ గౌడ్స్ మ్యారేజ్ బ్యూరో, ఓన్లీ గౌడ్స్/ శెట్టిబలిజ /దేశ/NRI /1వ/2వ /Engg/డా॥/ పీజీ/డిగ్రీ గౌడ వధూవరులకై Opp. ఆకృతి టౌన్‌షిప్, బోడుప్పల్. Ph: 9848041335 / 9848371924 [HA-13918]

ఫ్రీ: అన్ని కులముల /1st/2nd/ లేటు వధూ/ వరుల వివాహ సంబంధముల ఫాస్ట్ సెటిల్మెంటు కై వెంటనే ఫోటో, బయోడేటా పంపండి. సంప్ర: మాసేవ "మ్యారేజ్ బ్యూరో": PH/WA: 9291503949. [H-793735]

కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి 1వ/2వ/లేటు/విడో/డైవర్సీ/ఒంటరి/పెన్షనర్ ఏజ్ 25-75 సం॥ స్త్రీలకు ఫ్రీ. పురుషులకు సర్వీస్ చార్జ్ ఓన్లీ. Ph: 9581120134 [HA-13920]

క్రిస్టియన్స్/ 2nd Marriages. మా వద్ద Govt.ఆఫీసర్స్, సాఫ్ట్‌వేర్, ఇంజినీర్స్, డాక్టర్స్ అమ్మాయిలు, అబ్బాయిలు కలరు. సంప్ర: Ph: 8374801504 [HA-13920]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజినీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-796826]

కావ్య మ్యారేజ్‌లింక్స్:1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్సీస్, విడోస్ విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులములవారికి త్వరగా చూపబడును. ఫోన్: 8074670989. [HA-10826]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13919]

Kamma - Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13919]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13919]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13919]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13919]

నమో వెంకటేశాయ! డాక్టర్స్, ఇంజనీర్స్, గ్రూప్ 1& 2, అబ్రాడ్, 1,2 పెళ్ళి సంబంధాలు ఫాస్ట్‌గా చూడబడును. పూర్ణ మ్యాట్రిమోని, తిరుపతి, 7093722724. [T-454]

పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ: తెనాలి (గుంటూరు జిల్లా) వారి 12వ వివాహ పరిచయ వేదిక కార్యక్రమము 23.04.2023 ఆదివారము ఉ. 9 గం.ల నుండి. 9963924665, 9849851322. [T-1781]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-45]

మాల, మాదిగ స్పెషల్. IAS, IPS, IFS, IRS, గ్రూప్ I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్ USA, UK, Ph: 73969 15712 (A) [M-6986]

40 సం॥లుగా వేలాది సంబంధాలు కుదిర్చిన సంస్థ "కాకతీయ మ్యారేజెస్" రెడ్డి, కమ్మ, కాపు, ఇతర కులముల సంబంధాలకై kaakateeya.com. Ph: 9342939345, 9848134222 [HA-10348]

వడ్డెర వధువు వివాహ సంబంధాలు కుదుర్చబడును. దేశ, విదేశ తక్షణ సంబంధాల కొరకు సంప్రదించండి: 9381553423 [HA-13908]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.నాముల గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-793735]

★

బ్రాహ్మణ వధూవరుల స్వయంవరం (Online) 2/04/23న bhavanimatrimony, Hyd, Free Registration. Ph: 9704656103/ 9533608887 (Whatsap No.) [HA-937]

★★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE Govt Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి: 9704656103, 9533608887 (Whatsapp). [HA-1004]

క్రిస్టియన్ & హిందూ: మాల, మాదిగ మరియు (OC, BC, SC, ST) అన్ని కులములలో క్రైస్తవ విశ్వాసుల వివాహ (1st & 2nd) సంబంధముల కొరకు సంప్ర. ✆ 80746 35739 [B-1201781]

క్షయ నివారణలో ఏపీకి జాతీయ అవార్డులు

- ఒక స్వర్ణం, రెండు రజత, ఐదు కాంస్య పతకాలు
- ప్రధాని చేతుల మీదుగా అవార్డులు అందుకున్న అధికారులు



అవార్డులు అందుకున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు

సాక్షి, అమరావతి: క్షయ వ్యాధి నివారణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలకు జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయి. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారణాసిలో జరిగిన సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు అవార్డులను అందుకున్నట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశంలోని రాష్ట్రాలు, జిల్లాలను క్షయ రహితంగా తీర్చిదిద్దడంలో అధికారులు చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డులను ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 337 జిల్లాల్లో అమలు చేసిన కార్యక్రమంలో 18 జిల్లాలు స్వర్ణ పతకాలు, 28 జిల్లాలు రజత పతకాలు, 65 జిల్లాలు కాంస్య పతకాలను సొంతం చేసుకున్నాయని తెలిపారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఏలూరు జిల్లాకు స్వర్ణ పతకం, విశాఖపట్నం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలు రజత పతకాలను పొందాయని పేర్కొన్నారు. శ్రీకాకుళం, అనకాపల్లి, కాకినాడ, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలు కాంస్య పతకాలు అందుకున్నట్టు తెలిపారు. 2015–22 మధ్యకాలంలో క్షయ నివారణకు ఆయా జిల్లాల అధికార యంత్రాంగం పనితీరుకు గుర్తింపుగా అవార్డులను ప్రకటించినట్లు వివరించారు.

ఏపీ మద్యంపై తప్పుడు ప్రచారం

- సోషల్ మీడియాలో వస్తున్న క్లిప్పింగ్ దురుద్దేశపూరితం
- ఏపీ మద్యాన్ని ఏ రాష్ట్రానికీ ఎగుమతి చేయడంలేదు
- డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ కమిషనర్ వాసుదేవరెడ్డి

సాక్షి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే మద్యం బ్రాండ్లను తమిళనాడులో అమ్మకుండా ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ నిషేధించినట్లు సోషల్ మీడియాలో వస్తున్న క్లిప్పింగ్ పూర్తిగా అవాస్తవమని డిస్టిలరీస్ అండ్ బ్రూవరీస్ కమిషనర్, ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ డి.వాసుదేవరెడ్డి తెలిపారు. ఏపీలో తయారయ్యే మద్యం బ్రాండ్లు తమిళనాడు సహా ఏ రాష్ట్రానికీ ఎగుమతి అవడం లేదని శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. తమిళనాడుకి మద్యం ఎగుమతులే జరగనప్పుడు ఆ రాష్ట్రంలో ఏపీ మద్యాన్ని నిషేధించే అవకాశమే ఉండదని తెలిపారు. ప్రభుత్వంపై బురదజల్లే దురుద్దేశంతోనే ఈ క్లిప్పింగ్‌ను వాట్సాప్ గ్రూపుల్లో పెడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో తయారవుతున్న ఐఎంఎఫ్ఎల్, బీరు రాష్ట్రంలో మాత్రమే వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని డిస్టిలరీలు, బ్రూవరీల మద్యం ఉత్పత్తిపై ప్రభుత్వ కెమికల్ లేబొరేటరీ ఇచ్చిన రిపోర్టులు పరిశీలించిన తర్వాతే వాటిలో ఐఎంఎఫ్ఎల్ ఉత్పత్తికి అనుమతి ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. చెన్నై ఎస్‌జీఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఇచ్చిన కెమికల్ రిపోర్టు కేవలం వారి శాంపిల్స్‌ను పరీక్షించి ఇచ్చినవేనని, ఐఎస్ 4449 (విస్కీ), ఐఎస్ 4450 (బ్రాందీ)శాంపిల్స్‌ను ఆ సంస్థ పరీక్షించలేదని గతంలోనే తాము స్పష్టం చేసినట్లు తెలిపారు. ఏపీలో తయారయ్యే మద్యంపై జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమన్నారు.

అడ్డుకుంటే దండయాత్రే

- నేనో మూర్ఖుణ్ణి
- పాదయాత్రలో లోకేశ్

ఓడీ చెరువు (శ్రీసత్యసాయి):'సహకరిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే దండయాత్రే. భయం మా గుండెల్లో లేదు. ఎన్టీఆర్ దేవుడు. మన బాబు రాముడు. నేను మాత్రం మూర్ఖుణ్ణి' అని టీడీపీ నేత నారా లోకేశ్ అన్నారు. యువగళం పాదయాత్ర శనివారం శ్రీసత్యసాయి జిల్లా ఓడీ చెరువు మండలంలో కొనసాగింది. ఓడీ చెరువు బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడుతూ.. 'నాలుగు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం ద్వారా బాబు దెబ్బతో భయమేంటో జగన్‌రెడ్డికి సింపుల్‌గా చూపించాం. ఆయన్ను ప్రజలు నమ్మట్లేదు. కార్యకర్తలు, నాయకులు నమ్మట్లేదు. ఎమ్మెల్యేలు కూడా నమ్మట్లేదు. కుప్పంలో చెప్పా. నీ పతనం నెల్లూరు నుంచి ప్రారంభమవుతుందని చెప్పా. ప్రజలకు ఒక బటన్ నొక్కి 10 రూపాయలు వేస్తాడు. మరో బటన్‌నొక్కి వెయ్యి రూపాయలు ప్రజల నుంచి లాక్కుంటాడ'ని విమర్శలు గుప్పించారు. ఏడుసార్లు కరెంటు చార్జీలు పెంచారని, మూడుసార్లు ఆర్టీసీ చార్జీలు పెంచారని అన్నారు. రూ.వెయ్యి లభించే ట్రాక్టర్ ఇసుక రూ.5వేలకు పెంచారన్నారు. రైతు మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసి ఉరితాడు వేస్తున్నాడని ఆరోపించారు. చంద్రబాబు ప్రభుత్వం వస్తే సత్యసాయి జిల్లాను అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు.

● తెలంగాణ

సంజయ్‌కు మరోసారి సిట్ నోటీసులు

సాక్షి, హైదరాబాద్:బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను తమ ఎదుట విచారణకు హాజరుకావాలంటూ సిట్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఆదివారం ఉదయం 11 గంటలకు హిమాయత్‌నగర్‌లోని సిట్ ఆఫీసులో విచారణకు రావాలని 91 సీఆర్పీసీ కింద ఈ నోటీసులు ఇచ్చింది. 'లీకేజీలో నమ్మలేని నిజాలు'అంటూ ఇటీవల పత్రికా ప్రకటన (21న ప్రచురితమైన వార్త)లో సంజయ్ పేర్కొన్న అంశాలకు సంబంధించిన సమాచారాన్ని అందజేయాలని నోటీసులలో సూచించింది. ముఖ్యంగా జగిత్యాల జిల్లాలోని ఒకే మండలం నుంచి 50మందికిపైగా గ్రూప్–1 ప్రిలిమ్స్ క్వాలిఫై అయ్యారని.. ఓ చిన్న గ్రామంలో ఆరుగురు అర్హత సాధించారని సంజయ్ పేర్కొన్నట్టు గుర్తుచేసింది. అంతేగాకుండా బీఆర్ఎస్ నేతల కుమారులు, బంధువులు, వారివద్ద పనిచేసేవారు, నలుగురు సర్పంచ్‌ల కుమారులు, సింగిల్ విండో చైర్మన్ కుమారుడు, జెడ్పీటీసీ సహచరుడి కుమారుడు, ఓ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కుమారుడు కూడా పరీక్షల్లో క్వాలిఫై అయ్యారని సంజయ్ పేర్కొన్నారని.. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను అందించాలని సిట్ కోరింది.

● తెలంగాణ

తెలంగాణ, ఆంధ్రా సబ్‌ఏరియా జీఓసీగా రాకేశ్

సాక్షి, హైదరాబాద్ : తెలంగాణ, ఆంధ్రా సబ్ ఏరియా (టీఏఎస్ఏ) జనరల్ ఆఫీసర్ గ్రూప్ కమాండింగ్ (జీఓసీ) మేజర్ జనరల్ రాకేశ్ మనోచ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సికింద్రాబాద్‌లోని జీఓసీ కార్యాలయంలో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థి అయిన రాకేశ్ 1989లో భారత సైన్యంలో చేరారు. వెల్లింగ్టన్ డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీ నుంచి గ్రాడ్యుయేషన్ పొందారు. గోవాలో నావల్ హయ్యర్ కమాండ్ కోర్స్‌ను పూర్తి చేసి..కశ్మీర్ వ్యాలీ విధి నిర్వహణలో ఉన్నప్పుడు పలు కీలకమైన ఆపరేషన్స్‌లోనూ ఆయన భాగస్వామి అయ్యారు. రాష్ట్రీయ రైఫిల్స్‌లో పని చేస్తున్నప్పుడు ఉత్తమ సేవలకు గానూ ఆర్మీ చీఫ్ స్టాఫ్ కమాండేషన్ కార్డ్ గ్యాలంటరీ, సేవా, విశిష్ట సేవా పతకాలను సైతం పొందారు.

ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో

- ఎల్బీనగర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్

వనస్థలిపురం (హైదరాబాద్): 'తెలంగాణలో మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే. అధికారంలోకి వచ్చిన వెంటనే మెట్రోరైల్ సేవలను ఎల్బీనగర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు విస్తరిస్తాం. నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు మెట్రోకు అనుసంధానిస్తాం. అంతేకాదు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు మెట్రోరైల్‌ను నిర్మిస్తాం'అని మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కె.తారకరామారావు ప్రకటించారు. శనివారం ఆయన ఎల్బీనగర్ చౌరస్తా నుంచి విజయవాడ వైపు వెళ్లే మార్గంలో నిర్మించిన భారీ ఫ్లైఓవర్‌ను స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. తర్వాత మాట్లాడారు. హైదరాబాద్‌లో వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి ప్రోగ్రామ్ (ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా రూ.658 కోట్లతో 12 ప్రాజెక్టులు చేపడితే.. ఇప్పటివరకు తొమ్మిది ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నామని కేటీఆర్ చెప్పారు. బైరామల్‌గూడలో పెండింగ్‌లో ఉన్న మూడు ప్రాజెక్టులను కూడా సెప్టెంబర్‌లోపు పూర్తి చేస్తామని.. ఆ తర్వాతే ఎన్నికలకు వెళతామని పేర్కొన్నారు. గతంలో ఎల్బీనగర్ చౌరస్తా దాటాలంటే కనీసం పది పదిహేను నిమిషాలు పట్టేదని.. ఇప్పుడా సమస్య తీరిందని చెప్పారు. ఎల్బీ నగర్ జంక్షన్‌కు తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి పేరు పెడతామని.. ఫ్లైఓవర్‌కు మాల్ మైసమ్మ పేరు పెడతామని కేటీఆర్ ప్రకటించారు.

క్లుప్తంగా...

వ్యోమగాముల గదికి ఎయిర్ డ్రాప్ పరీక్ష విజయవంతం

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): వచ్చే ఏడాది నిర్వహించనున్న మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించిన క్రూ మాడ్యూల్ కు(వ్యోమగాముల గది) షార్ నుంచి ఎయిర్ డ్రాప్ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు ఇస్రో శనివారం తెలియజేసింది. గత నెలలో కేరళలోని కొచ్చిలో ఇస్రో, భారత నేవీ సంయుక్తంగా క్రూ మాడ్యూల్ రికవరీ ఆపరేషన్‌ను కూడా విజయవంతంగా నిర్వహించాయి. వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లి.. తిరిగి సురక్షితంగా భూమికి తీసుకురావడం చాలా ముఖ్య విషయమైనందున.. ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇస్రో చైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఇస్రో తయారు చేసిన వ్యోమగాముల గదిని హెలికాప్టర్ ద్వారా 4 కిలోమీటర్ల పైకి తీసుకెళ్లి ఎయిర్ డ్రాప్ పరీక్షను విజయవంతంగా నిర్వహించారు.

జెనీవా అసెంబ్లీకి రాజమహేంద్రవరం వాసి పోటీ



ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్విట్జర్లాండ్‌లోని జెనీవా స్టేట్ గ్రాండ్ కౌన్సిల్‌కు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన నటుడు, గాయకుడు జిత్‌మోహన్‌మిత్ర కుమారుడు శ్రీపాద ఫణి శాస్త్రి పోటీ చేస్తున్నారు. ఆ దేశంలో ఎన్నికల బరిలో నిలిచిన మొదటి భారతీయుడిగా ఫణి ఇప్పటికే చరిత్ర సృష్టించారు. ఏప్రిల్ 2న పోలింగ్ జరగనుంది. వంద స్థానాలు ఉన్న జెనీవా అసెంబ్లీకి 690 మంది పోటీ పడుతున్నారు. 12 పార్టీల అభ్యర్థులు బరిలో దిగారు. జెనీవాలో ప్రధాన రాజకీయ పార్టీలలో ఒకటైన గ్రీన్ పార్టీ తరఫున ఫణి రంగంలో నిలిచారు. ఫణి మొత్తం 4,80,000 ఓట్లలో మెజారిటీ ప్రజల మద్దతు పొందవలసివుంది. అక్కడ 70 శాతం ఓటర్లు ప్రవాసీలే కావడం విశేషం. వీరిలో 30 శాతం పైగా పోర్చుగల్ దేశస్తులు. భారతీయ ఓటర్లు 2,500 మంది మాత్రమే. స్విట్జర్లాండ్‌లో 165 దేశాలకు చెందిన ప్రవాసీలు నివసిస్తున్నారు. యునైటెడ్ నేషన్స్ ఏజెన్సీలో చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఫణి గత 20 సంవత్సరాలుగా స్విట్జర్లాండ్‌లో ఉంటున్నారు. ప్రవాసీల సంక్షేమం, వారి ప్రయోజనాల పరిరక్షణ ప్రధాన అజెండాగా ఫణి ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు.

వ్యవస్థలు రాజ్యాంగ స్ఫూర్తికి లోబడే పనిచేయాలి

- మహిళా రక్షణ, సాధికారత మరింత మెరుగవ్వాలి
- రాయదుర్గం పర్యటనలో హైకోర్టు న్యాయమూర్తులు



దివ్యాంగులతో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు

రాయదుర్గం: పార్లమెంటు, సుప్రీంకోర్టు ఇలా ఏ వ్యవస్థ అయినా, ఏ రంగమైనా రాజ్యాంగ స్ఫూర్తికి లోబడే నడుచుకోవాల్సి ఉంటుందని ఏపీ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆకుల వెంకటశేష సాయి, జస్టిస్ దొనాడి రమేష్, జస్టిస్ శ్యామ్‌సుందర్ స్పష్టం చేశారు. శనివారం అనంతపురం జిల్లా రాయదుర్గంలో వారు పర్యటించి వివిధ కార్యక్రమాలకు హాజరయ్యారు. న్యాయ విజ్ఞాన సదస్సులో జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం తన దృష్టిలో భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాంటి పవిత్ర గ్రంథమన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. మహిళా రక్షణ, సాధికారత వంటి అంశాల్లో మరింత పురోగతి అవసరమన్నారు. జస్టిస్ దొనాడి రమేష్ మాట్లాడుతూ 'పోక్సో' చట్టం పిల్లలకు రక్షణ కవచం అన్నారు. ఆడ పిల్లలను బరువుగా భావించకుండా బాధ్యతగా పెంచాలని, ఇంటి నుంచే వారి పట్ల మార్పు కనిపించాలని జస్టిస్ శ్యామ్‌సుందర్ చెప్పారు. కార్యక్రమంలో ఏపీ లీగల్‌సెల్ అథారిటీ సభ్య కార్యదర్శి ఎం.బబిత, జిల్లా జడ్జి జి.శ్రీనివాస్, జేసీ కేతన్‌గార్గ్, ఎస్పీ ఫక్కీరప్ప పాల్గొన్నారు.

కుడి జల విద్యుత్ కేంద్రానికి 40 ఏళ్లు

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ కుడి కాలువ జల విద్యుత్ కేంద్రానికి ఈ ఏడాది ఫిబ్రవరి 25 నాటికి 40 ఏళ్లు పూర్తయ్యిందని ఏపీ జెన్‌కో ఎండీ శ్రీధర్ అన్నారు. శనివారం కుడి విద్యుత్ కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ ఏడాది ఈ జల విద్యుత్ కేంద్రం ద్వారా అత్యధికంగా 295.58 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్టు తెలిపారు. 2006–07లో 283.512 ఎంయూ విద్యుదుత్పత్తిని అధిగమించి విద్యుదుత్పత్తి చేసినందుకు ఇంజనీర్లను, సిబ్బందిని అభినందించారు. పలు విభాగాల్లో రిటైరైన సిబ్బందిని సత్కరించారు. కుడి జల విద్యుత్ కేంద్రంలో 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ లేబర్‌కు జీతాలు పెంచాలని 327 యూనియన్ ఆధ్వర్యంలో ఎండీకి వినతి పత్రమిచ్చారు.

కోవిడ్‌పై తాజా మార్గదర్శకాలు

దేశవ్యాప్తంగా క్రమంగా పెరుగుతున్న కోవిడ్-19 కేసులు

- రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ
- జాగ్రత్తలపై ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ
- కోవిడ్ నిబంధనల అమలుకు చర్యలు తీసుకోవాలని స్పష్టీకరణ



సాక్షి, హైదరాబాద్: కోవిడ్-19 కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా చాలా చోట్ల వైరల్ ఫీవర్లు, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ఇదే సమయంలో కోవిడ్-19 పరీక్షల్లో పాజిటివిటీ రేటు సైతం వేగంగా పెరుగుతున్నట్లు గుర్తించిన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, రాష్ట్రాలకు జాగ్రత్త చర్యలను సూచిస్తూ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఇన్‌ఫ్లూయంజా లైక్ ఇల్‌నెస్ (ఐఎల్ఐ), సివియర్ అక్యూట్ రెస్పిరేటరీ ఇల్‌నెస్ (ఎస్ఏఆర్ఐ) సమస్యలపై ఇదివరకే రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తం చేయగా.. ప్రస్తుతం కోవిడ్-19 కేసుల దృష్ట్యా జాగ్రత్త చర్యలను పాటించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు వివిధ అంశాలపై తీసుకోవాల్సిన చర్యలను వివరిస్తూ కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి రాజేశ్ భూషణ్, ఐసీఎంఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ భల్ దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.

అలసత్వం వద్దు..

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కోవిడ్-19 కేసుల నమోదు వేగంగా పెరుగుతోంది. కేరళలో 26.4 శాతం, మహారాష్ట్రలో 21.7 శాతం, గుజరాత్‌లో 13.9 శాతం, కర్ణాటకలో 8.6 శాతం, తమిళనాడులో 6.3 శాతం కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఏమాత్రం అలసత్వంగా ఉండవద్దని కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ దిశగా టెస్టింగ్, ట్రాకింగ్, ట్రీట్మెంట్, వ్యాక్సినేషన్‌లను వేగవంతం చేయాలని స్పష్టం చేసింది. పరీక్షలను పెద్ద ఎత్తున పెంచుతూ కోవిడ్-19 జాగ్రత్తలను పాటించేలా చేయాలని, కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. కేసుల సంఖ్య పెరిగి ప్రమాదానికి దారితీయకుండా ముందస్తు జాగ్రత్తలు అవసరమని కేంద్రం వివరించింది. ఇదే సమయంలో అక్యూట్ రెస్పిరేటరీ ఇల్‌నెస్, ఇన్‌ఫ్లుయాంజా కేసులపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించింది. దేశంలో ఈ తరహా కేసులు జనవరి నుంచి మార్చి చివరి వరకు, ఆగస్టు నుంచి అక్టోబర్ వరకు కనిపిస్తాయని, ఈ నేపథ్యంలో అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తు చేసింది.

ఆస్పత్రుల్లో ఏర్పాట్లు..

ఎలాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకునే విధంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచాలని, వైద్య పరికరాల పనితీరును సరిచూసుకోవాలని తెలిపింది. అలాగే ఆక్సిజన్ వసతులను పునఃసమీక్షించుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేసింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు అన్ని రకాల ఆస్పత్రులను సన్నద్ధం చేయాలని ఆదేశించింది. ఐసీయూ పడకలు, ఆక్సిజన్ పడకల తీరును నిరంతరం పరిశీలించాలని, ఆస్పత్రుల వారీగా సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా ఈనెల 27న కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి..

- కోవిడ్-19ను అరికట్టేందుకు ప్రజలు అన్ని రకాల జాగ్రత్త చర్యలు పాటించేలా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశించింది.
- వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మాస్కు ధరించాలని, క్రమం తప్పకుండా చేతులు శుభ్రపర్చుకోవాలని, శానిటైజర్ వినియోగించాలని సూచించింది.
- దీర్ఘకాలిక వ్యాధులున్న వారు వీలైనంత తక్కువగా బయటకు వెళ్లాలని స్పష్టం చేసింది.
- వైద్యులు, పారామెడిక్స్, ఇతర ఆరోగ్య సంరక్షణ సిబ్బంది మాస్కులు ధరించాలని స్పష్టం చేసింది.
- రద్దీగా ఉండే ప్రాంతాల్లో, క్లోజ్డ్ సెట్టింగులున్న చోటఉండాల్సిన వారు తప్పకుండా మాస్కులు ధరించాలి
- తుమ్మేటప్పుడు, దగ్గుతున్నప్పుడు ముక్కు, నోరు కప్పకోవడానికి రుమాలు అందుబాటులో ఉంచుకోవాలి
- బయటకు వెళ్లిన ప్రతి ఒక్కరు తరచుగా చేతులు శుభ్రపర్చుకోవాలి
- బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడాన్ని నిషేధించాలి
- కోవిడ్-19 నిర్ధారణ పరీక్షలను వీలైనంత ఎక్కువ సంఖ్యలో చేయాలి. లక్షణాలను గుర్తిస్తే వెంటనే ముందస్తు చర్యలకు ఉపక్రమించాలి

రోళ్లపాడులో తోడేళ్లు



- అభయారణ్యంలో రెండు తోడేళ్ల కుటుంబాలు
- కృష్ణ జింకలతో సహవాసం చేస్తున్నట్టు గుర్తింపు
- అంతరించిపోతున్న తరుణంలో కనిపించిన 'ఇండియన్ ఊల్ఫ్'
- వీటి జాడ కనిపించడంతో పర్యావరణ ప్రేమికుల్లో కొత్త ఆశలు

ఆత్మకూరు రూరల్ (నంద్యాల): 'ఇండియన్ ఊల్ఫ్'గా చెప్పుకునే తోడేళ్ల జనాభా దేశవ్యాప్తంగా మూడు వేల వరకు ఉండొచ్చని అటవీ శాఖ అంచనా. నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలోని రోళ్లపాడు పక్షుల అభయారణ్యంలోనూ తోడేళ్లు ఒకప్పుడు గణనీయంగానే ఉండేవి. కొన్నేళ్ల క్రితం వీటి ఉనికి ఇక్కడ పూర్తిగా కనుమరుగైంది. అనూహ్యంగా ఈ ఏడాది జనవరిలో అభయారణ్యంలో ఒక అధికారికి తోడేలు కనిపించగా.. అటవీ శాఖ అధికారులు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. ఆ తరువాత వాటి ఉనికిపై ప్రత్యేక దృష్టి సారించగా.. రెండు తోడేళ్ల కుటుంబాలు ఇక్కడి అభయారణ్యంలో సంచరిస్తున్నట్టు నిర్ధారణకు వచ్చారు. తోడేళ్ల సంఘ జీవనానికి పెట్టింది పేరు. ఇవి ప్రత్యేకమైన గుంపులుగా నివసిస్తాయి. ఈ గుంపును 'ప్యాక్' అంటారు. ఒక ప్యాక్‌లో 8 వరకు తోడేళ్లు ఉంటాయి.

దేశంలో 10 తోడేళ్ల అభయారణ్యాలు

అంతరించిపోతున్న తోడేళ్లను సంరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాల్లో 10 అభయారణ్యాలను ఏర్పాటు చేసింది. రాజస్థాన్‌లో కైలాదేవి అభయారణ్యం, కుంబాల్ ఘర్ అభయారణ్యం, తోడ్ ఘర్ రోలి అభయారణ్యం, మౌంట్ ఆబు అభయారణ్యం, గుజరాత్‌లోని బ్లాక్ బక్ అభయారణ్యం, కఛ్ బస్టర్డ్ అభయారణ్యం, నారాయణ్ సరోవర్ అభయారణ్యం, శూల్ పాణేశ్వర్ అభయారణ్యం, కర్ణాటకలోని రాణి బెన్నూర్ బ్లాక్ బక్ అభయారణ్యం, మహారాష్ట్రలోని రెహె కురి బ్లాక్ బక్ అభయారణ్యాలలో తోడేళ్లను సంరక్షిస్తున్నారు.

తోడేళ్ల ఉనికిని ఇటీవల గుర్తించాం



రోళ్లపాడు బట్టమేక పక్షుల అభయారణ్యంలో తోడేళ్ల ఉనికిని ఇటీవల గుర్తించాం. ఒకప్పుడు ఈ అభయారణ్యం పరిధిలో విస్తారంగా కనిపించిన ఇండియన్ ఊల్ఫ్ తదనంతరం అదృశ్యమైంది. అనూహ్యంగా ఇటీవల మాకు తోడేళ్లు కనిపించడం సంతోషదాయకం. రెండు ప్యాక్‌ల తోడేళ్లు రోళ్లపాడులో ఉండవచ్చని అంచనా.

– అలాన్ చోంగ్ టెరాన్, డీడీ, ప్రాజెక్ట్ టైగర్, ఆత్మకూరు

బట్టమేక పక్షుల అభయారణ్యంలో..

ఏపీలో తోడేళ్ల సంరక్షణకు ప్రత్యేకించి అభయారణ్యాలు ఏర్పాటు చేయనప్పటికీ బట్టమేక పక్షుల సంరక్షణకు ఏర్పాటు చేసిన రోళ్లపాడు అభయారణ్యంలో కృష్ణజింకలతో కలసి తోడేళ్లు సహవాసం చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. తోడేళ్లు తన సహజ జాతి మాంసాహార జంతువులైన హైనాలు, నక్కల తరహాలో వేరే జంతువులు వేటాడి తినగా మిగిలిన మాంసాన్ని తినే జీవులు కావు. ఇవి తమ ఆహారాన్ని స్వయంగా వేటాడి సంపాదించుకుంటాయి. తమకు అందుబాటులో ఉండే కృష్ణ జింకలు, సమీప గ్రామాల్లో ఉండే మేకలు, గొర్రెలను ఇవి వేటాడుతుంటాయి.

నేడు జీఎస్ఎల్‌వీ మార్క్3-ఎం3 ప్రయోగం

- ఉదయం 9 గంటలకు 36 ఉపగ్రహాలతో నింగిలోకి దూసుకెళ్లనున్న రాకెట్
- కొనసాగుతున్న కౌంట్‌డౌన్ ప్రక్రియ

సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా): తిరుపతి జిల్లా సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్(షార్)లోని రెండో ప్రయోగ వేదిక నుంచి ఆదివారం జీఎస్ఎల్‌వీ మార్క్3–ఎం3(ఎల్‌వీఎం3–ఎం3) రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఇందుకోసం ఇస్రో అధికారులు శనివారం ఉదయం 8.30 గంటలకు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించారు. 24.30 గంటల కౌంట్‌డౌన్ అనంతరం ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రయోగాన్ని నిర్వహించేందుకు సిద్ధం చేశారు. కౌంట్‌డౌన్ ప్రక్రియలో భాగంగా శనివారం ఉదయం నుంచే రెండో దశలో 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రియను చేపట్టారు. ఆదివారం ఉదయానికి రాకెట్‌లోని అన్ని వ్యవస్థలను అప్రమత్తం చేసి ప్రయోగాన్ని నిర్వహించనున్నారు. ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకుని ప్రయోగంపై సమీక్షించారు. ఆయన ఆధ్వర్యంలోనే శనివారం కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఈ ప్రయోగం ద్వారా యూకేకు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేట్ లిమిటెడ్ కంపెనీ, భారత్‌కు చెందిన భారతి ఎంటర్‌ప్రైజెస్ సంయుక్తంగా వన్‌వెబ్ ఇండియా–2 పేరుతో రూపొందించిన 5,805 కిలోల బరువు కలిగిన 36 ఉపగ్రహాలను భూమికి 450 కిలోమీటర్ల ఎత్తులోని లియో ఆర్బిట్‌లో 87.4 డిగ్రీల వంపులో వృత్తాకార కక్ష్యలోకి ప్రవేశపెడతారు. ప్రయోగాన్ని 19.7 నిమిషాల్లో పూర్తి చేయనున్నారు. నాలుగేసి ఉపగ్రహాల చొప్పున.. 9 విడతలుగా కక్ష్యలో ప్రవేశపెట్టనున్నారు. పూర్తి స్థాయి వాణిజ్యపరంగా న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్ కలిసి వన్‌వెబ్ పేరుతో చేస్తున్న రెండో ప్రయోగమిది.

జి–20 సదస్సుతో విశాఖకు ప్రపంచ గుర్తింపు

- దేశం గర్వించేలా సదస్సు నిర్వహించాలి
- సదస్సు నిర్వహణపై మంత్రుల సమీక్ష
- 28వ తేదీ సాయంత్రం సీఎం జగన్ ప్రసంగం: మంత్రి రజిని
- సదస్సుకు ఏర్పాట్లు పూర్తి : మంత్రి అమర్‌నాథ్



మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, చిత్రంలో మంత్రులు ఆదిమూలపు, గుడివాడ

మహారాణిపేట (విశాఖ దక్షిణ): ఈ నెల 28 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే జి–20 సదస్సు ద్వారా విశాఖ నగరానికి మరోసారి ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజిని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ మరింత పెంచేలా, దేశం గర్వించేలా ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్ అనే థీమ్‌తో ఈ నెల 28, 29, 30వ తేదీల్లో జరిగే జి–20 సదస్సు ఏర్పాట్లపై రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, ఆదిమూలపు సురేష్‌తో కలిసి జిల్లా మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 'జి–20 సదస్సుకు 40 దేశాల నుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నారు. 28వ తేదీన రాడిసన్ బ్లూ హోటల్లో బ్రేక్‌ఫాస్టు తర్వాత హోటల్లోని కన్వెన్షన్ హాలులో ప్రధాన సమావేశం జరుగుతుంది. అనంతరం మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 6.30 వరకు మూడు రకాల సమావేశాలు జరుగుతాయి. రాత్రి 7.30 నుంచి 9.30 వరకు అదే హోటల్ సమీపంలోని బీచ్‌లో డిన్నర్ ఉంటుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రసంగిస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి' అని మంత్రి రజని వివరించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని కాబోయే విశాఖ నగరం అభివృద్ధి మీద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. జి–20 సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మాగుంట రాఘవ బెయిల్ పిటిషన్ తీర్పు రిజర్వ్

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం విధానం కుంభకోణం వ్యవహారంలో అరెస్టైన మాగుంట రాఘవ బెయిల్ పిటిషన్‌పై రౌస్ ఎవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. ఏప్రిల్ 6న బెయిల్ పిటిషన్‌పై తీర్పు వెల్లడిస్తామని ధర్మాసనం తెలిపింది. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న రాఘవ.. ఢిల్లీ మద్యం విధానం కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కాగా బెయిల్ పిటిషన్‌పై ఈడీ తన వాదనలు వినిపించగా.. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ నాగ్‌పాల్ తీర్పును రిజర్వ్ చేశారు.

సంసద్ రత్న అవార్డు అందుకున్న విజయసాయిరెడ్డి



అవార్డు అందుకుంటున్న ఎంపీ విజయసాయిరెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: రవాణా, సాంస్కృతిక, పర్యాటక శాఖల స్టాండింగ్ కమిటీ అత్యుత్తమ పనితీరుతో 'సంసద్ రత్న' అవార్డుకు ఎంపికవ్వగా.. కమిటీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి శనివారం ఆ అవార్డును అందుకున్నారు. ఢిల్లీలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ నుంచి విజయసాయిరెడ్డి, కమిటీ మాజీ చైర్మన్ టీజీ వెంకటేశ్ దీనిని స్వీకరించారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ.. విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లో బాగా పని చేస్తున్నారని అభినందించారు. ప్రతి అంశానికి సంబంధించి కేంద్రానికి అనేక ప్రశ్నలు వేస్తున్నారని.. తాను కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కూడా విజయసాయిరెడ్డి పనితీరును గమనించానని చెప్పారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. సంసద్ రత్న అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్టాండింగ్ కమిటీలో ప్రతి అంశంపైనా లోతైన చర్చ జరుగుతోందని.. అన్ని పార్టీల ఎంపీలు ఇందులో పాల్గొంటున్నారని తెలిపారు. గతంలో కామర్స్ కమిటీ చేసిన సిఫార్సులను 95% కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. రాష్ట్రాల్లో కూడా స్టాండింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో గందరగోళం వల్ల బిల్లులపై సరైన చర్చ జరగదని ప్రజలు భావిస్తారని.. కానీ స్టాండింగ్ కమిటీల్లో అధికార, విపక్ష ఎంపీలు అన్ని అంశాలనూ చర్చిస్తారని తెలిపారు.

బలహీనపడిన ఆవర్తనం

రాయలసీమలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



సాక్షి, విశాఖపట్నం: రాయలసీమ, పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉపరితల ఆవర్తనం శనివారం బలహీనపడింది. కాగా, ఉపరితల ద్రోణి బీహార్ నుంచి దక్షిణ కర్ణాటక మీదుగా జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, విదర్భ, తెలంగాణ, ఉత్తర కర్ణాటక మీదుగా సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఒకట్రెండు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం భీమసింగి (అల్లూరి సీతారామరాజు)లో 5.2 సెం.మీ., నాగులవరం (ప్రకాశం) 4.8, చీడికాడ (అనకాపల్లి) 4.4, ఉత్తరకంచి (కాకినాడ) 3.3, కంటకాపల్లి (విజయనగరం)లో 3 సెం.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

శనివారం రాయలసీమలోని నంద్యాలలో 41 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇది సాధారణంకంటే 2 డిగ్రీలు అధికం. ఈ సీజన్‌లో రాష్ట్రంలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం విశేషం. అనంతపురంలో 40, వైఎస్సార్, ఉప్పలూరు (తిరుపతి జిల్లా)ల్లో 39 డిగ్రీల చొప్పున పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్రల్లో సాధారణ ఉష్ణోగ్రతలే రికార్డవుతున్నాయి. నెలాఖరు వరకు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగుతుందని విశాఖలోని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు 'సాక్షి'కి చెప్పారు.

వివేకా పీఏ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు



జమ్మలమడుగు కోర్టుకు వచ్చిన గజ్జల స్వాతి, తదితరులు

పులివెందుల/జమ్మలమడుగు రూరల్: మాజీ మంత్రి వైఎస్ వివేకా పీఏ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్‌ను పులివెందుల మేజిస్ట్రేట్ కోర్టు శనివారం రికార్డు చేసింది. వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి భార్య తులశమ్మ గతేడాది ఫిబ్రవరిలో కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణలో సీబీఐ పలు అంశాలను పరిగణనలోకి తీసుకోలేదని ఆమె కోర్టు దృష్టికి తెచ్చారు. వివేకా హత్యకు ఆర్థిక అంశాలు, కుటుంబ తగాదాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో తన భర్తను కుట్రపూరితంగా ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. వివేకాకు షమీమ్ అనే మహిళతో రెండవ వివాహం జరిగిందని, వారికి ఒక కుమారుడు కూడా ఉన్నాడని.. అందువల్లే ఆ కుటుంబంలో విభేదాలు ఏర్పడ్డాయని తెలిపారు. వివేకా అల్లుడు రాజశేఖరరెడ్డి, బావమరిది శివప్రకాష్‌రెడ్డితో పాటు కొమ్మా పరమేశ్వరరెడ్డి, బీటెక్ రవి, రాజేశ్వరరెడ్డి, నీరుగట్టు ప్రసాద్‌లను కూడా సీబీఐ విచారించేలా ఆదేశాలివ్వాలని తులశమ్మ కోరారు. గతేడాది నవంబర్ 25న పులివెందుల మేజిస్ట్రేట్ కోర్టు తులశమ్మ వాంగ్మూలాన్ని రికార్డు చేసింది. మళ్లీ ఇప్పుడు ఆ పిటిషన్‌కు సంబంధించి.. ఓ సాక్షిగా కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్‌ను శనివారం రికార్డు చేసింది. విచారణను ఏప్రిల్ 15కి వాయిదా వేసింది.

బెదిరించిన కేసులో వాంగ్మూలం

వివేకా హత్య కేసులో నిందితుడు గజ్జల ఉమాశంకర్‌రెడ్డి భార్య గజ్జల స్వాతి, తల్లి కాంతమ్మ, సోదరుడు జగదీశ్వరరెడ్డి శనివారం జమ్మలమడుగులోని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎదుట వాంగ్మూలమిచ్చారు. కసనూరుకు చెందిన కొమ్మా పరమేశ్వరరెడ్డి, కుమారుడు సునీల్‌రెడ్డి.. దౌర్జన్యంగా తమ ఇంట్లోకి వచ్చి హత్యాయత్నం చేశారని స్వాతి చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఇటీవల కేసు నమోదు చేశారు. దీనికి సంబంధించి ఈ నెల 7న ఇద్దరు నిందితులను జమ్మలమడుగు కోర్టుకు తీసుకురాగా జడ్జి 14 రోజులు రిమాండ్ విధించారు.

తెలంగాణ

ఆకలైతుందా.. తినేసిపో!

గ్రేటర్‌లో హోటళ్లు, రెస్టారెంట్లకు వెరైటీ పేర్లు.. రుచిని తెలిపేలా కొందరు.. వింతగొలిపే పేర్లతో మరికొందరు

అక్షరాలు, అంకెల పేర్లతోనూ ఆకట్టుకుంటున్న వైనం.. థీమ్ బేస్డ్ రెస్టారెంట్ల వైపూ నిర్వాహకుల మొగ్గు



సాక్షి, హైదరాబాద్: రెస్టారెంట్‌ల వ్యాపారంలోకి దిగుతున్న వారు.. భోజన ప్రియుల్ని, ఇంట్లో వంటకు విరామం ఇచ్చి వెరైటీగా హోటల్లో తిందామనుకుని వచ్చే వారిని ఆకర్షించేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా రోజూ ఉపయోగించే పదాలు, వాక్యాలు కూడా రెస్టారెంట్ల పేర్లుగా మారిపోతున్నాయి. వీటిల్లో కొన్ని నవ్వు పుట్టించే పేర్లు ఉంటున్నాయి.

ఉడిపి, విలాస్, మిలటరీ స్థానంలో..

గతంలో చాలా హోటళ్లకు అన్నపూర్ణ, అజంతా లాంటి సాధారణ పేర్ల తర్వాత ఉడిపి అనో, విలాస్ అనో, మిలటరీ హోటల్ అనో ఉండేది. దేవుళ్లు, కుటుంబసభ్యులు, పిల్లలు, పెద్దల పేర్లు, ఇంటిపేర్లు కలిసొచ్చేలా పెట్టేవారు.మిల టరీ హోటల్ అనగానే మాంసాహార భోజనం లభిస్తుందని తెలిసిపోయేది. ఇప్పుడలాంటి పేర్లకు చాలావరకు కాలం చెల్లింది. కొత్త, వింతైన, సరదా పేర్లదే హవా. రాష్ట్రంలో కొత్తగా పుట్టుకొచ్చే చాలావరకు రెస్టారెంట్లకు ఈ తరహా పేర్లనే పెడుతున్నా, రాజధాని నగరంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న రెస్టారెంట్లకు ఒకరితో మరొకరు పోటీ పడుతూ, వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ రకరకాల, చిత్రవిచిత్రమైన పేర్లు పెడుతున్నారు.

ఆహా.. ఏమి పేర్లు..

వివాహ భోజనంబు (సికింద్రాబాద్, బంజారాహిల్స్), వియ్యాలవారి విందు (కొత్తపేట్), అద్భుత: (దిల్‌సుఖ్‌నగర్), తినేసిపో (కొంపల్లి), తిన్నంత భోజనం (ఉప్పల్, సికింద్రాబాద్), దా–తిను (హఫీజ్‌పేట), పొట్ట నింపు (గుండ్ల పోచంపల్లి), కడుపు నిండా (ఉప్పల్), భలే బంతి భోజనం (మియాపూర్), రా బావా తిని చూడు (కూకట్‌పల్లి), సెకండ్ వైఫ్, పందెం కోడి (వెంగళరావునగర్), అంతేరా (జూబ్లీహిల్స్), ఆకలైతుందా?.. పంచభక్ష్య (కూకట్‌పల్లి), మాయా బజార్ (కార్ఖానా), పందెం కోడి (వెంగళరావునగర్), చందమామ (మాదాపూర్), విలేజ్ వంటకాలు, ఆహా (షేక్‌పేట), పాకశాల (కూకట్‌పల్లి), విస్తరాకు, అరిటాకు భోజనం (అమీర్‌పేట), సుబ్బయ్య గారి హోటల్ (చాలాచోట్ల ఉంది), ఘుమఘుమలు (మాదాపూర్).

అన్ని రుచులూ ఇక్కడే..

ఉప్పుకారం (కొండాపూర్), పెప్పర్ అండ్ సాల్ట్ (షేక్‌పేట్), సిల్వర్ సాల్ట్ (బంజారాహిల్స్), సాల్ట్ అండ్ పెప్పర్ (లక్డీకాపూల్), టామరిండ్ ట్రీ (చింతచెట్టు (సికింద్రాబాద్), టామరిండ్ (మణికొండ), తెలుగింటి రుచులు (కూకట్‌పల్లి), రాజుగారి రుచులు (కొత్తగూడ), గోదావరి రుచులు (జూబ్లీహిల్స్), నెల్లూరు రుచులు (మోతీనగర్), రాయలవారి రుచులు (యూసుఫ్‌గూడ), కోనసీమ వంటిల్లు (కూకట్‌పల్లి), కృష్ణపట్నం (బంజారాహిల్స్), సింప్లీ సౌత్ (జూబ్లీహిల్స్), సింప్లీ తెలంగాణ (కొత్తపేట్), మా పల్లె వంటకాలు (గచ్చిబౌలి).

వంటకాలనూ వదలకుండా..

కోడికూర-చిట్టిగారె (జూబ్లీహిల్స్, కొండాపూర్), దిబ్బరొట్టి (మణికొండ), రాజుగారి పులావ్, పొట్లం పులావ్ (శ్రీనగర్ కాలనీ), పకోడా పాపారావు (కేపీహెచ్‌బీ ఫేజ్1), ఉలవచారు (జూబ్లీహిల్స్), ముద్దపప్పు ఆవకాయ అండ్ మోర్ (గచ్చిబౌలి), నెల్లూరు పెద్దారెడ్డి చేపల పులుసు (కేపీహెచ్‌బీ, మణికొండ), పంచెకట్టు దోశ (ప్రగతినగర్), పులిహోరాస్ (మణికొండ), బిరియానీ వాలా, బిర్యానీ హౌస్ (బంజారాహిల్స్).

అక్షరాలు, నంబర్లు..

మండీ 36 (జూబ్లీహిల్స్), 1980 మిలటరీ హోటల్ (మణికొండ, సైనిక్‌పురి), అంగారా 5 (బంజారాహిల్స్), శ్యాల 95ఏ (మాదాపూర్), వై2కే (పంజగుట్ట), ఎస్ గ్రాండ్ (కార్ఖానా), ఎం గ్రాండ్ (వనస్థలిపురం), బీ ప్లేస్ (అయ్యప్ప సొసైటీ).

థీమ్‌తో ఫామ్‌లోకి..

కొందరు నిర్వాహకులు థీమ్/కాన్సెప్ట్ బేస్డ్ రెస్టారెంట్లు ఏర్పాటు చేస్తూ భోజనప్రియుల్ని ఆకర్షిస్తున్నారు. రైలు, గుహలు, అడవులు, పల్లె వాతావరణం, జైళ్లు, బీచ్ ఆధారంగా చేసుకుని రెస్టారెంట్లు వెలుస్తుండటం గమనార్హం. గుహను తలపించేలా ఏర్పాటు చేసిన గుఫా ఓ్రీస్ (బషీర్‌బాగ్), అడవి వాతావరణాన్ని తలపించేలా ఏర్పాటు చేసిన మారేడుమిల్లి (గచ్చిబౌలి), జైలును గుర్తుకుతెచ్చే జైల్ మండి (చాలాచోట్ల ఉంది).. ఖైదీ కిచెన్ (బంజారాహిల్స్), రైల్లో ఉన్నట్టుగా ఉండే జర్నీ 1853 (బంజారాహిల్స్) ఈ కోవలోనివే. ఇక బొమ్మ రైలు మీద భోజనం రావడం (ప్లాట్‌ఫామ్ 65), రోబో ఆహారం సర్వ్ చేయడం (రోబో కిచెన్, జూబ్లీహిల్స్) లాంటి ప్రత్యేకతలతో కూడిన రెస్టారెంట్లు కూడా వెలిశాయి.

Published and printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published from Vishnu Motor Plaza, 2nd Floor, 31-A, Jawaharlal Nehru Road, Ekkattuthangal, Chennai -600 032 and Printed Jagati Publications Limited, Survey No.172, Vegata Village, Jadigenalhalli, Hoskote Taluk,Bangaluru Rural Dist, MNS Printers Private Limited, Survey no. 76/1, Noombal Village, Velappanchavadi, Poonamallee High Road, Chennai - 600 077. Impression Printing & Packaging Limited, C-18-19-20, Sector -59, Noida, Uttar Pradesh-201 301, Dangat Media Pvt Ltd.,22 Dighe MIDC, Navi Mumbai, Maharashtra- 400708.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) RNI No:TNTEL/2008/25943 Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.